04-06Pg1exHMNWJQE:Layout 1 6/4/23 12:15 AM Page 1

ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
4-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 124, పేజీలు : 10+6 వెల : 8.00

20 యేళ్లలో 3 సార్లు కోరమాండల్‌కు ప్రమాదం 13లో
ఒడిశా రైలు ప్రమాద బాధితులకు పోటెత్తిన సాయం 9లో

# మృత్యుహేల

## 290 దాటిన మృతులు



### కోరమాండల్ ప్రమాదంలో 900 మందికిపైగా గాయాలు

### రైల్వే చరిత్రలోనే మూడో అతిపెద్ద దుర్ఘటన

### ఒకేచోట మూడు రైళ్లు ఢీకొన్న విషాదం

### ఆస్పత్రులకు ప్రవాహంలా మృతదేహాలు

### క్షతగాత్రులకు ఆసుపత్రుల్లో ఖాళీలేక ఆరుబయటే చికిత్స

### ఘటనాస్థలాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ, పలువురు కేంద్రమంత్రులు, బెంగాల్ సిఎం మమత, ఒడిశా సిఎం పట్నాయక్, ఏపి మంత్రి అమర్‌నాథ్


**బాలేశ్వర్, జూన్ 3:** దేశచరిత్రలో అత్యంతఘోరమైన రైలు ప్రమాదం. ఒడిశాలోని బాలేశ్వర్‌కు సమీపంలోని బహనాగబజార్‌స్టేషన్‌సమీపంలో మూడురైళ్లు ఢీకొన్న ప్రమాదం అందరినీ ఆందోళనకు గురిచేసింది. ప్రమాదం జరిగిన ప్రాంతం చూసిన అందరూ కన్నీటి పర్యంతం అవుతున్నారు. షాలిమార్ జంక్షన్ నుంచి చెన్నైకు వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ అత్యంత వేగంగా వస్తోంది. బహనాగ స్టేషన్‌వద్ద కోరమాండల్‌కు ఇచ్చిన సిగ్నల్ ఇచ్చి నట్లే ఇచ్చి నిలిపివేయడంతో అక్కడే లూపులైన్‌లో ఉంచిన గూడ్స్‌ను ఢీకొన్నది. దీనితో సుమారు పదికిపైగా బోగీలు గాలిలోకి ఎగిరిపడి పక్కట్రాక్‌పైనా పడిపోయాయి. అదే సమయంలో యశ్వంత్‌పూర్ అంటే బెంగళూరునుంచి కోల్‌కత్తాకు వస్తున్న మరోఎక్స్‌ప్రెస్‌ట్రైన్ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ వస్తున్న ట్రాక్‌పై పడి ఉన్న బోగీలను గుద్దుకోవడంతో వెనువెంటనే మరికొన్ని బోగీలు గాడితప్పాయి. ఎగిరిపడ్డాయి. ప్రమాదంలో బోగీల్లోని ప్రయాణీకులు గాలిలోకి ≫2

ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న ప్రధాని

## అండగా ఉంటాం

## సిగ్నల్ లోపంతోనే ప్రమాదం

### రైల్వే ప్రాథమిక నివేదిక



**భువనేశ్వర్, జూన్ 3:** రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపమా లేక మానవతప్పిదం వల్ల ఒడిశాలోని బాలేశ్వర్ వద్ద రైలు ప్రమాదం జరిగిందా అన్న అంశంపై ఇపుడు దర్యాప్తుప్రారంభం అయింది. దీనిపై ముందు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు సిగ్నల్ ఇచ్చివెంటనే నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీనితో కోరమాండల్‌ను పంపించేందుకు లూప్‌లైన్‌లో ఉంచిన గూడ్స్ రైలును అనుకోకుండా లూప్‌లైన్‌లోకి ప్రవేశించి 137 కిలోమీటర్ల వేగంతో ఢీకొనడంతో లెక్కకుమించి బోగీలు గాలిలోకి ఎగిరిపడ్డాయి. అంతేకాకుండా ప్రమాదానికి సంబంధించి అధికారులు లే అవుట్‌ను ≫2

## దర్యాప్తునకు ఆదేశం

### ప్రమాద బాధ్యులపై కఠిన చర్యలు: ప్రధాని మోడీ

**భువనేశ్వర్,జూన్ 3:** ఒడిశాలోని బాలేశ్వర్ సమీపంలోని బహనాగ స్టేషన్‌వద్ద జరిగిన ఘోరరైల్వే ప్రమాదానికి బాధ్యులయిన వారిని ఉపేక్షించేదిలేదని, కఠినంగా శిక్షిస్తామని, ఈ ఘోర సంఘటన బాధాకరమని, ≫2

# ఒడిశా రైలు ప్రమాదం దురదృష్టకరం

## బాధితులకు సహాయం కోసం ఉన్నతస్థాయి సమీక్ష

### మంత్రి అమర్‌నాథ్ నాయకత్వంలో ఘటనాస్థలికి ప్రత్యేక బృందం : సిఎం జగన్



**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద దుర్ఘటన దురదృష్టకరమని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ఈ ఘటనలో ఏపీకి చెందిన ప్రతి ప్రయాణికుడిని సురక్షితంగా వారి, వారి ప్రాంతాలకు చేరుస్తామని తెలిపారు. ఘటనలో భారీగా చనిపోవడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మృతులకు కుటుంబాలకు ఆయనకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. రైల్వే అధికారులతో మాట్లాడి ఎపికి చెందిన బాధితుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఒడిశా రైలు ప్రమాద ఘటనపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శనివారం అత్యవసరంగా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో మంత్రి అమర్నాథ్ నేతృత్వంలో ముగ్గురు ఐఏఎస్‌ల బృందం ఘటనాస్థలికి వెళ్లాలని ఆదేశించారు. ఆయా కలెక్టరేట్లలో విచారణ విభాగాలు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. అవసరమైతే అంబులెన్స్‌లు సన్నద్ధం చేయాలని సూచించారు. అత్యవసర సేవలకు అప్రమత్తం చేయాలని ఆదేశించారు. సమావేశంలో సీఎం జగన్ అధికారుల నుంచి పలు వివరాలు తీసుకున్నారు. ప్రమాదంలో 278 మంది మృత్యువాత పడినట్లు అధికారులు వివరించారు. క్షతగాత్రుల సంఖ్య కుడా భారీగా ఉందని తెలిపారు. సిఎం ఆదేశాల మేరకు తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. ప్రమాద ఘటన జరిగిన ప్రాంతంపరిధిలోని డీఆర్‌ఎం అధికారి నుంచి సమాచారం తెప్పిస్తున్నామని అధికారులు వెల్లడించారు .కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఎపికి చెందిన 178 మంది ప్రయాణికులు ఉన్నట్లు వాల్తేరు డీఆర్‌ఎం వెల్లడించారన్నారు.

వందమందికి పైగా విశాఖకు రిజర్వేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. జనరల్‌బోగిలో ఎంత మంది ప్రయాణికులు ఉన్నారన్నదానిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. బాలేశ్వర్ నుంచి ప్రత్యేక రైలు విశాఖ ప్రాంత ప్రయాణికులను రప్పిస్తున్నట్లు వివరించారు. ఒడిషాలో ప్రమాదానికి గురైన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలులో ఏపీకి చెందిన వారి వివరాలను రైల్వే శాఖ అధికారికంగా వెల్లడించింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో మొత్తం 178 మంది ఆంధ్ర ప్రదేశ్‌కు చేరాల్సిన ప్రయాణికులు ఉన్నారని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. 1ఏసి-9, 11, ఏసీ-17, 3ఎ -114 మంది, స్లీపర్ క్లాస్‌లో 38 మంది ప్రయాణించారు. విజయవాడలో దిగాల్సిన వారు 33 మంది ఉన్నారు, ఏలూరులో దిగాల్సిన వారుఇద్దరు, తాడేపల్లిగూడెంలో ఒకరు, రాజమహేంద్రవరంలో దిగాల్సిన వారు 12మంది ఉన్నట్లు రైల్వేశాఖ అధికారుల సమాచారమని సీఎం జగన్‌కు సమీక్షా సమావేశంలో అధికారులు తెలిపారు. ఏపీకి చెందిన ప్రయాణికులు ఫోన్‌నెంబర్లు ప్రయాణించిన కోచ్, బెర్తుల వివరాలను విజయవాడ రైల్వేస్టేషన్‌లోని హెల్ప్‌లైన్ కేంద్రానికి అధికారులు పంపారు. పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ నేతృత్వంలోని ముగ్గురు ఐఏఎస్ అధికా ≫2

## ఒడిశా దుర్ఘటనలో ప్రయాణికులకు పూర్తి సాయం

### మంత్రి గుడివాడ అమర్‌నాథ్



**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిషా రైలు ప్రమాద దుర్ఘటనలో రాష్ట్రానికి చెందిన ప్రతి ప్రయాణికునికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎపి పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. క్షతగాత్రులను ఆదుకుంటామన్నారు. ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద ఘటన స్థలానికి ముగ్గురు ఐఎఎస్ అధికారులబృందంతో కలిసి వెళ్లాలని సిఎం జగన్ మంత్రి అమర్నాథ్‌ను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లే సందర్భంగా మంత్రి అమర్నాథ్ శనివారం మీడియాతో మాట్లాడుతూ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అవసరమైతే ఎయిర్ లిఫ్ట్ చేయాలని సీఎం జగన్ ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రానికి చెందిన వైద్యుల బృందాన్ని క్షతగాత్రులకు చికిత్స అందించడానికి పంపామని తెలిపారు. జిల్లాలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసామని తెలిపారు. మెబైల్ ఫోన్లకు రెస్పాండ్‌గాని ప్రయాణీకులను గుర్తించే పనిలో ఉన్నామని తెలిపారు. శ్రీకాకుళం పరిసర జిల్లాల్లో ఉన్న ఆస్పత్రి సిబ్బంది, వైద్యులు, అంబులెన్స్‌లను సంఘటనా స్థలానికి పంపించాలని సీఎం ఆదేశించారని వెల్లడించారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించేందుకు ఎంత ఖర్చయినా వెనుకాడబోమని సీఎం జగన్ చెప్పారన్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి 104,108 వాహనాలతో పాటు డాక్టర్లును కుడా తరలిస్తున్నామని తెలిపారు.

రైలు ప్రమాదంలో 178 మంది తెలుగువారు ఉన్నారని మంత్రి అమర్నాద్ వివరించారు. మృతులు, గాయపడ్డవారు మిస్సింగ్ వివరాల సమాచారం అధికారులు సేకరిస్తున్నారన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్టణం, రాజమండ్రి, ఏలూరు, కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లతో కంట్రోల్ రూమ్‌లు పనిచేస్తున్నారన్నారు. విజయవాడలో దిగాల్సిన 39 మందిలో 23మంది కాంటాక్ట్‌లోకి వచ్చారని వెల్లడించారు. ఐదుగురి ఫోన్లు స్విచ్ఛాఫ్‌లో ఉన్నాయన్నారు. మరో ఇద్దరి ఫోన్లు నాట్‌రిచబుల్ అని వస్తున్నాయన్నారు.



## దైవ దర్శనానికి వెళ్తూ..

# అనంతలోకాలకు..

### లారీ, కారు ఢీ: నలుగురు దుర్మరణం

### మృతులంతా నంద్యాల వాసులు

**పీలేరు, జూన్ 3 ప్రభాతవార్త:** పులిచెర్ల మండల చిత్తూరు - కర్నూలు జాతీయ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కల్లూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ఎంజేఆర్ ఇంజినీరింగ్‌కళాశాల సమీపంలో ఆగి ఉన్న లారీని తుఫాన్ వాహనంలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మతిచెందినట్లు సీఐ ఆశీర్వాదం తెలిపారు. సీఐ కథనం మేరకు వివరాలు.. నంద్యాలపట్టణానికి చెందిన 12 మంది శుక్రవారం రాత్రి తమిళనాడులోని అరుణాచలానికి తుఫాన్ వాహనంలో బయలుదేరారు. శనివారం వేకువజామున 4గంటల ప్రాంతంలో కల్లూరు సమీపంలో ఎంజేఆర్‌కళాశాల వద్ద ≫2

# అమిత్‌షాతో చంద్రబాబు భేటీ



**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో టిడిపి నేత నారా చంద్రబాబు శనివారం రాత్రి ఢిల్లీలో బేటీ అయ్యారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో జనసేన. బిజెపి. టిడిపి కలిసి పొత్తుతో ముందుకు వెళ్తాయనే కథనాలు బలీయంగా విన్పిస్తున్నాయి. ఈ విషయాన్ని పదే, పదే జనసేన అధినేత పవన్ ప్రస్తావిస్తున్నారు. విపక్షం ఓటు చీలకుండా ఉండాలంటే ఈ పరిస్థితి అనివార్యంగా ఆయన వాదిస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఒక స్పష్టతతో ఉన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు అమిత్‌షా ఆహ్వానం మేరకు ఈ రోజు రాత్రి కేంద్రమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారంటున్నారు. వీరద్దరి మధ్యలో జరిగిన చర్చలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, జగన్ ప్రభుత్వ విధానాలు ఇతరంశాలను చర్చించారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు చంద్రబాబు అమిత్‌షాకు వివరించినట్లు సమాచారం. తమ పార్టీ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా కాదని, ప్రధాని విధానాలను తాము సమర్దిస్తున్నట్లు వివరించారంటున్నారు.

ఎన్నికల్లో పొత్తుల అంశంపై అమిత్‌షాతో మాట్లాడినట్లు చెబుతున్నారు. ఈ విషయంలో అమిత్‌షా తమ పార్టీ ఆలోచనా విధానాలను చంద్రబాబుకు వివరించి, పొత్తుల అంశంపై తగిన నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు సమాచారం. అయితే చంద్రబాబు, అమిత్‌షాల బేటీలో చోటు చేసుకున్న అంశాలపై పూర్తి సమాచారం రావాల్సి ఉంది.

చంద్రబాబు అమిత్‌షాతో పాటు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాను కలుసుకున్నట్లు సమాచారం. వీరి నడుమ కీలకంగా రాజకీయంశాలపైనే చర్చజరిగిందంటున్నారు. పవన్‌తో తాము ప్రయాణిస్తామని, టిడిపితోను రాష్ట్ర రాజకీయాల్లో కలిసి నడిచే అంశంపై కీలక నిర్ణయం త్వరలోనే తీసుకుంటామని నడ్డా చంద్రబాబుతో చెప్పినట్లు సమాచారం. ఆంధ్రా, తెలంగాణాల్లోను తమ పార్టీ బిజెపి కలిసి ప్రయాణం చేయాలను కుంటున్నట్లు చంద్రబాబు నడ్డాకు వివరించారంటున్నారు. అయితే అమిత్‌షా, జెపి నడ్డాలతో బేటీ అంశాలను మీడియాకు ఈ రాత్రిగాని, ఆదివారం ఉదయంగాని వివరించే అవకాశాలు ఉన్నాయి. చంద్రబాబు రేపు కుడా ఢిల్లీలో పర్యటిస్తారంటున్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం

**విజయవాడ, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. 6,455 మంది అభ్యర్దులు ఈ పరీక్షకు హాజరవుతారు. ఈ నెల 10వ తేది వరకు ఈ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో కొనసాగుతాయి. ఉదయం 8.30గంటల నుంచి 9.30గంటలలోపు అభ్యర్దులను పరీక్షా కేంద్రాలకు అనుమతించారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాల్లో 11 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేసారు. పరీక్షా కేంద్రాలను ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్, కార్యదర్శి జె.ప్రదీప్‌కుమార్ పరిశీలించారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా అధికారులు పరీక్షా కేంద్రాల్లో పకడ్బంది చర్యలు చేపట్టారు. పూర్తి సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ జరుగుతుంది. సిసి కెమెరాలను కమాండ్ కంట్రోల్‌తో అనుసంధానం చేసినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్దులకు బయోమెట్రిక్‌తో పాటు తొలిసారి ఫేస్ రికగ్నైజేషన్ విధానం అమలు చేస్తున్నారు. ఇందుకోసం 70 బయోమెట్రిక్ పరికరాలను ఏర్పాటు చేసారు.



బాలాసోర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న మంత్రి అమర్‌నాథ్



శనివారం రాత్రి విజయవాడ చేరుకున్న రైలు ప్రమాద ప్రయాణికులు



బాలాసోర్ జిల్లా బహనాగ్‌వద్ద రైలు ప్రమాద ప్రదేశాన్ని శనివారం పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# మృత్యుహేల

≫ ఎగిరిమరీ పడ్డారు. చెల్లాచెదురుగా మృతదేహాలుపడిపోయాయి. రెండు ట్రాక్‌లపైనా ఎటుచూసినా మృతుల శరీరాలే కనిపించాయి. కొందరికి అయి తే కాళ్లుచేతులు కూడా తెగిపోయాయి. మరికొందరు శరీరమంతా తీవ్రగా యాలతో కదల్లేనిస్థితిలో పడిపోయారు. పెనువిస్ఫోటన శబ్దంతో జరిగిన ప్రమాదంలో అసలు ఏంజరిగిందో తెలుసుకునే లోపే మృత్యువు వారిని కాటేసింది. రైల్వేట్రాక్‌లపైనా, బోగీల కింద లెక్కకుమించిన సంఖ్యలో మృతదేహాలు కూరుకునిపోయాయి. ఈప్రమాదంలో ఇప్పటివరకూ మొత్తం 290 మందికిపైగా చనిపోయారు. 900 మందికిపైగా తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ముందుగా బహనాగ, బాలేశ్వర్‌ప్రాంతాలకు చెందిన ప్రజలు అక్కడకు చేరుకుని హుటాహుటిన వారిని ఆసుపత్రులకు తరలించారు. రైల్వేశాఖ అధికారులు,సిబ్బందితోపాటు ఒడిశా ప్రకృతి విప త్తుల నివారణబృందం,జాతీయ ప్రకృతి విపత్తుల సహాయక బృందాలతో పాటు ఎయిర్‌ఫోర్స్, మిలిటరీ బృందాలు వెనువెంటనే సహాయక చర్యలకు ఉపక్రమించాయి. దేశంలోనే జరిగిన అత్యంత ఘోరమైన ప్రమాదాల్లో మూడోదని అధికారులు సైతం ప్రకటించారు. మృతులసంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. బాలేశ్వర్, బాలాసోర్ ఇతర ప్రాంతాల్లోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఆసుత్రులను అధికారులు ప్రభుత్వం అప్రమత్తంచేసింది. సుమారు వందకుపైగా అంబులెన్సులు ఆప్రాంతానికి చేరుకుని సహాయక చర్యల్లోపాల్గొన్నాయి. మృతదేహాల గుర్తింపుకోసం రైల్వేశాఖప్రత్యేక హెల్ప్‌లైన్లుకూడాప్రకటించింది. భువనేశ్వర్, బాలసోర్, కోల్‌కత్తా, విశాఖ పట్టణం, విజయవాడ, చెన్నై సెంట్రల్ వంటి కేంద్రాల్లో హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసి అందరికీ సమాచారం అందిస్తోంది. కాగా ఆసుత్రుల్లో ఖాళీ లేకపోవడంతో ఆసుపత్రి ఆవరణల్లోనే బయట రోగులకు చికిత్సలు అంది స్తున్నారు. మృతులకుటుంబాల హాహాకారాలతో అటు ప్రమాద స్థలంలోను, ఇటు ఆసుపత్రుల ఆవరణల్లోనూ హాహాకారాలు మిన్నంటాయి. తమవారిని గుర్తించడం కోసం ఆసుప్రతుల్లోని మార్చురీలవద్దకు చేరుకున్న కుటుంబీ కులు శోకసముద్రంలో మునిగిపోయారు. తమ వారెక్కడ ఉన్నారో, ఎలా ఉన్నారో అన్న ఆవేదన ఆందోళన ఆక్రోశం వారిలో నిండిపోయింది. ఆతృత `గా ఆసుపత్రుల్లోను, ప్రమాదస్థలంలోను కలియతిరగడం కనిపించింది. ప్రమాదానికి సంబంధించినంతవరకూ రైల్వేశాఖ విడుదలచేసిన నివేదికలో సాంకేతిక లోపంతోపాటు మానవ తప్పిదం కూడా కనిపిస్తోంది. ముందు 137 కిలోమీటర్ల వేగంతో వస్తున్న కోరమాండల్‌కు సిగ్నల్ ఇచ్చిన వెను వెంటనే నిలిపివేసారు. ఈ కోరమాండల్ వెళ్లేందుకు అక్కడ ఉన్న గూడ్స్ రైలును లూప్‌లైనుకూడా పంపించారు. అయితే సిగ్నల్ ఆగిపోవడంతో అత్యంత వేగంగా వస్తున్న కోరమాండల్ అక్కడే నిలిచి ఉన్న గూడ్స్ రైలును ఢీకొనడంతో ఇంజన్‌తోపాటు వరుసవెంబడి ఎసిబోగీలు, మరికొన్ని స్లీపర్‌కోచ్‌లు గాలిలోకి ఎగిరిపడ్డాయి. రెండుట్రాక్‌లపైనా చెల్లాచెదురుగా ప్రయాణీకులు పడిపోయారు. ప్రమాదం భయానకంగా మారడంతో గుండెపోటు వంటివి సంభవించి మరికొందరుచనిపోయారు. ఈసంఘటన ఇలా ఉంటే రెండోట్రాక్‌పైకి అప్పుడే యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్‌రావడం పట్టాలపై పడిన బోగీలను గుద్దుకుంటూ స్పీడుగా వెళ్లేప్రయత్నంచేయడంతో బోగీలన్నీ మరికొన్ని చెల్లాచెదరయిపోయాయి.సుమారు 25కిపైగా రెండురైళ్ల లోను బోగీలు ఎగిరిపడటంతోపట్టాలపైనా, బోగీలకింద అనేకమందిప్ర యాణీకుల మృతదేహాలు వెలికి తీయాల్సి వచ్చింది. సహాయక సిబ్బంది, పోలీస్ అగ్నిమాపక సిబ్బంది చర్యల్లో ఉండగానే ఆర్మీ, వైమానిక దళం కూడాఅక్కడకు చేరుకుంది. వైమానికదళ హెలికాప్టర్లను కూడా సిద్ధంచేసారు. మృతదేహాలను అక్కడకు చేరుకున్న అంబులెన్స్‌ల్లో సమీపంలోని బాలా సోర్, బాలేశ్వర్ ఆసుపత్రులకు తరలించారు. మృతుల కుటుంబాలకు వారి ఆచూకీ తెలుసుకునేందుకువీలుగా అధికారులు ఆసుత్రుల్లో ఏర్పాట్లుచేసారు.

**ప్రధానిమోడీ పర్యటన**

ప్రమాద వార్త తెలుసుకున్న వెంటనే ప్రధానిమోడీ రాజధానిలో అత్యవసర సమీక్ష చేసారు. రైల్వే, హోంశాఖ, రక్షణ, ఆరోగ్యవైద్యశాఖల అధికారులతో సమీక్షనిర్వహించారు. ప్రమాద వార్తను ముందుగా తెలుసుక్ను సమాచారంతో సంఘటన ప్రాంతానికి వెళ్లాలనినిర్ణయించుకున్న మోడీ వెనువెంటనే ఆర్మీ హెలికాప్టర్‌లో నేరుగాప్రమాద ప్రాంతానికి చేరుకున్నారు. ముందుగా హెలిపాడ్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్, రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్, విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్ ఇతరరైల్వే ఉన్నతాధికారులతో సమీక్షనిర్వహించి ప్రమాదకారణాలను తెలుసకున్నారు. అనంతరం ప్రోటోకాల్‌నుసైతం పక్కనపెట్టిప్రమాదస్థలానికి చేరుకుని సహాయకార్యక్రమాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బంది, స్థానికులను మరింతగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేబినెట్‌కార్యదర్శి, ఆరోగ్యశాఖ మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి క్షేత్రస్థాయికి సాయం అందించేవిధంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు వైద్యసాయం మొత్తం భరిస్తామని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రధాని జాతీయ విపత్తులనిధినుంచి రెండులక్షలరూపాయలసాయం ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి 50 వేలు వంతున అందుతాయన్నారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే రైల్వే మంత్రికూడా మృతుల కుటుంబాలకు రైల్వేశాఖ పదిలక్షలరూపాయలు చెల్లిస్తుందని, తీవ్రంగా గాయపడినవారికి రెండులక్షలు, స్వల్పగాయాలతో బయటపడిన వారికి 50వేలు వంతున అందిస్తామని ప్రకటించారు. ప్రమాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించామని తెలిపారు.

# అండగా ఉంటాం

≫ ప్రతి ఒక్కరి కుటుంబంలోను విషాదాన్ని నింపిందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ సంఘటన తీవ్రమైనదని, ప్రతి కోణంనుంచి దర్యాప్తుచేయాలని ఆదేశించామని, ఈప్రమాదఘటనకు మూలకారకులు ఎవరైనా సరే కఠినంగా శిక్షార్హులవుతారని ప్రధానిమోడీ హెచ్చరించారు. అంతకుముందే ప్రధాని హెలికాప్టర్‌లో బహనాగ బజార్‌స్టేషన్ సమీపంలోకి వచ్చి అక్కడినుంచి ప్రమాదసంఘటన ప్రాంతానికి వెళ్లి మొత్తంపరిశీలించారు. రైల్వే అధికారులు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈప్రమా దానికి గల కారణాలను మంత్రికి వివరించారు. ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రధాని ఈ ప్రాంతానికి చేరుకుని మొత్తం పరిశీలించిన తర్వాత బాలాసోర్‌జిల్లా ఆసుపత్రికి వెళ్లి అక్కడ చికిత్సపొందుతున్న ప్రమాద బాధితులను ఓదార్చారు. ప్రమాదం వివరాలను వారినుంచి కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంనుంచే కేబినెట్ కార్యదర్శి, ఆరోగ్యమంత్రులతో మాట్లాడారు. గాయపడిన వారికి వారి కుటుంబాలకు వీలనైంతగా సాయం అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటామని, వారి అవసరాలను ముందుగానే గుర్తించి సాయం అందించాలని రాష్ట్ర అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రమాద స్థలి పర్యటనకు ముందు ప్రధాని సంబంధితశాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షనిర్వహించారు. ఈప్రమాదం రైల్వేశాఖ చరిత్రలోనే అత్యంతఘోరమైనదని, ప్రమాద స్థలి దృశ్యాలనుచూస్తే హృదయ విదారకంగా ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. రైలు ప్రమాదం ప్రాంతంలో సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బందినుంచి మరింతగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతోమాట్లాడుతూ ప్రధాని భావోద్వేగానికి లోనయ్యారు. ఈప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని మాటల్లో వర్ణించలేమని అన్నారు. క్షతగాత్రులను అన్నివిధాలుగా ఆదుకుంటామని, వారికిఅవసరమైన వైద్యసాయం మొత్తంభరిస్తామన్నారు. మృతుల కుటుంబాలకు పూర్తి అండగా నిలుస్తామని ఈకష్టసమయంలో వారికి తోడుగా ఉండటం మన ప్రథమ కర్తవ్యమని మోడీ పేర్కొన్నారు.

# సిబిఐ విచారణకు హాజరైన అవినాష్

## వివేకా హత్య కేసు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు శనివారం ఏడు గంటల పాటు సుదీర్ఘంగా విచారించారు. వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముం దస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించ`డం ఇదే తొలిసారి. అంతకు ముందు పలుమార్లు అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరైనా గత మే నెలలో వరుసగా మూడుసార్లు విచారణకు రాకుండా డుమ్మా కొట్టా రు. ఒక దశలో అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు కర్నూలుకు వెళ్లారనే వార్తలు కూడా వచ్చాయి. ఇదే సమయంలో అవినాష్ రెడ్డి దాఖ లు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ గత నెల 26, 27 తేదీలో విచారించి 31వ తేదీన ముందస్తు బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాగా అవినాష్ రెడ్డి రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో హైకోర్టు కొన్ని షరతులను విధించింది. ప్రతీ శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సిబిఐ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఇందులో భాగంగా వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవి నాష్ రెడ్డి శనివారం ఉదయం పది గంటలకు కోఠిలోని సిబిఐ కార్యాలయానికి వెళ్లారు.

# సైకో పోవాలి...సైకిల్ రావాలి

## అధికార పార్టీపై నిప్పులు చెరిగిన లోకేష్

**మైదుకూరు, జూన్ 3 ప్రభాతవార్త :** సైకో పోవాలి.. సైకిల్ రావాలి నినాదంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపడు తున్న యువగళం పాదయాత్ర 115వ రోజు శనివారం చాపాడు మండలంలోని విశ్వనాథ పురం విడిది కేంద్రం నుండి మైదుకూరులోకి ప్రవేశించింది. స్థానిక నాలుగు రోడ్ల రాయల కూడలి యందు మైదుకూరు టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలజ్ఞానం రాసిన వీరబ్రహ్మేంద్రస్వామి నడియాడిన పుణ్యభూమి అని అటువంటి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర జరగడం అదృష్టమన్నారు. యువ గళం, మనగలం, ప్రజా బలం, దెబ్బకి ప్యాలెస్ పిల్లి భయపడిపోతుందన్నారు. దీంతో నిద్ర కూడా పట్టడం లేదని జోష్యం చెప్పారు. వైఎస్సార్సీ పార్టీ గుర్తు కోడిగుడ్డు గుర్తు అని ఎద్దేవా చేశారు.

# సిగ్నల్ లోపంతోనే ప్రమాదం

≫ కూడా విడుదలచేసారు. అలాగే ప్రాథమిక నివేదికను కూడా ప్రకటిం చారు. సిగ్నల్ లోపంకారణంగా కోరమాండల్‌ఎక్సప్రెస్ మరోట్రాక్‌లోకి ప్రవేశించడంవల్లే ఈపెనువిషాదం సంభవించిందని రైల్వేశాఖ వెల్లడించింది. సిగ్నల్ లోపం కారణంగానే ప్రమాదానికి కొద్దినిమిషాలముందు కోరమాండల్ లూప్‌లోకి వెళ్లిందని, అయితే మెయిన్‌లైన్‌లోనే గ్రీన్‌సిగ్నల్ ఇస్తే పొరపాటున లూప్‌లైన్‌లోకి మారిందని అప్పటికే గూడ్స్ రైలు ఉండటంతో వేగంగా ఢీకొట్టడంవల్లనే ఈప్రమాదంజరిగిందని తేల్చింది. మూడు రైల్వేలైన్లు రైల్వే లేఔట్‌లో వివరంగా ఉన్నాయి. మధ్యలో అప్‌మెయిన్ ఇందులోనే షాలిమార్ నుంచి చెన్నై వెళ్లే కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ ప్రయాణించినట్లు రైల్వే అధికారులు చెపుతున్నారు. కుడివైపున లైన్ డౌన్‌మెయిన్ బెంగళూరు హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈలైన్‌లోనే వెళ్లింది. అయితే అప్‌మెయిన్‌లైన్‌లో వెళుతున్న కోరమాండల్ అక్కడ క్రాసింగ్ పాయింట్ ఉండటంతో పొరపాటున కామన్‌లూప్‌లైన్‌లోకి వచ్చేసింది. ఇప్పటికే ఆలైన్‌లో నిలిపి ఉన్న గూడ్స్ ను భారీ వేగంతో ఢీకొనడంతో కోరమాండల్‌లోని ఇంజన్‌నుంచి పదివరకూ భోగీలు పట్టాలు తప్పి పక్కనే డౌన్‌మెయిన్ లైన్‌లోకి ఎగిరిపడ్డాయి.ప్రాథమికంగా ఎలాంటి నిర్ధారణకు రాలేమని, అన్నికోణాలనుంచి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌చెప్పారు. మొత్తం 22కిపైగా బోగీలు ధ్వంసం కావడం 288 మంది వరకూ చనిపోయారు. మరో 900 మందికిపైగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్సలుపొందుతున్నారు. రైల్వేల చరిత్రలోనే ఇది మూడో అతిపెద్దప్రమాదంగా పేర్కొంటున్నారు.

# ఒడిశా రైలు ప్రమాదం దురదృష్టకరం

≫ రులు సివిల్ సప్లయిస్ కమీషనర్ అరుణ్‌కుమార్, విశాఖలో కమర్షియల్ ట్యాక్స్ జాయంట్ కమిషనర్ ఆనంద్, శ్రీకాకుళం జాయింట్ కలెక్టరు నవీన్‌లతో కూడిన బృందం సంఘటనా స్థలానికి చేరుకుందన్నారు.ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులపై సమాచారం తెలుసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కుడా ఎంక్వైరీ విభాగాలను ఏర్పాటు చేయాలని సీఎం జగన్ తెలిపిన మేరకు కలెక్టర్లుకు ఆదేశాలు ఇచ్చామని అధికారులు తెలిపారు. రైల్వే అధికారుల నుంచి అందిన ప్రయాణికుల పరిస్థితులపై ఆరా తీయడానికి,అలాగే ఎవరైనా ప్రయాణికుల బంధువులు,వారి సంబంధీకుల నుంచి సమాచారం వస్తే వెంటనే స్పందించేలా ఈ ఎంక్వైరీ విభాగాలు పనిచేయాలని సీఎం జగన్ ఆదేశించారు.దీంతో పాటు ఒడిషా సరిహద్దులకు సమీపంగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం , విశాఖపట్టణం తదితర జిల్లాల్లో అవసరమైన పక్షంలో అంబులెన్స్ పంపించడానికి సిద్ధంగా ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు.క్షతగాత్రులకు అవసరమైన పక్షంలో ఉత్తమ వైద్యం అందించడానికి విశాఖ సహా ఒడిశా సరిహద్దుల్లోని ఆస్పత్రులకు సన్నద్ధంగా ఉంచాలని కుడా సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనకు సంబంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలన్నారు.

**హెల్ప్‌లైన్ సేవలు**

ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్‌లోని వాల్తేర్ డివిజన్ పరిధిలోని విశాఖపట్టణం, విజయనగరం,శ్రీకాకుళంలో మూడు హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. విశాఖపట్టణం హెల్ప్‌లైన్‌కు 0891-2746330.081 2744619,విజయనగరం హెల్త్‌లైన్‌కు 0822-221202,08922 221206, శ్రీకాకుళం హెల్ప్‌లైన్‌కు 08942 286213 ఖీ 08942 286245 ఫోన్ నెంబర్లు కేటాయించారు.

**విజయవాడ మీదుగా వెళ్ళే 21 రైళ్ళు రద్దు**

ఒడిశా రైలు ప్రమాద నేపథ్యంలో విజయవాడ మీదుగా రెండు రోజుల పాటు నడిచే 21 రైళ్లను అధికారులు రద్దు చేసారు.మరో11 రైళ్లను దారి మళ్లించారు. దీంతో వచ్చి వెళ్లే ప్రయాణికులతో విజయవాడ రైల్వే స్టేషన్ రద్దీగా మారింది.రైళ్ల రద్దు,దారి మళ్లింపుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# దైవదర్శనానికి వెళ్తూ.. అనంతలోకాలకు..

≫లారీని తుఫాన్ వాహనం ఢీకొనడంతో వాహనంలో ఉన్న శివమ్మ(44) విమల(52) ప్రతాప్‌రెడ్డి(43) లక్ష్మీదేవి(58) లు అక్కడి కక్కడే మతిచెందారు. మిగిలిన 8 మందికి తీవ్రగాయాలైయ్యాయి. సమాచారం అందుకున్న సీఐ ఆశీర్వాదం, ఎస్సై రవి ప్రకాష్‌రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీని తుఫాన్ వాహనం ఢీకొనడంతో వాహనం నుజ్జు నుజ్జుగా మారి మృతదేహాలు ఇరుక్కుపోయాయి. పోలీసులు జెసిబి సహాయంతో వాహనం వెలికి తీసి మతదేహాలను బయటకు తీశారు. ఈమార్గంలో ఘోర రోడ్డు ప్రమాదం జరగడం నలుగురు అక్కడికక్కడే మతిచెందడంతో పరిసరప్రాంతాల ప్రజలు వచ్చి కంటతడి పెట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీఐ ఆశీర్వాదం కేసునమోదుచేశారు. సంఘటనా స్థలాన్ని చిత్తూరు డీఎస్పీ సందర్శించి ప్రమాద ఘటనపై ఆరాతీశారు. మృతులలో విమల గృహిణి కాగా ఆమెకు కుమార్తె, కుమారుడు ఉన్నారు.ప్రతాప్‌రెడ్డికి పాప , బాబు ఉన్నారు. లక్ష్మీదేవి గృహిణి ఈమెకు కుమార్తె,కుమారుడు ఉన్నారు. శివమ్మ గృహిణి ఈమెకు కుమార్తె ఉంది. వీరి మృతి ఆయా కుటుంబాలలోతీవ్ర విషాదాన్నినింపింది.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:03/06/23

**DAY - SINGAM SERIES Dr No:189**
1st Prize Rs.100000/- 667179
2nd Prize Rs.7000/- 99880
3rd Prize Rs.3500/-
12413 12823 31233 32072 42995
53848 70444 78216 79545 92643
4th Prize Rs.200/-
1037 2723 2966 4390 5252 7193 8152
8519 9331 9843
5th Prize Rs.100/-
1624 2464 3735 4503 6752 8150 8470
8826 9239 9390
6th Prize Rs.50/-
0023 1900 4035 5314 6686 8427 9493
0148 1979 4108 5365 6818 8480 9512
0403 2157 4118 5739 6826 8561 9548
0418 2600 4158 5796 6995 8637 9562
0478 2845 4362 5847 7039 8644 9609
0514 2997 4387 5949 7389 8844 9679
0579 3048 4411 6050 7589 9017 9680
0640 3090 4425 6133 7610 9019 9785
0653 3122 4429 6234 7712 9030 9845
0754 3197 4474 6276 7943 9083 9992
0861 3241 4539 6282 8092 9266
1096 3315 4756 6600 8158 9344
1386 3380 4843 6601 8166 9346
1840 3600 5074 6649 8343 9363
1841 3633 5076 6652 8377 9386

**DAY - KUIL SERIES Dr No:189**
1st Prize Rs.100000/- 126193
2nd Prize Rs.7000/- 91003
3rd Prize Rs.3500/-
23024 25035 28016 31371 38167
62931 73297 75816 85482 91765
4th Prize Rs.200/-
0382 3125 4216 5247 5395 5987 6031
6353 7332 7717
5th Prize Rs.100/-
3110 3262 4177 4381 4756 5088 5827
5882 8797 9638
6th Prize Rs.50/-
0068 1363 2825 4877 5828 7301 8731
0136 1368 2989 5051 6022 7428 8747
0146 1680 3040 5094 6034 7608 8828
0329 1865 3103 5126 6186 7714 9192
0417 2039 3124 5162 6299 7728 9543
0433 2185 3165 5166 6357 7838 9570
0561 2212 3174 5175 6687 7848 9722
0713 2237 3402 5335 6795 7899 9738
0907 2287 3513 5338 6860 7944 9761
0920 2314 3542 5353 6889 8219 9844
0926 2363 4274 5427 6949 8317
1033 2412 4276 5476 7234 8381
1084 2550 4382 5513 7249 8413
1193 2781 4696 5516 7264 8627
1228 2788 4828 5755 7280 8669

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:03/06/23

**DAY - ROSA SERIES Dr No:189**
1st Prize Rs.100000/- 976946
2nd Prize Rs.7000/- 00792
3rd Prize Rs.3500/-
00076 04543 05347 45560 49610
49660 55236 73714 89361 95580
4th Prize Rs.200/-
0955 1552 1727 2432 5074 6403 6819
7547 7713 8504
5th Prize Rs.100/-
0369 0583 1406 2063 3520 4249 4876
6131 6692 6980
6th Prize Rs.50/-
0024 1287 2730 4153 6002 7905 8947
0056 1292 2742 4296 6700 7925 9044
0059 1298 2853 4297 6714 8010 9152
0074 1320 2993 4387 6767 8075 9383
0110 1392 3054 4506 7093 8190 9401
0401 1448 3083 4585 7186 8430 9690
0447 1593 3129 4770 7288 8461 9796
0643 1788 3296 4845 7323 8620 9876
0702 1837 3320 5081 7348 8629 9929
0709 1841 3627 5175 7413 8746 9949
0764 1919 3730 5435 7507 8799
1012 2220 3735 5600 7608 8824
1034 2263 3855 5606 7745 8839
1104 2282 3929 5776 7798 8844
1197 2436 4093 5999 7850 8885

**DAY - DEAR SERIES Dr No:189**
1st Prize Rs.100000/- 724530
2nd Prize Rs.7000/- 70420
3rd Prize Rs.3500/-
15862 31419 37438 41944 43118
47745 68448 78398 88656 89334
4th Prize Rs.200/-
1655 4393 5050 6072 6195 6410 6657
8589 8856 9331
5th Prize Rs.100/-
0910 1169 1438 3432 3780 4109 5763
6116 6155 8899
6th Prize Rs.50/-
0078 2102 3303 4584 6093 7646 8829
0198 2183 3409 4693 6270 7650 9114
0294 2321 3576 4925 6511 7762 9289
0345 2329 3660 4929 6512 7878 9441
0474 2350 3733 5225 6542 7997 9558
0552 2375 3765 5282 6723 8007 9596
0986 2534 3876 5352 6883 8109 9635
1047 2582 4147 5408 7058 8293 9710
1050 2720 4166 5483 7165 8304 9850
1155 2737 4310 5547 7298 8375 9978
1357 2742 4428 5575 7301 8414
1615 2809 4489 5783 7363 8458
1810 3048 4495 5787 7444 8489
1892 3250 4538 6037 7503 8619
1934 3283 4564 6083 7520 8657

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:03/06/23

**DAY - THANGAM SERIES Dr No:189**
1st Prize Rs.100000/- 414484
2nd Prize Rs.7000/- 52263
3rd Prize Rs.3500/-
17333 36152 43021 57836 67957
68318 73010 74364 86113 91888
4th Prize Rs.200/-
0552 0699 0874 1361 2514 5911 7233
7656 8989 9296
5th Prize Rs.100/-
0446 1234 1739 2146 5782 6529 7127
7781 8302 9171
6th Prize Rs.50/-
0012 1082 2473 3525 5405 7013 8652
0288 1149 2612 3595 5530 7043 8700
0305 1164 2627 3633 5548 7073 8814
0416 1303 2701 3656 5701 7118 9266
0457 1458 2889 3686 5762 7372 9544
0463 1560 3041 3708 5867 7460 9546
0612 1779 3115 3806 5946 7663 9551
0666 1824 3117 4132 6082 7760 9698
0685 1875 3198 4248 6533 7876 9715
0751 1957 3246 4397 6686 7936 9933
0777 2034 3277 4481 6763 7961
0912 2075 3382 4498 6775 8115
0921 2197 3449 4564 6811 8273
0929 2318 3467 4952 6883 8380
1056 2359 3489 5075 6906 8485

**DAY - VAIRAM SERIES Dr No:48**
1st Prize Rs.50000/- 376962
2nd Prize Rs.7000/- 31526
3rd Prize Rs.3500/-
02779 22499 27849 28119 28741
41547 56951 71323 93403 96529
4th Prize Rs.200/-
0020 0214 0340 2030 4736 5421 5429
5808 8121 9077
5th Prize Rs.100/-
0242 0383 1743 2556 3309 7155 7523
7794 8003 8166
6th Prize Rs.50/-
0117 1755 3700 5643 7011 7920 9149
0180 1795 3727 5653 7131 8067 9195
0297 2266 4015 6047 7142 8125 9338
0353 2405 4027 6071 7185 8179 9348
0367 2465 4348 6092 7268 8199 9408
0461 2636 4403 6115 7350 8240 9415
0560 2676 4537 6326 7487 8260 9560
0720 2763 4620 6344 7489 8267 9731
0934 2785 4657 6390 7544 8270 9893
0960 2905 4852 6400 7562 8313 9970
1119 3086 4990 6437 7570 8428
1200 3199 5084 6568 7580 8465
1267 3472 5147 6594 7610 8693
1346 3496 5150 6685 7818 9063
1730 3520 5478 6737 7875 9116

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:03/06/23

**DAY - NALLANERAM SERIES Dr No:189**
1st Prize Rs.50000/- 445742
2nd Prize Rs.7000/- 47212
3rd Prize Rs.3500/-
04844 08247 27711 28553 35230
64688 68267 71280 80456 83799
4th Prize Rs.200/-
0649 0967 2620 4299 5686 6890 7940
8770 9471 9754
5th Prize Rs.100/-
2255 2771 3086 3477 3591 4565 5550
5938 6237 8450
6th Prize Rs.50/-
0042 1466 2458 3520 5184 6931 9393
0075 1478 2460 3585 5315 7159 9459
0235 1502 2464 3664 5428 7304 9590
0304 1585 2606 3686 5458 7338 9615
0311 1679 2683 4018 5471 7532 9794
0524 1817 2737 4109 5567 7791 9802
0582 1823 2757 4139 5568 7835 9831
0683 1826 2896 4202 5570 8159 9840
0745 1845 2930 4233 5907 8300 9939
0812 1918 2960 4365 5931 8545 9991
0854 2125 3059 4426 6031 8614
0876 2236 3196 4678 6294 8824
1116 2321 3278 4766 6340 8954
1202 2342 3308 5062 6540 9140
1427 2356 3351 5113 6828 9248

**DAY - MANI SERIES Dr No:48**
1st Prize Rs.50000/- 699413
2nd Prize Rs.7000/- 99101
3rd Prize Rs.3500/-
02011 03286 20359 32106 39285
60202 63996 80073 86870 91612
4th Prize Rs.200/-
0182 0864 1352 1722 2345 3076 7462
8745 9027 9323
5th Prize Rs.100/-
1058 3009 3259 3424 5628 6910 7555
7608 7933 9607
6th Prize Rs.50/-
0064 1457 2417 3403 5424 6937 8846
0082 1708 2458 3604 5472 6993 8953
0093 1755 2488 3612 5529 7044 8959
0154 1794 2499 3668 5673 7063 9097
0191 1894 2606 3766 5753 7183 9206
0445 1907 2775 3803 5828 7838 9354
0526 1939 2784 4074 6251 7845 9427
0571 2056 2829 4193 6273 7940 9518
0617 2065 2945 4274 6314 8078 9679
0755 2172 3093 4290 6439 8084 9959
0997 2248 3182 4373 6513 8161
1308 2354 3248 4486 6538 8307
1360 2357 3308 4732 6600 8414
1412 2377 3380 5049 6714 8498
1448 2408 3382 5179 6805 8593

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:03/06/23

**DAY - KUMARAN SERIES Dr No:189**
1st Prize Rs.50000/- 155712
2nd Prize Rs.7000/- 43903
3rd Prize Rs.3500/-
00596 07910 12665 16855 58535
60266 66788 79872 81571 84624
4th Prize Rs.200/-
0250 1909 2285 2541 5432 6341 6462
6814 7648 7978
5th Prize Rs.100/-
0007 0745 0821 0873 0902 5812 6678
7118 9141 9680
6th Prize Rs.50/-
0022 1144 2291 3692 5501 7479 9152
0126 1183 2312 3899 5670 7576 9207
0195 1246 2372 4224 5846 7668 9216
0326 1281 2374 4231 5984 7780 9390
0359 1327 2498 4270 6005 7791 9422
0421 1592 2607 4337 6120 7797 9710
0440 1628 2746 4711 6236 8096 9835
0457 1739 2799 4769 6484 8130 9852
0629 1788 2933 4795 6712 8302 9925
0632 1903 2999 4843 6761 8439 9995
0799 1992 3131 5064 6869 8569
0855 2005 3331 5079 7086 8597
0880 2065 3514 5295 7110 8684
1031 2127 3594 5378 7273 8873
1102 2157 3610 5473 7459 9116

**DAY - VISHNU SERIES Dr No:189**
1st Prize Rs.50000/- 176929
2nd Prize Rs.7000/- 67126
3rd Prize Rs.3500/-
01368 29320 29902 32077 39223
45171 62102 64331 71521 81945
4th Prize Rs.200/-
0130 1885 2320 2327 2415 3818 4008
6732 9093 9851
5th Prize Rs.100/-
0768 0990 1597 1675 2168 3353 3814
6201 6947 9847
6th Prize Rs.50/-
0100 1577 3282 4742 6881 8025 9512
0109 1616 3614 4877 6926 8195 9551
0117 1921 3617 4886 7045 8241 9601
0320 2093 3726 5366 7348 8286 9627
0389 2432 3741 5376 7352 8473 9837
0451 2478 3935 5494 7381 8492 9929
0453 2495 3991 5666 7432 8564 9940
0530 2511 4004 5825 7519 8570 9948
0536 2737 4017 6376 7626 8666 9962
0594 2775 4046 6389 7732 8691 9971
1036 2902 4168 6414 7771 8736
1043 2994 4393 6510 7834 8912
1196 3085 4603 6744 7847 9071
1356 3150 4728 6775 7886 9400
1529 3196 4731 6800 7924 9476

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:03/06/23

**SWARNALAXMI SERIES Dr No:189**
1st Prize Rs.50000/- 816514
2nd Prize Rs.7000/- 49906
3rd Prize Rs.3500/-
16239 27344 38442 49515 51740
62430 73544 73801 84997 95447
4th Prize Rs.200/-
1110 2181 2816 2872 3599 4671 6134
6890 8867 9608
5th Prize Rs.100/-
0837 1252 2411 2465 3418 5474 6430
7290 7531 9484
6th Prize Rs.50/-
0116 1974 3157 4741 6438 8050 9565
0125 2029 3293 4835 6571 8250 9624
0196 2309 3322 4860 6859 8257 9641
0302 2315 3403 4893 7058 8270 9650
0510 2343 3538 4946 7105 8295 9739
0585 2359 3619 5111 7149 8521 9741
0783 2382 3740 5238 7314 8988 9800
0821 2443 3890 5636 7410 8995 9843
0838 2452 4084 5726 7500 9005 9886
1085 2873 4186 5860 7506 9041 9888
1193 2910 4246 5975 7584 9090
1316 2915 4325 6031 7776 9107
1576 2961 4496 6328 7824 9111
1871 3086 4509 6366 7893 9300
1947 3153 4610 6404 7966 9544

**DAY - LION SERIES Dr No:48**
1st Prize Rs.50000/- 315160
2nd Prize Rs.7000/- 37904
3rd Prize Rs.3500/-
15803 26316 37190 48615 59325
59942 61370 72419 83281 94537
4th Prize Rs.200/-
0006 3471 3573 3845 3906 5519 6884
7214 7501 8097
5th Prize Rs.100/-
0649 1434 1865 2500 2702 3521 6183
6665 9068 9448
6th Prize Rs.50/-
0198 1841 3589 4825 6126 7770 9430
0294 2027 3761 4877 6327 7878 9487
0455 2063 3867 4936 6668 8176 9626
0759 2209 3959 5003 6882 8495 9671
0972 2420 4046 5037 6917 8631 9754
1076 2437 4080 5106 6999 8680 9829
1190 2529 4184 5384 7019 8857 9854
1212 2588 4201 5444 7039 8867 9879
1221 2748 4218 5451 7053 9007 9915
1233 2801 4298 5597 7310 9060 9958
1315 2879 4365 5792 7371 9176
1515 3125 4547 5806 7390 9180
1618 3263 4548 5904 7544 9200
1625 3350 4757 5917 7666 9343
1688 3586 4793 6035 7763 9394

## వారం - వర్జ్యం

**4-6-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
పూర్ణిమ ఉ.08-59; జ్యేష్ఠ తె.04-28
వర్జ్యం ఉ.10-36 ల 12-09
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలు నిర్వహిస్తారు. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**వృషభం:** ఉద్యోగం లభిస్తుంది. వాహన యోగం. ప్రశాంతత ఏర్పడుతుంది.

**మిథునం:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** ఉద్యోగ సౌఖ్యం. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**కన్య:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు. వ్యాపారులకు లాభం.

**తుల:** అనుకోని ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం.

**వృశ్చికం:** శ్రమ అధికం. ప్రముఖులను సందర్శిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**ధనుస్సు:** ప్రశాంతత లభిస్తుంది. వ్యాపారులకు అధిక లాభాలుంటాయి.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. ధార్మిక చింతన అలవడుతుంది.

**కుంభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభం.

**మీనం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుం టాయి. సామాన్య ధన లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఒడిశా రైలు ప్రమాదంతో
# అధికార యంత్రాంగం అప్రమత్తం



**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జూన్ 3 ప్రభాతవార్త:** ఒడిశా బాలాసోర్ సమీపంలో జరిగిన రైలు ప్రమాదంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ నేతృత్వంలో ఒక బృందాన్ని ఒడిశాకు పంపించారు. ఈ బృందంతో పాటు శ్రీకాకుళం జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ నవీన్ ఆధ్వర్యంలో రెవెన్యూ బృందం కూడా సహాయక చర్యలు చేసేందుకు వెళ్లింది. ఇచ్ఛాపురం నుంచి తహశీల్దార్ గురుప్రసాద్ మరియు డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరిలు జెసితోపాటు వెళ్లారు. శుక్రవారం రాత్రి బాలాసోర్ సమీపంలో గూడ్సు రైలును హౌరా నుంచి చెన్నై వెళ్లే కోరమండల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో 12 బోగీలు బోల్తా పడ్డాయి. డౌన్‌లైన్‌లో యశ్వంత్‌పూర్ నుంచి హౌరా వైపు వెళ్తున్న మరో సూపర్‌ఫాస్ట్ రైలు పడి ఉన్న బోగీలను ఢీకొనడంతో మరో నాలుగు బోగీలు బోల్తా పడ్డాయి. రెండు ప్రమాద సంఘటనల్లో మూడు రైళ్లు ఢీకొనగా ఇప్పటి వరకు అందిన ప్రాథమిక సమాచారం మేరకు 293 మంది మృతి చెందినట్లు తెలిసింది. మరో 900 మంది గాయపడినట్లు సమాచారం.

ప్రయాణీకుల్లో 263 మంది వరకు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు రిజర్వేషన్ చేసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమై సహాయక చర్యలు చేసేందుకు సిద్ధపడింది. అంబులెన్స్‌లు, ఫైర్‌సర్వీసులను సిద్ధంగా ఉంచింది. జిల్లా కేంద్రంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసింది.

ఇప్పటికే ఆమదాలవలస రైల్వేస్టేషన్‌లో కంట్రోల్ రూం ఉండగా జిల్లా కేంద్రంలో కూడా కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి చికిత్స అందించేందుకు వైద్యబృందాన్ని కూడా తరలించారు. ప్రభుత్వం ఎంత ఖర్చయిన పెట్టేందుకు ముందుకు రావడంతో జిల్లా నుంచి 104, 108 వాహనాలను కూడా తరలించారు. 170మంది తెలుగు ప్రయాణీకులలో మృతి చెందినవారు, గాయపడిన వారు, తప్పిపోయిన వారి వివరాలు సేకరిస్తున్నారు. అవసరమైతే క్షతగాత్రులను తరలించేందుకు హెలికాప్టర్లును కూడా వినియోగించి వాయు మార్గంలో తరలించేందుకు సిద్ధం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో సూపరింటెండెంట్ స్థాయి అధికారులతో షిఫ్టుల వారీగా కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. 08942240557/286213/286245 నెంబర్లను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే కొంత మంది ప్రయాణీకులతో శనివారం విశాఖపట్నం వరకు 263 మందిని తరలించారు. బూర్జ మండలం లంకాం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ కుటుంబం రేణిగుంట నుంచి హౌరానకు రైలులో బయలుదేరారు. మార్గ మధ్యంలో స్వగ్రామానికి వెళ్లాలని ఆమదాలవలస స్టేషన్‌లో ప్రయాణం క్యాన్సిల్ చేసుకుని మనసు మార్చుకుని దిగిపోవడంతో అదే ట్రైనుకు ప్రమాదం జరిగిన సంఘటన తెలుసుకుని ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

హౌరా నుంచి వచ్చే హౌరా చెన్నై సూపర్‌ఫాస్ట్ మెయిల్, హౌరా సికింద్రాబాద్ ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లను మాత్రమే రద్దు చేశారు. మిగిలిన రైళ్లను టాటానగర్ మీదుగా మళ్లిస్తున్నారు. భువనేశ్వర్ నుంచి రైళ్ల రాకపోకలు యథావిధంగా సాగుతున్నాయి. ఇంత పెద్ద ఘోర ప్రమాదం సంభవించడంతో తెలుగు రాష్ట్రాల ప్రయాణీకులు అధికంగా ఉండడంతో వారి ఆచూకీ కోసం ఆందోళన చెందుతున్నారు.



## ముత్యపుకవచంలో మెరిసిన మలయప్ప

**తిరుమల, జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో జ్యేష్టమాసంలో వేదోక్తంగా జరిపించే జ్యేష్టాభిషేకాల్లో రెండవరోజు శనివారం ఉదయం ఆలయంలోని సంపంగి ప్రాకారంలో శాస్త్రోక్తంగా వేదపారాయణదారులు మహాశాంతి హోమం నిర్వహించారు. ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు ఉభయ దేవేరులు,మలయప్పస్వామికి అభిదేయక అభిషేకం కన్నులపండుగా జరిపించారు. అభిషేకం అనంతరం మలయప్పస్వామి ఉత్సవర్లుకు ముత్యపు కవచం సమర్పణచేశారు. సాయంత్రం సహస్ర దీపాలంకార సేవలో ఉత్సవర్లు ముత్యపు కవచంలోనే ముగ్ధమనోహారంగా దర్శనమిచ్చారు. ఆలయ మాఢవీధుల్లో గోవింద నామస్మరణల నడుమ ప్రదక్షణగా తీసుకువచ్చారు. ఆలయంలోనికి చేర్చి ఆస్థానం నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం
### ముగిసిన గోవిందరాజుని బ్రహ్మోత్సవం

**తిరుపతి, జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు అత్యంత వేడుకగా జరిగిన బ్రహ్మోత్సవాల్లో చివరగా శనివారం ఉదయం కపిలతీర్థంపుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం నిర్వహించారు.

ఉదయం గోవిందరాజస్వామి ఆలయం నుండి ఊరేగింపుగా మంగళవాయిద్యా నడుమ బయలు దేరిన ఉత్సవర్లు, చక్రత్త్వాళ్వార్‌ను కపిలతీర్థం పుష్కరిణి వద్దకు వేంచేపుచేశారు. అక్కడ పాలు, పెరుగు, తేనె,చందనం, కొబ్బరిజలంతో విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం భక్తులు కూడా స్వామివారి చక్రత్తాళ్వార్‌తో పుణ్య స్నానాలాచరించారు.

అనంతరం టిటిడి పరిపాలన భవనం ఎదురుగా ఉన్న పిఆర్ తోటకు వేంచేసి సాయంత్రం ఊరేగింపుగా బయలుదేరి స్వామివారు బంగారు తిరుచ్చిపై ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.



## 10వ తేదీ మలివిడత 'స్వచ్ఛ శ్రమదానం'
### కార్యాచరణ సిద్ధంచేసుకుంటున్న టిటిడి

**తిరుమల,జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** "సుందర తిరుమల శుద్ధతిరుమల" కార్యక్రమంలో భాగంగా తిరుమల ఘాట్‌రోడ్లు పరిసరాలు, కాలినడక మార్గాలు పరిసరాల్లో ఏళ్ళతరబడి పేరుకుపోయి నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లా యంత్రాంగం సంయుక్తంగా చేపట్టే "స్వచ్ఛశ్రమదానం"కార్యక్రమానికి మలివిడత సిద్ధమవుతున్నారు. ప్రతినెలా రెండవశనివారం స్వచ్ఛశ్రమదానం చేపట్టాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పిరమేశ్వరరెడ్డి నిర్ణయించిన విషయం విదితమే. తొలిసారిగా తిరుమల రెండవ, మొదటి ఘాట్‌రోడ్లతోబాటు అలిపిరి,శ్రీవారిమెట్టు కాలినడక మార్గాల్లో సుమారుగా 2వేలమంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఐక్యంగా ముందుకు వచ్చి మే 13వతేదీ శ్రమదానం చేశారు. ఒక్కరోజే మొదటిఘాట్‌రోడ్డు(డౌన్‌రోడ్డు)లో 582 సంచులు, రెండోఘాట్‌రోడ్డు(అప్‌రోడ్డు) 686 సంచులు, అలిపిరి నడకమార్గంలో 296సంచులు, శ్రీవారిమెట్టు నడకమార్గంలో 66 సంచులు మొత్తం 1590 సంచులలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. మళ్ళీ రెండవ మలి విడత శ్రమదానం కోసం ఈనెల 10వతేదీ టిటిడి సిద్ధమవుతోంది. పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకొండలను పరిశుభ్రంగా, పవిత్రంగా ఉంచేందుకు ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో ఏళ్ల తరబడి పడేసిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త విరివిగా పేరుకుపోయింది. ప్లాస్టిక్ సీసాలు, నాన్ డీ గ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను ఏరివేసేలా చూస్తారు.

## మొదటి ఘాట్‌లో వేగ నియంత్రణకు 'స్పీడ్‌గన్'!




### ప్రమాదాల నివారణే లక్ష్యంగా టిటిడి చర్యలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల మధ్య వందసంవత్సరాల క్రిందట ఏడుకొండలకు నిర్మించిన తొలిఘాట్‌రోడ్డు(మొదటి ఘాట్)పై ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా అనేక చోట్ల ఆటోమేటిక్ స్పీడ్‌గన్‌లు ఏర్పాటు దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణమవుతున్న ప్రతిరోజూ వేలసంఖ్యలో యాత్రికుల వాహనాలు తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో ప్రమాదాలకు గురవుతున్నాయి. కొందరు బయటి రాష్ట్రాలకు చెందిన యాత్రికుల వాహనాల డ్రైవర్లు ఘాట్‌లో అవగాహన లేకపోవడం, మలుపుల వద్ద వాహనాన్ని తిప్పే సమయంలో ఇంజిన్ ఆఫ్‌చేసుకుని న్యూట్రల్‌లో (వాహనం స్టార్టింగ్‌లో)దిగుతుండటం ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. ఇదే విషయాన్ని తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ రవాణా విభాగం సిబ్బంది కూడా ధృవీకరించారు. ఇటీవల వరుసగా వారంరోజుల్లో మూడు ప్రమాదాలు మొదటి ఘాట్‌లోనే జరగడంతో టిటిడి అధికారులు కూడా ఆందోళన చెందాల్సిన పరిస్థితి వచ్చింది. తిరుమల నుండి తిరుపతికి మొదటిఘాట్ సుమారు 18కిలోమీటర్లు దూరం. ఈ ఘాట్‌పై ఏ వాహనమైనా దాదాపు 40నిమిషాలు పాటు ప్రయాణించాల్సి ఉంది. అయితే కొందరు యాత్రికుల వాహనాల డ్రైవర్లు, తిరుపతి,తిరుమలకు చెందిన ట్యాక్సీల డ్రైవర్లు వేగంగా వాహనాలు నడుపుతున్నారు. సమయపాలన పాటించకపోతుండటంతో సుడులుతిరిగే మలుపుల వద్ద ప్రమాదాలకు గురవుతున్నాయి. మొదటిఘాట్‌లో ప్రధానంగా 1వ మలుపు, 7వ మైలువద్ద, 28వ మలుపు, 35వ మలుపు, 33వ మలుపు, గరుడ ఆకారం ఆర్చి,11వ మలుపు ప్రాంతాల్లో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇక్కడ ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా వాహనాలు అదుపుతప్పి పక్కన ఉన్న రైలింగ్‌లను, రక్షణగోడలను ఢీకొని బోల్తాపడుతున్నాయి. అయితే ఘాట్‌లో వాహనాలు ప్రయాణించాల్సిన స్పీడ్ లిమిట్‌పైగానీ, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ వాడటంపై జాగ్రత్తలు పాటించడంలేదు. ఘాట్‌రోడ్డులో ఇటీవల ప్రమాదాలు జరుగుతుండటంతో వేగనియంత్రణకు ఆటోమేటిక్ స్పీడ్‌గన్‌లు, మీటర్లు ఏర్పాటు చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి నిర్ణయించారు. ఈ ఆధునిక చర్యలు తీసుకుంటే తప్ప వాహనాల వేగనియంత్రణ అమలుచేయడంలో, ప్రమాదాలు జరగకుండా చూడటంలో ఇబ్బందులు ఉండవనేది రవాణాశాఖ అధికారుల అభిప్రాయం కూడా.

**40 కిలోమీటర్లు వేగం నియంత్రణ!:**

తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌ను బ్రిటీష్‌కాలంలోనే నిర్మించారు. ఈ ఘాట్‌లో 1984వ సంవత్సరం వరకు కొండకు రాకపోకలు సాగించేవి. అప్పట్లో ప్రమాదాలు పెద్దగా జరిగేవి. ఆ తరువాత ప్రమాదాలు జరగకుండా ఆర్టీసి తక్కువ సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సులను నడిపింది. తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో సుడులు తిరిగే మలుపులు...ప్రతి మలుపు ప్రమాదకరమే. దీనికి తోడు వాహనాల డ్రైవర్లు నియంత్రణ లేని వేగంతో నడుపుతుండటంతో అనుభవం లేని వాళ్లు మొదటి ఘాట్‌లో ప్రమాదాలకు కారణంగా మారుతున్నారు. ఘాట్‌లో వాహనాలు ఇనుప రైలింగ్‌లను,రక్షణగోడలను ఢీ కొని అదుపుతప్పి బోల్తాపడటం, కాల్వల్లోకి ఒరిగిపోవడం సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. వారంరోజుల క్రిందట కర్నాటకకు చెందిన టెంపో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపడంతో ఘాట్‌లో అవగాహన లేక 28వ మలుపువద్ద వేగనియంత్రణ చేయలేక రైలింగ్‌ను ఢీ కొంది.

తిరుపతికి దిగే వాహనచోదకులు 40 కిలోమీటర్లు వేగంమించి వాహనాలను నడపరాదు. దిగే సమయం కూడా దాదాపు 40నిమిషాలు పాటు తిరుమల జిఎన్‌సి నుంచి అలిపిరి వరకు చేరుకోవాలి. అయితే చాలావరకు తిరుమలకు వస్తున్న యాత్రి కుల వాహనాల డ్రైవర్లు సాధారణరోడ్లపై వాహనాలను నడిపే రీతిలోనే ఘాట్‌లోనూ వేగంగా నడుపుతుండటం జరుగుతుంది. దీనివల్ల మలుపుల వద్ద వేగాన్ని నియంత్రించలేక రైలింగ్‌లను, పిట్టగోడలను ఢీకొని కాల్వలోకి ఒరిగి పోతున్నాయి.ఈ పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై టిటిడి ,తిరుమల ట్రాఫిక్ పోలీసులు ఇప్పుడు దృష్టి సారించి స్పీడ్‌గన్‌లు ఏర్పాటుదిశగా చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఎవరైనా నిర్ణీత వేగందాటితే ఆ వాహనాలను తిరుమలకు నో ఎంట్రీ చేసేయాలనే నిర్ణయానికి వచ్చారు.

## త్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల
### నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్త,ప్రతినిధి:** రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని త్రిపుల్ ఐటీల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ శనివారం విడుదల చేసారు.విశ్వవిద్యాలయం చాన్సలర్ ఆచార్య కేసీరెడ్డి జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 4 నుంచి ప్రారంభమవుతుంది. అప్లికేషన్లు స్వీకరణకు ఆఖరు తేది ఈ నెల 26వ తేదిగా నిర్ణయించారు.5వ తేది నుంచి 7వతేది వరకు వివిధ కేటగిరిలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలిస్తారు. ఎక్స్ సర్వీస్‌మెన్, స్పోర్ట్సు, దివ్యాంగులు,బారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఎన్‌సీసీ కేటగిరిల పరిధిలో విద్యార్థులను ప్రవేశాలకు ఎంపిక చేస్తారు.తాత్కాలిక ఫలితాలను జూలై13వ తేదిన ప్రకటిస్తారు.నూజీవీడు త్రిపుల్ ఐటీలో జూలై21,22 తేదీలల్లో, ఆర్కేవ్యాలీ (ఇడుపుల పాయ)లో జూలై 21,23 తేదీల్లో, ఒంగోలులో జూలై 24,25 తేదిల్లో ప్రాంగణంలో జూలై 24,25 తేదీల్లో ఇడుపులపాయ,శ్రీకాకుళం ప్రాంగణంలో జూలై 24,25 తేదీల్లో ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతులు ఆయా త్రిపుల్ ఐటీల్లో ప్రారంభమవుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివిన విద్యార్థులకు 4శాతం డిప్రివేషన్ స్కోర్‌ను జోడించి మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తామని వివరించారు.

ఒక్కో క్యాంపస్‌లో ఉన్న 1000సీట్లుకు అదనంగా ఈడబ్ల్యూఎస్ కోటాలో మరో 100 సీట్లును భర్తీ చేస్తామన్నారు.నాలుగు క్యాంపస్‌ల్లో కలిపి 4,400ల సీట్లు భర్తీ చేస్తామని,ఇందులో 85శాతం సీట్లు ఎపి అభ్యర్థులకు,15శాతం సీట్లు తెలంగాణా, ఎపి విద్యార్థులకు ఓపెన్ మెరిట్ కింద కేటాయిస్తారు,వీటికి అదనంగా ఇతర రాష్ట్రాల విద్యార్థులకు 5శాతం సూపర్ న్యూమరరీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.ఈ కోటాలో చేరే వారు ఏడాదికి రూ.1.50లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.

## ముక్కంటీశుని ఆలయం: శివనామస్మరణతో పునీతం

**శ్రీకాళహస్తి, జూన్ 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామ స్మరణతో పునీతమైంది. అంతేకాకశనివారం కావటంతో శనీశ్వరుని ఆలయం వద్ద, అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు ముస్తాబుచేసారు. శనీశ్వరుని విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి.ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.

తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమేజనం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం.

## 62 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
### మూడు కేసుల్లో ఐదుగురు అరెస్టు



**రాజంపేట, జూన్ 3 ప్రభాతవార్త :** కడప జిల్లా సిద్దవటం, రాజంపేట, తంబళ్లపల్లి ప్రాంతాల్లో జరిగిన మూడు సంఘటనల్లోల 62 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకోవడంతో పాటు, 5గురు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. కర్నూలు రేంజి డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీలు మురళీధర్, చెంచురాజు ఆధ్వర్యంలో మూడు బృందాలు శుక్రవారం నుంచి కూంబింగ్ చేపట్టాయి. రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్.ఐ. కృపానంద టీమ్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ మౌనికతో కలిపి సిద్దవటం రేంజ్, ముత్తుకూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం 4 గంటల సమయంలో దబ్బకోన ఫారెస్టు ఏరియా చేరుకునే సరికి కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకొని వెళ్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టగా దుంగలను పడేసి చీకట్లో పారిపోయారు. అయితే 5గురిని పట్టుకోగలిగారు. పట్టుబడిన వారిని నెల్లూరు జిల్లా మర్రిపాడుకు చెందిన చిల్పం సాంబయ (44), యడమకంటి రమణయ్య (53) కడప జిల్లా కుంటగిరికి చెందిన ముద్దా నరసింహులు (46), ఖాజీపేటకు చెందిన నక్కా వెంకటేష్ (62), బందేవేల్ టౌన్‌కు చెందిన వనం చెన్నయ్య (70)లను అరెస్టు చేశారు. వీరి నుంచి 753 కిలోల బరువు గత 26 ఎర్ర చందనందుంగలు, ఒకమోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఆర్ఐ కె.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ టీమ్ అన్నమయ్య జిల్లా పుల్లంపేట తుమ్మలబైలు సెక్షన్ నుంచి కూంబింగ్ చేపట్టారు. కరుకుఏరు ప్రాంతం వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకొని వెళ్తూ కనిపించారు. వీరిని హెచ్చరించి చుట్టుముట్టే లోపు దుంగలను పడేసి పారిపోయారు. ఆ ప్రాంతంలో 8 ఎర్రచందనం దుంగలు లభించాయి. మరో సంఘటనలో ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్ టీమ్ పోరుమామిళ్ల మండలం, తంబళ్లపల్లి సెక్షన్ నుంచి కూంబింగ్ చేపట్టారు. నాగలకుంట్ల పోస్టు, రామేశ్వరం గ్రామంలో రాచకొండ రామయ్య ఇల్లు గ్రామం చివర ఉండటంతో అనుమానం వచ్చి అక్కడకు చేరుకున్నారు. టాస్క్‌ఫోర్సు సిబ్బందిని చూసిన రామయ్య అక్కడ నుంచి పారిపోయాడు.అతను ఇది వరకు ఫారెస్టు వాచర్‌గా పనిచేసి నట్లు తెలుసు కున్నారు.

ఇంట్లో సోదా చేయగా 28 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 62 ఎర్రచందనం దుంగల విలువ రూ.60లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ మూడు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌లో నమోదు చేయగా, సిఐ బాలకృష్ణ, ఎస్.ఐ. మోహన్‌నాయక్ విచా రిస్తున్నారు. ఈ ఆపరేషన్లలో పాల్గొన్న బృందా లకు డిఐజి సెంధిల్‌కుమార్ రివార్డులు ప్రకటించారు.

## శ్రీవారి ఆలయం తరహాలోనే టిటిడి ఆలయాల్లో పరిశుభ్రత
### జెఇఒ వీరబ్రహ్మాం

**తిరుమల,జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పరిశుభ్రత పాటించే విధానాన్ని టిటిడి ఆలయాలన్నిటిలోనూ అమలుచేయాలని తిరుపతి జెఇఒ వీరబ్రహ్మాం అధికారులను ఆదేశించారు. టిటిడి అనుబంధ ఆలయాల్లో, సమాచార కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ మంచిగా ఉండాలన్నారు. శనివారం ఆయన వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆలయాల అధికారులతో మాట్లాడారు. ఆలయాల్లో ప్లాస్టిక్ నీళ్ళసీసాలు, సంచులు, ప్రసాదం కప్పులు ఎప్పటి కప్పుడు తోలగించాలన్నారు. ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఆలయంలో ఆలయ పనివేళలు, స్వామివారి ఉత్సవ విశేషాలు భక్తులకు తెలిసేలా సూచికబోర్డులు ఉంచాలన్నారు. అలాగే ఎండిన,మోడైన చెట్లను, శిధిలావస్థకు చేరుకున్న భవనాలను గుర్తించి వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయాల్లో విద్యుత్ వైర్ల ప్రమాదాలు జరగకుంఠ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయాల్లో అన్నప్రసాదం దాతలను ప్రోత్సహించాలని కోరారు.

## ఉద్యోగ విరమణ చేసిన రైల్వే కార్మికులకు బకాయిల చెల్లింపు



ఉద్యోగ విరమణ గావించిన వారికి బకాయిలను చెల్లిస్తున్న సీనియర్ డిపిఒ జయశంకర్ చౌహాన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 3 ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఈ ఏడాది మే మాసంలో సాధారణ/అసాధారణ కారణాల ద్వారా ఉద్యోగ విరమణ పొందిన వారిఇక సీనియర్ డిపిఒ జయశంకర్ చౌహాన్, రూ.30.95 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించారు. డిఆర్ఎం కె.వెంకట రమణారెడ్డి, ఎడిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్‌ల ఆదేశాల మేరకు సీనియర్ డిపిఒ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబుల స్వీయ పర్యవేక్షణలో పర్సనల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది బకాయిల చెల్లింపు ప్రక్రియను కేవలం రెండే రెండు రోజుల కాల వ్యవధిలో పూర్తిగావించి శనివారం స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో అడంబరంగా జరిగిన కార్యక్రమంలో మేమాసంలో ఉద్యోగ విరమణ గావించిన వారికి బకాయిలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని పర్సనల్ బ్రాంచి ఘనంగా నిర్వహించింది.

ఈ సందర్భంగా సీనియర్ డిపిఒ జయశంకర్ చౌహాన్ మాట్లాడుతూ.. ప్రతి రైల్వే ఒద్యగి ఏదో ఒక రోజు తన సర్వీసును పూర్తి చేసుకుని ఉద్యోగ విరమణ గావించాల్సిందే అని పేర్కొన్నారు. సుదీర్ఘ కాలంలో తాము సర్వీసులో రేయింబవళ్లు కష్టపడి అహర్నిశలు శ్రమించి సంపాదించు కున్న తమ స్వార్జిత కష్టఫలాన్ని అత్యాశకు పోకుండా, కేంద్ర ప్రభుత్వ బా ్యంకులలో భద్రపరుచుకోవాలని సూచించారు. డివిజన్ పరిధిలో మే మాసంలో సాధారణ ఉద్యోగ విరమణ గావించిన 58 మంది రైల్వే సిబ్బందికి రూ.27కోట్లు, 42 లక్షల, 67 వేల, 997లను, అలాగే అసాధారణ పద్దతుల ద్వారా ఉద్యోగ విరమణ గావించిన మరో 10 మందికి సంబంధించి మరో రూ.03 కోట్లు, 53 లక్షల, 14వేల, 582లను కలిపి మొత్తం 68 మందికి రూ.30 కోట్లు, 95 లక్షల, 82 వేల, 579 రూపాయల బకాయిలను చెల్లించారు. అలాగే ఉద్యోగ విరమణ అనంతరం రైల్వే శాఖ రిటైర్ అయిన వారికి కల్పిస్తున్న సౌకర్యాలను, సదుపాయాలకు సంబంధించిన వివరాలతో కూడిన ప్రత్యేక కిట్లను, మెమెంటో జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో డిపిఒ సెల్వకుమార్, ఏపిఒ జి.వలీ, ఎడిఎఫ్ఎం రవికుమార్, పర్సనల్ అకౌంట్స్ విభాగాలకు సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4-6Pg4 :Layout 1 6/4/23 12:21 AM Page 1



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 22 వరకు 21 రోజుల పాటు నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఒక్కోశాఖకు ఒక రోజును కేటాయించారు. విద్యాశాఖకు జూన్ 20నవిద్యా దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. బడిబాటలో భాగంగానే దశాబ్ది ఉత్సవాలను కూడా కొనసాగించనున్నారు. జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని జిల్లాస్థాయిలో నిర్వహించే కవి సమ్మేళనంలో ఉపాధ్యాయులు పాల్గొనాలని సూచించారు. జూన్ 12న నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే తెలంగాణరన్‌లో విద్యార్థులు,ఉపాధ్యాయులు విద్యాశాఖ కార్యక్రమాలకు సంబంధించిన ప్లకార్డ్స్‌ను ప్రదర్శించాలి. జూన్ 13న నిర్వహించే మహిళా సదస్సులో మహిళా ఉపాధ్యాయులు పాల్గొనాలి. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించాలని పేర్కొన్నారు. జూన్ 18న నిర్వహించే తెలంగాణ మంచినీళ్ల పండుగలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫిల్టర్ బెడ్స్, వాటరన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనాలి. జూన్ 19న నిర్వహించే తెలంగాణ హరితోత్సవంలో అన్నిపాఠశాలల్లో మొక్కలు నాటాలి. జూన్ 20న తెలంగాణ దినోత్సవం నిర్వహించాలి. 22న అమరుల సంస్మరణలో భాగంగా పాఠశాల ప్రార్థనా సమయంలో అమరుల స్మృతిలో 2నిమిషాలు మౌనం పాటించి.. వారి త్యాగాలను ప్రస్తుతించాలని పేర్కొంటూ మార్గదర్శకాలను జారీ చేశారు.



# సమస్యలతో ప్రారంభమైన విద్యా సంవత్సరం

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం అయింది. అయితే 10వ తరగతి విద్యార్థులకు ప్రస్తుతం వేసవి సెలవులు కొనసాగుతున్నాయి. కానీ ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రం నిన్నటి నుంచి బడిబాట కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ నెల 9 వరకు బడిబాట కార్యక్రమం కొనసాగనుంది. ఆ తరువాత 10వ తేది రెండో శనివారం, 11 ఆదివారం సెలవులు. జూన్ 12 నుంచి పాఠశాలలు కూడా పునః ప్రారంభం కానున్నాయి. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు సమస్యలతో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాల్సి వస్తుంది. జూన్ 1నుంచి ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లేకుండానే కాలేజీలు ప్రారంభించారు. ఇక ఈఏడాది జూన్ 1 నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా క్లాసులు ప్రారంభిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ ముందే ప్రకటించారు. అది సాధ్యం కాదని తెలిసి కూడా జూన్ 1 నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులు ప్రారంభిస్తామని అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే మే 31 వరకు రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు కొనసాగాయి. 31 వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు సెలవులు ఉంటే.. అడ్మిషన్లు ఎవరు చేస్తారు,అడ్మిషన్ కావడానికి కాలేజీకి ఎవరు వస్తారు, కాలేజీలు ఓపెన్ చేసి అందులో అడ్మిషన్లు ఇవ్వడానికి సిబ్బంది ఉంటే అడ్మిషన్లు తీసుకోవడానికి విద్యార్థులు వస్తారు. కానీ కాలేజీలకు మే 31 వరకు సెలవులు ఇచ్చి.. జూన్ 1 నుంచి క్లాసులు ప్రారంభిస్తామంటే ఎలా సాధ్యం అవుతుంది. ఇప్పటి వరకు దాదాపు 20 రోజులపాటు రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యాలు తమ కాలేజీల్లో అడ్మిషన్లు చేసుకున్నాయి మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులను సైతం జూన్ 1 నుంచి చాలా చోట్ల ప్రారంభించాయి. కానీ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మాత్రం మొదటి సంవత్సరం విద్యార్థులకే కాదు. పాఠ్యపుస్తకాలు లేకపోవడంతో కాలేజీకి వచ్చిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఖాళీగా కూర్చోవాల్సి వస్తోంది. గత ఏడాది వరకు కాంట్రాక్ట్ లెక్చరర్లుగా కొనసాగిన వారు ఈ ఏడాది మే నెలలో రెగ్యులరైజ్ అయ్యారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 4200 మంది జూనియర్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. గత మూడు రోజుల నుంచి లెక్చరర్లు విద్యార్థులు కాలేజీకి వచ్చి ఖాళీగానే కూర్చుంటున్న పరిస్థితి నెలకొంది. అయితే ఈ ఏడాది ఇంటర్మీడియట్



విద్యార్థులకు ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాల ముద్రణ కొద్ది రోజుల క్రితమే ప్రారంభమైంది.ప్రింటింగ్ పూర్తయి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు చేరడానికి కనీసం నెల రోజులపైనే పట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.పుస్తకాల ప్రింటింగ్ నెలాఖరువరకు పూర్తయితే జులై మొదటి, రెండోవారం వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తి స్థాయిలో అందే అవకాశం ఉంటుంది. ఉచిత పాఠ్యపుస్తకాలతోపాటు, సేల్ బుక్స్ కూడా ప్రింటింగ్ పూర్తి కావల్సి ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలతో పాటు ఎయిడెడ్ కాలేజీల్లో చదివే విద్యార్థులు సుమారు 1.80 లక్షల నుంచి 2 లక్షల వరకు ఉంటారు. వారికి ప్రతి ఒక్కరికీ 5 పుస్తకాల చొప్పున పాఠ్యపుస్తకాలను ఇవ్వాల్సి ఉంటుంది. ఇవి కాకుండా మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో చదివే పిల్లలకు కూడా ఉచితంగానే ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంటుంది. అంటే సుమారు 13 లక్షల పుస్తకాలు అవసరం ఉంటాయి. అలాగే సేల్ కంపోనెట్ బుక్స్‌కూడా ప్రింటింగ్ చేయాల్సి ఉంటుంది. ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో కలిసి సుమారు 6.50 లక్షల నుంచి 7లక్షల వరకు ఉంటారు. వారికి 30 లక్షల నుంచి 35లక్షల వరకు పుస్తకాలు అవసరంఅవుతాయి. ఇవన్నీ సేల్ కంపోనెంట్‌గా ప్రింటింగ్ చేస్తారు.ఇక రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 80 శాతం జూనియర్ కాలేజీల్లో బెల్ కొట్టేవారు లేరు.ఊడ్చేవారు లేరు. పారిశుధ్య సిబ్బంది లేరు.పర్మినెంట్ వాచ్‌మెన్‌లు లేరు. చాలా కాలేజీల్లో పూర్తిస్థాయి కనీస సౌకర్యాలు లేవు. ఇన్ని సమస్యలతో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు తమ 2023-24 విద్యా సంవత్సరాన్ని ప్రారంభించబోతున్నారు. రాష్ట్రంలో 1650 గెస్ట్ ఫ్యాకల్టీని ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేస్తున్నట్టు ప్రభుత్వం గానీ, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ గానీ ఉత్తర్వులు ఇవ్వలేదు. గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం జరగకపోతే కొన్ని సబ్జెక్టులకు లెక్చరర్లు ఉండని పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ సుమారు 15వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల రేషనలైజేషన్ జరిగిన తరువాత ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి అప్పుడు ఉపాధ్యాయుల ఖాళీలను స్పష్టంగా తెలుసుకొని భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే పాఠశాలల రేషనలైజేషన్ ఎప్పటిలోగా పూర్తవుతుందో తెలియదు.గతంలో ఉపాధ్యాయుల కొరతమూలంగా విద్యా వాలంటీర్లను సుమారు రాష్ట్రవ్యాప్తంగా 15 వేలమంది ఉపాధ్యాయులు విద్యావలంటీర్లుగా కొనసాగారు. కానీ కరోనా వచ్చి 2020 నుంచి విద్యా వలంటీర్లను కూడా తీసుకోవడం లేదు.ఇక పాఠశాలల్లో పరిస్థితులు అయితే చెప్పనవసరంలేదు. 70 నుంచి 80 శాతం పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరాలి. అంటే ఎలా చేరుతారని విద్యార్థి సంఘాలు కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.రాష్ట్రంలోనిప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పిస్తూ,మరమ్మత్తులు చేసి ప్రైవేటు స్కూల్స్‌కి ధీటుగా చేయడానికి మన ఊరు- మన బడి,మన బస్తీ- మన బడి పేరుతోపథకంప్రారంభించారు. మొదటి విడతలో సుమారు9213 స్కూల్స్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించారు. వాటిలో ఇప్పటి వరకు 40శాతం పాఠశాలల్లోనే పనులు పూర్తయ్యాయి. వాటిలో కూడా అన్నింటిని ఇంకా ప్రారంభించలేదు.తెలంగాణరాష్ట్రంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 3 నుంచి 17 వరకు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాలవిద్య జారీచేసింది. జూన్ 3 నుంచి 9 వరకు ప్రతి రోజు ఉదయం 7గంటల నుంచి 11 గంటల వరకు ఇంటింటికి ఉపాధ్యాయులు వెళ్లాల్సి ఉంటుంది.గ్రామంలోనిప్రతి ఇంటికి వెళ్లి బడిఈడు పిల్లలు ఎంతమంది ఉన్నారు. వారిలో బడిబయట ఎంతమంది ఉన్నారు. తదితర విషయాలను తెలుసుకోవాల్సి ఉంటుంది. బడిఈడూఉన్న పిల్లలను 1వ తరగతిలోచేర్చాలి. అలాగే అంగన్‌వాడీలో ఉన్న వారిలో1వ తరగతిలో చేర్చడానికి అవకాశం ఉన్నపిల్లలను కూడా స్కూల్‌లో చేర్పించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.ఇక 10వ తేది రెండవ శనివారం,11 ఆదివారం కావడంతో రెండు రోజులు సెలవులుంటాయి. జూన్12నుంచి రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు.జూన్ 12న మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని అమలుచేయాలి. జూన్ 13న ఫౌండేషన్‌లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) తొలిమెట్టును అమలుచేయాలి.జూన్ 14న సామూహిక అక్షరాభ్యాసం చేయించాలి.జూన్ 15న ప్రత్యేక అవసరాలున్న పిల్లలను బడిలో చేర్పించాలి.జూన్16న ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ ప్రాధాన్యతపై అవగాహనను కల్పించాలి. జూన్ 17న బాలిక విద్య ప్రాముఖ్యతను అలాగే కేరీర్‌కు సంబంధించిన దిశానిర్దేశనం చేయాలని బడిబాటకు సంబంధించిన మార్గ దర్శకాలను జారీ చేశారు.ప్రతి ఏడాది బడిబాట కార్యక్రమంలో సుమారు లక్ష నుంచి 1.70లక్షలమంది విద్యార్థులు 1వ తరగతిలో చేరుతున్నారు.రెండు,మూడునెలలు గడిచిన తరువాత వారిలో సుమారు 20వేలనుంచి30వేలవిద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వదిలిపెట్టి ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్నారు. దీంతో ప్రతి ఏడాది బడిబాటఅనంతరం సుమారు1.50లక్షల నుంచి 1.60 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వపాఠశాలల్లో చేరుతున్నారు.●

# కలిసినట్లేనా?

రాజస్థాన్

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలు దగ్గరకొస్తున్న రాజస్థాన్‌లో వ్యూహాలు మారుతున్నాయి. కర్ణాటక తినిపించిన 'స్వీటు' రాజస్థాన్‌లో చేదెక్కకూడదనే భావన కాంగ్రెస్ అధిష్ఠానంలో బాగా కనిపిస్తోంది. అటు బిజెపిలోను అదే పరిస్థితి. జారిపోయిన కర్ణాటకను రాజస్థాన్ రూపంలో తిరిగి చేజిక్కించుకుంటే 'నంబర్' మారకుండా ఉంటుందనేది బిజెపి అభిప్రాయంగా వినిపిస్తోంది. కానీ రెండు పార్టీలలోను 'వర్గపోరు' అధికంగా ఉండడంతో, ఎవరు ముందుకు వెళ్తారన్నది ప్రస్తుతం మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ మధ్య కొన్ని నెలలుగా పెరిగిపోయిన విభేదాలను చూస్తే ఆపార్టీ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే అనిపిస్తుంది. అయితే అందరి అంచనాలను తారుమారు చేస్తూ వారిద్దరు చేతులు కలిపినట్లు గత వారం వచ్చిన వార్తలు బిజెపిని దిగ్భ్రాంతికి గురిచేశాయి. నిజానికి వారిద్దరు ఒక ఒరలో ఇముడని రెండు కత్తులే. పార్టీలో ఆధిపత్యం కోసం ఇద్దరూ యధాశక్తి ప్రయత్నిస్తున్నవారే. ఇద్దరూ కాంగ్రెస్ అధిష్ఠానానికి దగ్గరి వారు కావడంతో, వారిని సముదాయించడం చాలా కష్టమవుతున్నదని అగ్రనాయకత్వం భావిస్తోంది. కర్ణాటకలో సిద్దరామయ్య, శివకుమార్ మధ్య సయోధ్యకు ప్రయత్నించి సఫలీకృతుడైన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అదే ప్రయోగం రాజస్థాన్‌లో కూడా చేయడానికి ప్రయత్నించి దాదాపు సఫలీకృతుడైనట్లే కనిపిస్తోంది. గెహ్లాట్, పైలట్ గతవారం ఖర్గేతో భేటీ అయిన తరువాత ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కలిసి పనిచేస్తామంటూ చేతులు కలపడం తొలుత అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తినా, తర్వాత అందరి ఆనందానికి కారణమైంది. గత సోమవారం (29,మే) గెహ్లాట్, పైలట్ విడివిడిగా ఖర్గేనివాసానికి వచ్చి, కలిసి బయటకు రావడంతో రాజస్థాన్‌లో కాంగ్రెస్ గెలుపు ఇక సునాయాసమే అని పార్టీ వర్గాల్లో అనిపించింది. అయితే 'సయోధ్య'కు దారితీసిన అంశాలేమిటనే విషయంపై ఇంకా స్పష్టత రావలసి ఉంది. గెహ్లాట్‌పై యుద్ధం ప్రకటించిన పైలట్‌ను శాంతింప చేయడానికి కాంగ్రెస్ ఇప్పటికి నాలుగుసార్లు గట్టి ప్రయత్నాలే చేసింది. ఇంతకుముందు చేసిన మూడు ప్రయత్నాలు విఫలం కాగా, పైలట్ మరింత విజృంభించడానికి కారణమయ్యాయి. దీక్షలు జరపడం, అల్టిమేటమ్‌లు జారీ చేయడం వరకు వెళ్లింది. గెహ్లాట్‌ను అధికారం నుంచి తొలగించి, ఆ కుర్చీ తాను ఆక్రమించాలన్నది పైలట్ వ్యూహం. కానీ కాంగ్రెస్‌కు అత్యంత విధేయుడైన గెహ్లాట్‌ను దూరం చేసుకోవడం అధిష్ఠానానికి ఇష్టం లేకపోవడంతో పైలట్ ఆందోళనలను కొనసాగిస్తూనే ఉన్నారు. వారిద్దరు పార్టీని చెరో పక్కకు లాగుతూంటే ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించిన అధిష్ఠానం వారి మధ్య సయోధ్య కుదిర్చే బాధ్యతను కూడా ఖర్గేకే అప్పగించింది.



సచిన్ పైలట్

మూడు ప్రధాన డిమాండ్లపై నెలాఖరులోగా చర్యలు తీసుకొనకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతానని పైలట్ చేసిన హెచ్చరిక అధిష్ఠానంలో కదలిక తెచ్చిందనవచ్చు. రాహుల్‌గాంధీ కూడా పైలట్‌కు నచ్చజెప్పడంతో ఆయన కొంత మెత్తబడినట్లు కనిపిస్తుంది. ఏదిఏమైనా వారిద్దరు దూసిన కత్తులను పక్కనపెట్టి, ఒకే ఒరలోకి చేరడం హర్షించవలసిన అంశం.అయితే ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడగలవా? అన్నది ఆ తర్వాత అందరిలోను కలుగుతున్న సందేహం. ఎన్నికలలో కీలక పాత్రను అధిష్ఠానం తన నాయకునికి ఇవ్వడానికి అంగీకరించిందనీ, పార్టీ అధ్యక్షత లేదా ప్రచార కమిటీ చీఫ్ బాధ్యత ఇస్తుందనీ పైలట్ అభిమానులు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల తర్వాత కూడా మళ్లీ సిఎం తమ నాయకుడేనంటూ గెహ్లాట్ అభిమానులు చెబుతున్నారు. కానీ ముఖ్యమంత్రి పదవి ఆశిస్తున్న పైలట్, ఎన్నికల తర్వాత జరిగే పరిణామాలు చూడండంటూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. గెహ్లాట్ మాత్రం ఎటువంటి స్పందన లేకుండా నిశ్శబ్దంగానే ఉన్నారు. దీనిని బట్టి చూస్తే గెహ్లాట్ కంటె పైలట్‌కే ఎక్కువ హామీలు లభించి ఉంటాయనే అభిప్రాయం వినిపిస్తోంది.బిజెపిహయాంలో వసుంధరా రాజెపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించాలని పైలట్ ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అయితే గెహ్లాట్ వసుంధర విషయంలో తక్షణ చర్యలు తీసుకొనకుండా కాలయాపన చేయడం వివాదాన్ని మరింత పెంచింది. స్వర్గీయ రాజేష్ పైలట్ తనయుడుగా రాహుల్‌గాంధీతో చాలా సన్నిహితంగా ఉంటున్న సచిన్ పైలట్ పార్టీపగ్గాలు తన చేతుల్లోకి తీసుకోవాలని చాలాకాలం నుండే ప్రయత్నిస్తున్నారు. కానీ ఇందిరాగాంధీ హయాం నుంచి పార్టీకి అత్యంత విధేయుడుగా ఉన్న గెహ్లాట్‌ను దాటి ముందుకు వెళ్లడం పైలట్‌కు సాధ్యంకాకపోవడంతో వారిద్దరి మధ్య విభేదాలకు అదే ప్రధాన కారణమవుతోంది.ఖర్గే, రాహుల్ తాజాగా చేసిన రాజీ ప్రయత్నం వల్ల సయోధ్య తాత్కాలికంగా కుదిరినా, తరువాత మళ్లీ బలప్రదర్శనకు దారి తీయవచ్చనే అనుమానం కూడా అందరిలో కలుగుతోంది. కర్ణాటక తరహా ఫలితం కాంగ్రెస్‌కు రావాలంటే వారిద్దరు కలిసి పనిచేయడం ఒక్కటే మార్గం. పైలట్‌పై బిజెపి వల విసురుతున్నదనే అనుమానం కూడా కొందరిలో ఉంది.తాజా రాజీ ప్రకారం వారిద్దరు చేతులు కలిపి పనిచేస్తే సరే, లేకుంటే దానివల్ల బిజెపి లాభపడుతుంది. అందువల్ల గెహ్లాట్, పైలట్ కలిపిన చేతులు విడిపోకుండా ఉండడానికి పార్టీ అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకొంటుందో చూడాలి. ఇక మూడు, నాలుగు నెలల్లో ఎన్నికల పర్వం ఉన్నది గనుక, పైలట్ జారిపోకుండా ఉండేందుకు కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తుంది. ముందు ముందు ఇంకెన్ని పరిణామాలు జరుగుతాయో చూడాలి. ●

# కోర్టు మెట్లెక్కిన యువరాజు

బ్రిటన్

**గన్ని మోహన్**

బ్రిటన్ రాజవంశం చరిత్రలో మొదటి సారిగా ఒక రాకుమారుడు అందులోనూ రాజరిక జీవితాన్ని త్యజించి ప్రవాస జీవితం గడుపుతున్న రాకుమారుడు మొదటిసారి పరువు నష్టం కేసులో సాక్ష్యం ఇస్తున్నాడు. ఇందుకోసం ఆయన ఈ వారంలోనే లండన్ కోర్టుకు హాజరై సాక్ష్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ప్రిన్స్‌హ్యారీ రాజరిక హోదాను వదులుకుని తన భార్య మేఘన్ మార్కెల్‌తో కలిసి అమెరికాలో నివసిస్తున్న సంగతి తెలిసిందే. లండన్‌లోప్రముఖంగా ఉన్న దినపత్రిక గ్రూప్ మిర్రర్‌గ్రూప్ న్యూస్‌పేపర్స్ (ఎంజిఎన్) ఆధ్వర్యంలో డైలీ మిర్ర్ అన్న పత్రిక వెలువడుతున్న సంగతి తెలిసిందే. మరో రెండు పత్రికలు సండే మిర్రర్, సండే పీపుల్ అన్న పత్రికలు వెలువడుతున్న సంగతి తెలిసిందే. రాయల్ కుటుంబంనుంచి కోర్టులో సాక్ష్యం చెపుతున్న సందర్భాలు గతంలో రెండుసార్లు మాత్రమే జరిగాయి. అయితే ఆ కేసులు రాజు కాక ముందు జరిగాయి. 1870లో ఆనాడు ఎడ్వర్డ్7 ఒక విడాకుల కేసుకు సంబంధించి సాక్ష్యం ఇచ్చారు. ఆ తర్వాత మరో 20 ఏళ్లకు కార్డ్‌గేమ్‌పై దాఖలుచేసిన కేసులో కూడా ఎడ్వర్డ్ సాక్ష్యంచెప్పారు. అయితే ఈ రెండూ కూడా ఆయన రాజుకాకముందే జరగడంతో అవి అంతగా ప్రాచుర్యానికి నోచుకోలేదు. ఇపుడు ప్రిన్స్‌హ్యారీ 130ఏళ్ల రాజరికవ్యవస్థలో మొదటి వ్యక్తిగా ఆయన లండన్ కోర్టులో సాక్షిగా హాజరవుతున్నారు. ప్రిన్స్‌హ్యారీతోపాటు మరో వందమంది ప్రముఖులు మిర్రర్‌గ్రూప్ దినపత్రికలపై పరువునష్టం కేసును దాఖలు చేసారు. తన భార్యకోసం రెండేళ్ల క్రితమే రాజ కుటుంబం నుంచి విడిపోయిన ప్రిన్స్‌హ్యారీ ప్రస్తుతం అమెరికాలోనే నివసిస్తున్నారు. బ్రిటన్‌లో జరిగిన తండ్రి పట్టాభిషేకానికి కూడా హ్యారీ ఒక్కరే హాజరయ్యారు. ఆ వేడుకలో ఒక సాధారణ అతిథిలా వెనుక వరుసలో ఆయనకు సీటును కేటాయించినా హ్యారీ అదేమీ పట్టించుకోకుండా హాజరై అదే వరుసలో కూర్చున్నారు. రాజకుటుంబం నుంచి విడిపోయిన తర్వాత తన భార్యకు అంతఃపురంలో ఎదురైన చేదు అనుభవాలను ప్రముఖ ఓటిటి నెట్‌ఫ్లిక్స్‌లో భాగాలుగా విడుదలచేసారు. రాజకుటుంబంలో హ్యారీకి ఇతర కుటుంబీకులమధ్య ఈ సిరీస్ మరింత చిచ్చురేపింది. రాజకుటుంబంలోని తనకంటే సీనియర్లపై ఇపుడు తనపై తప్పుడు కథనాలు ప్రచురించి తన ప్రతిష్టకు భంగం కలిగించారని బ్రిటన్‌పత్రిక గ్రూప్‌పై ప్రిన్స్‌హ్యారీ దావావేసారు.వచ్చేవారం లండన్ హైకోర్టులో విచారణకు రానున్నది. చాలాకాలంగా కోర్టు వివాదాలను నివారించుకోవాలని రాజకుటుంబంభావిస్తున్నా హ్యారీ, మేఘన్ మార్కెల్‌ల అంతఃపుర కాలం నాటి స్థితిగతులనుసైతం రాబట్టేందుకు మొత్తం ఫోన్లుసైతం హ్యాకింగ్‌కు పాల్పడ్డారన్న వివాదాలు వెల్లువెత్తాయి. ప్రిన్స్‌హ్యారీతోపాటు సుమారు 100 మందికిపైగా ప్రముఖ రంగాలకు చెందిన వ్యక్తుల వ్యక్తిగత జీవిత అంశాలకు సంబంధించి పత్రికలు విశేషకథనాలు,



ప్రిన్స్ హ్యారీ

పరిశోధనాత్మక కథనాలుగా ప్రచురించడం వల్ల వారి పరువుకు, ప్రపంచంలో ఉన్నవారి ప్రతిష్టకు భంగం కలుగుతున్నదన్న భావన వారిలో కలవరంకలిగిస్తోంది. అంతేకాకుండా ఆ కుటుంబాలు గడచిన కొంతకాలంగా ప్రముఖ దినపత్రికలు చేస్తున్న నిర్వాకంపై ఆరా తీయడం పతాకశీర్షికల్లో కథనాలను ప్రచురించడంపై ఎంతో మానసిక వ్యాకులత చెందుతున్నాయి. వీటిని ఎక్కడో ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టాలన్న లక్ష్యం చిరకాలంగాచర్చ సాగుతోంది.ఇపుడు ప్రిన్స్‌హ్యారీ దాఖలు చేసినపరువు నష్టం కేసుతో ఈప్రముఖ కుటుంబాలన్నీ కూడా వెలుగులోకి వచ్చాయి. వారుసైతం ఎంజిఎన్‌గ్రూప్‌పై పరువు నష్టం కేసులు దాఖలుచేసారు. డైలీ మిర్రర్ జర్నలిస్టులు వారి ప్రైవేటు పరిశోధకులు క్షేత్రస్థాయిలో తమ ఫోన్ల హ్యాకింగ్‌కు పాల్పడ్డారని, యువరాజు ప్రిన్స్‌హ్యారీతో సహాఇతర ప్రముఖుల సమాచారం రాబట్టేందుకు శతవిధాలా ప్రయత్నించారని ఆరోపణలున్నాయి.సీనియర్ ఎడిటర్లు, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్లు వంటి ఉన్నతస్థాయి వారి ఆమోదంతోనే ఇది జరిగిందని కేసు దాఖలు చేసిన ప్రముఖుల తరపు న్యాయవాది డేవిడ్‌షెర్బోర్న్ సైతంవాదిస్తున్నారు. ఈ ఆరోపణలను యధావిధిగా మిర్రర్‌గ్రూప్ తోసిపుచ్చింది. ఈ హ్యాకింగ్ గురించితెలిసినవారిలో మాజీఎడిటర్‌పియర్స్ మోర్గాన్ ఒకరనిప్రిన్స్‌హ్యారీ బయోగ్రఫీ రాసిన జర్నలిస్టుకూడా కోర్టుకు వివరించాడు.యువరాజు హ్యారీతోపాటు ఆయనభార్య మేఘన్ మార్కెల్‌ను బహిరంగంగా విమర్శించారని,ఇతరుల ప్రైవేటు జీవితం బహిర్గతంచేసేహక్కు వీరికి ఎవరిచ్చారని ఆయనవాదించారు. అప్పటివరకూ పియర్స్ మోర్గాన్ లాంటిదేమీ లేదని చెపుతూవచ్చారు. యువరాజుమాత్రం మోర్గాన్ తన కుటుంబగోప్యతను అతిక్రమించి మేఘన్‌పై బహిరంగ వ్యాఖ్యలుచేసాడని ఆరోపించారు.ప్రపంచవ్యాప్తంగా ఈ పరువునష్టంకేసు ఇపుడు సంచలనంగాను, విస్తృత చర్చనీయాంశంగాను మారింది. సాక్షాత్తూ రాజకుటుంబానికి చెందినవ్యక్తి నేరుగా కోర్టులో పరువునష్టం కేసు దాఖలుచేయడం వాటివివరాలపై ఆరాతీసేందుకువిదేశీ జర్నలిస్టులుసైతం ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు. ప్రిన్స్‌హ్యారీ కుటుంబం వారిసహాయకులు తమసొంత కీర్తిని కాపాడుకోవడానికిగానీ లేదా పెంచుకోడానికిగానీ ప్రతికూల కథనాలను లీక్‌చేసారని, కొన్నింటిని లీక్ చేసేందుకు సహకరించారని రాజకుటుంబీకుల పనేనని ఎంజిఎన్ చెపుతూ వచ్చింది. ఈ కేసులో ప్రిన్స్‌హ్యారీ లండన్ హైకోర్టుకు హాజరుకావడం ఈ సంవత్సరం రెండోసారి. గత మార్చిలో గాయకుడు ఎల్టన్‌జాన్ ఇతరులు దాఖలుచేసిన కేసులో ఆనాడుసాక్ష్యం చెప్పేందుకు కూడా హ్యారీ ఒకపర్యాయం వచ్చారు. ఏది ఏమైనా 130 సంవత్సరాల రాజకుటుంబ చరిత్రలో అరుదైన ఘట్టాన్ని ప్రిన్స్‌హ్యారీ ఆవిష్కరించారు.ఇపుడు ఈ పరువునష్టం కేసు ఎన్ని మలుపులు తిరుగుతుందో, రాజకుటుంబంలో ఎంతమందిని కోర్టుకు లాగుతుందోనన్న కలవరపాటు కూడా కనిపిస్తోంది. ●

# పోడు రైతులకు జీవించే హక్కులేదా?

**డాక్టర్ నీలం సంపత్**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భాలను పురస్కరించుకొని పోడు రైతులకు హక్కుల పత్రాల పంపిణీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం చేసిన ఒప్రకటన పోడు సేద్యం చేస్తున్న గొత్తికోయలు తెలంగాణ బిడ్డలుకాదు. వారు పొరుగు రాష్ట్రం వారే. వారు వారి స్వరాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌కి తిరిగి వెళ్లాల్సిందే. వారికిపోడు హక్కుల పత్రాలు ఇచ్చే ప్రసక్తే లేదనే ఈ ప్రకటన సారాంశాన్ని పరిశీలించినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో పొందుపరిచిన జీవించే హక్కు గొత్తికోయలకు వర్తించదేమోనన్న సందేహాలు తలెత్తుతున్నాయని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. ఓ రెండు దశాబ్దాల క్రితం పొరుగునే ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు, సల్వాజుడుం దళాల మధ్య జరిగిన అంతర్యుద్ధంలో అనేకమంది అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోయిన వైనాన్ని కళ్లారా చూసిన తర్వాత ఆ భయానక పరిస్థితుల్లో అక్కడ బతకడం అసాధ్యమనే నిశ్చితాభిప్రాయానికి వచ్చిన తర్వాత ప్రాణాలను అరచేత పట్టుకొని బతుకు జీవుడా అంటూ వారి స్వరాష్ట్రాన్ని వదలి గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని ఆనాటి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రాల సరిహద్దుల్లోని ఏజెన్సీఅడవుల బాట పట్టిన అభాగ్యులే ఈ గొత్తికోయలు. నిజానికి వీరంతా బస్తర్ ప్రాంతంలోని మరియా తెగకు చెందిన గోండు బిడ్డలే. పదహారణాల భారతీయులే. కాందిశీకులు కానేకాదు.తాము పుట్టి పెరిగిన రాష్ట్రంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల వల్ల క్షీణించిన శాంతి భద్రతల నేపథ్యంలో బతుకు భారమై పుట్టెడుదుఃఖంతో ఊరికి దూరంగా వెళ్లాలనే నిర్ణయం తీసుకున్న తర్వాత కక్షలూ, కార్పణ్యాలూ, స్వార్థం, దోపిడీతో కూడిన జనావాసాల కన్నా స్వాభావికంగా తమ ఆకలిని తీర్చుకోవడానికి తప్ప మరెట్టి పరిస్థితులలోనూ తోటి జీవులకు హాని తలపెట్టని క్రూరమృగాలకు నెలవైన కీకారణ్యాలే మేలనుకున్నారేమో. అందుకే బతుకు మీద ఆశతో అడవినే తమకు ఆదరువుగా భావించారు. అందుకే మనుషుల ఆనవాళ్లు సైతం కనపడని కీకారణ్యాలే తమ ఆవాసాలుగా మార్చుకొని తేనె,బంక, ఇప్పపువ్వు, జీలుగు, కల్లు, చీపురు నార, చాపనార, ఆయుర్వేద బెరడు లాంటి అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనాన్ని ప్రారంభించారు. అటవీ ఉత్పత్తులు వారి ఆకలిని తీర్చలేని సందర్భాల్లో మాత్రం అడవి మధ్యలో ఉండే ఖాళీ ప్రదేశాల్లో అడవి విధ్వంసానికి పాల్పడకుండా జొన్నలు, రాగులు, కొర్రలు, సజ్జల్లాంటి తృణధాన్యాలను పండిస్తూ బతుకువెళ్లదీయడం ప్రారంభించారు. ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు నేటి తెలంగాణయే కాదు భారత యూనియన్‌లోని అన్ని రాష్ట్రాలకు వర్తించే ఈ చట్టం 2005 కన్నా ముందు ఏజెన్సీ అడవుల్లో పోడు సేద్యం చేస్తున్న వారంతా గిరిజనులేనని, కాబట్టి వారందరికీ పోడుహక్కుల పత్రాలు పొందే అర్హత ఉంటుందని తేల్చి చెప్పింది. తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ లెక్కల ప్రకారం ఈరోజు రాష్ట్రంలో 1272 గొత్తికోయల ఆవాసాలున్నాయి. అందులో నుండి 329 ఆవాసాలను గ్రామాలుగా గుర్తించినట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. మొత్తం ఆవాసాల్లో 1,25,699 గొత్తి కోయలు నివాసముంటూ 83,711 ఎకరాల విస్తీర్ణంలో పోడు సేద్యం చేస్తున్నారని ప్రభుత్వ అంచనా. వీటిలో అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెంలో 304, మహబూబాబాద్‌లో 195, జయశంకర్ భూపాలపల్లి 140, నిర్మల్‌లో 111 ఆవాసాలు ఏర్పాటైన వైనాన్ని అటవీశాక అధికారులే ధృవీకరించడం గమనార్హం. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం కన్న ముందు రాష్ట్రంలోని వివిధ ఏజెన్సీఅటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గొత్తికోయలలో కొంత మందికి ఆధార్‌కార్డులతోపాటు, రేషన్ కార్డులు, ఓటర్ గుర్తింపు కార్డులను కూడా జారీ చేసి ఈ దేశపౌరులుగా, రాష్ట్ర ఏజెన్సీ ప్రాంత ఓటర్లుగా వారిని గుర్తించిన వైనం బహిరంగ రహస్యమే. పీసా చట్టం ఎన్నికల్లోనూ పాల్గొనే అవకాశాన్ని పొందడంతోపాటు గ్రామసభల్లోనూ సభ్యులుగా చేరడం గమనార్హం. అయినప్పటికీ నేటివరకూ వారికి గిరిజనులుగా కుల ధృవీకరణ పత్రాలను జారీచేయకపోవడం వారి అభివృద్ధి పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిలేమికి నిదర్శనంగా భావించకతప్పదు. ఫలితంగా విద్య, వైద్యసదుపాయాలు లేక గొత్తికోయల జీవితాలు అడవుల్లో అడవి జంతువుల జీవితాల్లాగే కొనసాగుతున్న వైనం బాధాకరం. విల్లంబులూ, ఈటెలూ, బరిసెల లాంటి సాంప్రదాయ



ఆయుధాలతో కీకారణ్యాల్లో క్రూరమృగాల మధ్య జీవనాన్ని కొనసాగిస్తున్న వీరి జీవితాలను అధ్యయనం చేస్తున్న కొన్ని యన్.జి.ఓలు ప్రభుత్వేతర సంస్థలు గొత్తికోయల ఆవాసాలకు విద్య, వైద్యసదుపాయాలతోపాటు సోలార్ లైట్లను సమకూరుస్తుండడంతో గుడ్డిలోమెల్లగా భావించకతప్పదు. అయితే గొత్తికోయలలో కొంత మందిని తమ బినామీలుగా మార్చుకొని కొంతమంది రాజకీయ పెద్దలు అడవుల విధ్వంసానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఇటీవల ప్రచారంలోకి రావడం గమనార్హం. ఒక వేళ సదరు ఆరోపణలే నిజమైతే వాటినిగ్గుతేల్చే క్రమంలో ఆ నెక్సస్‌ని ఛేదించి విధ్వంసానికి పాల్పడుతున్న వారెవరో తేల్చి వారితోపాటు వారిని ప్రేరేపిస్తున్న సదరు రాజకీయ పెద్దలను గుర్తించి శిక్షించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఇవేవీ చేయకుండా గొత్తికోయలందరినీ ఒకే గాటనగట్టి వారిని అడవిని విచక్షణారహితంగా నరుకుతున్నవారిగా, పర్యావరణ విధ్వంసకులుగా చిత్రీకరిస్తుండడం సబబుకాదనే జరిగిన సంఘాలు, మేధావులు, హక్కుల కార్యకర్తల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. తెలంగాణ ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంగా హరితహారంకార్యక్రమం ప్రారంభమైన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని 33శాతానికి పెంచాలనే ఏకైక లక్ష్యంతో మైదాన ప్రాంతాల్లో ప్లాంటేషన్ చేపట్టే కార్యక్రమం ఊపందుకుంది. అందులో భాగంగానే అటవీశాఖ అధికారులు హరితహారంలో భాగంగా ప్లాంటేషన్ కోసం అసలు భూములే లేవన్నట్లు పోడు భూములను ఎంపికచేయడమే వివాదానికి ఆజ్యంపోసింది. సదరు భూముల్లో దశాబ్దాలుగా పోడు చేసుకుంటున్న రైతుల నుండి బలవంతంగా లాక్కోవడానికి ప్రయత్నించే క్రమంలోనే మేడారం ప్రాంతంలో జలగలంచ ఏజెన్సీ అడవుల్లో ఐదేళ్ల క్రితం ఓ యుద్ధమే జరిగింది. వందలాది మంది అటవీశాఖ అధికారులు గొత్తికోయల ఆవాసాలపై ట్రాక్టర్లు, జేసిబిలతో దాడి చేసి వారి గుడిసెలను నేలమట్టం చేయడంతోపాటు ఆంగ్లేయులను మించి స్త్రీలు, పిల్లలు, వృద్ధులనే తేడా లేకుండా అందరినీ జంతువుల్లాగా చెట్లకు కట్టి చిత్రహింసలకు గురిచేసిన వైనాన్ని ప్రపంచ మీడియా ద్వారా తెలుసుకున్న అంతర్జాతీయ సమాజం దీని పట్ల తమ నిరసననూ తీవ్రమైన ఆందోళనను తెలియచేసింది.ఈ దాష్టీకాన్ని ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు నిరసించడమే కాకుండా అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రికి సైతం సదరుఅమానవీయ ఘటనను ఖండించక తప్పలేదు. దీనికి కొనసాగింపుగా గతేడాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రబోడు అటవీ ప్రాంతంలో గొత్తికోయలు పోడు చేస్తున్న భూముల్లో అటవీశాఖ అధికారులు ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం మరోసారి రెండు వర్గాల మధ్య అగ్గి రగిలించింది. ఈ దుర్ఘటనతో అసహనానికి గురైన ప్రభుత్వం అటవీహక్కుల చట్ట స్ఫూర్తికి భంగం కలిగిస్తూ వారికి పోడు హక్కుల పత్రాలను ఇవ్వలేమని వాదిస్తోంది. దీనికితోడు కేంద్రప్రభుత్వం గొత్తికోయలను గిరిజనులుగానే గుర్తించలేదనే మరో వాదనకు తెరదీస్తోంది. అంతేకాకుండా ఈ దేశ పౌరులు దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఏ ప్రాంతంలోనైనా స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కుకు భంగం కలిగిస్తూ వారిని తమ స్వరాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌కు తిరిగి వెళ్లాల్సిందేనని ఒత్తిళ్లకు గురిచేస్తోందనే వార్తలు వెల్లువెత్తున్న నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులు మాత్రం అది నిజం కాదని వాదిస్తున్నారు. ఈ అమానవీయ రాజ్యాంగ విరుద్ధమైన ఒత్తిళ్ల నేపథ్యంలో గొత్తికోయల ఫిర్యాదులపై స్పందించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు తదనంతరం 500మంది గుత్తికోయల లేఖపై స్పందించిన ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి.రమణ గారు సైతం గొత్తికోయలను బలవంతంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి తిరిగిపంపే ప్రయత్నం చేయరాదని విస్పష్టమైన ఆదేశాలనిచ్చినా కేంద్రస్థాయిలో వాటిని అమలుపరిచేనాధుడే లేడు.ఎవరెంత బలవంతం చేసినా గొత్తికోయలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి తిరిగి వెళ్లడానికి సిద్ధంగా లేరు. ఈ దేశంలో కేంద్రప్రభుత్వం రూపొందించిన అటవీహక్కుల చట్టాన్ని రాష్ట్రం బేఖాతర్‌చేస్తోంది. మొన్నటివరకు ఆధార్ కార్డులు,రేషన్ కార్డులూ,ఓటర్ ఐ.డి కార్డులూ జారీ చేసి గొత్తికోయలను ఈ రాష్ట్రప్రజలుగా అంగీకరించి ఆదరించిన ప్రభుత్వంగతేడాది ఎర్రబోడు అటవీ ప్రాంతంలో గొత్తికోయలచేతుల్లో జరిగిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అమానవీయహత్య సాకుతో గతంలో పోడుభూముల్లో ప్లాంటేషన్ చేయనిస్తే చాలు. వారిక్కడ ఉండవచ్చున్నట్లు వ్యవహరించిన ప్రభుత్వం ఆసంఘటన తర్వాత వారికి పోడుహక్కుల పత్రాల జారీ ప్రసక్తే లేదు. వారు ఖచ్చితంగా పరాయివాళ్లే. వారిక్కడ ఉండడాన్ని సహించమంటూ హుకుంజారీ చేయడం సరైందికాదు. ఏ ప్రభుత్వమైనా కోట్లాది మంది ప్రజల హితం కోసం రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను ఎంతో సహనంతో సమన్యాయంతో నిర్వర్తించాల్సిందే. ●

## కాశీ క్షేత్రంలో శ్రీవిశ్వనాధుని దర్శించుకున్న ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, జూన్ 3, ప్రభాతవార్త

కాశీ క్షేత్రంలో శనివారం శ్రీవిశ్వనాధుని దర్శించి, సేవించుకునే మహాధ్భాగ్యం కలిగినందుకు ధన్యుడినని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా కాశీ క్షేత్ర కారిడార్‌ను అద్భుతంగా తీర్చిదిద్దడంలో ప్రధాని నరేంద్రమోడీ కృషి ప్రశంసనీయమని ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు.

## ఒడిశా రైలు ప్రమాద బాధితులపై ఆరా

### - గుడివాడ అమర్ మీడియా పాయింట్లు
### - రైలు ప్రమాదంలో తెలుగు వారు 178మంది ఉన్నారు



విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

మృతులు గాయపడ్డవారు మిస్సింగ్ వివరాల సమాచారం అధికార్లు సేకరిస్తున్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలురు, కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లలో కంట్రోల్ రూంలు పనులు చేస్తున్నాయి. విజయవాడలో దిగాల్సిన 39లో 23 మంది కాంట్రాక్ట్ లోకి వచ్చారు ఐదుగురు స్విచ్ఆఫ్ ఉన్నాయని తెలిపారు. రెండు ఫోన్లు నాట్ రీచబులు, ఐదు ఫోన్‌లు లిస్ట్ చేయడం లేదని సహాయ చర్యలు కోసం ఏపి ప్రభుత్వం అధికార్లు బృందం ఒడిశా చేరుకుంది.

## నగదు బదిలీ పథకాల అమలులో అన్ని రాష్ట్రాలకు ఆదర్శం ఆంధ్రప్రదేశ్

### రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి




విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన డబ్బును లబ్ధిదారులకు చేర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా విస్తృతంగా అమలు చేస్తున్న ప్రత్యక్ష నగదు (ప్రయోజన) బదిలీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ – డీబీటీ) ప్రక్రియ బాటలోకి ఇప్పుడు కర్ణాటక సర్కారు వచ్చి చేరుతోంది. ఇప్పటికే మరో తెలుగు రాష్ట్రం తెలంగాణ కూడా ఈ నగదు బదిలీ (డీబీటీ) ద్వారా అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తోంది. అయితే, డీబీటీ ప్రక్రియను విస్తృతంగా వినియోగించుకుంటూ ఎలాంటి అవినీతి, డబ్బు లీకేజీ లేకుండా చూస్తున్న అత్యుత్తమ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని ఇప్పుడు అందరూ గురుస్తున్నారు. ఇండియాలో డీబీటీ ప్రక్రియను గరిష్ఠ స్థాయిలో జనం కోసం ఉపయోగిస్తున్నది మిగతా 7లో

## ఒడిశా రైలు ప్రమాద ఘటనపై సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష



- ఘటనా స్థలానికి మంత్రి అమర్నాధ్ నేతృత్వంలో ముగ్గురు ఐఏఎస్‌ల బృందం
- జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఎంక్వైరి విభాగాలు ఏర్పాటు
- అవసరమైన పక్షంలో ఘటనా స్థలానికి పంపించడానికి అంబులెన్స్ సన్నద్ధం ఎమర్జెన్సీ సేవలకోసం విశాఖ సహా ఒడిశా సరిహద్దు జిల్లాలో ఆసుపత్రులు అలర్ట్
- అధికారులకు సీఎం ఆదేశాలు 7లో



## బాలాసోర్ రైలు ప్రమాద బాధితులకు మంత్రి అమర్నాధ్ పరామర్శ

### క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తాం









విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

రాష్ట్రానికి చెందిన వైద్య బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నామని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ తెలిపారు. జిల్లా కంట్రోల్ రూమ్స్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరికైనా మొబైల్‌కు రెస్పాండ్ అవ్వని ప్రయాణికులను గుర్తించే పనిలో ఉన్నామని మంత్రి అమర్నాధ్ వివరించారు. సహాయక చర్యల కోసం ముగ్గురు ఐఏఎస్ అధికారులను కూడా ఇందుకోసం అపాయింట్ చేశారు ఖరగ్పూర్ షాలిమార్ ప్రాంతాల నుంచి తెలుగువారు కోరమండల్ మిగతా 11లో

## ఒడిశా రైలు ప్రమాదంపై స్పందించిన ఏపీ సహాయక చర్యలు అందించాలని సీఎం ఆదేశం

### ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం పై తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తో పాటు ముగ్గురు ఐఏఎస్ అధికారులను సంఘటనా స్థలాన్ని సందర్శించాలని ఆదేశాలు జారీచేసినట్లు రాజ్యసభ సభ్యులు,వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ప్రయాణీకులకు సంబందించి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారని చెప్పారు. అలాగే ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో అంబులెన్స్ వాహనాలు సిద్ధం చేశారని, సమాచారం, సహాయం కొరకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా శనివారం ఆయన పలు అంశాలు వెల్లడించారు.

**కల్తీ విత్తన విక్రయదార్లపై కఠిన చర్యలు తీసుకోవాలి**

రైతులకు కల్తీ విత్తనాలు విక్రయించి మోసాలకు పాల్పడుతున్న వారిని మిగతా 11లో

## లంకెలపాలెంలో ఫార్మాసిటీ కంపెనీ ప్రారంభోత్సవం

### మంత్రి అమర్నాధ్ చేతుల మీదుగా ప్రారంభం







11లో

## జూన్ సంక్రమించినా జూలు విజులిస్తున్న సూర్యుడు

### 44 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రత
### పగటి వేళల్లో నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు



7లో

## దొంగలకు అరదండాలు


### చైన్ స్నాచింగ్స్, ఇళ్ల చోరీలకు పాల్పడిన నేరస్తులు అరెస్ట్
### ప్రతిభ కనపర్చిన సిబ్బందిని ప్రశంసించిన సీపీ త్రివిక్రమ వర్మ



7లో

## భగవంతుడి దృష్టిలో మనుషులంతా ఒక్కటే

### - వేంపాడులో త్రిదండి చినజీయర్ స్వామి
### - అంగరంగ వైభవంగా రామానుజుల వారి విగ్రహావిష్కరణ అడుగడుగునా ఘన స్వాగతం



7లో

## మహాదేవ్ బుక్ ఆన్లైన్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

- యువతే టార్గెట్‌గా ఆన్‌లైన్ మోసాలు విశాఖలో పలు స్థావరాలు ఏర్పాటు చేసుకొని బెట్టింగ్‌లు - ముఠాను గుర్తించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు
- రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ బృందాలు
- చత్తీస్గఢ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన 19 మంది అరెస్ట్
- పరారీలో ఇద్దరు ప్రధాన నిందితులు





7లో

## నేత్రపర్వంగా శ్రీవారి తెప్పోత్సవం



విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

పోర్టు ఏరియాలోని శ్రీవెంకటేశ్వరస్వామి వారి తెప్పోత్సవం నేత్రపరంగా జరిగింది. శనివారం మధ్యాహ్నం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు మేళ తాళాలు మంగళవాయిద్యాలతో కొండపై నుంచి క్రిందకు తెచ్చారు. అక్కడ నుంచి భక్తుల గోవింద నామస మ్రరణ మధ్య సముద్ర తీరం వరకు స్వామివారిని ఊరేగింపుగా తీసుకువెళ్ళి విశాఖపట్నం పోర్టు సమకూర్చిన టగ్గుపై వేంచేయించారు. స్వామి వారి టగ్గును మరో భారీ టగ్గు నాలుగు చిన్న బోట్లు అనుసరించాయి. దాదాపు గంటకు పైగా శ్రీస్వామివారి సముద్రంలో విహరించారు. ఆ తర్వాత స్వామివారిని ఒడ్డుకు తీసికువచ్చి దేవస్థానకు ఊరేగింపుగా తెచ్చారు. కొండ దిగువ నుంచి మెట్ల మిగతా 7లో



## కొక్కిరాపల్లిలో జన్‌భాగీదారిపై ర్యాలీ



ఎలమంచిలి, జూన్ 3 ప్రభాతవార్త

ఎలమంచిలి పరిధి కొక్కిరాపల్లిలో ఎంపియుపి స్కూలు ప్రధానోపాధ్యాయులు బొడ్డేడసత్యనారాయణ అధ్యక్షతన జన్‌భాగీదారి జి-20 ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ర్యాలీ చేపట్టి తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటుచేసి జన్‌భాగీదారి ముఖ్యోద్దేశం పట్ల విద్యార్థులలో గణిత తెలుగుభాషా పరిజ్ఞానం సామర్థ్యాలు పెంపొందించమని ప్రధానోఫాధ్యాయులు ఉపన్యాసం ద్వారా తెలియచేసారు. విద్యార్థులచే టిఎల్ఎం ప్రదర్శన నీతికథలు చెప్పించారు. ఈకార్యక్రమంలో మాజీసర్పంచ్ వైఎస్సార్ నాయకులు పోలరౌతు నర్సింగరావు, ఉపాధ్యాయులు సుజాత, ఆర్‌కెవిరమణ, ప్రసాదరావు, అనూష, అన్నపూర్ణ, అమ్మోజీ బిఎంసి విద్యార్థులు హాజరై ఈకార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞచేసారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు

### చంద్రబాబు వెంటే ఉంటాం- నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రమాకుమారి

పాయకరావు పేట, 3 జూన్, ప్రభాతవార్త



మహిళాశక్తి పథకం ద్వారా మహిళలకు తెలుగుదేశం పార్టీ ఆదుకునే విధంగా ఇటీవల మహానాడులో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోపై నియోజకవర్గం మహిళాఅధ్యక్షురాలు రమాకుమారి ఆధ్వర్యంలో శనివారం మహిళలు పెద్దఎత్తున చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసంధర్భంగా రమాకుమారి మాట్లాడుతూ చంద్రబాబు మహిళల కష్టాలు గుర్తించిన మహానాయకుడని అందువల్లే 2024 మేనిఫెస్టో ద్వారా మహిళలను ఆదుకునేందుకు ముందుకు వస్తున్నానని చెప్పారన్నారు. ముఖ్యమంత్రి జగన్ కన్నా చంద్రబాబునాయుడు మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ప్రతిమహిళ తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన పథకాల పట్ల ఆకర్షితులవుతున్నారని 2024 ఎన్నికల్లో మహిళలంతా చంద్రబాబునాయుడు వెంటే ఉంటారన్నారు. 18ఏండ్లు నుండి ప్రతిమహిళకు నెలకు రూ1500 ఇస్తానని హామీ ఇచ్చారని ఈపథకంపై 18ఏళ్ళనుండి 59ఏళ్ళవయస్సు ఉన్న మహిళలంతా చంద్రబాబుకు జైకొడతున్నారని అన్నారు. మహిళలకు జిల్లావ్యాప్తంగా ఉచితబస్‌పాస్‌లు, ఏడాదికి మూడుసిలిండర్‌లు తదితర పథకాలు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈకార్యక్రమంలో గుత్తిర్తికుమారి, వారధిలక్ష్మి, జయకుమారి, మైసర్లఅప్పలరాజు, ప్రగడనాగమణి, ప్రగడశ్యామల, నక్కాఈశ్వరి, గుంటూరువిజయలక్ష్మి, టౌన్‌పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, జూరెడ్డిప్రసాద్, బొందుకాశీవిశ్వనాథం, విలియంకేరి, వేములపూడిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఒరిస్సా రైలు దుర్ఘటన పై దిగ్భ్రాంతి



గాజువాక, జూన్3, ప్రభాతవార్త.

శుక్రవారం రాత్రి ఒరిస్సా రైలు ప్రమాదం చాలా బాధాకరమని ఈ దుర్ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని గాజువాక కాంగ్రేస్ పార్టీ సమన్వయకర్త జెర్రిపోతుల ముత్యాలు అన్నారు. ఇంత భారీ ప్రమాదం జరిగి 278మంది ప్రాణాలు కోల్పోయారని వారి ఆత్మకు శాంతి కలగచెయ్యాలని ఆ భగవంతుని కోరుకుంటూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలి

### -కౌన్సిల్ కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్

జగదాంబ, జూన్ 3, ప్రభాతవార్త



మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు, ప్రతనిదులకు క్రమశిక్షణ తప్పనిసరని కౌన్సిల్ కార్యదర్శి ఎం.శ్యాంప్రసాద్ తెలిపారు. డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రంలో విధుల నిర్వహణకు సంబంధించి కౌన్సిల్ సభ్యలకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షన, చట్టాలపై కౌన్సిల్ సభ్యులకు అవగాహన తప్పనిసరని పేర్కొన్నారు. భాధితులపై కౌన్సిల్ సభ్యులు బెదిరింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మానవ హక్కుల కౌన్సిల్ వాలటర్లీ తమకు తామే జవాబుదారీగా, నిజాయితీగా ఉండాలని, మానవ హక్కుల పరిరక్షణకు మాత్రమే కట్టుబడి పనిచేయాలన్నారు. ఈనెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్.కోటలో వెయ్యికి పైగా మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ, సూర్య, శ్రీనివాస్, ప్రసాద్,సీనియర్ సభ్యులు గుండు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెలోడి క్రియేటర్స్ సినీ సంగీత విభావరి

జగదాంబ, జూన్ 3, ప్రభాతవార్త

మెలోడి క్రియేటర్స్ సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ డాక్టర్ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతిని పురస్కరించుకుని ఈనెల 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో సాయంత్రం 6 గంటలకు 'పాడాలనే ఉన్నది' శీర్షికన పేరిట కడలి సమర ్వణలో సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి ఎం.వి.రాజశేఖర్,సిహెచ్.వి.సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రైల్వే డిఆర్ఎం అనూప్‌సత్పతి, పలువురు ప్రముఖులు హాజరౌతారని తెలిపారు. ఈ కార్య క్రమానికి సంగీత ప్రియులందరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జోనల్ కమిషనర్‌తో 98వార్డు నాయకులు సమావేశం

పెందుర్తి, జూన్ 3, ప్రభాతవార్త

98వ వార్డు బి.ఆర్ .టి.ఎస్ రోడ్డు సమస్య పై జోన్ 8 జెడ్సి మల్లయ్యనాయుడు స్థానిక రాజకీయ నాయకలు, స్థానిక పెద్దలతో సమావేశం అయ్యారు. ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలు అనుసరించి బి.ఆర్.టిఎస్ రోడ్డు నిర్మాణంలో నివాసం కోల్పోతున్న వారికి వంద గజాలు స్థలం ఇవ్వటానికి ప్రభుత్వం సుముఖత చూపనుంది అన్నారు. అయితే నిర్వాసితులకు స్థలం ఇంకా ఎక్కడ ఇస్తామన్న విషయం తేలలేదు. కాని నిర్వాసితులు మాత్రం సింహచలం పరిసరాల్లో స్థలాలు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారని 98వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం ,వార్డు వైకాపా నాయకులు యర్ర.వరంబాబు, తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి పాశర్ల.ప్రసాద్, టిడిపి వైఎస్సార్ వార్డు అధ్యక్షులు పంచదార్ల. శ్రీనివాస్, కోలుసు.ఈశ్వరరావు, పీతల. అప్పలరాజు, కో-ఆప్ అధ్యక్షులు కర్రి.స్వామి, లంక. సత్తిబాబు, సిరిపురపు సురేష్, తదితరలు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా వలంటీర్ల సేవలు ప్రశంసనీయం : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా అసలైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంలో వలంటీర్లు నిరంతరం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శనివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన వందనం అనే కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో వలంటీర్ల జాబితాను మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ వెల్లడించారు. ఎమ్మెల్యే దనలక్ష్మి, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా వలంటీర్లకు శాలువాలను కప్పి ప్రశంసాపత్రాన్ని అందించి సత్కరించారు. ఐదుగురు సేవారత్న, 256 మంది వలంటీర్లకు సేవామిత్ర పురస్కారాలు లబించాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ వలంటీర్లు తక్కువ గౌరవ వేతనంతో ప్రజల వద్దకే వెళ్ళి సంక్షేమ పథకాలను అందించడంపై ప్రభుత్వం సేవలను గుర్తించి పురస్కారాలను అందిస్తోందన్నారు. వైకాపా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వలంటీర్లు అందిస్తున్న సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజాప్రతినిధులు వివరించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్‌రాజు, యంపిడిఓ కె.బాపన్నదొర, వైస్ యంపిపి సప్పా సత్యచంద్రరాణి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, ఆగూరి శుబలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, సవిరాల చంద్రుడు, తొంటా ఆదిరాజు, యంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్‌లు లోతా దుర్గ, పల్లి వెంకటరమణ పార్టీ నేతలు బొడ్డు వెంకటరమణ, జుర్రా జాన్‌బాబు, శింగిరెడ్డి రవి, చీడిపల్లి శాంతకుమారి, నాగులపల్లి కుశరాజు, కనిగిరి రాజబాబు, కనిగిరి వీరబాబు, బంటుపల్లి చంద్రరావు, కూంద్రు అర్జున్, వలంటీర్లు పాల్గొన్నారు. రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, జెడ్డంగి ఎస్ఐ షరీప్‌ల ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.

## రాజవొమ్మంగి ఎపిఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ బదిలీ



రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల సంక్షేమ ప్రాథమికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ యస్.సత్యవేణి మారేడుమిల్లి బదిలీ అయినట్లు ఆమె తెలిపారు. 2016సం. మే నెలలో రాజవొమ్మంగి ప్రిన్సిపాల్‌గా చేరిన సత్యవేణి ఏడేళ్ళ పాటు రాజవొమ్మంగిలో పనిచేసారు. రాజవొమ్మంగి ఎపిఆర్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రాయగడ్ నుండి సుబ్రమణ్యం వస్తున్నారని సత్యవేణి అన్నారు.

## పదోతరగతి సప్లమెంటరీ పరీక్షకు ఒక విద్యార్థి హాజరు : 8మంది ఉద్యోగులు విధులు

రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త

శనివారం రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పదోతరగతి సప్లమెంటరీ హిందీ పరీక్షకు ఐదుగురు విద్యార్థులకు ఒక్కరే హాజరు కావడం జరిగిందని యంఇఒ కె.తాతబ్బాయిదొర తెలిపారు. ఒక్క విద్యార్థి పరీక్ష కోసం ఎనిమిది ఉద్యోగులు విధులను నిర్వహించారు.

## గడప గడపలో సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త



గడప గడపలో సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ధనలక్ష్మి ఇంటింటికి వెళ్ళి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలుసుకున్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజాసమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్‌యంపిపి సప్పా సత్యచంద్రరాణి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు దాసరి నాగేశ్వరరావు, కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, తొంటా ఆదిరాజు, నాయకులు జుర్రా జాన్‌బాబు,శింగిరెడ్డి రవి, తుమ్మల వెంకట్రావు, నెల్లిపూడి ప్రసాద్, తోలాటి దుర్గాప్రసాద్, మడకం కమలాదేవి, ఆవాల ఏసుబాబు, బర్నికుల రమణ, చిక్కాల శ్రీనివాస్, మడకం శివ, నక్కా గోవింద్, తాళాబత్తుల రాంబాబు, అధికారులు హౌసింగ్ ఏఇ చలపతి, విద్యుత్ జెఇ సురేష్‌కుమార్, వెలుగు ఏపియం ఆదినారాయణ, ఉపాధి ఏపిఓ సురేష్‌కుమార్, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.

## నేటి నుంచి నక్కలపుట్టు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిఉత్సవాలు

### ఏర్పాట్లు పూర్తి చేసిన ఉత్సవ కమిటీ

పాడేరు,జూన్ 3,ప్రభాతవార్త



మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు మండలం కిండంగి పంచాయితీ నక్కలపుట్టు గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 4,5,6 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు అమ్మవారి ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు.ఆదివారం అమ్మవారి ఆలయంలో ఉన్న ఉత్సవ విగ్రహానికి,పాదాలు,ఘంటాలకు ఉత్సవ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి నక్కలపుట్టు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సతకంపట్టు వరకూ భక్తులతో ఊరేగింపుగా వచ్చి సతకంపట్టు వద్ద ఉత్సవ విగ్రహాన్ని,పాదాలను.ఘంటాలను ప్రతిష్టస్తారు.దీంతో అమ్మవారి మూడు రోజుల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.నక్కలపుట్టు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిఉత్సవాలు సందర్భంగా అమ్మవారి ఆలయంల నుంచి నక్కలపుట్టు ప్రధాన రహదారికి ఇరువైపులా గ్రామం అంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఉత్సవాలు మూడు రోజులు పాటు నక్కలపుట్టు జంక్షన్ వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.అమ్మవారి ముగింపు చివరి రోజు మంగళవారం అమ్మవారి ముగింపు ఉత్సవాలు సందర్భంగా భారీ మందు గుండు సామాగ్రితో పాటు పలువురు కళాకారులతో నృత్య ప్రదర్శనలు చేస్తూ అమ్మవారి ఉత్సవ విగ్రహం,పాదాలు,ఘటాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆలయంలో ప్రతిష్టిస్తారు.ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు అన్ని వర్గాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఉత్సవ అధ్యక్షులు కమిటీ నిర్వాహకులు విజ్ఞప్తి చేసారు.

## నేడు పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో


### శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం

పాడేరు,జూన్ 3,ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 4వ తేదీ ఆదివారం శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలను నిర్వహించనున్నామని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి వ్రత పూజలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన దలచిన భక్తులు దంపతులు గోత్ర నామాలను, ముందుగా ఆలయ ఆధ్యాత్మిక సేవా బృంధం లేదా ఆలయకమిటీ లేదా ఆలయ ప్రధాన అర్చకులు వారికి 9490733958, 944187250, 9490084234 సెల్ నంబర్‌కు సంప్రదించాలని లేదా భక్తులు స్వయంగా వచ్చి మీమీ పేర్లను నమోదు చేసుకోవాలని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు కోరారు.

## మాకవరపాలెం ఎంపిడిఓ వ్యవహార శైలిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మాకవరపాలెం జూన్ 3 ప్రభాతవార్త



సర్వసభ్య సమావేశంలో జరిగిన సంఘటనపై సోమవారం స్పందనలో ఎంపిడిఓపై కలెక్టరుకు ఫిర్యాధు చేయనున్నట్లు మండల టిడిపి ప్రకటించింది. ఈమేరకు శనివారం తామరం ప్రభాకర్‌రాజు నివాసం తెలుగుదేశంపార్టీ ఎంపిటిసిలు సర్పంచ్‌లు టిడిపి మండలశాఖ అధ్యక్షులు అర్.వై.పాత్రుడు అధ్వర్యంలో జరిగిన సమావేశంలో టిడిపి సభ్యులు ఎంపిడిఓ వ్యవహార శైలిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.అర్.వై.పాత్రుడు మాట్లాడుతూ శుక్రవారం మండల పరిషత్ సమావేశంలో సభ్యులు కాని వారు వచ్చి దురుసుగా ప్రవర్తించన విషమయై ఎంపిడిఓ ఏమి చర్యలు చేపట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. గౌరసభ్యులు అధికారులను శాఖల పరంగా మతకున్న సమస్యలు ప్రస్తావించే సమయంలో అధికారులు సమానం చెప్పనీయకుండా సమావేశంలో ఇతరులు ప్రవేశించి ఎంపిడిఓ సాక్షిగా దురుసుగా ప్రవరి్తంచడం పట్ల సభాగౌరవం కాపాడవలసిన ఎంపిడిఓ మౌనం వహించడం పట్ల మలు అనుమానాలకు తావిస్తుందన్నారు. బూరుగుపాలెం ఎంపిటిసి సభ్యులు రుత్తల యర్రాపాత్రుడు కొండల అ గ్రహారంలో కోనేరు-చెరువు గూర్తి రెవిన్యూ వారిని ప్రశ్నిస్తుంటే దీనికి ఎటువంటి సంబందంలేని వ్యక్తులు ఎందుకు తీవ్రస్థాయిలో స్పందించారో ఎంపిడిఓ సమాదానం చెప్పాలన్నారు.కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ మండల పరిషత్ సమావేశంలో జరిగిన సంఘటను ఎంపిడిఓ పూర్తిస్థాయిలో భాధ్యతవహించాన్నారు. సభలో ఇటువంటి సంఘన జరిగిందంటే ఎంపిడిఓకు ముందుగానే తెలినట్లు ఉందన్నారు. టిడిపి ఎంపిటిసిలు సర్పంచ్‌లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అప్పటికి న్యాయం జరగపోతే న్యాయపోరాట ం తప్పదని హెచ్చరించారు.ఎంపిడిఓ ఇటువంటి సంఘటనల పట్ల నింబధనలకు విరుద్దంగా పనిచేయడం కొత్తకాదని,గతంలో ఫించన్లు విషయంలో కోర్టు అధేశాలు సైతం లెక్కచేయకుండా వైసిపి నాయకులు అనుకూలంగా వ్యహరించన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గిడుతూరు జి.వెంకటాపురం రాచపల్లి ఎంపిటిసిలు శెట్టిపాలెం రాచపల్లి జెడ్.గంగవరం లచ్చన్నపాలెం సర్పంచ్‌లు పలువురు టిడిపి నాయకులు పాల్గోన్నారు.

## యుద్ధప్రాతిపదికన రోడ్డు చదునుచేసిన అధికారులు

### ఇంజనీరింగు అధికారులకు గిరిజనుల వందనాలు



వార్త ప్రభావం

కొయ్యూరు, జూన్ 3, ప్రభాతవార్త

రోడ్డునిర్మాణాన్ని కాంట్రాక్టర్ అర్థాంతరంగా ఆపడమేకాకుండా, రోడ్డుపై నిర్మాణ మెటీరియల్ వదిలివేయడంతో రాకపోకలకు అడ్డంకిగామారి, సుమారు 20గ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే నాడునేడులోని ప్రభుత్వ భవనాల నిర్మాణాలు సైతం నిలిచిపోయాయంటూ 'ఇది నిర్లక్ష్యమా? లేక గర్వమా?' పేరిట వార్తలో ప్రచురితమైన కథనానికి ఇంజనీరింగు అధికారులు స్పందించారు. మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, గరిమండ-కన్నవరం రోడ్డునిర్మాణానికి రోడ్డుపై మెటల్‌గుట్టలు వేసిన కాంట్రాక్టర్ పనులను అర్థాంతరంగా నిలిపివేయడంతోపాటు, రోడ్డుపైవేసిన మెటల్‌గుట్టలు అలాగే వదిలివేయడంతో ఆవలి గ్రామాలకు రాకపోకలు కట్ అయిపోయాయి. దీనితో కొన్నిగ్రామాల్లో ఇళ్లనిర్మాణాలను గావించుకుంటున్న గిరిజనులు సామాగ్రిని తరలించుకోవడానికి అలాగే నల్లబిల్లి పాఠశాల నాడునేడు పనులు నిలిచిపోయాయని వార్తాకథనాలు శనివారం ప్రచురితమవడంతో మండల ఇంజనీరింగుఅధికారి రామకృష్ణ స్పందించి రోడ్డుపై ఉన్న మెటల్‌గుట్టలను చదునుచేయించారు. దీనితో ఆవలి గ్రామాల గిరిజనుల రాకపోకలకు కలిగిన అడ్డంకిని నివారించినట్టయింది.

## అధైర్యపడవద్దు.. ఆందోళన చెందవద్దు

### రోడ్డుప్రమాదానికి గురైన ఎంఎంసిచైర్మన్‌ను పరామర్శించిన ఎంపిపి

కొయ్యూరు, జూన్3, ప్రభాతవార్త



అధైర్యపడవద్దు, ఆందోళన వద్దు' అంటూ చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మను ఎంపిపి బడుగురమేష్, వైసిపిమండలపార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు ఓదార్చారు. ఇటీవల మండలంలోని పెదమాకారం సచివాలయం పరిధిలో జరిగిన గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ కార్యక్రమం అనంతరం ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్ బైక్‌పై తిరిగివస్తూ మండలంలోని భీమవరంలో బైక్‌పై ఎఎంసిచైర్మన్ రాజులమ్మ ప్రమాదవశాత్తూ జారిపడటంతో గాయాలపాలైన సంగతి విధితమే. ఈమేరకు శనివారం ఎంపిపి బడుగురమేష్‌బాబు, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు తదితరులు రాజులమ్మను పరామర్శించి ఓదార్చారు.

## వెంపర్లాటలు, ఎదురుదాడులు వైసిపికే సొంతం

### పోతురాజుబాలయ్య, దురియా పుష్పలత వాఖ్యలను ఖండించిన జనసేన



కొయ్యూరు, జూన్ 3, ప్రభాతవార్త

పబ్లిసిటీకోసం ఎంతకైనా దిగజారడం, వెంపర్లాడటం, ఆరాటపడటం అరవడం, ఎదురుదాడులుచేయడం, బూతు పురాణాలు వల్లించడం వైసిపికే సొంతమని మండలజనసేన అధ్యక్షుడు సాగినబుజ్జిబాబు ఎద్దేవాచేసారు. శనివారం మండలవైసిపినేతలు గూడెంలక్ష్మణ్, రోజా, దుచ్చరిరమేష్ తదితరులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ-ఏజన్సీలో ఎక్కడి సమస్యలు అక్కడేఉన్నాయంటూ, ఏజన్సీలో అభివృద్ధి పూర్తిగా కుటుంపడిందంటూ ఇటీవల తమనేత వంపూరుగంగులయ్య అన్నారని ఇందులో అవాస్తమేముందని వారు ప్రశ్నించారు. దీనిపై చింతపల్లి జెడ్పీటిసి పోతురాజుబాలయ్య, చింతపల్లి మండల సర్పంచ్‌లఫోరం అధ్యక్షురాలు దురియాపుష్పలత తమ నేతపై ఎదురుదాడికి దిగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమ జనసేననేతలకు ఎన్నడూ పబ్లిసిటి పిచ్చిలేదని, వైసిపికే అదిసొంతమన్నారు. ప్రజలంతా వైసిపిపాలనను విమర్శిస్తున్నారని, వారందరిపై ఎదురుదాడిచేస్తారా? అని ప్రశ్నించారు. వైసిపినేతలు ఎదురుదాడులుమాని అభివృద్ధిపై దృష్టిసారించాలని జనసేననేతలు హితవుపలికారు.

## అంగరంగ వైభవంగా శ్రీ కోదండరామ విగ్రహా ప్రతిష్ఠ

### ముఖ్యఅతిధిగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్

గాజువాక, జూన్ 3, ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు రాంనగర్‌లో రామ్‌నగర్ హౌస్ అండ్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మితమైన శ్రీ కోదండ రామాలయం నందు శ్రీకోదండరాముని విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారీ పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి గుడివాడ





అమర్‌నాథ్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులు, కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ హాజరయ్యారు. వేకువ జాము నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు అనంతరం విగ్రహా ప్రతిష్ట జరిగింది. ఆలయ ప్రాంగణంలో సామూహిక కళ్యాణాలు నిర్వహించి మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆమర్‌నాథ్ మాట్లాడుతూ ఆధ్యాతికంగా ఇటువంటి కార్యక్రమాలు చేయడం అందులో తనను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ స్థలాన్ని పార్కుకు కేటాయించాలంటూ నిరసన

గాజువాక, జూన్ 3, ప్రభాతవార్త



పాత గాజువాక నడిబొడ్డున ఎన్నో సౌకర్యాలతో గెటేడ్ కమ్యూనిటీలో సుమారు 6వందల కుటుంభాలు, 2వేల మంది నివాసముండే విధంగా నిర్మితమైన సెలెస్ట్ అపార్టుమెంట్ నిర్మించారు. దీనికి సంభందించిన వెనుక గల ఫేస్-2కు ఒ.సి కోసం బిల్డర్ ధరఖాస్తు చేయగా జీవీఎంసీకి ఇచ్చిన స్థలం సుమారు 0.75సెంట్లు అప్పగించమని సదరు



బిల్డర్‌కి నోటీసు జారీ చేయడంతో ఎంతో ఆహ్లాందగా గ్రీనరీ ఏర్పాటు సుందరీకరించిన స్థలం యొక్క ప్రహారీ మొత్తం ఇటీవల తొలగించినందున ఈ యొక్క కమ్యూనిటీకి ఎటువంటి రక్షణ అందం లేకుండా పోయిందని, కాబట్టి జీవీఎంసీ స్థలాన్ని పార్కు అభివృద్దికి కేటాయించాలని గతంలో ఇద్దరు కార్పొరేటర్లు పుర్రె పూర్ణశ్రీ, ఉరుకూటి చందులు నగర మేయర్‌కు వినతి కూడా ఇచ్చి ఉన్నారు. అయితే ఇది ఇలా ఉండగా శనివారం జీవీఎంసీ సిబ్బంది క్రేనులతో వచ్చి అక్కడున్న మట్టిని తొలగించారని ఆ స్థలాన్ని తమ పార్కు అభివృద్ధికి కేటాయించాలని అపార్టుమెంటువాసులు బైఠాయించారు. కొంత సేపు ఇరు వర్గాల వారికి వాగ్వివాదం జరిగింది.జోనల్ కమిషనర్ సింహాచలం వివరణః దీని పై గాజువాక జోనల్ కమిషనర్ బి.సింహాచలంను వివరణ కోరగా అది పూర్తిగా జీవీఎంసీకి సంభందించిన స్థలమని కమిషనర్ ఆదేశాల మేరకే తాము పనులు ప్రారంభించామని తెలిపారు.

## నేత్రపర్వంగా శ్రీహరి తెప్పోత్సవం

5వ పేజీ తరువాయి

మార్గంలో కొండపైకి తీసుకువెళ్లి వేంచేయించారు శ్రీస్వామివారికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి పల్లకిని మోశారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాసరావు తదితరులు తెప్పోత్సవంలో పాల్గొన్నారు.

# ఒడిశా రైలు ప్రమాద ఘటనపై సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

ఒడిశా రైలు ప్రమాద ఘటనపై సీఎం వైఎస్ జగన్మోన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సీఎంఒ కార్యాలయం అధికారులతో కలిసి ఈ ప్రమాద ఘటనపై ఆయన సమీక్షించారు. తాజా సమాచారం ప్రకారం 237మంది చనిపోయారని అధికారులు తెలిపారు. క్షతగాత్రుల సంఖ్య కూడా భారీగా ఉందని వివరించారు. సీఎం ఆదేశాల మేరకు తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. ప్రమాద ఘటనపై ఆయన సమీక్షించారు. తాజా సమాచారం ప్రకారం 237 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. క్షతగాత్రులు సంఖ్య కూడా భారీగా ఉందని వివరించారు. సీఎం ఆదేశాల మేరకు తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. ప్రమాద ఘటన జరిగిన ప్రాంతం పరిధిలోని డీఆర్ఎం అధికారి నుంచి సమాచారం తెప్పిస్తున్నామని అధికారులు వెల్లడించారు. ఒడిశా ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులతో కూడ నిరంతరం టచ్‌లో ఉన్నామని వెల్లడించారు. పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాధ్ నేతృత్వంలో ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఒక బృందాన్ని ప్రమాధ జరిగిన బాలాసోర్ ప్రాంతానికి పంపించాలని సీఎం ఆదేశించారు. మంత్రి గుడివాడ అమర్నాధ్‌తో పాటు సివిల్ సప్లైస్ కమిషన్ అరుణ్‌కుమార్ విశాఖలో కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ ఆనంద్, శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ నవీన్‌లతో కూడిన బృందం వెళ్తొందని అధికారులు తెలిపారు. ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా ఎంక్వైరీ విభాగాలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశాలతో ఆమేరకు కలెక్టర్స్‌కు ఆదేశాలు ఇచ్చామని అధికారుల నుంచి అందిన ప్రయాణికుల పరిస్థితులపై ఆరాతీయడానికి అలాగే ఎవరైనా ప్రయాణికుల బంధువులు వారి సంబంధీకులు నుంచి సమాచారం వస్తే వెంటనే స్పందించేలా ఈ ఎంక్వైరీ విభాగాలు పనిచేయాలని సీఎం ఆదేశించారు. దీంతోపాటు ఒడిశా సరిహద్దులకు సమీపంగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తదితర జిల్లాల్లో అవసరమైన పక్షంలో అంబులెన్స్‌లు పంపించడానికి సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. క్షతగాత్రులకు అవసరమైన పక్షంలో ఉత్తమ వైద్యం అందించడానికి విశాఖ సహా ఒడిశా సరిహద్దుల్లోని ఆసుపత్రులను సన్నద్ధంగా ఉంచాలని కూడా సీఎం అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలన్నారు.

## నగదు బదిలీ పథకాల అమలులో అన్ని రాష్ట్రాలకు ఆదర్శం ఆంధ్రప్రదేశ్

5వ పేజీ తరువాయి

బహుశా ఆంధ్రప్రదేశ్ కావచ్చని ప్రముఖ ఇంగ్లిష్ డైలీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రామీణ, వ్యవసాయ వ్యవహారాల ఎడిటర్ హరీష్ దామోదరన్ తన తాజాకథనంలో అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2023 మార్చి నెల వంకూ 28 ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) పథకాల కింద కోట్లాది మంది లబ్ధిదారులకు అంతా కలిపి రూ.2,10,177.89 కోట్లను వారి బ్యాంకు అకౌంట్లలోకి బదిలీచేశారు. అత్యధిక ప్రత్యక్ష నగదు బదిలీ అయిన పథకాల్లో ప్రధానమైనవి: వైఎస్సార్ పెన్షన్ కానుక (వృద్ధులు, సాయం అవసరమైన వర్గాలకు దీని కింద రూ.70,318.84కోట్లు) వైఎస్సార్ ఆసరా, వ్యాపారంలోకి దిగినవారు, స్త్రీలు, స్వయం శక్తి గ్రూపులకు సున్నా వడ్డీ, చేయూత పథకాల కింద రూ. 36,922.57 కోట్లు, వైఎస్సార్ రైతు భరోసా (రూ.27,062.08 కోట్లు), జగనన్న అమ్మఒడి (తక్కువ ఆదాయం గల కుటుంబాల స్కూలు పిల్ల తల్లులకు ఏటా రూ.1500 చొప్పున ఇప్పటికి రూ. 19,674.34 కోట్లు), జగనన్న విద్యాదీవెన (ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు ఫీజు రీయింబర్సుమెంటు కోసం రూ.9,947.84 కోట్లు), డా. వై ఎస్సార్ ఆరోగ్యశ్రీ (పేదలకు కుటుంబానికి లేదా ఏడాదికి క్యాష్ లెస్ ఆరోగ్య బీమా కింద రూ. 8,845.53 కోట్లు) అని ఆయన తన వార్తా వ్యసంలో వివరించారు.

### సామాజికవర్గాల వారీగా చూస్తే - ఓబీసీలకు ఎక్కువ మొత్తంలో ప్రయోజనం

రాష్ట్రంలో జనాభాలో అత్యధిక శాతం ఉన్న వెనుకబడిన తరగతుల వారికి (ఓబీసీ కులాలు) ఇప్పటి వరకూ అత్యధిక మొత్తంలో వివిధ డీబీటీ పథకాల కింద నగదు బదిలీ చేశారు. అనేక సంక్షేమ నగదు బదిలీ పథకాల కింద మొత్తం రూ. 2,10,177.89 కోట్లు ప్రజల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఇందులో అగ్రభాగం అంటే రూ.99,141.62 కోట్లు వెనుకబడిన తరగతులవారికి అందాయని కూడా ఆయన తెలిపారు. అనుసూచిత కులాలకు (ఎస్సీలు) రూ. 34,921.52 కోట్లు, కాపులకు రూ. 20,460.45కోట్లు , అనుసూచిత జాతులకు (ఎస్టీలు) రూ. 10,363.82 కోట్లు, మైనారిటీలకు రూ. 11,886.84 కోట్లు,ఇతర వర్గాలకు రూ.33,403.63 కోట్లు అనేక పథకాల కింద బదిలీ చేశారనికూడా హరీష్ దామోదరన్ పేర్కొన్నారు. జన్ ధన్ ఖాతాలు, ఆధార్ నంబర్లు, మొబైల్ నంబర్ల అనుసంధానంతో (జేఏఎం- జామ్ ప్రక్రియ) ప్రభుత్వ నగదు బదిలీ పథకాలతో ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. ఇలా జామ్ ప్రక్రియతో డీబీటీ పద్ధతిలో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు డబ్బు సకాలంలో అందించడం దక్షిణాది రాష్ట్రాల్లో ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా జరుగుతోందని, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన ఉందని కూడా దామోదరన్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నగదు బదిలీ సంక్షేమ పథకాలు లోపరహితంగా అమలవుతున్న విషయం [illegible] కర్ణాటక సిద్దరామయ్య ప్రభుత్వం ఇప్పుడు తన రెండు కొత్త పథకాల (యువకులు, ఆడవాళ్ళ) డీబీటీ పద్ధతిలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఇలా పేదలకు, అర్హులైన వర్గాలకు ఆసరాగా నిలబడుతున్న ఆంధ్రప్రదేశ్ మార్గంలో మిగిలిన రాష్ట్రాలు కూడా పయనించడం జగన్ గారి సంక్షేమ రాజ్యం నడుస్తున్న తీరుకు అద్దం పడుతోంది.

## రాష్ట్రంలో ఫ్యాక్షనిస్ట్ పాలన చేస్తున్న జగన్‌రెడ్డి

### -అనకాపల్లి టిడిపిజిల్లా అధ్యక్షుడు బుద్ధనాగజగదీష్




అనకాపల్లి, జూన్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర విభజన జరిగి తొమ్మిది సంవత్సరాలు అయిన సందర్భంగా జగన్‌రెడ్డి పాలన మేకల మందుకు తోడేళ్లు కాసినట్లు ఉందని, విఫల పాలకుడిగా చరిత్రకెక్కిన ఘనత జగన్‌రెడ్డి దేనని [illegible] తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వం పై ఘాటుగా విమర్శించారు. అసమర్థత, అరాచక, అవినీతి, విధ్వంస పరిపాలనలో పెనుసంక్షోభంలోకి నెట్టివేసారని, ప్రజలకు కోటి ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన జగన్ తన నాలుగేళ్ళపాలనలో ప్రజలకు చేసిన మంచిపని ఒకటైనా చూపగలవా? అని నాగజగదీష్ ప్రశ్నించారు. సంక్షేమ పథకాల ద్వారా జగన్ ప్రజల ఖాతాల్లో రూ.1,90,000కోట్లు వేశారని గొప్పలు చెప్పుకుంటున్నారని, మరి అప్పటినుంచి నేటి వరకు విద్యుత్ చార్జీల నుంచి ఆర్టీసీ చార్జీలు వరకు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి నిత్యావసర వస్తువుల ధరలు ప్రజల నడ్డివిరిచి 90 వేల కోట్లు వసూలు చేసి ప్రజలను దోపిడీచేసినందుకు ఏం సమాధానంచెబుతారు. మీ పాలనలో ఏ వర్గం అభివృద్ధి చెందిందో చెప్పగలరా? 10 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి ఒక్క ప్రాజెక్ట్ అయినా పూర్తిచేశారా:ఒక్క ఎకరం భూమికి సాగునీరు తెచ్చారా? పారిశ్రామిక వ్యవసాయం, సాగునీటి రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసారన్నారు. పూర్తికావచ్చిన పోలవరాన్ని రివర్స్ టెండర్‌తో వెనక్కి నెట్టివేశారని, అయినా సిగ్గులేకుండా పోలవరాన్ని మేమే పూర్తిచేస్తామని చరిత్ర సృష్టిస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారని నాగజగదీష్ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ [illegible] రాజకీయ పార్టీలపైన, పత్రికారంగంపైన తీసుకువచ్చి భావప్రకటన స్వేచ్ఛకు, పౌరహక్కులను ఉక్కుపాదంతో పోలీసులను అడ్డం పెట్టుకుని అణచివేయడంలో చరిత్ర సృష్టించిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందని నాగజగదీష్ అన్నారు. అదనపు అప్పుల కోసం రైతు మెడకు ఉరితాళ్ళు బిగించి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగించి దోచుకోవడానికి సిద్ధపడుతున్నారని, ఉచిత విద్యుత్‌పథకానికి మంగళం పాడడంలో చరిత్ర సృష్టించారని, రైతులాత్మహత్యలో ఆంధ్రప్రదేశ్ దేశంలో మూడో స్థానంలో ఉందని కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో నిలపడంలో చరిత్ర సృష్టించారని, దేశలవారీగా మధ్యనిషేధం చేస్తామని చెప్పి ఖజానా నింపుకోవడానికి గతంలో ఉన్న వాటికంటే ఎక్కువ సంఖ్యలో షాపులుపెట్టి బెల్టుషాపులతో తాడేపల్లిప్యాలెస్‌కు అక్రమ సంపాదన వెళ్తుందని, ఇక నిరుద్యోగ యువతీ యువకులుకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, ప్రభుత్వంలో ఉన్న రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీచేస్తామనిచెప్పి నాలుగు సంవత్సరాలుకావస్తున్నా వారికి మొండి చేయిచూపారని, నాగజగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యదర్శి ధూళి రంగనాయకులు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బిసిసెల్ ప్రధానకార్యదరిశ భీమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సాధనతోనే సత్ఫలితాలు

### -రెవరెండ్ ఫాదర్ మనోజ్‌జార్జ్




విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

సాధన ఉంటేనే ఏ రంగంలోనైనా సత్ఫలితాలను సాధించవచ్చునని ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ నిర్వహించిన నెల రోజుల నృత్య శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమం శనివారం ఉదయం సీతమ్మధార ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ బాలల్లో అనేక రంగాలలో ప్రతిభ పాఠవాలను గుర్తించి వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పదహారేళ్లలోపు చిన్నారులను జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళుతున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఈ 30రోజుల్లో డాన్స్ రాని చిన్నారులు సైతం చక్కని డాన్సర్లగా తీర్చిదిద్ది రెండు ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో వేసవి శిక్షణ తరగతులల కోఆర్డినేటర్ హిల్డా కొరియోగ్రాఫర్ ఆర్ నాగరాజు పట్నాయక్ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పల్లా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు మనోజ్ ప్రశంసా పత్రాలను అందించారు.

# జూన్ ప్రారంభమైనా జూలు విజులిస్తున్న సూర్యుడు

## 44 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రత -పగటి వేళల్లో నిర్మానుషంగా మారుతున్న రోడ్లు

వి.ఆర్.పురం, జూన్ 3, ప్రభాతవార్త

మే నెల గండం గడిచిపోయిందని సంబరపడే పరిస్థితులు కనిపించటం లేదు. జూన్ మాసం సంక్రమించినా, సూర్యుడు మాత్రం పగటి వేళల్లో జూలు విజులిస్తూనే ఉన్నాడు. ఫలితంగా భానుడు భగ భగమని మండిపోతున్నాడు. ఉదయం 8గం.ల నుండి సాయంత్రం 5.గంటల వరకు సూర్యుడు ఎండ ఏకబికిన తన విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. ఇప్పటికి 44డిగ్రీలు దాటే ఉష్ణోగ్రత నమోదవుతుంది. ఎండ, వేడి, ఉక్కపోతతో, జనం బెంబేలెత్తిపోతున్నారు. ఈ పరిణామంతో ప్రజలు తమకెన్ని పనులున్నప్ప టికి బయటకు వచ్చేందుకు ధైర్యం చేయటం లేదు. దీంతో పగటి వేళలో రోడ్లన్ని జన సంచారం లేక నిర్మానుష్యంగా మారుతున్నాయి.

### చల్లని పానీయాలకు బహు గిరాకి........

ప్రచండ భానుడి విశ్వరూపానికి, పల్లెలు పట్టణాలనే తేడాలేకుండా చల్లని పానీయాలకు బహు గిరాకి ఏర్పడింది. పండ్ల రసాలు, కొబ్బరి బోండాలు, కూల్ డ్రింకులు అమ్మకాలు విపరీతంగా పెరిగింది. మండిపోతున్న ఎండలకు ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు చల్లిని పానియాలు, మజ్జిగ, కుండలో నీరు, కొబ్బరి బొండాలు, గ్లూకోజ్, పండ్ల రసాలను ఆశ్రయిస్తున్నారు. మరో పదిరోజులపాటు తెలుగు రాష్ట్రల్లో అత్యదికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ప్రజలు ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పగటివేళల్లో ఎన్ని పనులున్నప్పటికి బయట తిరగవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి సిమెంటు రేకులు అందజేసిన ఆయుర్వేద వైద్యులు డా.జమాల్ ఖాన్




మోతుగూడెం/చింతూరు, జూన్ 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని మారుమూలకు గ్రామమైన ఏడువు రాళ్లపల్లి అవుట్ పోస్ట్ పరిధిలో పావురాలు లంక గ్రామంలో పూరిపాకలో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రానికి పాతికవేల రూపాయల విలువ చేసే సిమెంటు రేకులను శనివారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ చేతుల మీదుగా పోలీస్ వారి సారధ్యంలో అందజేయడం జరిగింది. చింతూరు సిఐ అప్పలనాయుడు. ఎస్సై శ్రీనివాస రావులు పావురాలు లంకలో పూరిపాకలో నడుస్తున్న ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రానికి సిమెంట్ రేకులను తీసుకువెళ్లి అందజేయడం జరిగింది. సిఐ అప్పలనాయుడు పావురాలంక గ్రామస్తులతో మాట్లాడుతూ రానున్న వర్షాకాలం కారణంగా పూరిపాకలో ఉన్న అంగన్వాడీ కేంద్రం భారి వర్షాలకు పడిపోయే అవకాశం ఉన్నందున పిల్లలకు పౌష్టికాహారం పొందేందుకు ఇబ్బందికరంగా ఉన్న నేపథ్యంలో సిమెంట్ రేకులను ఏర్పాటు చేసి వర్షాకాలంలో చిన్నపిల్లలు కేంద్రానికి క్రమం తప్పకుండా వచ్చే సౌక ర్యాన్ని కల్పించనున్నట్లు ఆయన తెలిపారు సమస్యను జమాల్ ఖాన్ తెలిపిన వెంబటే స్పందించి తమ అభ్యర్థన మేరకు సహకారాన్ని అందించినందుకుగాను ప్రత్యేకంగా అభినందించినారు. ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలకు పౌష్టికాహారం పొందేలా తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్తలు భాగ స్వాములు కావాలని సూచించారు. జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్నారు.

## అఖిల భారత నాయిబ్రాహ్మణ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులకు సన్మానం



మోతుగూడెం/ చింతూరు, జూన్ 3, ప్రభాతవార్త

అఖిలభారత నాయి బ్రాహ్మణ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కృష్ణమాచార్యుల వారు శనివారం భద్రాచలం శ్రీరామ చంద్ర స్వామి దేవాలయం సందర్శించారు. శ్రీరాముని సన్నిధిలో కృష్ణమాచార్యుల వారిని చింతూరు, విఆర్ పురం కూనవరం ఎటపాక మండలాల్లోనీ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పూలదండలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొల్కొండ కొండబాబు ఏకాకి శ్రీనివాసరావు మాడుపల్లి కాసులు వీర్రాజు(కూనవరం) తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవ్ బుక్ ఆన్లైన్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గతంలో భారత ప్రభుత్వం మహాదేవ్ బుక్ ఆన్లైన్ బెట్టింగ్ మోసాలపై ఉక్కుపాదం మోపి, వారి కార్యకలాపాలను నిషేధించినప్పటికీ, అక్కడక్కడ వారి ఉనికి చాటుతున్నారు. తాజాగా ముఠా కార్యకలాపాలను విశాఖ సిటీలో కొనసాగుతుందన్న సమాచారంతో సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు నిఘా వేసి నిందితులను చాకచక్యంగా పట్టుకొన్నారు. మహాదేవ్ బుక్ ఆన్లైన్ బెట్టింగ్ ఫ్లాట్ ఫామ్ ప్రధానంగా యువతనే టార్గెట్ చేస్తూ ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్న యువతను నటేట ముంచుతు, కోట్ల రూపాయలను కొల్లగొడుతున్న మహాదేవ్ బుక్ ఆన్లైన్ బెట్టింగ్ ఫ్లాట్ ఫామ్‌లో ఒక ముఠాని చాకచక్యంగా పట్టుకొని వారి వద్ద నుంచి 53 మొబైలు ఫోన్స్, 7 ల్యాప్ టాప్‌లు, 71 వివిధ బ్యాంక్ అక్కౌంట్స్‌లో సుమారు 50 కోట్ల రూపాయిలు ట్రాన్సాక్షన్ అయినట్లు గుర్తించి సదరు ఖాతాల నుండి రూ.5 కోట్ల 54 లక్షలను సీజ్ చేసి, కోర్టులో హాజరు పెట్టి రిమాండ్ పంపించినట్టు శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ సిహెచ్ త్రివిక్రమ్ వర్మ తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీలు ఆనందరెడ్డి, నాగన్న, ఎడిసిపిలు గంగా ధరం, నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

### మొదటగా ముఠాను గుర్తించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు...

నగరంలో పీఎంపాలెం లాస్ట్ బస్ స్టాప్ దగ్గరలో రెంటల్ బిజినెస్ అని చెప్పి మూడు అంతస్తుల ఇల్లు అద్దెకు తీసుకొన్నారు. అక్కడ సుమారుగా 19 మంది యువకులతో మహదేవ్ ఆన్లైన్ బెట్టింగ్ వచ్చారు. ఈ మేరకు ఈ ముఠాని మొదటిగా సిటీ టాస్క్ ఫోర్స్ ఏసిపి త్రినాధరావు ఆధ్వర్యంలో గుర్తించారు. బెట్టింగ్ ఆన్లైన్లో జరుగుతున్నందువల్ల డిసిపి-1 విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, కేస్ మొత్తాన్ని సైబర్ క్రైమ్ పోలీసులకు అప్పగించారు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ భవాని ప్రసాద్ తన సిబ్బందితో హటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని ముఠాలో సభ్యులందరినీ ఆధీనంలోకి తీసుకొని నేరస్తులను అరెస్ట్ చేశారు. ముద్దాయిల్లో ఎక్కువగా చత్తీస్‌ఘడ్, బీహార్ రాష్ట్రాలకు చెందినవారుగా గుర్తించారు.

### మహాదేవ్ బుక్ ఆన్లైన్ బెట్టింగ్ మోసాలకు పాల్పడింది ఇలా..

మహాదేవ్ బుక్ ఆన్లైన్ గేమింగ్ వెబ్ ఫ్లాట్ ఫామ్ భారతదేశంలో నిషేధించినప్పటికీ ఇతర దేశాల్లో చలామణిలో ఉన్నది. ఈ మహాదేవ్ బుక్ ఆన్లైన్ గేమ్ ప్లాట్ఫామ్ అన్నది వివిధ బెట్టింగ్ యాప్‌లకి మూలం, అన్ని బెట్టింగ్ యాప్‌లకి పాట్‌ఫారంగా పనిచేస్తుంది. మహదేవ్ బుక్ ఫ్లాట్ ఫామ్, ఎక్స్చేంజెస్‌లకి ఐడి క్రియేట్ చేయుటకి, లైసెన్స్ ఇచ్చుటకు రూ.20లక్షలతో డిపాజిట్ చేయించుకుంటుంది. మహదేవ్ బుక్ ఫ్లాట్ ఫామ్‌కి ప్రపంచ వ్యాప్తంగా 650 పైచిలుకు, భారతదేశంలో 60 పైచిలుకు ఎక్స్చేంజస్ ఉన్నాయి. విశాఖపట్నంలో చిక్కిన ముఠా (బ్రాంచ్ ఐడి :257) ప్రధాన నిందితుడు సౌరబ్ చంద్ర పరారీలో ఉన్నాడు. విశాఖలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరచుగా నివాసం మారుస్తూ ఉండేవారు. రెండు నెలల కిందట సీతమ్మధార నుంచి మధురవాడకు వచ్చారు. మధురవాడలో అజిత్ కుమార్ అనే వ్యక్తి పసల బాలచంద్ర దగ్గర నెలకు రెండు లక్షల రూపాయలు లతో రెండు అంతస్తులు ఉన్న భవనం అద్దెకి తీసుకొని, బీహార్ గుజరాత్ వెస్ట్ బెంగాల్, ఛత్తీస్గడ్, మహారాష్ట్ర, రాష్ట్రాలకు చెందిన వ్యక్తులతో ఇలాంటి కార్యకలాపాలు చేస్తున్నారు. ఈ ముఠా ప్రధానంగా టైగర్ ఎక్స్చేంజ్, గోల్డ్ 365, లేజర్247, క్రికెట్ బజ్ డాట్ కమ్, ప్లే 247 డాట్ విన్, స్కై లే ఎక్స్చేంజ్ డాట్ కమ్, క్రికెట్ బెట్ 9 డాట్ కమ్ వంటి ఎక్స్చేంజ్ ద్వారా ప్రజలకు సదరు అప్లికేషన్స్ డౌన్లోడ్ చేసుకోమని టెక్ట్స్ మెసేజ్, ఆన్లైన్‌లో అడర్‌టైజ్‌మెంట్ ఇస్తారు. మహదేవ్ బుక్ గేమింగ్ అప్లికేషన్ అనే వెబ్ ప్లాట్ఫారంలో సుమారుగా 60 మించి వెబ్ సైట్స్ కలవు అందులో ప్రధానంగా లోటస్ 365, ఫెయిర్ ప్లే, రెడ్డి అన్న,లేజర్ బుక్, టైగర్ ఎక్స్చేంజ్, బెత బుక్ 247, గోల్డ్ 365 వంటివి ఉన్నాయి. మహదేవ్ బుక్ గేమింగ్ అప్లికేషన్ హ్యాండ్లర్లు మొదటిగా తక్కువ మొత్తానికి ఎక్కువ లాభం ఆశ చూపించి ప్రజలకి డబ్బులు పంపిస్తారు. అది నమ్ము కుని ప్రజలు ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టిన, సదరు గేమ్ యొక్క విన్నర్, లాస్ ఆప్షన్స్ హ్యాండ్లర్ చేతుల్లో ఉండటం చేత లాస్ అయినట్టు చూపిస్తారు, ఒకవేళ గెలిచినప్పటికీ వాళ్ళ యొక్క ఖాతాల ఐడి ని బ్లాక్ చేస్తారు. ఈ విధంగా నకిలీ పత్రాలను ఉపయోగించి సేవింగ్స్ బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసిన డబ్బును శరవేగంగా వారి కార్పొరేట్ ఖాతాలకు బదిలీ చేస్తారు. ఈ రాకెట్ వెనుక వున్న ప్రధాన ముద్దాయి అయినటువంటి ప్రతీక్ మిశ్రా తదితరులు కోసంల కోసం గాలిస్తున్నట్టు విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్ త్రివిక్రమ్ వర్మ తెలిపారు.

### మహాదేవ్ బుక్ ఆన్లైన్ గేమింగ్‌లో అరెస్టైన ముద్దాయిలు వీళ్ళే...

మహాదేవ్ బుక్ ఆన్లైన్ గేమింగ్‌కు పాల్పడిన ముద్దాయిలలో ప్రధాన నిందితులు సౌరభ్ చంద్ర, ఆజయాత కుమార్‌లు పరారీలో ఉండగా, గోలు సోనీ(22), వినయ్ నిర్మల్కర్ (20), దుర్గేష్ కుమార్(24), రోషం కుమార్(30), నీరజ్ కుమార్(28), కళ్యాణ్ సాహు (32), రామ్ కర్ష్ (24), అమిత్ కుమార్ యాదవ్ (20), అమిత్ కుమార్ (29), ఉదయ్ కుమార్(26), సుమిత్ సింగ్ (22), ముకేశ్ కుమార్ (27), ప్రవీణ్ కుమార్(22), మనీష్ కుమార్(29), ఉగ్రేస్ కుమార్(27), మన్ను కుమార్(20), సుమన్ కుమార్(22), ఒడ్డు అజయ్(23)లను అరెస్ట్ చేశారు.



మండలంలోని వేంపాడులో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన త్రిదండి చిన్న జీయర్ స్వామి వారికి స్వాగతం పలికి ఆశీస్సులు తీసుకున్న రాష్ట్ర మహిళా టిడిపి అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఉన్న దృశ్యం. ఆమెతోపాటు స్వామివారి ఆశీస్సులు తీసుకున్న టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కురం దాసు నూకరాజు, అయినంపూడి అప్పలరాజు, వైపోయిన రమణ, పల్ల రాంబాబులు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

# దొంగలకు అరదండాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఫోర్త్ టౌన్, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు నేరాలకు పాల్పడిన దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ త్రివిక్రమ వర్మ వివరాలను తెలిపారు.

### చైన్ స్నాచర్ అరెస్ట్..

విశాఖ నగరంలోని ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ కి పాల్పడిన నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. కటారి జయ (56) అనే మహిళ ఈ నెల 1న రైల్వే స్టేషన్ దరి, శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన తన అక్క కుమారుడు పెళ్ళికి హాజరయ్యింది. రాత్రి సుమారు 11.30గం.ల సమయంలో భోజనం చేసి, మెట్లు దిగుతుండగా, వెనుక నుండి ఒక వ్యక్తి వచ్చి, తన మెడలో వున్న బంగారపు నల్ల పూసలదండ, 3 పేట్ల బంగారు గొలుసు తెంపడానికి ప్రయతించాడు. దీంతో ఆమె ప్రతిఘటించి తన బంగారు వస్తువులను గట్టిగా పట్టుకోవడంతో అవి సగభాగం తెగిపోయాయి. నేరస్తుడు మిగిలిన సగభాగం నగలను పట్టుకొని, గోడ దూకి పారిపోయాడు. దీంతో బాధితురాలు మరుసటి రోజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేజేసి దర్యాప్తు ప్రారంభించారు. సీపీ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన ఈస్ట్ క్రైమ్స్ సబ్ డివిఎన్ క్రైమ్ సిఐ వి.వి.సి.ఎం. ఎర్రం నాయుడు బృందంగా ఏర్పడి చైన్ స్నాచ్చింగ్‌కి పాల్పడిన నేరస్తుడు పుట్ట సతీష్‌ను ఈ నెల 2వ తేదీన రైల్వే స్టేషన్ ప్రాంతంలో అరెస్ట్ చేశారు. అతని నుండి మూడు తులాల బంగారు నగలను స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసును ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీస్ ఆఫీసర్స్, సిబ్బందిని, పోలీస్ కమీషనర్ త్రివిక్రమ వర్మ అభినందించారు.

### ఇళ్ల చోరీ నేరస్తుడు అరెస్ట్ ...

విశాఖ నగరంలోని మూడవ పట్టాన పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంటిలో దొంగతనానికి పాల్పడిన నేరస్తుడిని పోలీసులు ఆర్సెట్ చేశారు. సొండి ప్రసాద్(49) అనే వ్యక్తి రామ్ నగర్ ప్రాంతంలో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఈ మేరకు గత నెల 25వ తేదీన అతని కుటుంబ సభ్యులు ప్రధాన ద్వారం గేటుకు తాళం వేయకుండా ఇంట్లోనే నిద్రించారు. మరుసటి రోజు 7.30 గంటలకు అతని భార్య నిద్రలేచి చూసేసరికి అల్మీరా తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించింది. తనిఖీ చేయగా 7 తులాల బంగారు వస్తువులు, ఎంఐ కంపెనీ సెల్ ఫోన్, లెనోవో ట్యాబ్, టైమెక్స్ వాచ్ దొంగలిం చబడినట్టు గుర్తించారు. దీంతో బాధితులు తగుచర్యలు తీసుకోవాలని పోలీసులు ఫిర్యాదు చేశారు. త్రీటౌన్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు ఈస్ట్ క్రైమ్స్ సబ్ డివిజన్ సీఐ ఎర్రం నాయుడు బృందంగా ఏర్పడి దొంగతనానికి పాల్పడిన నేరస్తుడు ఆత్మకూరి కృష్ణను ఈ నెల టౌన్‌హాల్ ఎదురుగా అరెస్టు చేశారు. అతని నుండి రూ.1 లక్షా 30 వేలు విలువజేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకొన్నారు.

## పీ.డీ.కుందూరు రాజుకు సన్మానం



నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కుందూరు రాజును మనబాలవాని పాలెం గ్రామ స్తులు ఘనంగా సత్కరించారు. గ్రామ దేవత దుర్గమ్మ వారి 11వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించి, రిఫెరీగా విధులు నిర్వహించిన పీ.డీ.రాజును గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు చేతులు మీదుగా దుశాలువా, మెమంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీడీ రాజు మాట్లాడుతూ గత 5సం.గా ప్రతి సంవత్సరం కబడ్డీ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రైజ్ మనీ బహుమతిగా ఇవ్వడం ద్వారా ఈ గ్రామస్తులుకు క్రీడల పట్ల ఎంత మక్కువ ఉందో కనబడుతుందని, రానున్న తరాలు వారికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఘనంగా సత్కరించిన గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు, క్రీడాభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా కనకదుర్గ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు మనబాలవాణిపాలెం గ్రామం మొదటి భాగంలో ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 11వ వార్షికోత్సవంలో భాగంగా తెల్లవారుజాము నుంచే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తప్పెడు గుళ్ళు కోలాటాలతో ఆలయ ప్రాంగణం అంతా మారుమోగింది. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాల స్వీకరించారు.

## నక్కపల్లిలో కొవ్వొత్తులు ర్యాలీ



నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త

ఒరిస్సాలో శుక్రవారం జరిగిన రైలు ప్రమాదంలో మృత్యువాత పడిన వారికి శాంతి కలగాలని కోరుతూ పట్నంలో కొవ్వొత్తుల నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ తరుపున నివాళులు అర్పించారు. ఇంత హృదయ విధారకరమైన సంఘటన ఎన్నడూ జరగలేదని, ఇంకెప్పుడు జరగ కుండా ప్రభుత్వాలు చూడాలని మృతి చెందిన కుటుంబాలకీ కోటి రూపాయలు. పరిహారం చెల్లించాలని కోరారు. గాయాలు పాలైన వారిని మెరుగైన వైద్యం అందించి తగిన పరిహారం చెల్లించాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ర్యాలీలో టిడిపి నాయకులు. అడ్డురి లోవరాజు, మీగడ సత్తిబాబు కర్రీ వెంకట సత్యనారాయణ, అడ్డురి శ్రీనివాసరావు, నడిగట్ల రమణ, అడ్డూరి అయ్యా, కోసూరు శ్రీనివాసరావు, మొండి నానాజీ, అల్లాడ రాము, దేవరపు దొరబాబు, వంగళపుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుడి దృష్టిలో మనుషులంతా ఒక్కటే

## వేంపాడులో త్రిదండి చినజీయర్ స్వామి -అంగరంగ వైభవంగా రామానుజుల వారి విగ్రహావిష్కరణ -అడుగడుగునా ఘన స్వాగతం

నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త

మనుషుల్లో హెచ్చుతగ్గులు వుంటాయని, ఒక వ్యక్తి పొడవుగా వుంటే, మరొకరు పొట్టిగానూ, ఒకరు తెల్లగా వుంటే మరొకరు నల్లగా వుంటారని ఆస్తులు, ఆకారాలు వేరుగా వుంటాయని, కానీ భగవంతుడి ముందు మనుషులంతా ఒక్కటేనని త్రిదండి చిన జీయర్ స్వామి అన్నారు. మండలంలోని వేంపాడు గ్రామంలో వికాసతరంగణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగవద్రామానుజుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి చినజీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. భగవద్రామానుజులంటే సమతామూర్తి అన్నారు. ప్రజలంతా దర్శించుకునేలా రామానుజుల వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. రామానుజులవారు జన్మించి 1006సం.లు గడచిందన్నారు. ఇందులో అయినంపూడి మణిరాజు, ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, వికాసతరంగణి ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


### ఘనస్వాగతం.........

చినజీయర్ స్వామి వేంపాడు గ్రామంలో అడుగుపెట్టగానే భక్తులు, వికాసతరంగణి ప్రతినిధులు, గ్రామ పెద్దలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా పుష్పాలతో స్వాగతం పలికారు. ఊరేగింపుగా వేంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు తీసుకెళ్లారు. అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు పూజా కార్యక్రమాలు చేపట్టారు.

### రామానుజుల విగ్రహావిష్కరణ...........

భగవత్ రామానుజుల వారి విగ్రహావిష్కరణ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. వేంపాడు వికాస తరంగణి ఆధ్వర్యంలో గ్రామ కూడలిలో రామానుజుల వారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని త్రిదండి చినజీయర్ స్వామి ఆవిష్కరించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ప్రత్యేక హారతులిచ్చారు. గ్రామ పెద్ద అయినంపూడి మణిరాజును పుష్పమాలతో చినజీయర్ స్వామి సత్కరించారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన వైద్య సిబ్బంది




నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త

మండలంలోని చందనాడ అంగన్వాడి కేంద్రాన్ని మండలంలోని గుడిచర్ల పిహెచ్సి వైద్యులు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో 104 వైద్య సిబ్బంది పరిశీలించారు. శనివారం చిన్నారులకు పౌష్టికరమైన ఆహారం తీసుకోవడంతో పాటు సకాలంలో టీకాలు వేసుకోవడం ఆ విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంపై నిర్వాహకరాలు బి.వరలక్ష్మికి సూచించారు. 104 వైద్యులతో పాటు ఏఎన్ఎం సింహాచలం ఉన్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన టిడిపి మహిళా నేత అనిత

నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యం గురై ఇంటివద్దన చికిత్స పొందుతున్న మండలంలోని అమలాపురం టిడిపి అధ్యక్షులు సూరకాసుల గోవిందును వేంపాడు గ్రామంలో తన ఇంటికి వెళ్లి టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంగలపూడి అనిత పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమెతోపాటు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, కూరందాసు నూకరాజు, అయినంపూడి అప్పలరాజు, వైబోయిన రమణ, పల్లా రాంబాబు, శివ, అకేటి శాంతి, అప్పలరాజు తదితరులు పరామర్శించారు.

04-06Pg6exHMNWJQE:Layout 1 6/4/23 12:24 AM Page 1



## ఒడిశా రైలు ప్రమాద ఘటనపై ప్రభుత్వవిప్ ఉదయభాను దిగ్భ్రాంతి



**జగ్గయ్యపేట, జూన్ 3, ప్రభాతవార్త :** ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాద ఘటనపై ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో శనివారం ఆయన విలేకరులకు సమాచారం అందజేస్తూ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆకాంక్షిస్తూ వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు.

## ఎర్రచందనం దుంగలు స్వాధీనం - ఐదుగురు అరెస్టు



నిందితులను అరెస్టు చేసి చూపుతున్న పోలీసులు

**తిరుపతి కార్పొరేషన్, జూన్ 3, ప్రభాతవార్త** కడప జిల్లా సిద్ధవటం, రాజంపేట, తంబళ్లపల్లి ప్రాంతాల్లో జరిగిన మూడు సంఘటనల్లో 62 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకోవడంతో పాటు ఐదుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. కర్నూలు రేంజి డిఐజీ ఎస్. సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పిలు మురళీధర్, చెంచుబాబు ఆధ్వర్యంలో మూడు బృందాలు శుక్రవారం నుంచి కూంబింగ్ చేపట్టాయి. రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానంద టీమ్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ మౌనికతో కలిసి సిద్ధంవటం రేంజ్, ముత్తుకూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం 4 గంటల సమయంలో దబ్బకోన ఫారెస్ట్ ఏరియా చేరుకునే సరికి కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళ్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టగా దుంగలను పడేసి చీకట్లో పారిపోయారు. అయితే ఐదుగురిని పట్టుకోగలిగారు. పట్టుబడిన వారిని నెల్లూరు జిల్లా మర్రిపాడుకు చెందిన చిల్పం సాంబయ్య (44), యడమకంటి రమణయ్య (53), కడప జిల్లా కుంటగిరికి చెందిన ముద్దా నరసింహులు (46), ఖాజీపేటకు చెందిన నక్కా వెంకటేష్ (62), బందేవేల్ టౌన్‌కు చెందిన వనం చెన్నయ్య (70)లను అరెస్టు చేశారు. వీరి నుంచి 753కిలోల బరువు గల 26 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఆర్ఐ కె. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ టీమ్ అన్నమయ్య జిల్లా పుల్లంపేట తుమ్మలబైలు సెక్షన్ నుంచి కూంబింగ్ చేపట్టారు. కరుకు ఏరు ప్రాంతం వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని హెచ్చరించి చుటుముటే లోపు దుంగలను పడేసి పారిపోయారు. ఆ ప్రాంతంలో 8 ఎర్రచందనం దుంగలు లభించాయి. మరో సంఘటనలో ఆర్ఐ చిరంజీవులకు చెందిన ఆర్ఎస్ఐ పి. నరేష్ టీమ్ పోరుమామిళ్ల మండలం, తంబళ్లపల్లి సెక్షన్ నుంచి కూంబింగ్ చేపట్టారు. నాగలకుంట్ల పోస్టు, రామేశ్వరం గ్రామంలో రాచకొండ రామయ్య ఇల్లు గ్రామం చివర ఉండటంతో అనుమానం వచ్చి అక్కడుకు చేరుకున్నారు. టాస్క్ ఫోర్సు సిబ్బందిని చూసిన రామయ్య అక్కడ నుంచి పారిపోయాడు. అతను ఇది వరకు ఫారెస్ట్ వాచర్‌గా పనిచేసినట్లు తెలుసుకున్నారు. ఇంట్లో సోదా చేయగా, 28 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 62 ఎర్రచందనం దుంగల విలువ రూ. 60 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ మూడు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌లో నమోదు చేయగా, సిఐ బాలకృష్ణ, ఎస్ఐ మోహన్ నాయక్ విచారిస్తున్నారు. ఈ ఆపరేషన్లలో పాల్గొన్న బృందాలకు డిఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారు.

## సుస్థిర వ్యవసాయానికి ఆనవాలుగా తెలంగాణ

### వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

### వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్రస్థాయి రైతు సదస్సు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జూన్ 3, ప్రభాతవార్త :** నేడు తెలంగాణ సుస్థిర వ్యవసాయానికి ఆనవాలుగా మారిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రైతు బంధు, రైతు భీమా, సాగునీరు, నిరంతర విదు ్యత్, మిషన్ కాకతీయ వంటి ఎన్నో చారిత్రాత్మక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్ ్డడం వల్లనే ఇది సాధ్యమైందని ఆయన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా శనివారం సాయంత్రం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో రైతు దినోత్సం సందర్భంగా జరిగిన రాష్ట్ర స్థాయి రైతు సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణాలో 58 శాతం జనాభా వ్యవసాయం మీద ఆధార పడి జీవిస్తున్నారని తెలిపారు. రైతు బంధు వంటి ప్రోత్సా హకాల వల్ల గ్రామీణ ప్రాంతాలలో అనేక మందికి ఉపాధి లభిస్తున్నదని, భూమి కోసం సాయుధ పోరాటం చేసిన చరిత్ర తెలంగాణదని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో వ్యవసాయం



అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, వ్యవసాయం కేంద్రంగా తీసుకుంటున ్న చర్యలు వల్ల నేడు తెలంగాణలో సామాజిక పరివర్తన సాధ్యమైందని మంత్రి నిరంజన్ రెడ్డి వివరించారు. ఒకప్పుడు నెర్రెలు పాచిన తెలంగాణలో నేడు వ్యవసాయ పరంగా సంబరాలు చేసుకోవడం హర్షనీయమని టిఎస్‌పిఎస్‌సి మాజీ చైర్మన్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వ్యవసాయం దారి తప్పిందని, కరువు ఉండేదని, రైతాంగం అవసరాలు తీర్చడంలో కాళేశ్వరం ప్రాజెక్టు కీలక భూమికని ఆయన తెలియజేశారు. ఒకనాడు భూగర్భ జలాల కోసం ఎన్నో అడుగులు బోర్లు వేసి, వచ్చి రాని కరెంట్‌తో తెలంగాణ రైతాంగం చాలా ఇబ్బంది పడ్డాదని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, వ్యవసాయ విశ్వవిదా ్యలయం ఇంఛార్జి కులపతి ఎం.రఘునందన్ రావు అన్నారు. ప్రభుత్వం పది సంవత్స రాలలో తీసుకున్న చర్యలు వల్ల దేశం లోనే రాష్ట్ర వ్యవసాయ రంగంలో ముందంజలో ఉందని ఆయన తెలిపారు. సాగు విస్ ్తర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ఉందని ఆయన తెలియ చేశారు. ప్రతీ ఐదు ఎకరాలకు ఒక ఎఇని నియమించి రైతు వేదికలను నిర్మించామని ఆయన తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రం వరి ఉత్పత్తిలో దేశంలోనే ప్రధమ స్థానంలో ఉందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పలు రైతులకు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హార్ ్టకల్చర్ కమిషనర్ హనుమంతరావు, ఆయిల్ పామ్ సలహాదారులు శ్రీనివాస్‌రావు, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ ్మబాయి, పిజెటిఎస్ఎయు ఇంఛార్జి రిజిస్ట్రా ్టర్. పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.వెంకట రమణ, విశ్వవిదా ్యలయం అధికారులు, శాస్త్రవేత్తలు, అధ్యాప కులు, రైతులు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మధ్యతరగతి వర్గాలకు అందుబాటులోకి గగనయానం

### - జిల్లాకో విమానాశ్రయం - వన్‌డిస్ట్రిక్ట్,వన్ ఎయిర్‌పోర్టుకు అనుబంధంగా ప్రణాళికలు - ఇప్పటికి ఆరు జిల్లాల్లో విమానాశ్రయాలు - ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి - అందుబాటులోకి రానున్న 10 షిప్పింగ్ హార్బర్‌లు : సిఎం జగన్

**విజయవాడ,జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి :** సామాన్య, మధ్యతరగతి వర్గాలకు గగన యానాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని తమ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీని వలన రవాణా సులభ తరం అవుతుంది, తదా ్వరా విద్యా, వాణిజ్య, వర్తక సంబంధాలు అందుబాటులోకి వస్తాయి. ఇందుకు సంబంధించిన కార్యచరణ, ఇతరంశాలపై అధికారులకు ఏపీ సీఎం జగన్ ప్రత్యేకాదేశాలు జారీ చేసారు. ప్రతి జిల్లాకు ఒక ఎయిర్‌పోర్టు ఉండాలన్నది మంచి కాన్సెప్ట్‌గా చర్యలను చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు.



పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎయిర్‌పోర్టుకు అనుగుణంగా ప్రణాళికలు ఉండాలని అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల్లో ఏకరీతిగా విమానాశ్రయాల నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు సూచించారు. బోయింగ్ విమానాలు సైతం ల్యాండింగ్ అయ్యేలా రన్‌వే అభివృద్ధి చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 6 విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు, రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు వివరించారు. విజయనగరం జిల్లా భోగాపురం, నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయాల పనులు త్వరితగతిన పూర్తి కావాలని, ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు. నిర్వాహణలో ఉన్న విమానాశ్రయాల విస్తరణ పనులను కూడా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా పెండింగ్ సమస్యలు పరిష్కారం కావాలని, గన్నవరం విమానాశ్రయం విస్తరణ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిఎం అధికారులకు ఆదేశించారు. రద్దీకి తగినట్లుగా మౌలిక సదుపాయాలు, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి జరగాల్సి వుందన్నారు. ఎక్కడా విమానాశ్రయాలకు తగిన రోడ్లు లేవనే మాట రాకూడదన్నారు, భావనపాడు, రామాయపట్నం పోర్టుల పనులు త్వరలో ప్రారంభమవుతాయని సిఎంకు అధికారులు వివరించారు. తొలిదశలో ఉప్పాడ (తూర్పు గోదావరి), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో 5 హార్బర్ల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలపరిమితిలోగా నిర్మిస్తామని సిఎంకు అధికారులు తెలిపారు. ఫేజ్-2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (విశాఖపట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి), ఓడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం కానున్నాయని అధికారులు సిఎం వైఎస్ జగన్‌కు వివరించారు. విజయవాడ-బెంగుళూరు, విశాఖ షీలానగర్-సబ్బవరం, అనకాపలి ్ల నుంచి ఆనందపురం రోడు ్డలో ఫ్లైవోవర్లురోడ్లు, వంతెనలు పూర్తయిన చోట అప్రోచు రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సులభతర వ్యాపారరంగంలో అత్యంత పురోగతిని సాధించిందని తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో రామాయపట్టణం, మచిలీపట్టణం, భావనపాడు వద్ద పర్యావరణానికి ఏమాత్రం విఘాతం కలిగించకుండా మూడు గ్రీన్‌ఫిల్డ్(హరిత నౌకాశ్రయాలు) పోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశ ఆర్థిక పురోగతిలో బ్లూ ఎకానమీగా భావించే మత్స్యసంపద, సముద్ర ఉత్పత్తుల ద్వారా రాష్ట్రం ఆర్థికంగా ప్రగతిని సాధిస్తోందన్నారు. పారిశ్రామిక పురోగతి, పోర్టు ఎకానమీకి మన దేశంలో రేవులు కలిగిన రాష్ట్రాలు ముఖ్య భూమికను పోషిస్తున్నాయన్నారు. ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమయ్యేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురుతర బాధ్యతను నిర్వహిస్తోందన్నారు. దేశ వాణిజ్యరంగంలో 95శాతం వాణిజ్య విలువలో 70శాతం వరకు మారిటైమ్ ద్వారానే సాగుతుందన్నారు. ప్రధాని స్ఫూర్తిగానే సముద్రయానం ద్వారా ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగపర్చి, అత్యున్నత స్థాయికి తీసుకువెళ్ళాలన్న స్ఫూర్తిదాయక ఎజెండాను ఆదర్శంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశలో పలు చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రానికి సువిశాలమైన 74కిమీ తీర ప్రాంతం ఉందన్నారు, ఇది దేశంలోనే రెండో పెద్దతీర ప్రాంతమన్నారు. భారత తూర్పు తీరంలో అత్యంత పొడవైన తీర ప్రాంతమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో అతి పెద్ద నౌకాశ్రయంతో పాటు అయిదు చోట్ల పోర్టులు, మరో పది గుర్తించిన ఓడ రేవులు ఉన్నాయన్నారు. వాటన్నింటిలో ప్రపంచ స్థాయి సదుపాయం కల్పించడం ద్వారా ఏటా 170 మిలియన్ టన్నులకు పైగా సరుకులు( కార్గో) రవాణా జరుగుతోందన్నారు.

కార్గో రవాణాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. మొత్తం దేశీయ దిగుమతుల్లో రాష్ట్ర నౌకాశ్రయాలు, ఓడ రేవుల ద్వారా నాలుగు శాతం వరకు కొనసాగుతుందన్నారు. 2030 నాటికి కనీసం 10శాతం దిగుమతులు రాష్ట్రం మీదుగా జరగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రీన్‌పోర్టుల నిర్వాహణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకచర్యలను తీసుకుంటుందన్నారు. ప్రైవేటు రంగంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోర్టుల నిర్వా ్వహణను అప్పగిస్తామన్నారు. ఈ ఓడరేవుల నిర్మాణం పూర్తయిన తరువాత ప్రభుత్వానికి అత్యంత ఆధాయం వచ్చే దిశలో వీటిని అభివృద్ధి చేస్తామన్నారు. పోటీ పద్ధతిలో వాటి నిర్వాహణను బిడ్డరులకు అప్పగించడం జరుగుతుందన్నారు. సరుకుల రవాణాకు పూర్తి అనుకూలరీతిలో ఈ పోర్టులు ఉంటాయన్నారు. వీటి ద్వారా ఏటా 100మిలియన్ టన్నుల కార్గో రవాణాకు వీలు చిక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఆక్వా వర్శిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు,. అంతే కాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగుణంగా 8పిషింగ్ హార ్బర్లు నిర్మిస్తోందన్నారు. టెస్టింగ్ ల్యాబ్‌లు కోల్డ్‌చైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విధమైన నిర్దిష్ట చర్యలు ప్రక్రియల ద్వారా ఓడరేవులు, పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్స హించడం, తద్వారా ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు, సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్థిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేసో ్తందన్నారు.

## హాజ్ యాత్రకు అదనపు సహాయం అందించడం అద్భుతం

### - మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, జూన్ 3, ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హాజ్ యాత్రకు వెళ్ళే ముస్లిం సోదరులకు అదనపు భారం పడకుండా రూ.14.51 కోట్ల సహాయం అందించటం అద్భుతమని, సిఎం ముస్లిం పక్షపాతిగా మరోసారి రుజువుచేసుకున్నారని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం పాత మున్సిపల్ కార్యాలయం వద్దగల ఎన్టీఆర్ విగ్రహా సర్కిల్‌లో సిఎం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మొహిద్దిన్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ మన రాష్ట్రం నుండి హాజ్ యాత్రకు వెళ్ళే వారికి ఒక్కొక్కరికి రూ.80 వేల వంతున ఆర్థిక సాయం మంజూరు చెయ్యటం హర్షనీయమన్నారు. ఈనెల 7వ తేదీ నుండి విజయవాడ (గన్నవరం) విమానాశ్రమం నుండి ప్రత్యేక విమానాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కాగా ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు బాజీ, రన్ హుస్సేన్, ఖాజా, బాషా, ఎన్ఎస్‌పి సైదా, షేక్ మూసా, రెహ్మాన్, అల్లాబక్షు, రహ్మాతుల్లా తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్, 6వ వార్డులో రూ.22 లక్షలతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులకు చైర్మన్ రాఘవేంద్ర శంకుస్థాపనచేశారు. గడప గడపకు కార్యక్రమంలో అందిన ఫిర్యాదులతో ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను సూచనలతో సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, షేక్ ఖాదర్‌బాబు, కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు, డిఇ వివిఎస్ కోటేశ్వరరావు, నాయకులు కన్నమాల శ్యామ్యూల్, సాత సాయికృష్ణ, మారిశెట్టి కోటేశ్వరరావు, పగడాల వెంకట్రావమ్మ, కోట శ్రీదేవి, తాటి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లో క్రిస్టియన్‌పేట సమీపంలో మంచినీటి సరఫరా పైప్‌లైన్‌కు లీక్ రావటంతో చైర్మన్ రాఘవేంద్ర స్పందించి యుద్ధప్రాతిపదికన జెసిబి ఏర్పాటుచేశారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ దగ్గరుండి పైపు లైన్ మరమ్మతు పనులు పర్యవేక్షించారు.



సిఎం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు

## రైల్వే శాఖ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

### మృతులకు సిపిఎం సంతాపం

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రం బహనాగా రైల్వేస్టేషన్‌లో జరిగిన రైలు ప్రమాదం రైల్వే శాఖ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. ఒడిశా రైలు ప్రమాదంలో ఇప్పటి వరకు 300 మంది ప్రయాణికులు మరణించినట్టు.. 1000 మంది తీవ్ర గాయాలపాలైనట్టు తెలుస్తుందన్నారు. మరణాల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రయాణీకుల్లో సుమారు 170 మంది తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నారని.. కొద్దిమంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. ఈ ఘటనపట్ల సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తుందన్నారు. మరణించిన వారికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుందన్నారు. రైల్వేల ఆధునీకరణలో భాగంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వేలాది మంది ప్రయాణీకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ల సొబగుల కోసం కోట్లు ఖర్చు పెడుతున్నారు. అదే సమయంలో రైల్వే లైన్లు, సిగ్నల్స్ వ్యవస్థ, ట్రాకుల ఆధునీకరణ చేపట్టకపోవడం శోచనీయమన్నారు. రైల్వే శాఖలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. ప్రధానంగా ట్రాక్ పర్యవేక్షణ, తదితరాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులు పనిచేస్తున్నారని అన్నారు. ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలన్నారు.

## ఇటలీలో తెలంగాణ వ్యవసాయంపై ప్రసంశలు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** ఇటలీలో జరిగిన ఇంటర్నేషనల్ సీడ్ టెస్టింగ్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో తెలంగాణ మోడల్ వ్యవసాయ అభివృద్ధి ప్రశంసలు పొందింది. మే 29వ తేదీ నుండి ఈ నెల 1వ తేదీ వరకూ జరిగిన ఈ సమావేశంలో రికార్డు సమయంలో భారతదేశానికి తెలంగాణ ఆహార ధాన్యాలను అందించే రాష్ట్రంగా ఎదిగిందని పలువురు కొనియారు. రైతుల సంక్షేమం, వ్యవసాయా భివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు చర్యలు కార ణంగా 2014 నుండి 2022 వరకూ 160 శాతం వృద్ధి రేటు నమోదు చేసిం ది.

## 12 ప్రభుత్వ యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

### ● ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులు ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో చదివే విద్యార్థులకు ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నారని కాబట్టి వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం లేఖ రాశారు. యూనివర్సిటీల్లో 25 సంవత్సరాలుగా అటు పరిపాలనలో ఇటు విద్యారంగంలో మరియు పరిశోధనా రంగంలో కూడా అనేక విధాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015లో ఒక సర్క్యులర్ జారీ చేసి.. సర్వీస్ రెగ్యులరైజ్ చేయుటకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను సైతం చేశారని కూనంనేని లేఖలో గుర్తు చేశారని.. కానీ ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేయుచున్నారని.. వారికి రెగ్యులరైజ్‌కు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే వేతనాలు చెల్లిస్తున్నారని చెప్పారు. డిగ్రీ కాలేజీల కాంట్రాక్ట్ అధ్యాపకులను, పాలిటెక్నిక్ కాలేజీల కాంట్రాక్ట్ అధ్యాపకులను ఏవిధంగా అయితే రెగ్యులరైజ్ చేశారో.. యనివర్సిటీలోలన పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీస్ కూడా రెగ్యులరైజ్ చేయాలని సీఎంకు రాసిన లేఖలో కూనం నేని సాంబశివరావు కోరారు. తమను రెగ్యులరైజ్ చేయడానికి సహకరించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్ నేతృత్వంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనికి శనివారం విజ్ఞప్తి చేయగా.. స్పందించిన కూనంనేని వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు శనివారమే లేఖ రాశారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఒడిశా రాష్ట్రంలోని బాలేశ్వర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడి నైతిక బాధ్యత వహించాలని.. అలాగే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినివైష్ణవ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రమాదం దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు.

మృతుల కుటుంబాలకు సీపీఐ తరపున సంతాపం వారి కుటుంబం సభ్యులకు సానుభూతిని తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంటే కట్టుబడి ఉంటుంది

### ● సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు : విహెచ్

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటే ఆ మాటకు కట్టుబడి ఉంటుందని, తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు క్రాంతితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత జరిగిన ఘోర రైలు ప్రమాదం అన్నారు. రైలు ప్రమాదంలో మరణించిన వారి కటుంబాలకు నా ప్రగాఢ సంతపం అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నికల హామీలను అమలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎక్కడ ఏర్పడినా ఇచ్చిన హామీలను నెరవేర్చే శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. తెలంగాణలో కెసిఆర్ అనేక హామీలు ఇచ్చారని వాటిని నెరవేర్చలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్రలో తిరుగుతూ రైతు రాజ్యం అటున్నాడన్నారు. ఖమ్మంలో రైతులు ధర్నా చేస్తే వారికి సంకెళ్ళు వేశారన్నారు. రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టించిన చరిత్ర కెసిఆర్‌కి దక్కుతుందన్నారు. తెలంగాణలో ఉన్న వారికి పరిహారం ఇవ్వకుండా పంజాబ్, బిహార్ వారికి డబ్బులు కెసిఆర్ ఇచ్చాడన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోడి మోసం చేశాడన్నారు. కాంగ్రెస్ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటుందన్నారు. పేద ప్రజలపై మోడికి ప్రేమ లేదన్నారు. బండారు దత్తాత్రేయ తెలంగాణ కోసం పోరాడితే ఆవిర్భావ దినోత్సవం రోజున కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరిపిన వేడుకలలో పిలువలేదన్నారు. బడుగు, బలహీన వర్గాలకు బిజెపి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. కెసిఆర్ బిసి బందు అంటూ బిసిలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. మాటలు చెప్పే మోడి, కెసిఆర్‌లను ఓడించాలన్నారు. అనేక మంది పిల్లలు ఐఐటి, ఐఐఎం చదవడానికి కాంగ్రెస్ కారణం అన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కెసిఆర్ పరిస్థితి ఏమిటలన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఓబిసి పార్లమెంటరీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. 1993లో మండల్ కమిషన్ వచ్చినా ఇప్పటి వరకు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్‌లో ఎవరైనా చేరవచ్చు, కానీ ఐదు సంవత్సరాల వరకు పదవులు ఇవ్వోదన్నారు. కాంగ్రెస్ పార్టీలో బిసిలకు ప్రాధాన్యత ఇస్తామని ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో చెప్పారన్నారు. ప్రియాంకగాంధీ తెలంగాణలో ప్రచారం చేస్తే ప్రభావం ఉంటుందన్నారు.



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు

## ఒడిశా రైలుప్రమాద ఘటన మిస్టరీగా ఉంది

### సంఘ్ ప్రధాన కార్యదర్శి డా. మర్రి రాఘవయ్య

**హైదరాబాద్ (మెట్టుగూడ), జూన్ 3, ప్రభాతవార్త:** ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన ఘోర రైలుప్రమాద ఘటనపై సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ప్రధానకార్యదర్శి మర్రి రాఘయ్య స్పందించారు. రైలుప్రమాద ఘటన దురదృష ్టకరమన్నారు. భద్రతా చర్యలు తీసుకోవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వానిదే అన్నారు. ప్రమాదం జరిగిన రోజు ఇంజినీర్లు తనిఖీలు చేశారా, లేదా అని అధికారులు చూడాలన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం ఒక మిస్టరీగా ఉందన్నారు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌లో వెళ్లేందుకు సిగ్నల్ ఇచ్చినా రైలు లూప్ లైన్‌లోకి ఎలా వెళ్లిందనే అంశాలపై లోతుగా విశ్లేషించాలన్నారు. అధునాతనమైన సిగ్నలింగ్ ఫెయిల్ అయ్యిందంటే కారణాలేమిటని లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటన మానవ తప్పిదమని ఇప్పుడే చెప్పలేమన్నారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వం రైల్వేలో కవచ్ వ్యవస్థను ఇంకా ఎందుకు పూర్తిచేయ లేదని ప్రశ్నించారు. అన్నిచోట్ల కవచ్ సిస్టాన్ని అమలు చేస్తే ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు.

04-6Pg7:Layout 1 6/4/23 12:26 AM Page 1





# పట్టాలపై మరణమృదంగం



## 200 అంబులెన్స్‌లు, 45 మొబైల్ ఆరోగ్య కేంద్రాలు



### 1200 మంది రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు
### రక్తదానం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువత
### కటక్‌లోని ఆసుపత్రుల్లో ఉన్న క్షతగాత్రులను పరామర్శించిన ప్రధాని మోడీ

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఒడిశా రైలు ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించడానికి స్థానికులతోపాటు వివిధశాఖల అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. క్షతగాత్రులకు వైద్య సాయం అందించడానికి 200 అంబులెన్స్‌లను ఏర్పాటు చేయడమే కాకుండా.. 45 మొబైల్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు. మొత్తం 1200 మంది రెస్క్యూ సిబ్బందితో సహాయకచర్యలను చేపట్టారు. ఒడిశాలో జరిగిన ప్రమాదం భారత రైల్వే చరిత్రలోనే దారుణ ఘటనల్లో ఒకటి నిలిచి భారీగా ప్రాణ నష్టం జరిగింది. సుమారు 288 మంది మరణించగా,1000మంది వరకు గాయాల పాలయ్యారు. గాయపడిన వారిని రెస్క్యూ సిబ్బంది, వైద్యశాఖ, రైల్వే, ఎయిర్‌ఫోర్స్‌లోని వైద్యులు ప్రథమ చిక్సిను అందించి వివిధ ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్య చికిత్సను అందిస్తున్నారు. ఘటనలో స్థలంలో 300 మంది ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో భారీస్థాయిలో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. రెస్క్యూ ఆపరేషన్‌లో వైద్యులతోపాటు భారత ఆర్మీ, వాయు సేన తదితర విభాగాలు బృందాలుగా ఏర్పడి సహాయక చర్యలను చేపట్టాయి. శనివారం సాయంత్రం వరకే సహాయక చర్యలన్నీ పూర్తయినట్టు అధికారులు ప్రకటించారు. ఘటన జరిగిన వెంటనే ఎన్‌డీఆఎఫ్‌కు చెందిన రెస్క్యూటీమ్ 9 బృందాలుగా ఏర్పడి క్షతగాత్రులను బయటికి తీసే ప్రయత్నం చేశారు. ప్రాణాలతో ఉన్న వారిని గుర్తించి వారిని తొలుత కాపాడి.. వారికి వైద్య సేవలను అందించారు. భారీక్రేన్లు, గ్యాస్, ప్లాస్మా కట్టింగ్ యంత్రాలు వాడుతూ, రైల్‌కోచ్‌లను విడదీస్తూ అందులో ఇరుక్కుపోయిన వారిని ఎన్‌డీఆర్ఎఫ్ బయటకు తీశాయి. వారిని సమీప ప్రాంతాల్లో మొబైల్ ఆరోగ్య కేంద్రాలకు చేర్చి ప్రాథమిక చికిత్సను అందించాయి. రైల్వే కోచ్‌ల్లో ఇరుక్కుపోయిన సుమారు 44మంది బాధితులను ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. సహాయక చర్యల్లో భాగంగా 200 అంబులెన్స్‌లు, 50 బస్సులను ఘటనా స్థలంలో అందుబాటులో ఉంచారు. దాదాపు 1200 మంది రెస్క్యూ సిబ్బంది సాయంతో క్షతగాత్రులను కటక్‌లోని వివిధ ఆసుపత్రులకు తరలించారు. కటక్ నుంచి వచ్చిన 25 వైద్య బృందాలతోపాటు మరో 50 మంది వైద్యులు సహాయక చర్యల్లో పాల్గొనానరు. వైద్యులతోపాటు ఫోరెన్సిక్ మెడిసిన్ నిపుణులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తీవ్ర గాయాల పాలైన వారికి వైద్యబృందాలతో కూడి ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లను కూడా వాయుసేన ఉపయోగించింది. భారతసైన్యంలోని ఆరోగ్య సిబ్బంది కూడా అంబులెన్స్‌లు.. ఇతర సామాగ్రితో క్షతగాత్రులకు చికిత్స అందించారు. ప్రమాదంలో గాయపడిన వారికి రక్తం ఇవ్వడానికి యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి.. తాము రక్తదానం చేస్తామని.. అది ఎవరి ఉపయోగపడితే వారికి వాడమని చెప్పారు. రైలు ప్రమాదంలో గాయపడి కటక్‌లోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘటన జరిగిన బాలేశ్వర్‌ను పరిశీలించిన అనంతరం పరామర్శించారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారందరికీ ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందని.. వారి వైద్యానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని ప్రధాని తెలిపారు. క్షతగాత్రులకు మంచి వైద్యం అందించాలని వైద్యాధికారులను.. ప్రభుత్వ అధికారులను ప్రధాని ఆదేశించారు.

## మృతులకు ఆ దేవదేవుడు శాంతిచేకూర్చుగాక!
### ఒడిశా ప్రమాదంపై పోప్ ఫ్రాన్సిస్ సంతాప సందేశం



**వాటికన్‌సిటీ, జూన్3:** ఒడిశాలోని బహనాగ బజార్ స్టేషన్‌వద్ద సంభవించిన ఘోర రైలుప్రమాదంపై ప్రపంచ శాంతిదూత పోప్‌ఫ్రాన్సిస్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతేకాకుండా మృతులకు శాంతిచేకూ రాలని కోరుతూ ప్రార్థనలుచేసారు. లెక్కకుమించి ప్రాణనష్టం జరగడం కలిచివేసిందని గడచిన 20 ఏళ్లలో తొలిసారి ఈ ప్రమాదంజరిగిందని అన్నారు. ఆభగవంతుడి వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని, దైవం వారందరిపట్ల కరుణ చూపి స్తాడని పేర్కొన్నారు. అంతేకాకుండా మృతుల సంస్మరణార్థం ప్రార్థనలు నిర్వహించారు. వాటికన్ సిటీలోని వాటికన్‌కార్డినల్ పీట్రో పరోలిన్ హోలీసీ ప్రచురించిన సంతాప సందేశాన్ని విడుదల చేసారు. అలాగే తీవ్ర గాయాల పాలయిన వారు కూడా సత్వరమే కోలుకోవాలని ఆ దేవదేవుణ్ణి అభ్యర్థిస్తూ పోప్ ప్రార్థనలు చేసినట్లు పీట్రో వెల్లడించారు. అత్యవసర రక్షణ సిబ్బంది సహాయంతో తీవ్రంగా గాయపడినవారు కూడా సత్వరమే కోలుకోవాలని పోప్ ఫ్రాన్సిస్ ఆకాంక్షించారు. ప్రమాదం జరిగిన తీరు భయానకమైనదని, మృతుల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిందని, ఆ శోకం ఎవ్వరూ తీర్చలేనిదని పోప్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

## రైలు ప్రమాదంపై ప్రపంచ దేశాధినేతల దిగ్భ్రాంతి
### జపాన్, రష్యా, పాక్, ఉక్రెయిన్, నేపాల్, కెనడాల నుంచి సంతాప సందేశాలు

**ప్రభాతవార్త / న్యూస్‌నెట్‌వర్క్**

ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంపై ప్రపంచంలో వివిధ దేశాలకు చెందిన అధినేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాప సందేశాలను పంపించారు. ప్రమాదం జరిగిన వెంటనే జపాన్, రష్యా, పాక్, ఉక్రెయిన్, నేపాల్, కెనడాల దేశాధినేతలు స్పందించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ విచారం వ్యక్తం చేశారు. రైలు ప్రమాదంలో ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను తాము పంచుకుంటామని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన అన్నారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని పుతిన్ విచారం వ్యక్తం చేశారు. ఒడిశా విషాద ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ రైలు ప్రమాదంలో వందలాది మంది మృతి చెందడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈఘటనలో ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు షెహబాజ్ షరీఫ్ అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పంధిస్తూ ప్రమాదం జరగడం విచారకరమని, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. జపాన్ ప్రధాని పుమియో కిషిదా ఒక ప్రకటన విడుదల చేస్తూ అనేక మంది ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. జపాన్ తరపున మృతుల కుటుంబాలకు జపాన్ దేశం తరపున తాను సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రైలు ప్రమాద దృశ్యాలు కలవరపరిచాయని, క్లిష్ట పరిస్థితుల్లో భారత్‌కు అండగా ఉంటామని కెనడా ప్రధాని ట్రూడో అన్నారు. ఆత్మీయులను కోల్పోయిన వారికి తాను సానుభూతి తెలుపుతున్నానని అన్నారు. నేపాల్ ప్రధాని పుష్పకమల్ స్పందిస్తూ ఇది విషాదకర ఘటన అని అన్నారు. రైలు ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన అన్నారు.

## కోరమాండల్ కొంతముందు వచ్చి ఉంటే
# మరింత ఘోర ప్రమాదం!

### బహనాగ్ రైలు దుర్ఘటన

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఒడిశాలోని బాలాసోర్ జిల్లా బహనాగ్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రైలు ప్రమాదంలో కొత్త విషయాలు వెలుగు చూడ సాగాయి. ఈ దుర్ఘటనకు హౌరా నుంచి చెన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ బహనాగ్ స్టేషన్‌లో మెయిన్ లైన్‌కు బదులు లూప్‌లైన్‌లో ప్రయాణించి అక్కడఆగివున్న గూడ్స్ రైలును ఢీకొనడం ప్రధాన కారణంగా తేలింది. ఈ దుర్ఘటన జరిగిన సమయంలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ 128 కిలోమీటర్ల వేగంతో వస్తోంది. ప్రమాద తీవ్రతకు కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజిన్ ఏకంగా గూడ్స్ రైలు బోగీపై ఎక్కేసింది. దీని కారణంగా కోరమండల్ రైలులోని దాదాపు 20 బోగీలు పట్టాలు తప్పగా ఇదే స మయంలో బెంగళూరు నుంచి హౌరా వెళుతున్న మరో ఎక్స్‌ప్రెస్ రైలు ముందుగానే ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని దాటిందని, దీనివల్ల బెంగళూరు నుంచి వచ్చిన రైలు బోగీలలో చివరి బోగీలు మాత్రమే పట్టాలు తప్పాయని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ కాస్త ముందుగా వచ్చి గూడ్స్ రైలును ఢీకొని పట్టాలు తప్పివుంటే ఇదే సమయంలో బెంగళూరు నుంచి వచ్చిన రైలు కోరమండల్‌లోని అనేక బోగీలను ఢీకొనడంతో పాటు ఆ రైలు బోగీలు కూడా అనేకం పట్టాలు తప్పివుం దేవని, అప్పుడు ప్రమాద తీవ్రత మరింత పెరిగేదని వారంటున్నారు.

బహనాగ్ రైల్వే దుర్ఘటనలో ఒకేసారి మూడు రైళ్లు ఒకదాంతో మరొకటి ఢీకొనడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. ఈ దుర్ఘటన శుక్రవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో జరగగా శనివారం మధ్యాహ్నం వరకు దీనిపై క్లారిటీ రాలేదంటే అక్కడి పరిస్థితులు ఎంత భీతావహంగా వున్నాయో ఊహించుకోవచ్చు. అయితే ఈ దుర్ఘటనపై రైల్వే భద్రత నిపుణులు తమ అభిప్రాయాలను శనివారం నాడు హైదరాబాద్‌తో పాటు వైజాగ్‌లో మీడియాతో పంచుకున్నారు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌ను కాదని లూప్ లైన్‌లోకి ఎలా వెళ్లిందనే దానిపై అధికారులు ఇప్పటికీ తేల్చుకోలేక పోతున్నారు. కొందరైతే దీన్నో మిస్టరీగా చెబుతు న్నారు. సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యమా? లేదా మానవ తప్పిదమా? లేదా రెండు జరిగాయా? అనేది ఇప్పటివరకు ఎవరూ చెప్పలేక పోతు న్నారు. కానీ విశ్రాంత అధికారులు మాత్రం సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యంతో పాటు మానవ తప్పిదం వుందని అంటున్నారు. వారి వాదనలు ఇలావుంటే బహనాగ్ వద్ద జరిగిన దుర్ఘటనలో సుమారు 300 మంది వరకు ప్రయాణీకులు మరణించారు. మరణించిన వారంతా కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన వారే కావడం గమనార్హం. ఈ రైలు బహనాగ్ స్టేషన్‌కు సాయంత్రం 6.56 గంటలకు వచ్చినట్లు అక్కడి రికార్డులు చెబు తున్నాయి. దీనిపై అక్కడి అధికారులు తమ పై అధికారులకు అందించిన సమాచారంలో కూడా ఇలాగే వుంది. ఈ రైలుకు బహనగ్ స్టేషన్‌లో హాల్ట్ లేదు. దీంతో ఈ రైలుకు నేరుగా ముందుకు వెళ్లేందుకు మెయిన్ లైన్ ద్వారా సిగ్నల్ ఇచ్చారు.

అయితే అంతకు ముందే ఈ స్టేషన్‌కు వచ్చిన గూడ్స్ రైలు లూప్ లైన్‌లో ఆగి వుంది. ఇంతవరకు బాగానే వున్నా మెయిన్ లైన్ ద్వారా ముందుకు వెళ్లేందుకు అనుమతి పొందిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ అనుకోకుండా లూప్‌లైన్‌లోకి వెళ్లి అక్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొంది. బహనాగ్ స్టేషన్‌ను దాటిన అర నిమిషం తరువాత కోరమండల్ ఎక్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొని పట్టాలు తప్పి ప్రమాదానికి లోనయ్యింది. అంతకు కొద్ది క్షణాల ముందే బెంగళూరు నుంచి హౌరా వెళుతున్న రైలు మరో మెయిన్ లైన్ ద్వారా ముందుకు వెళ్లింది. అయితే బె ంగళూరు నుంచి హౌరా వెళుతున్న రైలు చివరి బోగీలు పట్టాలు తప్పిన కోరమండల్ రైలును ఢీకొని అవికూడా పట్టాలు తప్పాయి. దీంతో బెంగళూరు నుంచి హౌరా వె ళుతున్న రైలులో చివరి బోగీలలోని ప్రయాణీకులు గాయపడ్డారు. ఒకవేళ బెంగళూరు నుంచి హౌరా వెళుతున్న రైలు కాస్త ఆలస్యంగా వచ్చివున్నా, కోరమడల్ ఎక్స్‌ప్రెస్ కాస్త ముందుగా వచ్చివున్నా ఈ రెండు రైళ్లలోని దాదాపు అన్ని బోగీలు పట్టాలు తప్పివుండేవని, అప్పుడు ప్రమాద తీవ్రత మరింత పెరిగివుండేదని నిపుణులు అంటు న్నారు.

**అర నిమిషం వ్యవధిలో రెండు రైళ్లు రావడం వల్లే కోరమండల్ దుర్ఘటనపై హెచ్చరికలు జారీచేయలేక పోయిన అధికారులు:** ఇదిలావుండగా ఒకే సమయంలో మూడు రైళ్లు ఢీకొన్న సమయంలో దీనిపై ముందుగా ఎందుకు హెచ్చరికలు జారీచేయలేక పోయారనే దానిపై రైల్వే నిపుణులు ఎం చెబుతున్నారంటే బహనాగ్ దుర్ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్, బెంగళూరు హౌరా రైలు ఎదురు పడే సమయంలో కేవలం అర నిమిషం వ్యవధి మాత్రమే వుండిందని అన్నారు. ఇంత స్వల్ప వ్యవధిలో హెచ్చరికలు జారీ చేయడం కుదిరేపని కాదని వారంటున్నారు, మొదట బహనాగ్ స్టేషన్‌లో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొన్న వెంటనే దీనిపై సమాచారం అందుకున్న అక్కడి రైల్వే అధికారులు అప్రమత్తమై ఇతర స్టేషన్లకు సమాచారం అందించేలోపు బెంగళూరు హౌరా రైలు బహనాగ్ స్టేషన్‌లోకి వచ్చేసి ముందుకు దాటి, పట్టాలు తప్పిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లోని చివరి బోగీలను ఢీకొందని వారు తెలిపారు. ఈ కారణంగానే బెంగళూరు హౌరా రైలు చివరి బోగీలు పట్టాలు తప్పాయని వారంటున్నారు.

## 316 మంది సురక్షితం - ఆచూకీ లేని 141 మంది వివరాలు
### కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో 267 మంది, బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లో 49 మంది సురక్షితం
### రిజర్వ్ కాని బోగీల్లో వివరాలు తేలాల్సి ఉంది

**ప్రభాతవార్త / న్యూస్‌నెట్‌వర్క్**

ఒడిశాలో ప్రమాదానికి గురైన రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణం చేసిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 316 మంది ప్రయాణీకులు సురక్షితంగా ఉన్నారని రైల్వే అధికారులు తెలిపారు. మరో 141 మంది వివరాలు తెలియాల్సి ఉందని వివరించారు. అయితే వీరంతా రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణీకులని, జనరల్ బోగీల్లో ఎంత మంది ఉన్నారన్న వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం జరిగినప్పుడు అందులో ప్రయాణిస్తున్న విశాఖపట్నంకు చెందిన 165 మంది, రాజమండ్రికి చెందిన 22 మంది, విజయవాడకు చెందిన 80 మంది సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందిందని అధికారులు వివరించారు. పాక్షికంగా గాయపడిన వారిలో విశాఖపట్నంకు చెందిన వారు 11 మంది ఉండగా, ఏలూరు, విజయవాడలకు చెందిన ఇద్దరేసి ప్రయాణీకులు ఉన్నట్లు తెలిపారు. సురక్షితంగా ఉన్న ప్రయాణీకుల వివరాలు తమ వద్ద ఉన్నాయని రైల్వేశాఖ అధికారులు నిర్ధారించారు. రిజర్వేషన్ ఉన్నా ఈ రైళ్లలో ప్రయాణం చేయని వారి వారి జాబితాలో విశాఖ నుంచి 57 మంది, ఏలూరు నుంచి ముగ్గురు, విజయవాడ నుంచి 22 మంది మొత్తం 82 మంది ఉన్నారని వారు వివరించారు. ఫోన్ స్విచ్ఛాఫ్ లేదా సమాధానం ఇవ్వని ప్రయాణీకులు సంఖ్య 113గా ఉందని స్పష్టం చేశారు. ఇందఉులో విశాఖ నుంచి 76 మంది, రాజమహేంద్రవరం నుంచి 9 మంది, విజయవాడ నుంచి 28 మంది ఉన్నారని వివరించారు. వీరి ఫోన్లు స్విచ్ఛాఫ్ ఉండటం వల్ల వారి వివరాలు తెలియడం లేదని చెప్పారు. ఇక యశ్వంత్‌పూర్ – హవ్‌డా ఎక్స్‌ప్రెస్‌లో రాష్ట్రానికి చెందిన 49 మంది ప్రయాణీకులు సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. వీరిలో విశాఖ నుంచి 17 మంది, రాజమహేంద్రవరం నుంచి ముగ్గురు, విజయవాడ నుంచి 21 మంది, బాపట్ల నుంచి 8 మంది మొత్తం 49 మంది ఉన్నట్లు గుర్తించారు. రిజర్వేషన్ ఉన్నా ఈ రైల్‌లో ప్రయాణించని వారు విశాఖ నుంచి 5గురు, ఏలూరు నుంచి ఒకరు, విజయవాడ నుంచి నలుగురు మొత్తం పది మంది ఉన్నట్లు గుర్తించారు. ఇదే రైల్‌లో రిజర్వేషన్ చేసుకుని ఫోన్ స్విచ్ఛాప్ అయిన వారు విశాఖ నుంచి 9 మంది, విజయవాడ నుంచి 16 మంది, నెల్లూరు నుంచి ముగ్గురు మొత్తం 28 మంది ప్రయాణీకులు ఉన్నారని అధికారులు వివరించారు. వీరి వివరాలు సేకరించేందుకు ప్రత్యేక బృందాలు ఒడిశాకు వెళ్లాయని వారు తెలిపారు. వీరి ఫోన్లు పనిచేయక పోవడం వల్ల వారి పరిస్థితి ఏమిటి అన్న విషయం నిర్ధారించలేకపోతున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వీరి ఆచూకీ తెలుసుకోవడానికి తాము పూర్తి స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన అన్నారు. ముందుగా వారి ఫోన్లు ఏ లోకేషన్‌లో స్విచ్ఛాప్ అయ్యాయి అన్న విషయం నిర్ధారించుకున్న తరువాత ఆయా ప్రాంతాలకు అధికారులు వెళ్లి వివరాలు సేకరిస్తారని వారు తెలిపారు.

## తల్లిదండ్రులు మరణించడంతో ఏడ్చి ఏడ్చి ప్రాణాలొదిలిన చిన్నారి
### కోరమాండల్ సంఘటనలో గుండె తరుక్కుపోయే దృశ్యాలు



**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం జరిగిన ప్రాంతంతో గుండె తరుక్కుపోయే దృశ్యాలు కన్పిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత బోగీలు చెల్లా చెదురుగా పడిపోయాయి. ఈ బోగీల కింద చిక్కుకుని నుజ్జునుజ్జయి కొందరు ప్రయాణీకులు ప్రాణాలు విడిచారు. ప్రమాదస్థలంలో మృతదేహాలు ఒకరిపై ఒకరు పడిపోయి ఉన్నాయి. రక్తంతో బోగీల కిటికీలు, బెర్తులు రక్తంతో తడిసి పోయాయి. ఎక్కడ చూసినా భయానక దృశ్యాలు అగుపిస్తున్నాయి. ట్రాక్‌ల పక్కన తెల్లటి షీట్‌ల కింద అనేక మృత దేహాలు ఉన్నాయి. మరికొందరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వందల మంది పాక్షికంగా గాయపడ్డారు. ఆ ప్రాంత మంతా బాధతుల హాహాకారాలు, మృతుల కుటుంబీకుల ఆక్రందనలతో నిండిపోయాయి. ఈ ప్రమాదాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షి విశ్వాల్ కీలక వివరాలను పంచుకున్నారు. ఆయన మాటల్లోనే....' మా ఇల్లు ప్రమాదస్థలికి దగ్గరిలోనే ఉంది. నేను ఇంట్లో ఉండగా పెద్ద పెద్ద శబ్దాలు వచ్చాయి. నేను వచ్చి చూస్తే కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు యాక్సిడెంట్ అయిఉంది. అది గూడ్స్ రైలు పైకి ఎక్కేసింది. చాలా మంది గాయపడి చనిపోయి ఉండటం గమనించాం. కొందర్ని మేము బయటకు తీయగలిగాం. అయితే అక్కడ ఒక దయనీయమైన, కఠినమైన గుండెను సైతం కదిలించే సన్నివేశాన్ని చూశాం. అమ్మానాన్నలు ఇద్దరూ ఈ రైలు ప్రమాదంలో చనిపోవడంతో వారి పక్కనే ఉన్న 5 ఏళ్ల పిల్లవాడు వారి కోసం గుక్కపెట్టి ఏడ్వడం కనిపించింది. తల్లిదండ్రుల మీద పడి వారిని పిలుస్తూ రోదించాడు. అక్కడ నుండి తీసుకెళ్లడానికి ఎంత ప్రయత్నించినా వారిని వదిలిపెట్టి రాలేదు. బుజ్జగించి, లాలించినా అమ్మకావాలి, నాన్న కావాలంటూ వారి మీద పడి ఏడ్చుతూ ఉండిపోయాడు. చివరకు ఆ పిల్లాడు గుండెల విసేలా ఏడ్చి ఏడ్చి అలసి సొలసి తల్లిదండ్రుల మీద పడిపోయి అలాగే ప్రాణాలు వదిలడంతో ఆ దృశ్యం మమ్మలను తీవ్రంగా కలిచివేసింది. అలాగే చాలామంది క్షతగాత్రులు నీళ్ల కావాలని మమ్ములను అడిగారు. వారు తాగుతూనే మృతి చెందార్లు అని కన్నీటి పర్యాంతమవుతూ తెలిపారు.

**ఒకరికి చేయి తెగింది..మరొకరికి కాలు పోయింది:** ఒడిశాలోని బహనాగా రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాద సంఘటన స్థలం క్షతగాత్రుల రోదనలతో మార్మోగింది. ఒక ప్రయాణికుడికి చేయి తెగి పడింది. మరో ప్రయాణీకుడికి కాలు విరిగింది. ఎక్కడ చూసినా గుట్టలుగా పడి ఉన్న మృత దేహాలు. ఒడిశా రైలు దుర్ఘటనలో భయానక పరిస్థితిని చూస్తే కన్నీళ్లు రాక మానవు. క్షతగాత్రుల రోదనలతో మిన్నంటిన సంఘటన స్థలం మార్మోగిపోయింది. పట్టాలు తప్పిన రైళ్లలో ఒకటైన హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రమాదం నుండి బయట పడిన ఒక ప్రయాణీకుడు తన అనుభవాన్ని వివరించారు. 'ప్రమాదానికి ముందు నేను నిద్రలో ఉన్నాను. సడన్‌గా పెద్ద శబ్దంతో రైలు బోగీలు ఒకదానికొకటి గుద్దుకోవడంతో మెలుకువ వచ్చింది. ఏం జరుగుతుందో చీకటిలో తెలియని పరిస్థితి. రైలు ఢీకొన్న తాకిడికి నాపై 15 మంది పడ్డారు. నేను వారి కింద ఇరుక్కుపోయాను. ఊపిరి తీసుకోవడం కష్టమైనా నెమ్మదిగా వారందరి నుండి బయటపడ్డాను. ఈ ప్రమాదంతో నా చేతికి, మెడకు గాయాలు అయ్యాయి. రైలు బోగీ నుండి బయటకు వచ్చినప్పుడు చాలా మంది అవయవాలు తెగిపోయి, ముఖానికి తీవ్ర గాయాలతో ఉన్నారు. కొందరు మొండంతో మాత్రమే కన్పించారు' అని తెలిపాడు.

## ఒడిశా రైలు ప్రమాద బాధితులకు పోటెత్తిన సాయం

**భువనేశ్వర్, జూన్3:** ఒడిశాలోని బాలాసోర్‌లో నిన్న రాత్రి మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో దాదాపు వెయ్యి మందికి పైగా గాయపడ్డారు. 300 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్న ఆసుపత్రులకు తరలించారు. అయితే వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వంతో పోటీ స్థానికులు తరలి వచ్చారు. ముఖ్యంగా రక్తదానానికి స్థానిక యువకులు భారీగా క్యూలు కట్టారు. దీంతో మానవత్వం పరిమళించింది. బాలాసోర్ జిల్లాలో మూడు రైళ్లు ఢీకొన్న ఘటనను సోషల్‌మీడియాలో తెలుసుకున్న యువకులు వందల సంఖ్యలో స్థానిక ఆసుపత్రులకు పరుగులు తీశారు. క్షతగాత్రుల్ని ఆదుకునేందుకు తమకు తోచిన వస్తువుల్ని, ఆహారాన్ని తీసుకెళ్లారు. అలాగే రక్తదానం చేసేందుకు ప్రయత్నాలు చేశారు. దీంతో ఆయా ఆసుపత్రులు, డాక్టర్లకు కూడా తమ పని సులువైంది. టివిల్లో బాధితుల్ని చూసి చలించిపోయిన యువకులు తమకు చేతనైనంత సాయం చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఇప్పుడు సోషల్‌మీడియాలో ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. రైలు ప్రమాద బాధితుల్ని ఆదుకునేందుకు అర్ధరాత్రి ఆసుపత్రుల్లో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, విద్యార్థులు గంటల తరబడి వేచి ఉండటం, రక్తదానం చేసేందుకు క్యూల్లో నిలబడిపోవడం చూసిన వారికి కళ్లు చెమర్చాయి. ఓ అనుకోని ఘటన జరిగినప్పుడు మానవత్వం ఉన్న మనుషులుగా స్పందించడానికి వారు పడిన తపన ఇప్పుడు ఎంతో మందిని కదిలిస్తోంది. వీరిని ఆదర్శంగా తీసుకుని ఇవాళ కూడా పలువురు రక్తదానానికి ముందుకొస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశం హైవేపైనే కనిపిస్తోందని, దీనిని చూసిన చాలా మంది ప్రజలు సంఘటనా స్థలానికి లేదా సమీపంలోని ఆసుపత్రులకు తరలించారని స్థానికులు చెబుతు న్నారు. అధికారులు వచ్చేలోపు స్థానికులు గాయపడిన వారికి సహాయం చేశారు. వారిని బైక్‌లు, ఆటోలపై ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎంతో మంది యువకులు తమ స్నేహితులు కొంతమంది బాధితులను ఆసుపత్రికి తీసుకెళ్లడంలో సహాయం చేశారు.



## భారతీయ రైల్వేలో మహా విషాదాలు

**హైదరాబాద్, జూన్ 3 ప్రభాతవార్త:** మన దేశంలో రైల్వే తన ప్రయాణాన్ని మొదలుపెట్టి 170 ఏళ్లు అయ్యింది. ఈ పదిమేను దశాబ్దాల్లో భారత రైల్వే ప్రగతి సాధిస్తూ కోట్ల మంది ప్రయాణికుల కీలక రవాణా మార్గంగా నిలిచింది. ఈ క్రమంలో రైల్వేలో మానవ తప్పిదాలు, సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఎన్నో ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. ఇలా గత మూడు దశాబ్దాల్లో దేశంలో తీవ్ర విషాదానిన నింపిన భారీ రైలు ప్రమాదాలు కొన్ని సంఘటనలను గుర్తుచేసుకుంటే..

**బీహార్ మహా విషాదం:** బిహార్‌లో జూన్ 6, 1981లో జరిగిన రైలు ప్రమాదం భారత రైల్వే చరిత్రలో అత్యంత ఘోరమైనదిగా నిలిచింది. మాన్సీ నుంచి సహర్సాకు వెళ్తున్న రైలు.. భాగమతినది దాటుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తొమ్మిది బోగీలతో వెళ్తున్న రైలు బ్రిడ్జి దాటుతున్న సమయంలో అందులోని ఏడు బోగీలు పట్టాలు తప్పి నదిలో పడిపోయాయి. ఆ సమయంలో రైలులో సుమారు వెయ్యి మందికిపైగా ప్రయాణికులు ఉండగా అందులో దాదాపు 750 మంది నదిలో కొట్టుకుపోయినట్లు అంచనా. అయితే ఐదు రోజుల సహాయక చర్యల అనంతరం కేవలం 235 మంది మృతదేహాలు మాత్రమే లభ్యమైనట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**ఫిరోజాబాద్ రైలు ప్రమాదం:** 1995 ఆగస్టు 20న ఉత్తరప్రదేశ్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆగ్రాకు సమీపంలోని ఫిరోజాబాద్‌లో పురుషోత్తం ఎక్స్‌ప్రెస్-కాళింది ఎక్స్‌ప్రెస్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 358 మంది ప్రయాణికులు మృత్యువాతపడ్డారు.

**గౌసల్ రైలు విషాదం:** 1999 ఆగస్టు 2వ తదేఈన అస్సాంలో ఘోర ప్రమాదం జరిగింది. అవధ్–అస్సాం ఎక్స్‌ప్రెస్ రైలును బ్రహ్మపుత్ర మెయిల్ ఢీకొట్టింది. ఈ ఘటనలో సుమారు 290 మంది చనిపోయారు.

**ఖన్నా రైల్ ప్రమాదం:** 1998 నవంబర్ 26న పంజాబ్‌లో రైలు ప్రమాదంలో 212 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. కాశింది ఎక్స్‌ప్రెస్‌ను జమ్మూ తవీ-సియాల్దా ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. పంజాబ్ సమీపంలోని ఖన్నాలో జరిగిన ఈ ప్రమాదం తీరవ విషాదాన్ని నింపింది.

పెరుమాన్ రైలు ప్రమాదం: 1981 జులై 8న కేరళలో జరిగిన రైలు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. పెరుమాన్ సమీపంలో జరిగిన ప్రమాదంలో 150 మంది ప్రాణాలు కోల్పోయారు. లోకల్ ఫ్యాసింజర్ రైలును ఐలాండ్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

**కాన్పూర్ రైలు ప్రమాదం:** 2016 నవంబర్ 20న ఉత్తరప్రదేశ్ కాన్పూర్ సమీపంలోని పుఖరాయన్ వద్ద ఇండౌర్–పట్నా రైలు పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో సుమారు 150 మంది ప్రాణాలు కోల్పోయారు.

**జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్ ప్రమాదం:** జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో 170 మంది మరణించారు. వెస్ట్ మిద్నాపూర్ జిల్లాలో మావోలు రైలుపై అటాక్ చేశారు. ఈ ఘటన 2010, మే 28వ తేదీన జరిగింది.

# ఒక్క అవకాశంతో ప్రజలను మోసం చేశాడు

**– మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**



**శృంగవరపుకోట, జూన్ 3 ప్రభాతవార్త :** ఒక్క అవకాశం ఇవ్వండి రుణం తీర్చుకుంటానంటూ సీఎం జగన్ ప్రజలను మోసం చేశాడని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి తెలిపారు. శనివారం మండలంలోని పోతనాపల్లి, సంతగైరమ్మ పేట గ్రామాల్లో నిర్వహించిన టీడీపీపార్టీ సమావేశాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కోళ్లలలితకుమారి మాట్లాడుతూ గడచిన నాలుగేళ్ళ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు నానా నరకయాతన అనుభవించేరని తెలిపారు. పరిశ్రమలు రాక యువతకు ఉద్యోగవకాశాలు లేక నిరుద్యోగ యువత ఉపాధి కోసం వేరే రాష్ట్రాలకు వలసలుకు పోయారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, కరెంటు, బస్ చార్జీలు పెంచి వైసీపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతులు ప్రజలపై పెనుబారం మోపిందని ఆరోపించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో మహిళా శక్తి అభివృద్ధి చెందుతున్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు అన్ని విధాలుగా లబ్ధి చేకూరుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, మండలం సమాచార కార్యదర్శి ఇందుకూరి శ్రీనురాజు, మాజీ సర్పంచ్ గోగాడ అప్పారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవధాన్యాల కిట్లను సద్వినియోగం చేసుకోవాలి



**వేపాడ, జూన్ 3 ప్రభాతవార్త :** రైతులందరూ నవధాన్యాల కిట్లను వ్యవసాయశాఖ ద్వారా తీసుకుని సాగు చేసి వరి పంటలో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి సిబి యస్వంతరావు కోరారు. శనివారం నీలకంఠరాజపురం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా సంఘం సమావేశం నిర్వహించి నవధాన్యాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవధాన్యాల వల్ల నేల సారవంతమ వుతుందని తద్వారా సూక్ష్మజీవులు, పోషకాలు అభివృద్ధి చెందుతాయన్నారు. నవధాన్యాలు విత్తనాలను ప్రధాన పొలంలో జల్లుకోవడం వల్ల భూసారంలో 8 నుంచి 10 టన్నుల సేంద్రీకర్బణం పెరుగుతుందన్నారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నవధాన్యాలను ప్రధాన పంటకు ముందు సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చినగుడిపాల గ్రామ సర్పంచి బోజంకి రామునాయుడు, నీలకంఠరాజపురం ఉప సర్పంచ్ కండిపల్లి పెద్దనాయుడు, వివిఎ అప్పలప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, స్థానిక గోపాలమిత్ర, రైతులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో స్ప్రేయింగ్ కార్యక్రమం



**కురుపాం, జూన్ 3 ప్రభాతవార్త :** మలేరియా మాసోత్సవాలలో సందర్భంగా మలేరియా నివారణలో భాగంగా కురుపాంలో గల వసతి గృహాలలో స్ప్రెలింగ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యార్థులకు మలేరియా సోకకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కురుపాం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.నారాయణరావు ఆధ్వర్యంలో ఏసీఎం 5% ద్రావణం స్ప్రేయింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మోడల్ స్కూల్ లో జరుగుతున్న స్ప్రేయింగ్ కార్యక్రమం మండల స్ప్రేయింగ్ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ. వి.వి.శివరామప్ప పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.శ్రావణ్ కుమార్, ఎంఈఓ ఎస్.సత్యనారాయణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుందర్ రావు, సూపర్వైజర్ కె.రాధాకృష్ణ.రావాడ రామభద్రపురం పీహెచ్సి వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, సిహెచ్‌డబ్ల్యూఓలు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ నీతి కథలు చదవాలి



**రామభద్రపురం, జూన్ 3 ప్రభాతవార్త :** రామభద్రపురంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శాఖా గ్రంధాలయంలో శనివారం విద్యార్థులచే పుస్తక పఠనం చేయించి తదుపరి రిసోర్స్ పర్సన్ కె.తవిటినాయుడు, విశాఖడైరీ డిటి విద్యార్థులకు కొన్ని నీతి కథలు చెప్పి కథల్లోని నీతిని అందరు అనుసరించి ప్రవర్తించాలని తెలియజేసారు. లైబ్రేరియన్ విద్యార్థులకు ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణతో మెలగి పుస్తక పఠనం చేసి విజ్ఞాన వంతులు కావాలని చెప్పటం జరిగింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో 27 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి

**మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్**



**బొండపల్లి జూన్ 3 ప్రభాతవార్త :** మండలంలో వివిధ దశలలో ఉన్న నాడు-నేడు పనులను పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి దుర్గా ప్రసాద్ కోరారు. శనివారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ చల్ల చలంనాయుడు అధ్యక్షతన మండల స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల, అంగన్వాడి, సచివాలయాలు, రైతు భరోస తదితర నాడు నేడు పనులనువేగవంతంగా పూర్తి చేసి ప్రజా సేవకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. భవన నిర్మాణాల గుత్తేదారులను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ సకాలంలో నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్‌రావు, వ్యవసాయ అధికారి మల్లికార్జునరావు, ఎంపిడిఓ బి.కృష్ణవేణి, ఎంఇవో భూషినాయుడు, ఎపిఎం సులోచన దేవి, పిఆర్ ఎఇ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# వృద్ధుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ శివ



**రేగిడి, జూన్ 3 (ప్రభాత వార్త) :** మండలంలోని మజ్జిరాముడిపేట గ్రామ సమీపంలో చాటాయివలస గ్రామా నికి చెందిన చిన్నారావు అనే వృద్ధుడు ఎండ తీవ్రంగా ఉండడంతో సొమ్మసిల్లి పడిపోయి తీవ్ర గాయాలు పాలయ్యాడు. గాయాలతో పడిపోయి ఉన్న వృద్ధుడు చిన్నారావును ఏ ఒక్కరు పట్టించుకోకుండా ఉండడంతో రేగిడి ఆమదాలవలస మండలం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శివ అటుగా వెళ్తూ గాయాలతో ఉన్న చిన్నారావును చూసి తక్షణమే స్పందించి ఆయనకు ప్రథమ చికిత్స చేయించి తన స్వగ్రామానికి తీసుకుని వెళ్లి కుటుంబీకులకు అప్పగించారు. ఏ ఒక్కరు పట్టించుకోకపోయినా తక్షణమే స్పందించి తన ప్రాణాలను కాపాడిన చిన్నారావు, వారి కుటుంబ సభ్యులు కానిస్టేబుల్ శివకు ధన్యవాదాలు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాస్, తోటి సిబ్బంది, కానిస్టేబుల్ శివకు అభినందించారు.

**రైలు ప్రమాదం ఘటనపై**

# విచారం వ్యక్తం చేసిన మాజీ మంత్రి కోండ్రు

**రాజాం, జూన్ 03 ప్రభతావార్త :** ఒడిస్సాలోని బాలాసోర్ సమీపంలో జరిగిన రైలు ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, రాజాం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మురళీమోహన్ తీవ్ర దిగ్భ్రాంత్భ్రి వ్యక్తం చేస్తూ శనివారం పత్రిక ప్రకటన చేశారు. ఈ ఘటనలో 228 మంది మృత్యువాత, పడగా, 900 మంది తీవ్రంగా గాయపడడంతో తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తను ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలంటూ తెలియ చేశారు ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని అధికారులను కోరారు. ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు 15 లక్షలు, తీవ్ర గాయలైన వారికి 4 లక్షలు, స్వల్ప గాయలైన వారికి లక్ష రూపా యలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎవరైనా ప్రమాదంలో మృతి చెందిన వారికి ఆరు లక్షలు ఎక్స్‌గ్రేషియో అందజేసి మానవత్వాన్ని చాటు కోవాలని ఈ సమావేశంలో తెలిపారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



**గరివిడి, జూన్ 3 ప్రభాతవార్త :** స్థానికంగా బమ్మిడి అప్పలస్వామి, కృష్ణమ్మ దంపతులు నిర్మించిన వేణు గోపాలస్వామి ఆలయ విగ్రహాప్రతిష్ట వైభవోపేతంగా జరిగింది. వేణుగోపాల స్వామి, గోదాదేవి, రామానుజాచార్యుల విగ్రహప్రతిష్ట అత్యంత వేడుకంగా వేదపండితుల మంత్రోచ్చారణతో శాస్త్రోక్తంగా జరిగింది. సంపత్ ఆచార్యుల నేతృత్వంలో పలువురు వేదపండితులు, రుత్విక్‌లు విగ్రహాల ప్రతిష్ట అత్యంత భక్తి శ్రద్దలతో శాస్త్రోక్తంగా వేలాది మంది భక్తుల వేణుగోపాలుని నామస్మరణ మధ్య మంగళవాయిద్యాల నడుమ కన్నుల పండువగా సాగింది. గత నెల 31 నుంచి జూన్ 3 వరకు సాగిన ఆలయ విగ్రహ ప్రతిష్ట, యంత్రస్థాపనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆద్యాత్మికోపాన్యాసాలు విని తరించారు. యజ్ఞశాలలో జరిగిన క్రతువు భక్తజానావళిని భక్తితత్వంలో ముంచెత్తింది. శనివారం విగ్రహ ప్రతిష్ట గోదాదేవి కల్యాణ మహోత్సవంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు. గరివిడి ప్రజలకు వేణుగోపాలుడు, గోదాదేవి, రామానుచార్యుల గుడి అందుబాటులోకి రావడం, నిత్యం పూజలు నిర్వహణకు అవకాశం కలగడం పట్ల వారు ఆనందపరవశులయ్యారు. కార్యక్రమంలో బమ్మిడి దంపలతులోపాటు స్థానిక నాయకులు వాకాడశ్రీను, వలిరెడ్డి లక్ష్మణ, వాకాడ గోపి, పి.కుమార్, ఎం.జగన్నాథరాజు, నీలాది సూర్యనారాయణ, పొన్నాడకుమార్, ఎ.సత్యశ్రీనివాస్, కె.వి.సూర్యనారాయణరాజు, అనంతరం జరిగిన అన్న సమారాధనలో గరివిడి ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

# జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ



**బలిజిపేట, జూన్ 3 ప్రభాతవార్త :** మండలంలోని బర్లి గ్రామంలో గల రైతు భరోసా కేంద్రాన్ని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు విత్తనాలు, ఎరువులు ఎంత పరిమాణంలో ముందస్తుగా నిల్వలు చేశారో మండల వ్యవసాయ అధికారి ఎం శ్రావణ్ కుమార్‌ని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో రైతులకు విత్తనాలు అందించడమే లక్ష్యంగా ముందస్తుగా నిల్వలు చేయడం జరిగిందని తెలిపారు. ఎరువులు నిలువ ఉంచడానికి కొత్తగా నిర్మితమైన సచివాలయంలో ఉన్న గోదాములను వినియోగించుకోవాలని తనతో పాటు పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ కు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఇంతవరకు 50 శాతం విత్తనాలు నిల్వగా ఉంచామని మిగిలినది కూడా వీలైనంత త్వరగా నిల్వ చేస్తామని తెలిపారు. ప్రస్తుతానికి బలిజిపేట మండలంలో 976.6 క్వింటాళ్ల వరి విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో నిల్వలు ఉంచామన్నారు. 588 క్వింటాల ఎంటియు 1064 రకం, 296.7 క్వింటాల్ల ఎంటియు 1121 రకం, 91 క్వింటాళ్ల స్వర్ణ 7029 రకం, సాంబ, సోనా మసూరి రకం వరి విత్తనాలు ముందస్తుగా నిల్వలు ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రెవెన్యూ సిబ్బంది, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జరుపుకున్న శ్రీ వెంకటేశ్వర కళ్యాణం



**పాచిపెంట, జూన్ 3 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాచిపెంట బ్రహ్మంగారి ఆలయం వద్ద శనివారం ఉదయం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపారు. ఈ కళ్యాణం చూసి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి భక్తులు తండో పతండాలుగా విచ్చేసి స్వామి వారి కళ్యాణం తిలకించారు. ఈ కార్యక్రమం పాచిపెంట విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కళ్యాణం పాచిపెంట గ్రామానికి చెందిన అడ్డగూరి రాంబాబు పంతులు మరియు ఓరుగంటి రవి పంతులు కళ్యాణాన్ని జరిపించారు. కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. అలాగే 2000 మందికి అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ



**సంతకవిటి, జూన్ 3 ప్రభాతవార్త :** మండలంలో జీయన్‌పురం గ్రామంలో గల సచివాలయాన్ని ఎంపీడీవో రఘునాథ చారి తనిఖీ చేయడం జరిగింది అర్హులైన ప్రజలకు ఫ్రభుత్వం అందించే పథకాలు అందరికీ అందేటట్లు చూడాలన్నారు. హౌస్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే పప్పుల వాని ట్యాంక్ ఉపాధి హామీ కూలీలు 140 మంది హాజరయ్యారని మాస్టర్ వెరిఫికేషన్ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ టైం ప్రకారం పనికిరావాలన్నారు. మధ్యాహ్నా రాకపోయినా వారికి హాజరు వేయకూడదని సూచించారు.

# ఆలయ నిర్మాణాలకు భూమి పూజ



**దత్తిరాజేరు, మే 3 ప్రభాతవార్త :** మండలంలోని చిన్న వంగర గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి అమ్మవారు 3.గుడిలకు భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణ దాత మామిడి మహేష్ సరస్వతి దంపతులు నిర్మాణ పనులను ప్రారంభిం చారు. గ్రామానికి మంచి కార్యక్రమాలు చేపట్టినందుకు చాలా ఆనందంగా ఉందని గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ నారాయణ అప్పలనాయుడు, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ కేశవరావు, ఆలయ శిల్పి జగన్నాథం గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాలవలసలో జోరుగా పారిశుద్ధ్య పనులు



**గుర్ల, జూన్ 3 ప్రభాతవార్త :** మండలంలో పాలవలస గ్రామంలో గతకొద్ది రోజులుగా పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామంలో గల పలువీది కాలువల్లో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొలగించే పనులు చేపడుతున్నారు. సర్పంచ్ పొట్నూరు కనకమ్మ, తనయుడు సన్యాసి నాయుడు పారిశుధ్యం పనులు పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా గ్రామంలో వీది దీపాల పనులుచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చి దిద్దేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. వీది కాలువుల్లో చెత్తా చెదారాన్ని వేయకుండా సుదూర ప్రాంతాలలో వేయాలని సూచించారు. దీంతో గ్రామంలో దోమలు, ఈగలు బెడద తగ్గుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ పారిశుద్యరహిత గ్రామానికి సహకరించాలని కోరారు.

# మేనిఫెస్టోను చూసి వైకాపా నాయకులు గడగడ

**– మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్**



**వీరఘట్టం, జూన్ (ప్రభాతవార్త):** ఇటీవల జరిగిన టీడీపీ మహానాడు, ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల్లో నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేని ఫెస్టోను చూసి వైకాపా నాయకులు గడ గడలాడుతున్నారని తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ట్రైలర్‌కే కంగారు పడితే అసలైన మేనిఫెస్టో ముందుందన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు చంద్రబాబునాయుడు వలనే భరోసా వస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం వైకాపా ఏమి చేసిందో నాలుగేళ్లలో ప్రజలు గమనించార న్నారు. వైకాపాను ప్రజలు నమ్మి 2019 ఎన్నికల్లో జగన్‌కు ఒక్క అవకాశం ఇచ్చారని, ఇదే ఆయనకు చివరి అవకాశమన్నారు. 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సంపద సృష్టించి అద్భుతమైన పాలనను అందించారన్నారు. జగన్ పాలనలో విపరీతమైన అప్పులు చేసి పథకాల్లో కోత విధిస్తూ సంక్షేమం, అభివృద్ధి చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆయన విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డిని ఎప్పుడు ఇంటికి పంపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని అనిల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
ఆదివారం, 04 జూన్ 2023

# డిప్యూటీ మేయర్-1గా లయకే లక్కీ ఛాన్స్?



**విజయనగరం కార్పొరేషన్, జూన్3 (ప్రభాత వార్త) :** విజయనగరం నగర పాలక సంస్థలో ఒకటవ వార్డు సభ్యురాలు ముచ్చు లయను డిప్యూటీ మేయర్-1గా ఎంపిక చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి ముచ్చు లయ తండ్రి ముచ్చు శ్రీనివాసరావు ముఖ్య అనుచరుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో లయ వైపే వైఎస్ఆర్‌సీపీ నాయకులు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ మేయర్-1 పదవిని మళ్లీ యాదవ కులస్తులకే కేటాయించాలని నిర్ణయించడంతో లయతో పాటు 7వ వార్డు సభ్యురాలు పొంతపల్లి మాలతి పేరు కూడా పరిశీలనలోకి వచ్చింది. అయితే వివిధ సమీకరణల నేపథ్యంలో లయ పేరును దాదాపు ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 2021 మార్చి నెలలో ముచ్చు లయ తల్లి నాగలక్ష్మి డిప్యూటీ మేయర్-1గా ఎంపిక అయ్యారు. అదే సంవత్సరం మే 19వ తేదీన ఆమె మరణించారు. నాగలక్ష్మి మరణంతో ఖాళీ అయిన పదవిలో అదే సంవత్సరం ఆగస్టు 4వ తేదీన అదే సామాజిక వర్గానికి చెందిన (యాదవ) 13వ వార్డు సభ్యురాలు ఇసరపు రేవతీదేవిని డిప్యూటీ మేయర్-1గా ఎన్నుకున్నారు. అయితే రేవతీదేవి డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఈ నెల 8వ తేదీన ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

# జగనన్న లేఅవుట్ రోడ్డు పనులు ప్రారంభించాలి

**– నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు**



**నెల్లిమర్ల, జూన్ 3 ప్రభాతవార్త :** జగనన్న లేఅవుట్‌లలో సిసి రోడ్డు నిర్మాణానికి మంజూరైన 30 లక్షల రూపాయిలతో రోడ్డు పనులు త్వరితగతిన జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట జగనన్న లేఅవుట్‌లో శనివారం హౌసింగ్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, హౌసింగ్ జిల్లా పిడి ఎస్‌వి రమణమూర్తి లబ్దిదారులతో మాట్లాడారు. జూన్ నెలాఖరు నాటికి నిర్మాణాలు పూర్తికావాలని, పనులు ప్రారంభించని వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ రోడ్డు పనులకు టెండర్‌లు పిలవాలన్నారు. జరజాపుపేటలో మిగిలిపోయిన లబ్దిదారులకు పట్టాల పంపిణీకి సంబంధించి రైతుల వద్ద నుంచి భూమిని తీసుకునేందుకు ప్రభుత్వం 25 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఆ భూమిని స్వాధీనం చేసుకుని చదును చేసే కార్యక్రమాలను అధికారులు చేపట్టాలని సూచించారు. జరజాపుపేటలో ఇంకా 271 మందికి పట్టాలు పంపిణీ చేయాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సముద్రపు రామారావుతో పాటు గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, హౌసింగ్ డిఇ మురళీ మోహన్, ఎఇ పవన్‌కుమార్ ,కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


**కొట్యాడలో దళితులపై జరుగుతన్న దాడులను ఖండిస్తూ**

# నిరసన తెలిపిన దళిత నాయకులు



**లక్కవరపుకోట, జూన్ 3 (ప్రభాత వార్త) :** మండలంలోని కొట్యాడ గ్రామంలో వైసీపీ నాయకులు దళితులపై కుల అహంకారంతో దాడులు చేయడాన్ని దళితులకు చెందిన భూముని లాక్కోవడాన్ని నిరసిస్తూ శనివారం జిల్లా, మండల నాయకుల ఆధ్వర్యంలో కొట్యాడ గ్రామ దళితులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా దళిత ఫ్రంట్ అధ్యక్షులు పేడ్డ సూరి దేముడు మాట్లాడుతు 1999లో ప్రభుత్వం ల్యాండ్ అక్విజేసన్ ద్వారా భూమిని సేకరించి దళితులకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ భూమిని బలవంతంగా లాక్కోని మళ్లీ ఇక్కడే 3 ఎస్‌సిలకు పట్టాలు ఇచ్చి మిగిలింది బిసిలకు పట్టాలు ఇవ్వగా 3 సెంట్స్ భూమి ఖాళీగా ఉండడంతో ఈ ఖాళీ స్థలంలో గ్రామానికి చెందిన యువత అంబేద్కర్ విగ్రహం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తుంటే ఈ భూమిపై కన్నేసిన వైసీపీ సర్పంచ్ భర్త కొట్యాడ మహేష్ గ్రామంలోని తమ అనుచరులను ఉసిగొల్పి అంబేద్కర్ విగ్రహం కోసం ఏర్పాటు చేసిన దిమ్మను తొలగించారన్నారు. దళిత యువతపై దౌర్జన్యం చేసారని ఎల్ కోట పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ ద్వారా రాజి చేసుకున్నామని, అనంతరం గ్రామ పండుగ సందర్భంగా ఒక దళిత యువకున్ని హత్య చేసేందుకు కుట్ర చేసారని, ఆ సమయంలో ఏదోలా అబ్బాయిని కాపాడుకున్నామని, ఇలా దళితులపై వివక్ష చూపుతు దాడులు నిర్వహిస్తున్న వైసీపీ నాయకుడు మహేష్ ఆగడాలను అరికట్టాలని ప్రభుత్వానికి జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేసారు. దళితుల ఆదీనంలో సెంటు భూమి వున్నా లాగేసుకునే అధికారులు బిసిల వద్ద వున్న ప్రభుత్వ భూమిని ఎందుకు లాక్కోవడం లేదో తెలుపాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వేపాడ దళిత నాయకుల జేసుదాసు, అతవ నూకరాజు, డప్పురాజు ఎల్.కోట నుంచి గిరడ వెంకటరావు, గంత్యాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈపీడీసీఎల్ ఎస్ఈగా లక్ష్మణరావు



**విజయనగరం రూరల్, జూన్ 3 ప్రభాతవార్త :** తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్)పర్యవేక్షక ఇంజనీరు (ఎస్ఈ)ఎం. లక్ష్మణరావు నియమితుల య్యారు. ఈ మేరకు ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖ పట్నం కార్పొరేట్ కార్యాలయం నుంచి బదిలీ కాగా ఇక్కడ పని చేసిన ఎస్ఈ పి.నాగేశ్వరరావు కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ అయింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఈ లక్ష్మణరావు కు ఈఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి తో పాటు పలువురు అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ





**సీతంపేట, జూన్ 3 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. ఈ ఏడాది ఎంఎంఎస్ జాతీయస్థాయి ప్రతిభా పరీక్షలో సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పి.ప్రియమణి, ఎ.ప్రణీత, దూబ శరణ్యలు స్కాలర్‌షిప్‌లు సాధించారు. వీరికి ప్రభుత్వం తరపున ఇకపై నాలుగు ఏళ్ల పాటు సంవత్సరానికి 12వేల రూపాయలు ప్రతిభా పురస్కారం అందుతుందని పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎంపిక కాబడిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సిబ్బంది పేరెంట్స్ కమిటీ చైర్మన్ నిమ్మక కాంతారావు ప్రశంసించారు.

# శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం శ్రీస్వామి వారికి వార్షిక మహోత్సవం బ్రహ్మోత్సవాలు

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త



శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంకు దత్తత దేవాలయం అగు శ్రీసీతారామస్వామి వారి దేవాలయం నందు మే 30వ తారీఖు నుంచి జూన్ 4వ తారీఖు శ్రీస్వామివారి వార్షిక బ్రహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగునని శ్రీ స్వామి సీతారామచంద్ర స్వామి వారి వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా ఐదు రోజు స్వామివారికి ఉదయాన్నే విశేషంగా ఆరాధనం నిత్య హోమం స్వామి వారి చక్రస్నానం కూడా జరిగినది. ఈ చక్రస్నానంలో అటుతరువాత స్వామి వారికి ఆవబ్బదోతసవం స్వామివారికి చక్రస్నానం ఈ స్నానం తరువాత స్వామివారికి పూర్ణాహుతి కార్యక్రమం కూడా అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కె శిరీష ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం ధర్మకర్తలు బొడిలపాటి సత్యరూపవాణి ఎస్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు, విశేషంగా శ్రీస్వామి వారికి కైంకర్యములలో పాల్గొన్నారు. జూన్ 4వ తేదీవరకు వైభవంగా జరుపబడునని అనంతరం తీర్థప్రసాదాలు పొందవలసినదిగా దేవాలయం కార్యనిర్వహాధికారి శిరీష ఒక ప్రకటనలో కోరారు.

# కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న తెలుగు ప్రయాణికుల వివరాలు

## రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో దిగాల్సిన ప్రయాణీకుల వివరాలు

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

కోరమాండల్‌లో ఎక్కి ఆంధ్రప్రదేశ్‌కు చేరాల్సిన ప్రయాణీకుల వివరాలు మొత్తం 178 ప్రయాణీకులు. ఏసి క్లాస్‌లో 9, 11 ఏసి-17, 3ఏ-114, స్లీపర్ 38 వున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

# మిషనరీ భూములను కబ్జా చేసింది జగన్ ప్రభుత్వం

## క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు వురుకూటి డేవిడ్

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త




మిషనరీ భూములను కబ్జా చేసింది జగన్ ప్రభుత్వం అని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు వురుకూటి డేవిడ్ అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డేవిడ్ మాట్లాడుతూ హిల్ క్రిస్ట బంగ్లా సిబిఎన్ సి భూములపై త్యాగరాజు రత్నాకర్ ఎటువంటి హక్కుదారుడు కాదని అన్నారు. కేవలం రిసీవర్ గానా మాత్రమే ఉన్నారని అన్నారు. ఆ భూమిపై 35 సంవత్సరాలుగా వివాదాలు ఉన్నాయి అని ఇప్పటికీ కూడా కొనసాగుతూనే ఉన్నాయి. ఒకవేళ ఎరవైనా లాభంలో ఎవరైనా గాని క్రయం చేస్తే వారే నష్టపోతారని చెప్పారు. లింక్ డాక్యుమెంట్స్ లేకుండా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికీ కూడా సుప్రీంకోర్టులో స్టే ఉందని అన్నారు. 199 నుంచి కూడా సిబిసియన్ సి కమిటీ కూడా లేదని చెప్పారు. భూముల్లో ఎటువంటి పనులు కూడా జరుగుకూడదని జీవీఎంసీ వారి మూడు స్టెప్స్ ఆర్ ఉంటుండగా నిర్మాణం జరగడం ఆశ్చర్యం వెలబుచ్చారు. ఈ భూమిపై 27 రిప్ ఫిటిషన్‌లు కూడా ఉన్నాయని చెప్పారు. ఈ భూముల్ని దొడ్డి దారిన కాజేయడానికి కొంతమంది పెత్తందారులతో చెయ్యి కలిపి 18 దొంగ కంపెనీలు సృష్టించి వాటి పేరట రిజిస్ట్రేషన్ చేయించి ఆ భూములను యు ఎల్ సి అడ్డుపెట్టుకొని భూములు కాజేసి రాష్ట్ర రెవెన్యూకి కోట్లాది రూపాయలు నష్టాన్ని చేకూర్చారు ఈ స్కామ్‌లో రాష్ట్ర రెవిన్యూ ప్రిన్సపల్ సెక్రటరీ వివిఎస్ ప్రసాద్ హస్తం ఉందని ఆరోపించారు. సుమారు 15వేల చదరపు మీటర్లు కేవలము 7200000 చెల్లించి రెగ్యులరైజ్ చేయించుకున్నారు అని అన్నారు. సొసైటీకి గాని ట్రస్టు భూములుగాని, మిషనరీ భూములను గాని యు ఎల్ సి వర్తించదు రాక్ డైల్ భూములుగాని భీమిలి పట్టణంలో ఉన్న సొసైటీ భూములుగానీ యుఎల్‌సి వర్తింప చేయలేదు అని అన్నారు. చర్చికి సంబంధించిన స్థలంలో వెంకటేశ్వరస్వామి ఆలయ కట్టడం మతసామరస్యాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. త్యాగరాజు రత్నాకర్‌కి ఎటువంటి హక్కులేదని అన్నారు. 6సొసైటీ డిక్లరేషన్ అవసరం లేదు కానీ 76చెట్లు చట్ట విరుద్ధంగా 1998లో నరికితే ఏ విధంగా ఊరుకున్నారని అది నేరం కాదా అని ప్రశ్నించారు టిడిఆర్ మీద 202140345గా చూపించి 2014లో మాస్టర్ ప్లాన్ కింద చూపించడం వలన బిల్డింగ్ ప్లాన్ చెల్లది. ఇచ్చిన ప్లాన్ తక్షణమే రద్దుయేసి నిర్మాణ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. 1976లో నుంచి యు ఎల్ సి అమలులో ఉన్న 1999 తరువాత రద్దు చేయబడింది. తరువాత 2006లో మరల ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత స్థలాన్ని పెత్తందారులకు అప్పచెప్పారు. మరల ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండతో సిబిసియన్‌సి ఆస్తులు కబ్జా చేశారని అన్నారు. వీటిపై తక్షణమే రిటైర్డ్ నాయ్యమూర్తితో సిట్ వేసి దర్యాప్తు చేయించాలని లేని పక్షంలో క్రైస్తవ సమాజం తరపున న్యాయస్థానం ఆశ్రయించి న్యాయపోరాటం చేసి న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. ఈసమావేశంలో లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ రాష్ట్ర అధికారి ప్రతినిధి మణికుమార్ జాషువా, రాజ్ కుమార్, చిన్నకుమార్ కైలాస్, కృష్ణంరాజు యెహోషువ, ఆనంద్, తిమోతి, సాల్మన్ రాజ్,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు ఘోర రైలు ప్రమాదానికి గురై మరణించిన వారికి నివాళులు

## బిసి ఆలిండియా బిసి అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాదనాయుడు



విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

ఒడిశాలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన ఘోర ప్రమాదానికి చింతిస్తు ఆ ప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పిస్తూ ఆ ప్రమాదాల క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆలిండియా బీసీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు పోతుల ప్రసాద్‌నాయుడు ఆ భగవంతుని ప్రార్థించారు. తక్షణమే ఒడిశా రాష్ట్రంలో ఉన్న బీసీ నేతలకు తమ శక్తి మేరకు సహాయ సహకారాలు క్షతగాత్రులకు అందించాలని పోతల ప్రసాద్‌నాయుడు ఈ సందర్భంగా బీసీ నేతలు కోరారు.

# ఇళయరాజా సంగీత సముద్రంలో మయమరచిని సంగీతప్రియులు


జగదాంబ, జూన్ 3, ప్రభాతవార్త




ఆజాతిక అమృత్ మహోత్సవం వేడుకల సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాక్మి స్వచ్ఛంద సాంస్కృతిక సేవా సంస్థ విశాఖపట్నం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన -ఇళయరాజా అట్ ది రేటాఫ్80 అనే శీర్షికతో సినీ సంగీత విభావరిని సంస్థ అధ్యక్షుడు యాక్మిప్రతాప్‌కుమార్ నిర్వహణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఈటివీ స్వరాభిషేకం గాయనీ, గాయకులైన నిత్య సంతోషిని (హైదరాబద్) రాము (చెన్నై), నాదప్రియ (హైదరాబాద్)డాక్టర్ జి.లక్ష్మీషా ఐఎస్, యాక్మి ఆనంద్, దెందేటి భూపతి, హా బ్రత్‌లు పాల్గొని విశాఖ నగర సంగీత ప్రియులను సుమారు మూడున్నర గంటలపాటు అలరించారు. ఈ సంగీత విభావరిని మిల్లీనియం శేఖర్ బృందం పర్యవేక్షించింది. ఈ కార్యక్రమం సినీ సంగీత దర్శకుడు మాస్ట్రో ఇళయరాజా 80వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసినట్టు యాక్మి ప్రతాప్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో విజయ్‌నిర్మాణ్ సంస్థ అధినేత సూరపునేని విజయ్‌కుమార్,కొణతాలరాజు,ఎస్ఎస్ఎన్ రాజు, చెన్నా తిరుమలరావు పలువురు ప్రముఖులు, సంగీత ప్రియులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీమహాలక్ష్మి సమేత వైకుంఠ నారాయణ విగ్రహవిష్కరణ, ధ్వజస్తంభప్రతిష్ట

అనకాపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



అనకాపల్లి మండలం, రాజుపాలెంగ్రామంలో కొలువైన శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో శ్రీమహాలక్ష్మి సమేత వైకుంఠ నారాయణ విగ్రహవిష్కరణ, శ్రీవేంకటేశ్వర లక్ష్మీనారాయణ సమేత ధ్వజస్తంభ ప్రతిష్టాపన, అవంతి ఆనంద నిలయం, పాలూరు సూర్యప్రకాష్ ఫంక్షన్ హాల్ శనివారం త్రిదండి శ్రీచిన్న జీయర్‌స్వామి అమృత హస్తాలతో ఆవిష్కరన మహోత్సవం ఘనంగా జరిగింది. కొండపైకి వచ్చిన స్వామినిఆలయచైర్మన్ కొణతాలబాబూరావు స్వాగతం పలికారు. భక్తులు ఉద్దేశించి సోమవారం ప్రవచనాలు చేసారు. రాష్ట్రపరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపిపి గొర్లెసూరిబాబు, స్వామివారి దగ్గర ఆశీర్వచనం తీసుకున్నారు. విగ్రహ తయారుచేసిన శిల్పి పరమేష్, రమేష్, గోపిలను ఘనంగా సత్కరించారు. చిన్నజీయర్‌స్వామి వారు ఆలయ చైర్మన్ కొణతాలబాబూరావును బంగార కంకణంతో సత్కరించారు. అన్న సమారాధన నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు దొడ్డిపట్ల కళ్యాణ్‌కుమార్ ఆచారి పర్యవేక్షణలో, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌కొణతాల బాబురావు, కమిటి కార్యదర్శి గొల్లవిల్లి రామకోటేశ్వరరావు (నేవి), కోశాధికారి గొల్లవిల్లి రామకృష్ణప్రసాద్ (బుజ్జి), గొల్లబిల్లి నర్సింగరావు,బండారు వెంకటరమణ, గొల్లవిల్లి చిరంజీవి, గొల్లవిల్లి రామకోటి 9పిఎస్), గోపిశెట్టి వరహాలు, దేవస్థానం కమిటి సభ్యులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయస్వామివారి దేవాలయంలో ఘన మన్యుసూక్త హోమం నిర్వహణ

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త



మెయిన్‌రోడ్డులోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో శనివారం ఉదయం పౌర్ణమి సందర్భంగా ఘనంగా మన్యుసూక్త హోమం నిర్వహించారు. ప్రతినెల పౌర్ణమి రోజు శ్రీ ఆంజనేయస్వామి వారికి మన్యుసూక్త హోమం నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు జరుగుతుందని తెలిపారు. రుసుము రూ. 516/-సదరు హోమం ఈ హోమం ఫలితం నరఘోష, శత్రుగోషా, రుణబాధ, గ్రహగోషా నివారణ, కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

# ఒడిశా రైలు ప్రమాదం పట్ల నగర మేయర్ దిగ్భ్రాంతి



విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారుగా 278 మంది మృత్యువాత పడగా 900 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ పెను ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఒడిశాలో విషాదకరమైన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో ఊహించని ప్రాణనష్టం పట్ల షాక్ వ్యక్తం చేశారు. ఈ రైలు ప్రమాదంలో 178మంది తెలుగువారు ఉన్నారని తెలిసింది. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రమాద ఘటనలో మృతులు గాయపడ్డవారు. మిసింగ్ అయిన వారు వివరాలు సేకరించి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. రైలు ప్రమాదం ఘటనపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.

# పంచాయితీ ఆదాయానికి గండి..

**వ్యాపారులు-పంచాయితీ కుమ్మక్కు - షాపుల రెన్యువల్ అలాగే అద్దెతగ్గింపుకోసం వేలాదిరుపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు - ఇప్పటికే షాపుల రెన్యువల్‌పూర్తి - మిగిలిఉన్న షాపుల అద్దెతగ్గింపు ప్రక్రియ**

పాయకరావుపేట, జూన్ 3 ప్రభాతవార్త




పంచాయితీ షాపుల్లోని వ్యాపారులు పంచాయితీ కుమ్మక్కై పంచాయితీ ఆదాయానికి గండికొట్టేప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిమూడు సంవత్సరాలకు ఒకసారి పంచాయితీషాపులు రెన్యువల్‌చేస్తారు. గత మూడేళ్ళక్రితం రెన్యువల్ చేసేటప్పుడు పంచాయితీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం ఇబ్బందికరంగా ఉందని చెప్పి ఒక్కొక్కషాపునుండి అప్పటిపంచాయితీ ఒక్కొక్కషాపుకు రూలక్ష వసూళ్ళు చేసింది. కానీ షాపుల అద్దెపంచాయితీ నిభందనల ప్రకారం యధావిదిగా పెంచింది. అయితే తీసుకున్న ఈసొమ్ము వాయిదా పద్దతిలో షాపుల లో




వ్యాపారులు పంచాయితీకి అద్దె చెల్లించకుండా ఈ సొమ్ము రికవరీ చేసుకున్నారు. అయితే ఈసారి మళ్లీ మార్చినెలలో పంచాయితీ షాపులు రెన్యువల్ చేయాల్సి ఉంది. మళ్లీ పంచాయితీ ఒక్కొక్కషాపు నుండి సుమారు రూ75వేలు వరకూ మధ్యవర్తులద్వారా వసూలు చేసినట్లు తెలిసింది. దీనికి సంభందించి ఆడియో ఆదారాలు ప్రభాతవార్త దగ్గర ఉన్నాయి. ఈఏడాది రెండేళ్ళు కరోనా వచ్చిన నేపధ్యంలో పంచాయితీ నిభందనల ప్రకారం అద్దెపెంచకుండా ఎంతో కొంత అద్దె పెంచేందుకు పంచాయితీతో వ్యాపారులు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. అదేవిధంగా షాపులు యధావిదిగా పాతవారికి రెన్యువల్ చేసేవిధంగా మరో ఒప్పందం కుదుర్చుకుని ఈరెండు ఒప్పందాలగానూ ఈసొమ్ము వసూల్లు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. పత్రికల్లో కూడాషాపుల రెన్యువల్‌కోసం వ్యాపారుల దగ్గర పంచాయితీ సొమ్ము వసూలు చేసినట్లు కధనాలు వచ్చిన విషయం తెలిసిందే. ఈకధనాలపై స్పందించిన డిఎల్‌పిఓ కొద్దిరోజులు రెన్యువల్ ఆపి విచారణ నిర్వహించారు. డిఎల్‌పిఓ విచారణలో తాము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని కరోనా నేపధ్యంలో అద్దెలు తగ్గించాలని డిఎల్‌పిఓకు వ్యాపారులు చెప్పారు. పంచాయితీ వ్యాపారులు ఇద్దరు కుమ్మక్కై అద్దెతగ్గింపుకోసం ఈఅవినీతి వ్యవహారం అంతా చేస్తున్నప్పుడు షాపులు యజమానులు ఏవిధంగా నిజం చెపుతారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. షాపురెన్యువల్ ప్రక్రియ పూర్తయ్యింది. ఇంకాషాపుల అద్దెనిర్ణయించాల్సి ఉంది. నిభందనల ప్రకారం పంచాయితీ అద్దెలు తగ్గించి పంచాయితీ ఆదాయానికి గండికొడతారా వేచిచూడాలి. కాక పంచాయితీ షాపులు కొన్ని శిధిలమై పాడైపోయాయి. వాటిని తిరిగి మరమ్మత్తులుచేసి అందులో ఉన్న వ్యాపారులకు ఇస్తే వ్యాపారులు సంతృప్తిచెందుతారు. ఏదిఏమైనా పంచాయితీ ఆదాయానికి గండిపడకుండా పంచాయితీ సర్పంచ్ పాలకవర్గం చొరవచూపి అటు వ్యాపారులు ఇటు పంచాయితీ ఆదాయానికి ఎటువంటి నష్టం కలుగకుండా చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఒడిశా రైలు ప్రమాదంపై స్పందించిన ఏపీ

5వ పేజి తరువాయి

నిరోధించాలని అటువంటి వారిపై కఠిన చర్యలు చేపట్టాలని జైలుకు పంపాలని విజయసాయి రెడ్డి కోరారు. ఈ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజలను చైతన్యం చేయాలని విజయసాయి రెడ్డి కోరారు. రైతులు కూడా ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనధికార విక్రయదార్లు, నాసిరకం విక్రయాల విషయంలో జాగరూకతతో ఉండాలని సూచించారు. వర్షాకాలం సమీపిస్తోందని, వర్షాలు పడిన వెంటనే రైతులు దుక్కి దున్ని విత్తనాలు నాటుతారని అన్నారు.

**కాశీ క్షేత్ర కారిడార్ ను అద్భుతంగా తీర్చిదిద్దడంలో ప్రధాని కృషి ప్రశంసనీయం**

ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీ కారిడార్ ను అధ్భుతంగా తీర్చిదిద్దడంలో ప్రధాని మోదీ కృషి ప్రశంసనీయమని విజయసాయి రెడ్డి అన్నారు. శనివారం కాశీ క్షేత్ర దర్శనం అనంతరం తన అనుభూతిని ట్విట్టర్ వేదికగా ఆయన ప్రజలతో పంచుకున్నారు.

**విమాన టికెట్ ధరలు పెరగకుండా చర్యలు చేపట్టాలి**

గోఫస్ట్ ఎయిర్ లైన్స్ ప్రారంభంతో విమాన టికెట్ ధరలు పెరిగాయని, తద్వారా ప్రయాణీకులు 20-30 శాతం అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందని విజయసాయి రెడ్డి అన్నారు. అయితే దీనిని అదునుగా చేసుకొని ప్రస్తుతం ఉన్న ఏ ఇతర విమానయాన సంస్థ తప్పుతోవలో లాభపడకుండా కేంద్ర విమానయాన శాఖ మంత్రి జేఎం సింధియా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బాలాసోర్ రైలు ప్రమాద బాధితులకు మంత్రి అమర్నాథ్ పరామర్శ

5వ పేజీ తరువాయి

ఎక్స్ప్రెస్‌లో ప్రయాణిస్తున్నారు. శ్రీకాకుళం పరిసర జిల్లాలో ఉన్న ఆసుపత్రి సిబ్బందిని వైద్యులను, అంబులెన్స్‌లను ఘటనా స్థలానికి పంపించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించేందుకు ఎంత ఖర్చుఅయినా వెనకాడమని సీఎం వివరించారని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నుంచి 104, 108 వాహనాలతో పాటు డాక్టర్లను కూడా తరలిస్తున్నామని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ మెడికల్ సహాయం అందిస్తామని వివరించారు.

# లంకెలపాలెంలో ఫార్మాసిటీ కంపెనీ ప్రారంభోత్సవం

## మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

లంకెలపాలెంలో ఫార్మాసిటీ నందు శనివారం ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పెందుర్తి శాసన సభ్యులు అదీప్‌రాజు, రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇన్చార్జ్ దామా సుబ్బారావు, ఫార్మా కంపెనీల అధినేతలు స్థానిక కార్పొరేటర్లు వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో జి20, భగీధకార్యాచరణలో స్వచ్ఛతా కార్యక్రమం




విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో శనివారం ఉదయం జీ-20 భగీధర్ కార్యాచరణలో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శోభారాణి పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోర్డినేటర్ డాక్టర్ ఏహెచ్‌ఓ పుష్పలత, కాలేజ్ స్టీల్ కోర్డినేటర్ డాక్టర్ ఏ హైమావతి, ఏపిఎస్ఎస్‌డిసి స్కిల్ హబ్ కోఆర్డినేటర్స్ కె ప్రశాంతి, గోపాలరావు, ట్రెయినర్ బి సునీల్ మరియు విద్యార్థులు స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏపీ పీజీసెట్ 2023 పరీక్షలను ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు

## కన్వీనర్ ఆచార్య సిహెచ్ వివి ఎస్ భాస్కర్‌రెడ్డి

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

ఏపి పీజీసెట్ 2023 పరీక్షలను ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు కన్వీనర్ ఆచార్య సిహెచ్ వి వి ఎస్ భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సెషన్ 9.30 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ ఒంటి గంట నుంచి 2.30 గంటల వరకు మూడవ సెషన్ సాయంత్రం 4.30 నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తారు. హైదరాబాద్‌లో సైతం ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు విద్యార్థులు ఉన్నత విద్య మండలి వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులను అనుమతిస్తారు. పరీక్ష ప్రారంభం కావడానికి 15 నిమిషాల ముందుగా పరీక్ష కేంద్రాలలోనికి విద్యార్థులు ప్రవేశాలు నిలిపివేస్తారు. విద్యార్థుల ప్రవేశాలు నిలిపివేస్తారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు రావాలని సూచించారు.


VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ 300 sq.yards VUDA approved plot near R.T.C. Colony, Madhurawada Vizag Contact Ph.9948141624

(Ro.No. 10019)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



ఇండియన్ బ్యాంక్ (इंडियन बैंक)

విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 6(2) & 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.26-06-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖకు బకాయి మొత్తం ది.30.05.2023 నాటికి రూ.20,79,912/- (అక్షరాలా ఇరవై లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయలు మాత్రమే) తేది.31.05.2023 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ లక్ష్మి ఎలక్ట్రికల్స్ మరియు జనరల్ ఇంజనీరింగ్ వర్క్స్, ప్రొప్రయిటర్ : మగుబెహెర లక్ష్మి, భర్త : శ్రీ మగుబెహెర పాపారావు, డి.నెం.6-57-21/3, శ్రామిక నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. హామీదారు : శ్రీ మగుబెహెర పాపారావు, తండ్రి : రమణ, డి.నెం.6-57-21/3, శ్రామిక నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026.

రిజర్వుధర మరియు ధరావత్తు ఈ క్రింద ఇవ్వబడినది : అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| తనఖావుంచబడిన / తనఖా చేయబడిన ఆస్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది సమయం & ఆవరణ | పూర్వపు ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| శ్రీమతి మగుబెహెర లక్ష్మి గారికి చెందిన ఆస్తి. విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ డిస్ట్రిక్ట్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కర్నవానిపాలెం, కణితి గ్రామం వద్ద ఎస్.నెం.218/22బిలోని 236.11 చ॥గ॥లు లేదా 197.419 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. స్థలం హద్దులు: తూర్పు : 12 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : టార్‌కెమ్ రాకేష్ పోర్వాల్ గారి ప్రహరీ గోడ, ఉత్తరం : స్టీల్ ప్లాంట్ రోడ్డు దారి, దక్షిణం : ఎన్. వెంకటరావు గారి ఇల్లు. | రూ. 88,54,000/- (అక్షరాల ఎనభై ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | రూ. 8,85,400/- (అక్షరాల ఎనిమిది లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) | 26-06-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG32 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.25.06.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయుటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-22901004 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 03-06-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ, విశాఖపట్నం



ఇండియన్ బ్యాంక్ (इंडियन बैंक)

విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 6(2) & 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.26-06-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖకు బకాయి మొత్తం ది.30-05-2023 నాటికి రూ.59,33,207/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల రెండు వందల ఏడు రూపాయలు మాత్రమే) తేది.31.05.2023 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత: శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు, డి.నెం.53-23-26, చైతన్య నగర్, ఆర్‌టిసి డిపో దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం. హామీదారు: శ్రీమతి ఎమ్.అమలెందు, భర్త : జె. రమేష్, ఎమ్ఐజి - 161, నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం.

రిజర్వుధర మరియు ధరావత్తు ఈ క్రింద ఇవ్వబడినది : అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| తనఖావుంచబడిన / తనఖా చేయబడిన ఆస్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది సమయం & ఆవరణ | పూర్వపు ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 200 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1000 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.201 ఆస్తి. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై. | రూ. 11.70 లక్షలు (అక్షరాల పదకొండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.70 లక్షలు (అక్షరాల ఒక లక్షా డెబ్బై వేల రూపాయలు మాత్రమే) | 26-06-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG30 | | | | |
| ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 875 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 218.75 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1093.75 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.202 ఆస్తి. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై. | రూ. 12.41 లక్షలు (అక్షరాల పన్నెండు లక్షల నలభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.24 లక్షలు (అక్షరాల ఒక లక్షా ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | 26-06-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG31 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.25.06.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయుటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-22901004 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 03-06-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ, విశాఖపట్నం

## వరల్డ్ సైకిల్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ



ఎస్.రాయవరం, జూన్ 3, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల అన్ని గ్రామ సచివాల యాల్లో వరల్డ్ సైకిల్ డే సందర్భంగా అవగాహన ర్యాలీలు నిర్వహించామని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్ఎస్వి శక్తి ప్రియ, డా.ఎన్.వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా.ఎన్. వాసంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజు సైకిల్ తోక్కటం వలన బి.పి, సుగర్, థైరాయిడ్, అధిక బరువు కంట్రోల్‌లో వుంటాయని రక్తప్రసారం బాగా జరిగి గుండె జబ్బులు, పక్షవాతం వచ్చిన వారు త్వరగా కోలుకుంటారని అలాగే ఇతర ప్రాణాంతక వ్యాధులు బారిన పడకుండా సైకిల్ తొక్కటం ఒక్కటే ప్రకృతి ఇచ్చిన మంచి వరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు తంటపు రెడ్డి నాగేశ్వరరావు, బి.సత్యనారాయణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వీణ వాహిని, డి.రామలక్ష్మి, జి.కొండ బాబు, వై.అనుష, అషిషెన్ టోప్నో ఆధ్వర్యంలో హెల్త్ సెక్రెటరీలు ఒ.వేణు, బేబీ, పి.నూకరత్నం, ఫార్మాసిస్ట్ రీటా రత్నం, స్టాఫ్ నర్స్ భవాని ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి : స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి

ఎస్.రాయవరం, జూన్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను డిఆర్డిఎ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి ఆదేశించారు. శనివారం ఎంపిడివో కార్యాలయంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇంకా జగనన్న ఇళ్ళు పూర్తి కాలేదని, ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తూ ఉన్నప్పటికీ పనులు పూర్తి కావడం లేదని ఆయన పలువురు సచివాలయ సిబ్బందిని ప్రశ్నించారు. గుడివాడ, పెద ఉప్పలం, కోనవాని పాలెం, లింగరాజు పాలెం గ్రామాల్లో జగనన్న ఇళ్ళు, నాడు నేడు పథకం ద్వారా మంజూరు ఐన పాఠశాల మరమ్మత్తులు, నూతన పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే గ్రీన్ ప్లాంటేషన్ కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామంలో మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం అందచేస్తున్న పుస్తకాలు, స్కూల్ బ్యాగులను పరిశీలించారు. ఎంపిడివో శ్రీరామ చంద్రమూర్తి, ఈవోపిఆర్డి సత్యన్నారాయణ, మండల విద్యాశాఖాధికారి మూర్తి, హౌసింగ్ ఎఇ ప్రసాద్, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, జూన్ 2, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం 4జూన్ ఆదివారం సాయంత్రం 6గం.కు శ్రీ సాయి కళానికేతన్ కూచిపూడి నాట్యమండలి, విశాఖపట్నం వారిచే కూచిపూడి, జానపద నృత్యాలు ప్రదర్శించబడునని శిల్పారామం పరిపాలన అధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.



## మహిళా టి-20 క్రికెట్ ఆరంభం

పీఎం పాలెం, జూన్ 3, ప్రభాతవార్త

విశాఖపట్నం 3, 4 జూన్ నుండి 11వ తేదీ వరకు నార్తు జోస్ అకాడమీ మైదానం, విజయనగరంలో నిర్వహిస్తున్న మహిళా క్రికెట్ టోర్నీ టి-20నకు సంబంధించి ఆంధ్రా క్రికెట్ స్టేడియం, పోతినమల్లయపాలెం, విశాఖపట్నం వద్ద పత్రికా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ కార్యదర్శి గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది మహిళా టి-20 నిర్వహించిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది అన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహించిన మహిళా టి-20 క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించుటకు గొప్ప వేదికగా నిలవటమే కాక వారి భవిష్యత్‌కు పునాది వేసింది అన్నారు. ఈ ప్రీమియర్ లీగ్ విజయవంతం కావటమే కాక ఇందులో పాల్గొన్న నలుగురు మహిళా క్రీడాకారిణులు ఇండియన్ ఉమెన్ ప్రీమియర్ లీగ్ నందు పాల్గొనుటకు సహాయపడింది. 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్న మహిళా టి-20 నందు నాలుగు జట్లు పాల్గొంటున్నాయి. ఈ టోర్నమెంట్‌ను డిడి స్పోర్ట్స్ నందు ప్రత్యక్ష ప్రసారం చేయుటకు, క్రీడాకారులకు విస్తృత ప్రాచుర్యం కల్పించుటకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఏర్పాట్లు గావించినది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీఇఓ శివా రెడ్డి మాట్లాడుతూ, తాను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీఇఓగా జనవరి -2020లో బాధ్యతలు స్వీకరించానని, ఈ మూడు సంవత్సరాల కాలంలో శ్రీయుతులు పి.శరత్ చంద్ర రెడ్డి, పి.గోపినాథ్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రికెట్ అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు తెలిపారు. ఈ విజయంలో నేను భాగస్తుడినైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులు, జట్టు అధికారులు, గ్రౌండ్ సిబ్బంది, పాలకవర్గ సిబ్బందికీ అభినందనలు తెలిపారు.

## వైఎస్సార్ పశు నష్ట పరిహార సొమ్ము విడుదల



మాడుగుల, జూన్ 3, ప్రభాతవార్త

మాడుగుల మండలంలో జూన్ 2020 నుండి 2021 జూన్ వరకు ఉన్న మధ్య కాలంలో మరణించిన పశువులకు సంబంధించి 20 లక్షల రూ.10 వేలు పరిహారాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు కార్యాలయం నుండి విడుదలైనట్టు మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పి.చిట్టి నాయుడు శనివారం తెలిపారు. మండలంలోని 71 మంది పాడి రైతుల బ్యాంకు ఖాతాలలో ఈ సొమ్ము నిజమైనట్టు తెలియజేశారు. 2021 జులై నుండి అక్టోబర్ మధ్య కాలంలో మరణించిన పశువులకు సంబంధించి మిగిలిన భీమా సొమ్ము కూడా త్వరలో లబ్ధిదారుల ఖాతాలో జమ కాగలదన్నారు. ప్రస్తుతం ట్రెజరీలో ప్రాసెస్‌లో ఉన్నదన్నారు. కాబట్టి లబ్ధిదారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సీతారాములవారి నూతన గుడి ప్రారంభం



మాడుగుల, జూన్ 3, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల మాడుగుల మండలం కింతలి పంచాయతీ శివారు కొత్తపల్లం గ్రామంలో శనివారం శ్రీ సీతారాముల వారి నూతన గుడి ప్రారంభం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామివారి ని దర్శించుకున్నారు ఈ కార్యక్రమం లో భాగంగా మాజీ ఎమ్మెల్యే రామానాయుడు కూడా స్వామివారి ఈ సందర్భంగా నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమమునకు రూ.5వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉందూరు దేముడు భీమేశ్వరరావు, మారాజు, పి.గావునాయుడు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రైల్వేను ప్రైవేటీకరణ బాట పట్టిస్తున్న పాలకుల వినాశకర విధానాల ఫలితమే

### -రైల్వే ప్రమాదాల పరంపర -తక్షణమే రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి!

చోడవరం, జూన్ 3, ప్రభాతవార్త



రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) నిన్న రాత్రి ఒడిస్సాలోని బాలాసోర్ వద్ద జరిగిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో ఇప్పటికే 233 మంది పైగా మృతి చెందినట్లు, వెయ్యి మందికి పైగా తీవ్ర గాయాలు పాలైనట్లు తెలుస్తున్నది. ప్రమాద తీవ్రత తో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం కనిపిస్తున్నది. వెంటనే ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, అలాగే మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లాకమిటీ డిమాండ్ చేస్తున్నది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నది. అత్యంత ఖరీదైన బుల్లెట్ ట్రైన్లను రూపొందిస్తున్నామని ప్రభుత్వాలు చెప్తున్న కాలంలో కూడా ఇంతటి ఘోర రైలు ప్రమాదాలకు, విపత్తులకు కారణాలు ఏమిటి? ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోకపోవడం, గత తప్పిదాల నుంచి గుణపాఠాలు నేర్చుకోకపోవడం వల్లనే రైల్వేలో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని కాగ్ వంటి ప్రభుత్వ సంస్థలు ఎప్పటికప్పుడు నివేదికలు ఇస్తున్నాయి. కానీ ఆ నివేదికలను ప్రభుత్వాలు బుట్ట దాఖలు చేస్తున్నాయి. నాలుగేళ్లలోనే దేశ వ్యాప్తంగా 422 ప్రమాదాలు జరిగాయని, వీటిలో ఎక్కువ శాతం ట్రాక్ నిర్వహణ, సిగ్నలింగ్ లోపాల వల్లనేనని ట్రాక్ పరిస్థితి నిరంతరం పర్యవేక్షించే గ్యాంగ్ మెన్ వంటి క్రింది స్థాయి సిబ్బంది కొరత, తీవ్రంగా వేధిస్తున్నదని, పనిభారం పెరగటం, ఉద్యోగ భద్రత లేమి, నిరంతరం ట్రాక్ ను పర్యవేక్షించడానికి అవసరమైన వాహనాల కొరతే వివిధ జోన్లలో 30 నుండి 100% వరకు ఉండని ట్రాక్ నష్టం చేస్తున్నది. ఇక అతి ముఖ్యమైన రైల్వే ట్రాక్ రెన్యువల్ పనులకు కేటాయించే నిధులను కేంద్ర ప్రభుత్వం నానాటికీ కుదిస్తున్నది. వీటి కోసం 2018-19లో 9600 కోట్లు కేటాయించిన కేంద్రం, 2019-20లో 7400 కోట్లకు తగ్గించింది. ప్రభుత్వాల ఘోర నిర్లక్ష్యం, వినాశకర విధానాల ఫలితంగానే తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రైల్వే శాఖ ప్రైవేటీకరణలో భాగంగా లక్షల సంఖ్యలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయట్లేదు. ట్రాక్ పర్యవేక్షణ, సిగ్నలింగ్, స్టేషన్లో ఇంకా సెక్యూరిటీ తదితర బాధ్యతలను కాంట్రాక్టులకు, బహుజాతి, కార్పొరేట్ కంపెనీలకు ఇప్పటికే అప్పగించడం జరిగింది. గత 8 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం నేషనల్ మోనిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ఈ చర్యలను మరింత వేగవంతం చేసింది. దీనితో రైల్వే వ్యవస్థ సమర్థవంతంగా లేకపోవడం, వివిధ సెక్షన్ల మధ్య సమన్వయం లోపించడం కారణంగానే ప్రమాదాల తీవ్రత పెరుగుతున్నది. ఈ ప్రమాదాలకు కారణమైన కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని ప్రజలంతా డిమాండ్ చేయాలి.

## పాఠశాల విద్యను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల విద్యను నిర్వీర్యం చేసి, విద్యార్థుల భవితవ్యంతో ఆట్లాడే విధంగా విద్యాశాఖ నిర్ణయాలు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఉన్న పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా పరిగణిస్తారని అన్నారు. అందులో 3 నుండి 8వ తరగతి వరకు విద్యార్థులు 99 మంది కంటే తక్కువ ఉంటే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు బదిలీ చేయాలని విద్యాశాఖ తీసుకున్న నిర్ణయం సరైనది కాదని అన్నారు. యూపి స్కూల్లో 6,7,8 తరగతులు కూడా ఉంటాయని వీరికి సబ్జెక్ట్ పరంగా ఉపాధ్యాయులు పాఠాలను బోధించాల్సి వస్తుందని అన్నారు. ఒక ప్రాథమికోన్నత పాఠశాలలో 4 నుండి 5 మంది స్కూల్ అసిస్టెంట్లు, ఇద్దరు లేక ముగ్గురు ఎస్‌జిటిలు ఉంటారని అన్నారు. విద్యార్థులు తక్కువగా ఉన్నారని స్కూల్ అసిస్టెంట్‌లను వేరే పాఠశాలకు బదిలీ చేస్తే ఇదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి ఏంటని విద్యాశాఖను గంటా నూకరాజు ప్రశ్నించారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఎసరు పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమా? విద్యార్థుల భవితవ్యంతో విద్యాశాఖకు సంబంధం లేదా? అని ఘాటుగా ప్రశ్నించారు. ప్రతీ నిరుపేద కుటుంబంలో ఉన్న పిల్లలందరూ పాఠశాలకు వెళ్లి చదువుకోవాలని ప్రతీ గ్రామానికి పాఠశాలను ఏర్పాటు చేసిన గత ప్రభుత్వ నిర్ణయాలకు ఇప్పుడు మీరు తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యత్యాసం గమనించారా? అని అడిగారు. ఇప్పుడు విద్యాశాఖ తీసుకుంటున్న నిర్ణయం ప్రకారం 99 మంది విద్యార్థులు కంటే తక్కువ ఉన్న పాఠశాలలు ఉమ్మడి విశాఖ జిల్లాలో 52 ఉన్నాయని, ఒక్క విశాఖ జిల్లాలోనే 24 పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉన్నారని స్కూల్ అసిస్టెంట్‌లను వేరే పాఠశాలకు బదిలీ చేస్తే ఈ పాఠశాలను ఎస్‌జీటిలే చూసుకోవాల్సి వస్తుందని అన్నారు. 6,7,8 తరగతులలో తెలుగు, మ్యాథ్స్, ఇంగ్లీష్, హిందీ, సైన్స్, సోషల్ సబ్జెక్ట్‌లను ఎస్‌జిటిలతో బోధిస్తారా? ఇది విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధం అని ఆ శాఖకు తెలియదా? విద్యాశాఖ మంత్రికి తెలియదా? అని ప్రశ్నించారు. 3,4,5 తరగతుల విద్యార్థులకు స్కూల్ అసిస్టెంట్‌లతో బోధించాలన్న ఉద్దేశ్యంతో హైస్కూల్లో విలీనం చేసిన విద్యాశాఖకు 7,8,9 తరగతుల విద్యార్థులకు ఎస్‌జీటిలతో బోధించాలన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారా? అని అన్నారు. స్కూల్ అసిస్టెంట్‌లను తగ్గించాలనే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వ నిర్ణయాలు ఉండకూడదని, విద్యార్థుల భవిష్యత్ ముఖ్యమని అన్నారు. ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలు లేవని చూపించి డిఎస్సీ నోటిఫికేషన్‌కు పంగనామాలు పెట్టడం కోసం ఇన్ని కుంటిసాకులు ఎతుక్కోవలసిన అవసరం లేదని గంటా నూకరాజు అన్నారు.

## మానవత్వం చాటుకున్న వాలంటరీ పలువురు ప్రశంసలు

భీమునిపట్నం, జూన్ 3, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం, తాళ్లవలస పంచాయితీ చిన్నిపేట వాలంటరీగా పనిచేస్తున్న బోని కనకమహాలక్ష్మి తన సేవలో మానవత్వాన్ని చాటుకుంది. గత రెండు రోజులుగా పెన్షన్ ఇచ్చే క్రమంలో తన క్లస్టర్‌లో ఉన్న చిల్ల అప్పయ్యమ్మ 72సం.లు మెట్లపై జారిపడి తన కాలు ప్యాచర్ అవడంతో గాజువాకలో వరుణ్ హెల్త్ కేర్ హాస్పిటల్‌లో చికిత్స పొంది గాజువాక బిహెచ్పిలో ఉన్న కూతురు మద్ది. రాజేశ్వరి ఇంట్లో ఉంటుంది. తన రాలేను పరిస్థితుల్లో ఉండటంవల్లన వాలంటరీ కనకమహాలక్ష్మి గాజువాక వెళ్లి పెన్షన్ ఇచ్చింది. గతంలో కూడా చాలాసార్లు ఇలానే తన సేవలు కొనసాగించింది. అలా తన సేవలను ప్రజలకు అందించడం వల్లన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం వాలంటరీకు ఇచ్చిన సేవాపత్రంలో సేవమిత్రకు తను ఎన్నికై స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ చేతుల మీదుగా సన్మానం జరిగి ప్రశంస పత్రం అందించారు.

## విన్నర్ అవార్డును కైవసం చేసుకున్న విశాఖపట్నం పోర్టు అధారిటీ



విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

2023 సేఫ్టీ అవార్డులలో విశాఖపట్నం పోర్టు అధారిటీ విన్నర్ అవార్డును కైవసం చేసుకుంది. సేఫ్టీ ఎక్సెన్స్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు పోర్టును అవార్డు వరించింది. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని గ్రీన్ టెక్ ఫౌండేషన్ సంస్థ న్యూఢిల్లీలో నిర్వహించింది. సంస్థలో పని చేసే ఉద్యోగులు, కార్మికుల ప్రాణాలను కాపాడేందుకు, సంస్థ పురోగతికి, ప్రమాదాలు ఘటనలను సమర్థవంతంగా నిరోధించేందుకు చేపట్టే చర్యలు పరిశీలించి ఏటా గ్రీన్ టెక్ సంస్థ అవార్డులను ప్రధానం చేస్తుంది. న్యూ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ సీఎంఈ రవికుమార్, సేఫ్టీ అధికారులు గ్రీన్ టెక్ అవార్డును స్వీకరించారు. పోర్టుకు అవార్డు రావడం పట్ల, ఈ ఘనతను సాధించిన సిబ్బందిని పోర్టు చైర్‌పర్సన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఐఏఎస్ ప్రశంసించారు. సిబ్బంది రక్షణకు అవసరమైన అన్ని చర్యలను పటిష్టంగా అమలు పరచాలని ఆయన సూచించారు.

## కొండలను తవ్వేస్తున్న అక్రమ వ్యాపారాలు

### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సెల్ఫీ ఛాలెంజ్

నర్సీపట్నం, జూన్3, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రాంతం బలిఘట్టంలో ఆధ్యాత్మిక చరిత్ర కలిగి ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీరాజరాజేశ్వరి బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం, బ్రహ్మానంద ఆశ్రమమునకు ఆనుకొని ఉన్న పెద్ద కొండను తవ్వేసి అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. ఎంతో ఆహ్లాదకరంగా, పచ్చగా ఉండే ఈ కొండను రెవెన్యూ, పోలీసు అధికారుల అండదండలతో జెసిబిలతో పూర్తిగా తవ్వేసి లేఅవుట్లు కప్పుకొని వ్యాపారం చేస్తున్నారన్నారు. ఈ అక్రమ తవ్వకాలు వైసిపి నాయకుల కనుసన్నల్లోనే జరుగుతుందని అందరికీ తెలుసని, స్థానికులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని, ఇటువంటి అక్రమ తవ్వకాలు చేయడం మానుకొండ్రా బాబోయ్ అని ఆయన సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.

## రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలకు నింజాస్ క్రీడాకారులు




నర్సీపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా కొత్తవలస ఇండోర్ హాల్ గ్రౌండ్లో రాష్ట్ర స్థాయి టైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సబ్ జూనియర్ టైక్వాండో పోటీలలో నర్సీపట్నం నింజాస్ అకాడమీ నుంచి ఏడుగురు క్రీడాకారులు పాల్గొననున్నారు. అకాడమీకి చెందిన కె.శార్వాణి, బి.ఎన్.మణికంఠ, పి.ప్రణీత్, ఎం.ప్రేమ్ విఘ్నేష్ బబ్బులు, పి.శిరీష, పి.భాను, పి.నవదీప్ వెళ్లనుండగా వీరికి టీమ్ కోచ్గా వి.ప్రియాంక వెళుతున్నారు. వీరు మెడల్స్ తీసుకురావాలని నింజాస్ అకాడెమీ డైరెక్టర్స్ చైర్మన్ వెలగా నారాయణరావు, వెలగా జగన్నాథ్, పారుపల్లి శ్రీనివాస్, సుతాపల్లి శ్రావణ్, శ్రీకాంత్, సీనియర్ కోచ్ యర్రా శేఖర్ క్రీడాకారులను అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

వి.ఆర్.పురం, జూన్ 3, ప్రభాతవార్త




మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో ప్రకటించిన, ఎన్నికల మేనిఫెస్టో, భవిష్యత్తుకు గ్యారంటీని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి టిడిపి శ్రేణులు పాలాభిషేకం చేశారు. శనివారం మండల పరిధిలోని తుమ్మిలేరు గ్రామ పంచాయితీ పరిధిలోగల పోచవరం గ్రామంలో జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో జడ్ పిటిసి రంగారెడ్డి, మాజీ జడ్‌పిటిసి ముత్యాల రామారావులు మాట్లాడారు. టిడిపి ఎన్నికల మేనిఫెస్టో వైసిపి నాయకుల్లో గుబులు పుట్టిస్తుందన్నారు. ఎన్నికల సమయం ఆసన్నమైందని, ఇప్పటి నుండి పార్టీ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యాకర్తలు, అభిమానులు సైనికుల్లా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆక్రోజు భాగ్యలక్ష్మి, వైస్ ఎంపిపి వడ్డాణపు భాగ్యలక్ష్మి, నియోజక వర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరకా సూర్యప్రకాష్ రావు, ఎస్‌సి సెల్ కార్యదర్శి అచ్చిరాజు, ట్రెజరి పెందుర్తి సుదర్శన్ రావు, రైతు విభాగం అధ్యక్షులు కోట్ల శ్రీను, నాయకులు గొంది చంద్రయ్య, బోదిబోయిన సురేష్, ఆకోజు రంగాచారి, రేవు సింహాచలం, గోపాలరావు, కనకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికరతే లక్ష్యాంగా టీడీపీ మినీ మేనిపెస్టో

### మహిళలకు పెద్దపీట వేసింది చంద్రబాబే : టీడీపీ మహిళా నాయకురాలు కిల్లో సన్యాసమ్మ

ముంచంగిపుట్టు, జూన్ 3, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం కించెయిపుట్టు గ్రామంలో అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి కిల్లో సన్యాసమ్మ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు విడుదల చేసిన మినీ మేని ఫెస్టో గూర్చి మహిళాలకు, నిరోద్యోగ యువతకు, రైతులను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి కిల్లో సన్యాసమ్మ మాట్లాడుతూ మహిళలకు సంవత్సరానికి ఉచితంగా 3 సిలిండర్, 18 ఏళ్ళు దాటిన మహిళలు నెలకు రూ.1500 తల్లికి వందనం పథకం ద్వారా సంత్సరకాలంలో రూ.15 వేలు నిరోద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు చంద్రబాబు నాయడు అధికారంలో వచ్చిన వెంటనే అమలు అవుతాయని కిల్లో సన్యాసమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండల కేంద్రంలో దొంగతనాల జోరు

### నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న కిరణా షాప్‌లో సెల్ ఫోన్లు ఇతర సామాగ్రిని దొంగిలించిన దొంగలు -పట్టించుకోని పోలీసులు -వరుస దొంగతనాలతో ఆందోళనలో మండల వాసులు -రాత్రి వేళల్లో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్న మండల వాసులు -మండల కేంద్రంలో ఒకే రాత్రి రెండు దొంగతనాలు -సుమారు రెండు లక్షల రూపాయలు విలువచేసే నగదు వస్తువులను ఎత్తుకెళ్లిన దొంగలు -పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

ముంచంగిపుట్టు, జూన్ 2, ప్రభాతవార్త



ముంచింగిపుట్టు మండల కేంద్రంలో వరుస దొంగతనాలు జోరుగా సాగుతున్నాయి. దొంగలు ఇల్లు షాపులు అనే తేడా లేకుండా అర్ధరాత్రి రెండు గంటల సమయంలో వారి చేతులకు పని పెడుతున్నారు. దుకాణాల రేకులను పగలగొట్టి షాపుల్లోకి చొరబడి సెల్‌ఫోన్లు ఆయిల్ డబ్బాలు చేతికి ఏం దొరికితే వాటితో పాటు విలువైన వస్తువులను ఎత్తుకు పోతున్నారు. అదేవిధంగా తాళం వేసిన ఇళ్లలను టార్గెట్ చేస్తూ ఇళ్లల్లోకి చొరబడి చాకచక్యంగా తలుపు గడియలు తీయడం లేకుంటే తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి బీరువాలు బద్దలు కొట్టి నగదు విలువైన వస్తువులు బంగారంతో పాటు అందిన కాడికి దోచుకుపోతున్నారు. దీంతో మండల కేంద్రంలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రంలో వరుస దొంగతనాలు జరుగుతున్న పోలీసులు పట్టించుకోవడంలేదని పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడం లేదని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మండల కేంద్రంలో వరుస రెండు దొంగతనాలు చోటుచేసుకున్నాయి. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద జీసీసీ గోదావరి అనుకొని ఉన్న కిరాణా షాపులో దొంగలు పడ్డారు. కొంచాడా రమేష్‌కు చెందిన కిరాణా షాపును లక్ష్యంగా చేసుకున్న దొంగలు షాపు పైకప్పు సిమెంట్ రేకులను పగలగొట్టి లోపలికి చొరబడి సుమారు లక్షల రూపాయలు విలువ చేసే సెల్ ఫోన్లు సుమారు రూ.3వేలు విలువ చేసే చిల్లర నగదుతో పాటు రూ.50వేలు విలువచేసే సిగరెట్ బండిల్స్‌ను, రిఫండ్ ఆయిల్ లీటర్ టిన్లను దొంగలు ఎత్తుకు పోయారు. ఈ చోరీ అర్ధరాత్రి సమయంలో చోటుచేసుకుంది అయితే సంబంధిత షాప్ యజమాని రమేష్ తెల్లవారి యధావిధిగా షాపు తెరిచేందుకు షాపుకు వచ్చి షట్టర్ ఎత్తి చూడగా పైకప్పు పగిలి సామాన్లన్నీ చంద్రమండలిగా పడి ఉండడంతో ఒకసారిగా ఆందోళన చెంది అన్ని పరిశీలించగా దొంగలు పడ్డారని గుర్తించి ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అదేవిధంగా స్థానిక హెూలీ గ్రౌండ్ ఆవరణలో ఉంటున్న చర్చి ఆవరణలో ఉంటున్న ఏరా రత్నమని ఇంట్లో సైతం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో దొంగల చొరపడ్డారు. ఏరా రత్నమని స్థానిక హెూలీ గ్రౌండ్ ఆవరణలో చర్చను నిర్వహిస్తున్నారు. అయితే అర్ధరాత్రి సమయంలో పక్కింటి వారికి ఆరోగ్యం బాగోకపోవడంతో ఇంటికి తాళం వేసి వారిని సహాయం చేసేందుకు గాను దగ్గరలో ఉన్న సిహెచ్సికి తీసుకువెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగ వెనుక తలుపు గడియను లోపల నుండి తీసి లోపలికి చొరబడి సుమారు రూ.40 వేల నగదు ఒక బంగారు రింగు, యాపిల్ ఐఫోన్ను మరికొంత చిల్లర డబ్బులను అపహరించుకుపోయాడు. ఈ విషయంపై ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరికి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రవీంద్రబాబు కేసు నమోదు చేసి దొంగలను పట్టుకునే పనిలో పడ్డారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. అయితే మండల కేంద్రంలో దొంగతనాలు జోరు ఎక్కువ అవుతుందని సంబంధిత పోలీస్ అధికారులు స్పందించి మండల కేంద్రంలో నిత్యం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని మండల వాసులు కోరుతున్నారు.

## నేడు భీమిలి ఎమ్మెల్యే చేతుల మీదుగా వైఎస్సార్ యంత్ర సేవా పథక మెగా మేళ ప్రారంభం...

పద్మనాభం, జూన్ 3, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న రైతు మిత్ర సేవా సంఘాల లబ్ధిదారులైన బిఆర్ తాలవలస పరదేశమ్మ తల్లి రైతు మిత్ర గ్రూపుకు తునివలస గ్రామానికి చెందిన శ్రీ బంగారమ్మ తల్లి రైతు మిత్ర గ్రూపుకు పొట్నూరు గ్రామానికి చెందిన శ్రీ పరదేశి అమ్మ తల్లి రైతు మిత్ర గ్రూపుకు రేవిడి గ్రామానికి చెందిన రమణ రైతు మిత్ర గ్రూపుకు వైయస్సార్ సేవా పథక భాగంలో ట్రాక్టర్లను ఈ గ్రూపులకు ఆనందపురం మం డలం చందక పంచాయితీ జగన్నాథపురం గ్రామంలో భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేస్తారని కావున లబ్ధిదారులు ఈ గ్రూపులకు చెందిన సభ్యులు ప్రజాప్రతి నిధులు పాల్గొనవలసినదిగా పద్మనాభం మండల వ్యవసాయ అధికారి ఎంవిఎస్ చలం తెలిపారు.

## నిరుపేదను ఆదుకున్న శ్రీడొక్కా సీతమ్మ సేవాదళ్



పద్మనాభం, జూన్ 3, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం శనివారం పద్మనాభ మండలం రేమిడి పంచాయితీ రైతుల పాలెం గ్రామానికి చెందిన శ్రీ డొక్కా సీతమ్మ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతి వారం ఎవరో ఒక దాతలు సహాయంతో నిరుపేదలకు నిర్భాగ్యులకు, అత్యవసర సమయంలో రక్తదానం వేసవికాలంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు వంటి అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ఈ సేవాదళ్ యువత చేస్తూ ఎందరికో ఆదర్శ ప్రాయంగా నిలుస్తుంది. శనివారం రెడ్డి రవి తన పెళ్లిరోజు సందర్భంగా శ్రీ డొక్కా సీతమ్మ సేవాదళ్ వారి ఆధ్వర్యంలో ఒక పేదమహిళకి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు రెడ్డి రవి చేయాలని ఈ సేవాదల సభ్యులు అతన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ డొక్కా సీతమ్మ సేవాదళ్ సభ్యులు, రెడ్డి రవి పాల్గొన్నారు.

## ఆర్‌బికెల ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ లబ్ధి పొందండి

### రూ.3.85 కోట్ల విలువ గల 212 యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ -సబ్సిడీ రూ.1.40 కోట్లు : జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ -అన్నదాతకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, జూన్ 3, ప్రభాతవార్త

జిల్లాలో 197 రైతు భరోసా కేంద్రాలున్నాయని వాటి ద్వారా రైతులు వ్యవసాయ యాంత్రీకరణ లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. శనివారం స్థానిక కాఫీ హౌస్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక కమ్యూనిటీ హైరింగ్ కేంద్రం ఉండాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తద్వారా నలుగురైదుగురు గ్రూపుగా ఏర్పడి వ్యవసాయ యంత్రీకరణ పరికరాలు సబ్సిడీ మీద కొనుగోలు చేసి వారి ఫరిధిలో రైతులకు అద్దెకు ఇచ్చి పంట దిగుబడులు పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏజన్సీలో మూడు లక్షల ఎకరాలలో వ్యవసాయం జరుగుతోందని, రొటేషన్ పద్ధతిలో యంత్ర పరికరాలు వినియోగించుకోవాలని సూచించారు. యాంత్రీకరణ వల్ల దిగుబడి పెరగటమే కాకుండా ఆదాయం పెరుగుతుందన్నారు. ఇతర పథకాల ద్వారా కుడా వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు సబ్సిడీ మీద అందజేయటం జరుగుతుందని, ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయశాఖాధికారులను సంప్రదించాలని కలక్టర్ కోరారు. స్థానిక శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయాధార కుటుంభాలు ఉన్నాయని, వారంతా పెదవారైనందున తక్కువ ఖర్చుతో ఎక్కువ లబ్ధి చేకూర్చే ఆధునిక వ్యవసాయం వైపు మరలాలని, అందుకు ప్రత్యామ్నాయంగా వ్యవసాయ యాంత్రీకరణ ఉపయోగపడుతుందని వివరించారు. మొదటిదశలో 29 ట్రాక్టర్లను అందించామని, ఇప్పుడు రెండో దశలో మరో 32 ట్రాక్టర్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. పంట నష్టపోయినప్పుడు అన్నదాతలు ఆదుకున్నది, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం ఇలా అన్ని విధాలుగా ఆదుకున్నటువంటి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి మాత్రమేనని ఆమె పునరుద్ఘాటించారు. వ్యవసాయానికి ఉపయోగపడే యంత్ర పరికరాలు గిరిజనులకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తుందని తెలిపారు. వ్యవసాయ కూలి పెరుగుతున్న నేపథ్యంలో సాంప్రదాయ సాగుతో పాటు యాత్రీకరణతో కూడిన సాగు కూడా చాలా అవసరమని తెలిపారు. 40% సబ్సిడీ, 50% రుణం రూపంలోనూ ప్రభుత్వం అందజేస్తుందని 10% మాత్రమే గిరిజన రైతులు చెల్లించాల్సి ఉంటుందని శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఓ మంచి ఆలోచన చేసిందని రైతులంతా ఐక్యతగా ఉండి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే మేలు జరుగుతుందని చెప్పారు. రుణాలను తిరిగి చెల్లిస్తేనే మరికొంతమంది రైతులకు బ్యాంకర్లు కొత్తగా రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని అందువల్ల తీసుకున్న రుణాలు చెల్లించే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆమె అన్నారు. ఆరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే పాల్గున కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో 95 కమ్యూనిటీ హైరింగ్ కేంద్రాలకు రూ.3,85,25,363లు విలువ గల వివిధ రకాల 212 యంత్రీకరణ పరికరాలను అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కాగా ఈ 95 సిహెచ్‌లకు రూ.1,39,66,310లు సబ్సిడీ లభించింది.

### లబ్ధిదారుల అభిప్రాయాలు

జి.కే. వీధి రింతాడ సచివాలయ పరిధిలో రైతు ఎస్.భీమేశ్వర పడాల్ మాట్లాడుతూ ఐదుగురు సభ్యులం కలసి కేవలం లక్ష రూపాయలు కట్టి ట్రాక్టర్ కొనుగోలు చేశామని, దానిని వినియోగించి సేద్యం చేయటమే కాకుండా అద్దెకు ఇచ్చి ఆ డబ్బును ఋణం తీర్చటానికి ఉపయోగిస్తామని, తద్వారా అధిక దిగుబడి అధిక లాభాలు సంపాదిస్తామని ఆశాభావం వ్యక్త పరిచారు. చింతపల్లి మండలం చౌడుపల్లి సచివాలయ పరిధిలో కోరాబు కరుణానిధి మాట్లాడుతూ, గిరిజన రైతులు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి సమయంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు సబ్సిడీ మీద అందించటం అంతో ఉపయోగకరం అని, ఐదుగురు కలసి గ్రూపుగా ఏర్పడి అన్ని రకాల పరికరాలు తీసుకుంటూ ఒకరికొకరు చేదోడుగ సహకరించుకోవటం వల్ల అందరం లబ్ధి పొందుతున్నామని ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి, సర్పంచ్ ఉషారాణి, డిసిసిబి సిఇఓ వర్మ, జిల్లా వ్యవసాయశాఖాధికారి బిఎస్ఎస్ నందు, ఆ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయాధికారులు, పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టాలపై మరణమృదంగం



# భద్రతా రాహిత్యంలోకి రైలుప్రయాణం?

## రక్షిత వ్యవస్థలున్నా.. కరవవుతున్న భద్రత

## మానవ తప్పిదాలకు తోడు గాడితప్పుతున్న సిగ్నలింగ్ వ్యవస్థ

## వరుస ఘటనలు జరుగుతున్నా వీడని నిర్లక్ష్యం!



**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** సామాన్యులకు చవకైన. మెరుగైన రవాణా సౌకర్యం అందిస్తున్న రైల్వే వ్యవస్థ ముందు వరుసలో వుందనడంలో ఎలాంటి సం దేహం లేదు. బ్రిటీష్ కాలం నాటి నుంచి నేటి వరకు రవాణా రంగంలో ఎన్నో మార్పులు, మరెన్నో ఆవిష్కరణలు వచ్చినా రైలు సర్వీసులపై ప్రజల మమకారం నేటికీ చెక్కు చెదరలేదంటే అందుకు అనేక కారణాలు వున్నాయి. కానీ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తరువాత కూడా రైల్వేలో మానవ తప్పిదాలతో పాటు సిగ్నలింగ్ వ్యవస్థ గాడితప్పుతుండడం వల్ల వరుసగా ప్రమాదాలు జరుగుతుండడం శోచనీయమైన అంశంగా చెప్పాలి. ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగ్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యం వల్ల హౌరా నుంచి చెన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌లో వెళ్లేందుకు బదులు లూప్‌లైన్‌లో వెళ్లి అక్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొని పట్టాలు తప్పడం, ఇదే సమయంలో ఎదురుగా బెంగళూరు నుంచి హౌరా వస్తున్న మరో రైలు పట్టాలు తప్పిన కోరమండల్ రైలును ఢీకొనడంతో 300 మంది వరకు ప్రయాణీకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు. రైల్వే చరిత్రలో ఇటీవల కాలంలో ఇంతటి ఘోర ప్రమాదం జరగలేదని చెప్పాలి. అయితే రైలు ప్రమాదాలను నివారించేందుకు కొత్తగా అందుబాటులో తీసుకువచ్చిన కవచ్ అనే వ్యవస్థ కోల్‌కతా వైజాగ్ మార్గంలో ఇంకా అమల్లోకి రాలేదని రైల్వే అధికారులు చెబుతున్నారు. కవచ్ అందుబాటులోలేని ప్రాంతం అలావుంచితే హైదరాబాద్ వంటి సురక్షిత ప్రాంతంలో 2019 నవంబర్ నెలలో కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఓ ఎక్స్‌ప్రెస్ రైలును ఎంఎంటిఎస్ రైలు ఢీకొనడం ఈ ఘటనలో ఎంఎంటిఎస్ లోకో పైలట్ మరణించడం అప్పట్లో ఈ దుర్ఘటనకు ఎంఎంటిఎస్ రైలును నడిపిన డ్రైవర్ చంద్రశేఖర్ తప్పిదం కారణమని ప్రాథమికంగా తేలింది. కాచిగూడలో రెండు రైళ్లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనకు ముందు తెలంగాణలోని అనేక చోట్ల పలు రైళ్లు ఎదురెదురుగా వచ్చి చివరి నిమిషంలో ఆగిపోయిన ఉదంతాలు, డ్రైవర్ లేకుండానే కొన్ని రైళ్లు పరుగులు పెట్టిన ఘట నలు అనేకం వున్నాయి. ఇదే సమయంలో రైల్వే సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అనేక రైలు ప్రమాదాలు జరిగిన ఘటనలూ వున్నాయి. ఇలా వరుసగా రైలు ప్రమాదాలు జరుగుతున్నా రైల్వే శాఖ మొద్దు నిద్ర వీడడం లేదని ప్రయాణీకుల నుంచి విమర్శలు వస్తున్నాయి.

పద్నాలుగేళ్ల క్రితం జరిగిన ఘటన ఇది. గుంటూరు నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలు వరంగల్ స్టేషన్‌లో ఆగాల్సి వుండగా ఆగకుండా వేగంగా ముందుకు దూసుకుపోయింది. ఈ ఘటనతో రైలు ప్రయాణీకులు ఒక్కసారిగా షాక్‌కు గురై తేరుకునేలోపే ఈ రైలు ముందుకు వెళ్లి డెడ్ ఎండ్‌ను దాటి అక్కడే వున్న బ్రిడ్జికిందకు పడింది. ఈ ఘటనలో రైలు ఇంజన్ మాత్రమే కింద పడగా ఈ సమయంలో రోడ్డుపై చేపలు అమ్ముకుంటున్న ఆరుగురు మత్స్యకారులు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. అయితే అదృష్టవశాత్తూ రైలు ప్రయాణీకులకు ఏమీ కాలేదు. దీనిపై విచారించగా తేలిన నిజం ఏమిటంటే శాతవాహన రైలును నడిపిన డ్రైవర్ సరైన సమయంలో బ్రేకులు వేయలేదు. ఇలా చేయక పోవడానికి క్యాబిన్‌లో అతనితో పాటు మరో నలుగురు స్నేహితులు వుండడం, వారంతా విజయవాడ నుంచి కబుర్లు చెబుతూ వస్తుండడం వల్ల డ్రైవర్ మాటల్లో బ్రేకులు వేయడం మరచిపోయాడు. డ్రైవర్ తప్పిదం కారణంగా రైలు ప్రమాదానికి గురి కాగా ఆరుగురు మత్స్యకారులు అన్యాయంగా మృత్యువాతపడ్డారు. ఈ ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. వరంగల్ ఘటన అలా వుంచితే అంతకు ముందు ఉమ్మడి మెదక్ జిల్లా జహీరాబాద్‌లో మహారాష్ట్ర, కర్నాటకల నుంచి రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఎదురెదురుగా వచ్చాయి. రెండు రైళ్లలో రెండు వేల మందికి పైగా ప్రయాణీకులు వున్నారు. అయితే రెండు రైళ్ల డ్రైవర్లు దూరం నుంచే ప్రమాదాన్ని పసిగట్టి బ్రేకులు వేస్తూ రావడంతో 20 మీటర్ల దూరంలో రెండు రైళ్లు ఎదురెదురుగా వచ్చి ఆగిపోయాయి. ఒక వేళ డ్రైవర్లు అప్రమత్తం కాకుండా వుంటే దేశ చరిత్రలోనే అతి పెద్ద రైలు ప్రమాదం జరిగి వుండేది. అంతకు ముందు శంకర్‌పల్లి వద్ద జరిగిన రైలు ప్రమాదంలో 20 మంది మరణించగా మానవ తప్పిదం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని తేలింది. దీనికి ముందు అనంతపురం జిల్లాలో ఆగివున్న హుబ్లీ ఎక్స్ ప్రెస్‌ను వెనుక నుంచి వచ్చిన గూడ్స్ రైలు ఢీ కొనడంతో 20మంది ప్రయాణీకులు మరణిం చారు. ఈ దుర్ఘటనకు కాచిగూడ లోకో పైలట్ తరహాలో గూడ్స్‌రైలు డ్రైవర్ తప్పిదమని తేలింది. ఇకనాలుగేళ్ల క్రితం ఒడిషాలో విద్యుత్ లైన్‌ను మరమ్మత్తులు చేస్తున్న ఓ రైలును అదే లైన్‌లో వచ్చిన మరో ఎక్స్‌ప్రెస్ రైలు ఢీ కొంది. ఈ ఘటనలో ఆరుగురు కార్మికులు దుర్మరణం చెందారు. దీనికి కూడా మానవ తప్పిదం కారణంగా తేలింది. ఇక హైదరాబాద్ పరిధిలోని సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్ల పరిధుల్లో పలుమార్లు ఎక్స్‌ప్రెస్ రైళ్లు, గూడ్స్ రైళ్లు,ఎంఎంటిఎస్ రైళ్ల పట్టాలు తప్పిన ఉదంతాలు అనేకం వున్నాయి. ఇదే సమయంలో రైళ్లపరస్పరం ఢీకొన్న ఘటనలు, డెడ్ ఎండ్‌ను దాటి కిందకు దూసుకుపోయిన ఉదంతాలూ వున్నాయి.ఇలా ఎందుకు జరుగుతుందనే దానిపై రైల్వే అధికారులు విచారణచేస్తున్నా ఈ తరహా ఘటనలు మరో సారి పున రావృత్తం కాకుండా చూడలేక పోతుండడం గమనార్హం.

ఇక తాజా ఘటన వరకు వస్తే ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగ్ వద్ద శుక్రవారం రాత్రి 20 నిమిషాల వ్యవధిలో మూడు రైళ్లు ఢీకొనడం దేశ వ్యాప్తంగా సం చలనం రేపింది. ఈ ఘటనలో రెండు రైళ్లు ప్యాసింజర్లవి కాగా ఒకటి గూడ్స్ రైలు. ఈ దుర్ఘటన ఎలా జరిగిందనేదానిపై శనివారం మధ్యాహ్నం వరకు రైల్వే అధికారులు మీడియాకు స్పష్టత ఇవ్వలేకపోయారు. చివరగా స్థానిక అధికారులు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలంతో హౌరా నుంచి చెన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఈ స్టే షన్‌లో మెయిన్ లైన్‌కు బదులు లూప్‌లైన్‌లో వెళ్లి అక్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢికొందని తేలింది. దీంతో ఈ రైలు బోగీలు పట్టాలు తప్పి పక్కనే వున్న మరో లైన్ పై పడిపోయాయి. ఇదే సమయంలో ఎదురుగా బెంగళూరు నుంచి హౌరా వెళుతున్న మరో రైలు ఈ బోగీలను ఢీకొని ఆ రైలు బోగీలు కూడా కొన్ని పట్టాలు తప్పాయి. దీంతో ప్రాణ నష్టం అధికంగా జరిగింది. బహనాగ్‌లో జరిగిన ప్రమాదానికి సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యానికి తోడు మానవ తప్పిదం వున్నట్లు రైల్వే శాఖ ప్రాథమిక విచారణలో తేలిందని సమాచారం. కోరమండల్ రైలు మెయిన్ లైన్‌కు బదులు లూప్ లైన్‌లో ఎలా వెళ్లిందనే దానిపై స్పష్టత లేదు.

సిగ్నలింగ్‌లో మెయిన్ లైన్ వున్నా ఆ రైలు లూప్‌లైన్‌లో ఎలా వెళ్లిందనేది మిస్టరీగా వుంది. ఇక ఈ రైలు ప్రమాదానికి గురైన వెంటనే దీనిపై అధికారులు అప్రమత్తం అయి వుంటే బెంగళూరు నుంచి వస్తున్న రైలును బహనాగ్ స్టేషన్‌కు రాక ముందే నిలువరించే వీలుండేది. ఈ విషయంలో రైల్వే అధికారులు విఫలమయ్యారు. ఆఖరుకు కోరమండల్ రైలు దుర్ఘటనలో సురక్షితం గా బయటపడ్డ వారు కూడా దీనిపై కనీసం పోలీసులకు కానీ రైల్వే అధికారులకు కానీ సమాచారం ఇచ్చివున్నా ప్రమాద తీవ్రత ఇంతగా వుండివుండేది కాదని నిపుణులు అంటున్నారు. మొత్తం మీద బహనాగ్ దుర్ఘటనలో సిగ్నలింగ్ వ్యవస్థ లోపాలతో పాటు మానవ తప్పిదం వుందని తేలింది.

## కోరమాండల్‌కు ప్రమాదం 20యేళ్లలో మూడుసార్లు

### రెండు ఒడిశాలోనే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్3:** ఒడిశాలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాద ఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది. ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. దేశంలో జరిగిన అతిపెద్ద రైలు ప్రమాద ఘటనల్లో ఒకటిగా నిలిచింది. శుక్రవవారం నాటి ఘటనతో కలిపి ఇదే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గడిచిన 20 ఏళ్లలో మూడు సార్లు ప్రమాదానికి గురైంది. హావ్‌డా-చెన్నై మధ్య నడిచే ఈ రైలు.... మూడుసార్లూ చెన్నై వెళ్లే క్రమంలోనే ప్రమాదం చోటుచేసుకుంది. అదీ మూడుసార్లూ శుక్రవారం రోజే ప్రమాదం జరిగింది. ఇందులో రెండుసార్లు ఒడిశాలో, ఒకసారి ఏపీలో జరిగింది. 2022 మార్చి 15న చెన్నై వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఏపీలోని నెల్లూరు వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 8 బోగీలు పట్టాలు తప్పాయి. అప్పట్లో ఎవరూ మరణించనప్పటికీ...100 మంది వరకు గాయపడ్డారు. నెల్లూరు వద్ద రైలు పట్టాలు సరిగా లేకపోవడం ప్రమాదానికి కారణమైంది. 2009ఫిబ్రవరి 13న ఒడిశాలోని జైపూర్ జిల్లాలో ఇదే రైలు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 13 బోగీలు పట్టాలు తప్పాయి. 16 మంది మృతి చెందగా.. 200 మంది గాయపడ్డారు.

మళ్లీ 14ఏళ్ల తర్వాత 2023 జూన్ 2న ఒడిశాలోలని బహానగా బజార్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో ప్రమాదానికి గురైంది. 11కోచ్‌లు పట్టాలుతప్పగా..దాదాపు 282మరణించారు. దాదాపుగా 1000మంది పైగా గాయపడ్డారు.

## రైలుప్రమాదాలకు నైతికబాధ్యత వహించి రాజీనామా చేసిన రైల్వే మంత్రులు వీరే!



**భువనేశ్వర్, జూన్ 3:** ఒడిశాలో ఘోర రైలు ప్రమాదంలో 288 మంది మృతిచెంది మరో 900 మందికిపైగా తీవ్రగాయాలపాలయి వివిధ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ రాజీనామా చేయాలని ప్రధాన ప్రతిపక్షాలన్నీ డిమాండ్ చేస్తున్నాయి. రాజకీయాలకు ఇది సమయం కాదని విపత్తులో ఆపన్నసాయం అందించాలని అధికార బిజెపి వీరికి హితవచనం చేస్తున్నా రాజీనామా చేయాలన్న డిమాండ్ మరింతగా పెరుగుతోంది. గతంలో కూడా పలువు రురైల్వే మంత్రులు ఘోరప్రమాదాలుజరిగిన సమయంలో నైతిక బాద్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామాచేసిన సందర్భాలున్నాయి. లాల్‌బహుదూర్ శాస్త్రి, జవహర్‌లాల్‌నెహ్రూ కేబినెట్‌లో రైల్వే మంత్రిగా పనిచేసారు. 1956లో ఆయన హయాంలో రెండు రైలుప్రమాద ఘటనలు జరిగాయి. ఆగస్టులో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ప్రమాదంలో 112మంది మరణించగా లాల్ బహదూర్ శాస్త్రి రాజీనామా చేయగా నాటి ప్రధాని నెహ్రూ ఆమోదించలేదు. ఆ తర్వాత నవంబరులో తమిళనాడులో జరిగిన రైలు ప్రమాదంలో 144మంది మరణించారు. ఆఘటనతో లాల్‌బహదూర్‌శాస్త్రి రాజీనామాచేయగా ఈసారి నెహ్రూ ఆ రాజీనామాను ఆమోదించారు. ఆ తర్వాత 1999ఆగస్టులో అసోంలో జరిగిన రైలు ప్రమాదంలో 290మంది కన్నుమూసారు ఆసమయంలో నితీష్‌కుమార్‌రైల్వేమంత్రిగా ఉన్నారు. ఆయన అసోం రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసారు. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ సీఎంగా ఉన్న మమతా బెనర్జీ గతంలో ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో రైల్వేమంత్రిగా పనిచేసారు. 2000వ సంవత్సరంలో రెండు రైలుప్రమాదాలు జరిగితే మమతా నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయగా అప్పటి ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి ఆమె రాజీనామాను ఆమోదించలేదు. 2016లో జరిగిన రైతు ప్రమాదాలకు అప్పటి సురేష్‌ప్రభు నైతికబాధ్యతలను స్వీకరించారు. కొంతసమయంవేచిచూడాలని ప్రధాని మోడీ కోరినా ఆ తర్వాత నెల రోజులకే సురేష్‌ప్రభు మంత్రిపదవి నుంచి వైదొలిగారు.

## రైళ్లకు అదే రక్షా 'కవచం'

### ఆలైన్‌లో 'కవచ్' లేనందువల్లనే కోరమాండల్‌కు ప్రమాదం





**హైదరాబాద్, జూన్ 3 ప్రభాతవార్త:** రైళ్లలో భద్రత, వాటి సామర్థ్యం పెంపునకు ఉద్దేశించిన స్వదేశీ ప్రపంచస్థాయి సాంకేతికతతో రూపొందించిన రైలు రక్షణ వ్యవస్థే కవచ్'.ఈ సాంకేతికతే కవచ్' ప్రమాదం జరిగిన మార్గంలో అందుబాటులో లేకపోవడం వల్లే ఘటన జరిగిందని అనుమానిస్తున్నారు. 'కవచ్' అందుబాటులో ఉంటే ప్రమాదం తప్పి ఉండేదని, లేదా నష్టం తప్పేదన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. ఈ మార్గంలో కవచ్ వ్యవస్థ అందుబాటులో లేదని రైల్వే ఖాఖ ప్రతినిధి అమితాబ్ శర్మ తెలిపారు. 'కవచ్ వ్యవస్థ రైళ్లు ఎదురుగా లేదా వెనుక నుంచి ఢీకొనకుండా చూస్తుంది. రైళ్లు సమీపానికి వచ్చినప్పుడు కవచ్ ఆ రైళ్లను గుర్తించి ప్రమాదం జరగకుండా నివారిస్తుంది. రెడ్ సిగ్నల్‌ను పట్టించుకోకుండా.. లోకో పైలట్ అలాగే రైలును తీసుకెళుతుంటే ఈ కవచ్ వ్యవస్థతో ఆటోమెటిగ్గా బ్రేకులు పడుతాయి. పట్టాలు బాగా లేనప్పుడు ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు ఎదురెదురుగా రైళ్లు వచ్చినప్పుడు కవచ్ వ్యవస్థ వెంటనే గుర్తించి ఆపుతుంది. వంతెనలు, మలుపులు ఉన్నచోట పరిమితికి మించిన వేగంతో రైలును నడుపుతుంటే కవచ్‌లోని రక్షణ వ్యవస్థ స్పందిస్తుంది. రైలు వేగాన్ని నిర్దేశిత వేగానికి తగ్గిస్తుంది. కవచ్ వ్యవస్థతో రైల్వే ఇంజిన్‌లోని క్యాబ్‌లో అమర్చిన స్క్రీన్‌పై ప్రతి సిగ్నల్ కనిపిస్తుంది. రైలు ఎంత వేగంగా కదులుతుంటే లోకో పైలట్లు తమ స్క్రీన్‌పై చూడవచ్చు. దట్టమైన పొగ మంచు, వర్షం, క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లో రైళ్ల వేగం నెమ్మదిస్తుంది. వంతెనలు, మలుపులు ఉన్నచోట కవచ్..రైలు వేగాన్ని 10 కిలో మీటర్లకు మించకుండా ఆటోమేటిక్‌గా కంట్రోల్ చేస్తుంది. కవచ్ సాంకేతికతతో 10వేల ఏళ్లలో ఒక తప్పిదం మాత్రమే జరిగే అవకాశముందని, సున్నా ప్రమాదాలే లక్ష్యంగా 'కవచ్'ను అభివృద్ధి చేసినట్లు రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ గతంలో ప్రకటించారు. కవచ్ సాంకేతికతను ఏర్పాటు చేసేందుకు 2021-22 ఏడాది రూ.133కోట్లు, 2022-2023లో రూ.272.30కోట్లు విడుదలయ్యాయి.కాగా దేశవ్యాప్తంగా కొన్ని మార్గాల్లో కవచ్ సిస్టమ్స్‌ను రైల్వే శాఖ ఏర్పాటు చేసింది. శుక్రవారం జరిగిన ప్రమాద ఘటన మార్గంలో ఈ కవచ్ వ్యవస్థ లేదు. అందుకే ప్రమాద తీవ్రత పెరిగిందనే వాదన.

# లూప్‌లైన్‌లోకి కోరమాండల్

## ప్రమాదానికి ఇదే ప్రధాన కారణం

**ప్రభాతవార్త / న్యూస్‌నెట్‌వర్క్**




రైల్వే నెట్‌వర్క్‌లో రైలుపట్టాలు డౌన్, అప్‌తో పాటు కొన్ని రైల్వే స్టేషన్ల వద్ద లూప్‌లైన్లు ఉంటాయి. అతివేగంతో వెళ్లే సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్‌ప్యాసింజర్ రైళ్లు అప్, డౌన్ పట్టాల మీదుగా దూసుకు వెళుతుంటాయి. ఇవి చాలా స్టేషన్లలో ఆగకుండా గమ్యం వైపు పరుగులు తీస్తుంటాయి. అయితే ఇదే పట్టాలపై ప్రతి స్టేషన్‌లోను, ఎక్కువ స్టేషన్లలో ఆగుతూ వెళ్లే రైళ్లు, సమీపంలోని నగరాలను కలుపుతూ వెళ్లే ఎంఎంటిఎస్, మెమో రైళ్లు కూడా వెళుతుంటాయి. వీటితో పాటు సరుకు రవాణాకు చెందిన గూడ్స్ రైళ్లు కూడా ప్రయాణం చేస్తూ ఉంటాయి. సూపర్‌ఫాస్ట్, మెయిల్, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు వీటిని దాటుకుంటూ వెళతాయి. అప్, డౌన్ రెండు పట్టాలు మాత్రమే ఉంటే నెమ్మదిగా వెళ్లే రైళ్లను, గూడ్స్ రైళ్లను దాటే అవకాశం ఉండదు. ఈ కారణంతో పలు రైల్వేస్టేషన్ల వద్ద లూప్ లైన్లను ఏర్పాటుచేస్తారు. ఆయా మార్గాల్లో ప్రయాణిస్తున్న రైళ్ల సంఖ్యను బట్టి ఒకటి కంటే ఎక్కువ లూప్‌లైన్లు ఉంటాయి. వెనుక నుంచి వచ్చే సూపర్‌ఫాస్ట్ రైలుకు లైన్ క్లియర్ చేయడానికి నెమ్మదిగా వెళ్లే రైళ్లను కొద్దిసేపు లూప్‌లైన్‌లో నిలుపుతారు. స్టేషన్ వద్ద ప్లాట్‌ఫాంకు కలుపుతూ లూప్‌లైన్లు ఉంటాయి. అతివేగంతో వెళ్లే రైళ్లు ఈ స్టేషన్‌లలో ఆగవు కాబట్టి అప్, డౌన్ మెయిన్ లైన్లు ప్లాట్‌ఫాంతో సంబంధం లేకుండా మధ్య నుంచి వెళుతుంటాయి. లూప్‌లైన్‌లో ఒక ప్యాసింజర్ రైలు గాని, సరుకు రవాణా గూడ్స్ గాని ఉన్నప్పుడు స్టేషన్ ఇరువైపులా ఉండే కేబిన్‌లో సిబ్బంది అతివేగంతో వెళ్లే రైలును అప్ గాని, డౌన్ గాని పట్టాలపై నుంచి వెళ్లేవిధంగా పట్టాలను మారుస్తుంటారు. రైలు వెళ్లిపోయిన తరువాత లూప్‌లైన్‌లో ఉన్న రైలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి మెయిన్ లైన్‌కు వెళ్లి ఆ రైలు గమ్యం చేరుకోవడానికి అవకాశం కల్పిస్తారు. ఈ వ్యవహారంలో రైల్వే సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది. సుమారు వంద నుంచి 130 కిలోమీటర్ల వేగంతో సూపర్‌ఫాస్ట్ రైళ్లు పరిగెడుతుంటాయి. ఆ వేగంలో బ్రేకులు వేసే ప్రయత్నం చేస్తే పట్టాలు తప్పే ప్రమాదం ఉంటుంది. శుక్రవారం రాత్రి ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన కోరమాండల్ రైలు లూప్ లైన్‌లోకి రావడం, క్రాసింగ్‌కోసం నిలిపి ఉంచిన గూడ్స్‌ను ఢీకొని పక్కనే ఉన్న పట్టాలపై పడటం, ఆ లైన్‌లో వస్తున్న బెంగళూరు -హావ్‌డా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ గుద్దుకోవడం కేవలం పది నుంచి 20 నిమిషాల వ్యవధిలో జరిగిపోయింది. ప్రయాణీకులకు ఏమి జరిగిందో అర్థం కాని అయోమయ పరిస్థితిలో ఉండగానే వందలాది మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

బాలేశ్వర్ జిల్లాలోని మధ్య లైన్ అప్ మెయిన్. ఇందులోనే షాలిమార్ నుంచి చెన్నయ్ వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణించాల్సి ఉంది. గంటకు సుమారు 120 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో కోరమాండల్ ప్రయాణిస్తూ ఈ మార్గంలోకి వచ్చింది. సిగ్నల్ క్లియర్‌గా ఉండటంతో అదేవేగంతో దూసుకు వెళ్లింది. అయితే మానవతప్పిదమా, సిగ్నలింగ్ వ్యవస్థలో లోపమా అన్న విషయం ఇంకా పూర్తి స్థాయి దర్యాప్తు నివేదికలో తేలాల్సి ఉంది. అప్ మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన కోరమాండల్ పొరపాటున లూప్‌లైన్‌లోకి వచ్చేసింది. అదేవేగంతో ముందుకు దూసుకువచ్చి ఆగిఉన్న గూడ్స్ రైలును బలంగా ఢీకొంది. రైలు ఇంజన్ ఏకంగా గూడ్స్ బోగీలపైకి ఎక్కేసింది. అతివేగంతో రావడంతో కోరమాండల్ బోగీలు గాలిలో లేచి చెల్లాచెదురుగా పడ్డాయి. కొన్ని డౌన్ మెయిన్‌లైన్‌పై పడ్డాయి. అదేసమయంలో బెంగుళూరు - హావ్‌డా ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చి పట్టాలపై పడి ఉన్న బోగీలను ఢీకొంది. దీనితో ఈ రైలు కూడా ప్రమాదానికి గురైంది. సిగ్నలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండకపోవడంతో ఈ ఘోర ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించినా దీనిపై భిన్న ప్రకటనలు వెలుదుతున్నాయి. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాత్రం పూర్తి స్థాయి దర్యాప్తు నివేదిక వస్తేనే గాని ప్రమాద కారణాలు స్పష్టంగా తెలిసే పరిస్థితి లేదని చెప్పారు. కాగా రైల్వే అధికారులు బాహనాగ్ బజార్ రైల్వే ట్రాఫిక్ ఛార్ట్‌ను పరిశీలిస్తున్నారు. ఛార్ట్ లేఅవుట్‌ను కూడా విడుదల చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో 12 రైళ్లు రద్దు

**హైదరాబాద్ (మెట్టుగూడ), జూన్ 3 ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రం బాలాసోర్‌లో జరిగిన కోరమాండల్ ట్రైన్ ప్రమాద ఘటనలో దక్షిణ మధ్యరైల్వే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మూడు రైళ్లు ఢీకొని దాదాపు 15 కోచ్‌లు పట్టాలు తప్పాయి. దీని కారణంగా ఆపరేషనల్ కారణాల వల్ల విజయవాడ డివిజన్ మీదుగా ప్రయాణించే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్యరైల్వే ఒక ప్రకటన విడుధల చేసింది. శనివారం నుంచి 9వ తేది వరకు 12 రైళ్లను రద్దు చేసినట్లు ప్రకటన చేశారు. విజయవాడ డివిజన్ మీదుగా వెళ్లే 12 రైళ్లు రద్దు కాగా మరొ కొన్ని క్యానిల్స్ అయ్యాయి. పలుకారణాల వల్ల ఏపీలో ప్రయాణించే 12 రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏడు రోజులపాటు రద్దు చేసింది. విజయవాడ- రాజమండ్రి(07459), రాజమండ్రి-విజయవాడ(07460), రాజమండ్రి-విశాఖపట్నం(07466), విశాఖపట్నం-రాజమండ్రి(07467), కాకినాడపోర్ట్-విశాఖపట్నం(17267),విశాఖపట్నం-కాకినాడ పోర్ట్(17257), గుంటూరు- విశాఖపట్నం(17239, విశాఖపట్నం-గుంటూరు(17240),గుంటూరు-విశాఖపట్నం(17239),విశాఖపట్నం-గుంటూరు(17240), విశాఖపట్నం-విజయవాడ(22701), విజయవాడ.-విశాఖపట్నం(22702), ట్రైన్లను 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రద్దు చేశారు.

**తెలుగు రాష్ట్రాల గుండా ప్రయాణించే 50రైళ్లు రద్దు,38 రైళ్ల దారి మళ్లింపు:**హౌరా-తిరుపతి(20889), హౌరా-సికింద్రాబాద్(12703), హౌరా-హైదరాబాద్(18045) రైళ్లను రద్దు చేశారు. సికింద్రాబాద్-షాలిమార్(22850), వాస్కోడిగామా- షాలిమార్(18048)రైళ్లను కటక్, అంగోల్ మీదుగా దారి మళ్లించారు. చెన్నై సెంట్రల్-హౌరా(12840)ట్రైన్లను జరోలిమీదుగా బెంగుళూరు-గువాహటి(12509) రైలును విజయనగరం, టిట్లాగడ్, జూర్సుగుడా టాటామీదుగా మళ్లించారు. హౌరా-పూరి(02837), హౌరా- బెంగళూరు(12863),హౌరా-చెన్నై మెయిల్(12837), హౌరా- సంబల్‌పూర్(20831), సంత్రాగాచి-పూరీ(02837), కన్యాకుమారి-హౌరా(1266), చెన్నై సెంట్రల్-హౌరా(12842), బెంగళూరు రైళ్లను శనివారం రద్దు చేశారు.

**హెల్ప్‌లైన్ నెంబర్ల ఏర్పాటు**

ఒడిశా రైలు ప్రమాదం నేపథ్యంలో ప్రయాణికుల కుటుంబ సభ్యులకు సహాయం చేసేందుకు దక్షిణ మధ్యరైల్వే హెల్ప్‌లైన్‌ను నెంబర్లను అందుబాటులోకి తెచ్చారు.

విజయవాడ-08662576924,రాజమండ్రి-08832420541,సామర్ల కోట-7780741268, నెల్లూరు-08612342028, ఒంగోలు-7815909498, గూడురు-08624250795, ఏలూరు-08812232267 నెంబర్లను దక్షిణ మధ్యరైల్వే ప్రకటించింది.

## ఒడిశా బాధితులకు ప్రధాని నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా

### మృతులకు రెండు లక్షలు, గాయపడిన వారికి 50వేలు చెల్లింపు



**న్యూఢిల్లీ, జూన్ 3:** ఒడిశాపరిధిలో జరిగిన ఘోరరైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రధాని జాతీయ విపత్తుల పునరావాస నిధినుంచి ఒక్కొక్కరికి రెండులక్షలరూపాయలు పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి50వేల వంతున సాయం అందుతుందని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ ఇప్పటికేమృతుల కుటుంబాలకు పదిలక్షలరూపాయలు చొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు రెండులక్షల రూపాయలు చొప్పున అందిస్తామని వెల్లడించారు. స్వల్పగాయాలయిన వారికి కూడా రైల్వేశాఖపరంగా 50 వేల రూపాయలు అందుతుందని వెల్లడించింది. కాగా ప్రమాదస్థలాన్ని ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం సందర్శించారు. ఈలోపు ప్రమా దానికి సంబంధించి ప్రాథమిక నివేదికను కూడా రైల్వేశాఖ ప్రకటించింది. రైల్వే ప్రమాద స్థలానికి ప్రోటో కాల్ సాంప్రదాయాన్ని సైతం పక్కనపెట్టి ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి కుటుం బాలతో మాట్లాడి వారికి ధైర్యంచెప్పారు. ప్రధాని వెంట రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌తోపాటు, మరో మంత్రి దర్మేంద్రప్రధాన్, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ఇతర సీనియర్ ఉన్నతాధికారులు ఉన్నారు.

4-6 Pg 9cheli :Layout 1 6/4/23 12:27 AM Page 1



# వేసవిలో సన్‌ఫ్లవర్ గింజలతో కొత్త కళ !



చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే-ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.

**చర్మం శుభ్రపడటానికి...** సన్‌ఫ్లవర్ గింజలతో తయారుచేసిన స్క్రబ్ ఉపయోగించడం ద్వారా చర్మం, చర్మరంధ్రాలు శుభ్రపడి కొత్త కళ సంతరించుకొంటుంది. ఈ ఫలితాన్ని పొందడానికి.. అరకప్పు పొద్దుతిరుగుడు గింజలను తీసుకొని మిక్సీలో వేసి పొడిలా తయారుచేసుకోవాలి. దీనికి కొద్దిగా నీరు కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకొని గాజు సీసాలో వేసి ఫ్రిజ్‌లో భద్రపరచుకోవాలి. ఈ మిశ్రమంతో రోజూ ముఖాన్ని, మెడను రుద్దుకొంటూ ఉంటే.. చర్మం శుభ్రపడటంతోఆటు తగిన పోషణ అంది ఆరోగ్యంగా తయారవుతుంది.



**పొడిబారిన చర్మానికి...** పొద్దుతిరుగుడు గింజలను రెండు నుంచి మూడు గంటలపాటు ఎండలో ఉంచాలి. ఆ తర్వాత వాటిని మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు మరీ మెత్తగా కాకుండా.. కాస్త గరుకుగా ఉండేలా చూసుకోవాలి. దీన్ని గాజు సీసాలో భద్రపరచుకోవాలి. ఇలా తయారుచేసిన పొడిని టీస్పూన్ పరిమాణంలో తీసుకొని.. దీనికి మరో టీస్పూన్ వెన్న తొలగించని పాలు, చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పావుగంట నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఈ ప్యాక్ ముఖంపై పేరుకొన్న మురికిని తొలగిస్తుంది. చర్మానికి తేమనందించి పొడి చర్మం సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. అలాగే చర్మఛాయ సైతం మెరుగుపడుతుంది. ఈ ప్యాక్‌ని వారానికోసారి వేసుకోవడం ద్వారా చక్కటి ఫలితం కనిపిస్తుంది.

**మిశ్రమ చర్మతత్వం ఉంటే...** మిశ్రమ చర్మతత్వం కలిగిన వారికి చర్మంపై ప్యాచెస్ మాదిరిగా అక్కడక్కడా పొడిగా కనిపిస్తూ ఉంటుంది. ఇలాంటి వారికి పొద్దుతిరుగుడు గింజలతో తయారుచేసిన ఫేస్‌ప్యాక్ చక్కగా నప్పుతుంది. దీనికోసం పై పద్ధతిలో మనం తయారుచేసి పెట్టుకొన్న సన్‌ఫ్లవర్ గింజల పొడిని టీస్పూన్ తీసుకోవాలి. దీనికి కొద్దిగా గంధం పొడి, రోజ్‌వాటర్ కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత తడివస్త్రంతో ముఖం తడుచుకొని శుభ్రం చేసుకోవాలి.

ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై డ్రై ప్యాచెస్ పోవడంతోపాటు చర్మం సైతం అందంగా కనిపిస్తుంది. ❑

# మానసిక సమస్యలున్న పిల్లలకు అమ్మగా..

వయసు పెరుగుతుంది.. మనసు మాత్రం పసితనంలోనే ఆగిపోతుంది. ఏం చేస్తున్నారో వాళ్లకీ.. వాళ్లతో ఎలా ప్రవర్తించాలో కన్నవాళ్లకీ తెలియదు. అతిథులు ఇంటికి రావడానికి ఆలోచిస్తారు. అద్దెకు ఇల్లు ఇవ్వడానికి యజమానులు సంకోచిస్తారు. అమ్మగా మానసిక సమ్యలున్న పిల్లాడితో పడే ఇలాంటి ఇబ్బందులు సరికొండ సరితకీ అనుభవమే. అందుకే ఓ స్కూలు ప్రారంభించి అలాంటి పిల్లలకో దారి చూపిస్తున్నారు. ఆ ప్రయాణాన్ని తెలుసుకుందాం.



ఎంఎ బిఇడి చదివా. పెళ్లయిన కొత్తలో మావారు రాజు స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సులు చదవమన్నారు. ఆయన చిన్నతనంలో మానసిక దివ్యాంగురాలైన ఓ పాపని చూసి చలించిపోయారు. వారికి సాయపడాలని హియరింగ్ ఇంపెయిరింగ్, మెంటల్ రిటార్డేషన్ కోర్సులు చేశారు. అది విన్నాక నేనూ చేయాలనుకున్నా. గర్భవతిని అవ్వడంతో ఆగి పోయా. కానీ అదే సమస్య మా జీవితంలో ఎదురవుతుందని ఊహించలేదు. మాది మిర్యాలగూడ. బాబు ఏడాదివరకూ బాగానే ఉన్నాడు. అమ్మావాళ్ల దగ్గర కొన్నిరోజులుంచాం. మాటలు రాలేదు. పైగా హైపరాక్టివ్. వాడిలో ఏదో సమస్య ఉందని అర్థమైంది. వైద్యులేమో.. కొత్త వాతావరణంలో ఇమడలేక అలా చేసున్నాడన్నారు. పరీక్షలు తర్వాత ఆటిజమనే తేలింది. హైదరాబాద్‌లో చికిత్సకి చాల ఖర్చైంది. ఎన్నో ఇబ్బందులూ పడ్డాం. అప్పుడే ఇలాంటి వ్ల కోసం ఏదైనా చేయాలనుకున్నాం. సంగారెడ్డిలో మావారు మొదట చూసిన ఆ పాప పేరు మీదుగా 2002లో 'సబిత దివ్యాంగుల పాఠశాల' ప్రారంభించాం. ఆరుగురు పిల్లలతో మొదలైంది. పిల్లల సంఖ్య పెరిగే కొద్దీ కొందరికి శిక్షనిచ్చి ఉద్యోగులుగా తీసుకున్నాం. ఉచిత బోధన. శిక్షకులకు జీతాలు, అద్దె, కొన్ని పరికరాలు.. నెలకు రూ.25వేలు ఖర్చయ్యేది. మధ్య తరగతి కుటుంబం. ఆయన సంపాదనా దీనికే పెట్టే వాళ్లం. ఒక దశలో మూసేద్దామనుకున్నాం. తెలిసిన వారి సాయం, పిల్లలకు పుస్తకాల బైండింగ్, క్యాండిల్స్ తయారీ వంటివి నేర్పి, వాటిని అమ్మి వచ్చిన డబ్బుతో నెట్టుకొచ్చాం. 2005లో ప్రభుత్వం భవనం, నిధులు మంజూరు చేయడంతో 2006లో హాస్టల్‌నీ ప్రారంభించాం. 2005లో ప్రభుత్వం భవనం, నిధులు మంజూరు చేయడంతో 2006లో హాస్టల్‌నీ ప్రారం భించాం. స్పెషల్ ఎడ్యుకేషన్‌లో డిప్లొమా, బిఎడ్‌నీ చేశా. పిల్లలకే కాదు.. వాళ్లతో మెలిగే పద్ధతిపై అమ్మానాన్నలకూ కౌన్సెలింగ్ ఇస్తా. పిల్లాడి మానసిక స్థితినిబట్టి కరిక్యులం నిర్ణయిస్తాం. మెరుగైన వారితో దూరవిద్య ద్వారా పది పరీక్షలూ రాయిస్తాం. ఇప్పటివరకూ 500-600 మందికి శిక్షణిచ్చాం. ప్రస్తుతం 80 మంది స్కూల్లో ఉన్నారు. స్కూలుకి రాలేని వాళ్లకి ఇంటికెళ్లి కౌన్సెలింగ్ ఇస్తుంటా.

**ఇరవయ్యేళ్ల ప్రయాణం :** స్కూలుకే కాదు.. ఉండటానికి ఇల్లు అద్దెకిచ్చేవారు. 'వాళ్లను చూసి మా పిల్లలూ అలానే తయారవుతూర'నేవారు. రెండు మూడు నెలలకో ఇల్లు మారిన సందర్భాలెన్నో. నిధులు ఆలస్యమై అప్పులు తెచ్చేవాళ్లం. ఎన్ని సమస్యలున్నా చిన్నారుల్లో కనిపించే మార్పే మమ్మల్ని ముందుకు నడుపుతోంది. ఇలాంటి పిల్లలకు నేర్పేటప్పుడు చాలా ఓపిక ఉండాలి. నలుగురితో మెలగడం, సొంతగా పనులు చేసుకోవడం, నగదు లావాదేవీలు.. వంటివి నేర్పుతున్నాం. అమ్మాయిలకు నెలసరి, మంచి-చెడు స్పర్శ వంటివీ చెబుతాం. ఒక బాబు స్కూలయ్యాక షాపులో చేసేవాడు. ఓ రోజు వాడి జేబులో సిగరెట్ దొరికింది. వీళ్లకి అరిచో, నీదే తప్పు అన్నట్లు చెబితే తీసుకోలేరు. చెడు అలవాట్లకు ఆకర్షితులైతే ఎలా ఉంటుందో వాళ్లకి అర్థమయ్యే భాషలో చెప్పేదాన్ని. వాళ్ల జీవితాల్ని పూర్తిగా మార్చేయలేం. కానీ 'రేపు మేము పోయాక వీడెలాగని కంగారుపడే అమ్మల బెంగ తీరుస్తున్నాం. మాబాబు ఏడాది క్రితం చనిపోయాడు. వాడున్నప్పుడు నాదీ అదే పరిస్థితి. వాళ్ల బాధ నాకు తెలుసు ఇప్పుడు మా అబ్బాయి లేకపోయినా ఈ పిల్లల్లో వాడిని చూసుకుంటూ జీవిస్తున్నా నేనున్నంత కాలం నాలాంటి అమ్మల బెంగ తీర్చాలన్నది నా ఆశ. ❑

# కునుకు తీస్తే చురుకు

రోజూ రాత్రిపూట కనీసం ఏడెనిమిది గంటలు సుఖంగా నిద్రపోవడం వల్ల అటు శారీరకంగా, ఇటు మానసికంగా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని చెబుతుంటారు నిపుణులు. ఇదేవిధంగా మధ్యాహ్నం కాసేపు నిద్రకు ఉపక్రమిస్తే మెదడు ఆరోగ్యం మెరుగుపడి మరింత చురుగ్గా పనిచేసే అవకాశం కూడా ఉందంటున్నారు వారు.



**అలాంటప్పుడు ఐదు నిమిషాలు చాలు!**

సాధారణంగా వయసు పైబడిన వారు, తమ ఉద్యోగాల నుంచి రిటైర్ అయిన వారు ఇంట్లో ఉంటారు. కాబట్టి వారికి మధ్యాహ్నం కాసేపు నడుం వాల్చే సమయం దొరుకుతుంది. కానీ వృత్తి ఉద్యోగాల్లో ఉన్న వారికి మధ్యాహ్నం కాసేపు నిద్ర పోదామంటే సమయం ఉండదు. అలాంటప్పుడు ఒక ఐదు నిమిషాల పాటు కళ్లు మూసుకొని రిలాక్స్ యినా చాలంటున్నారు మానసిక నిపుణులు. తద్వారా మనసులోని ఒత్తిళ్లన్నీ మటు మాయమైపోతాయట. ఇక ఆపై పనంతా చురుగ్గా చేసేస్తారంటున్నారు నిపుణులు. అలాగని సమయం దొరికిన వారు గంటల తరబడి పడుకున్నా తిరిగి రాత్రుళ్లు నిద్ర పట్టదు. ఇది క్రమంగా నిద్రలేమికి దారితీస్తుంది.

**రోగనిరోధక శక్తి పెరుగుతుంట...**

- మధ్యాహ్నం కాసేపు కునుకు తీయడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడి జ్ఞాపకశక్తి పెరుగుతుందంటున్నారు నిపుణులు. అలాగే ఏ విషయాన్నైనా సులభంగా గ్రహించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చట.
- ఉదయం నుంచి పనితో సతమతమైనా, డల్‌గా రోజు ప్రారంభమైనా.. మధ్యాహ్నం కొద్దిసేపు కునుకు తీయండి. తద్వారా మనసు ఉత్సాహంతో ఉరకలెత్తుతుందట! పనిలో చురుకుదనం కూడా పెరుగుతుందంటున్నారు నిపుణులు.
- ఒత్తిడి మన రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మరి, దాన్ని దూరం చేసుకోవాలన్నా మధ్యాహ్నం కునుకు తీయడం మంచి మార్గమంటున్నారు నిపుణులు. తద్వారా రోగనిరోధక శక్తి క్షీణించకుండా జాగ్రత్తపడచ్చు.
- మధ్యాహ్నం కాసేపు కునుకు తీసే వారిలో రక్తపోటు అదుపులో ఉంటుందని, తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని ఓ అధ్యయనంలో తేలింది.
- మధ్యాహ్నం నిద్ర పోవడం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుందని, తద్వారా సృజనాత్మకత పెరుగుతుందని చెబుతున్నారు నిపుణులు.
- వయసు పైబడిన వారు రోజంతా ఉత్సాహంగా ఉండాలన్నా, రాత్రుళ్లు హాయిగా నిద్ర పోవాలన్నా అది మధ్యాహ్నం కునుకు వల్ల కూడా సాధ్యమవుతుందంటున్నారు నిపుణులు.

ఈ క్రమంలో మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల్లోపు అరగంట నిద్ర పోవడం, సాయంత్రం నడక, చిన్నపాటి వ్యాయామాలు చేయడం వల్ల రాత్రి నిద్రలేమితో బాధపడే సమస్య తప్పుతుందని కొన్ని అధ్యయనాలు రుజువు చేశాయి. అలాగే అటు శారీరకంగా, ఇటు మానసికంగా ఎలాంటి సమస్యలు తలెత్తవట!

**హాయిగా నిద్ర పట్టాలంటే...**

- ఐదు నిమిషాలైనా, అరగంటైనా.. మధ్యాహ్నం హాయిగా కునుకు పట్టాలంటే కెఫీన్‌కు దూరంగా ఉండాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇది నిద్రను దూరం చేసి ఒత్తిడిని పెంచుతుందట.
- అమ్మో ఇప్పుడు పడుకుంటే గాఢ నిద్రలోకి జారిపోతామేమో అనుకునే వారు.. వీరు పడుకోవాలనుకున్న సమయాన్ని బట్టి అలారం సెట్ చేసుకుంటే సరిపోతుంది. తద్వారా అటు కునుకు తీసినట్లుంటుంది. ఇటు సమయానికి నిద్రలేచి పని మీదా దృష్టి పెట్టచ్చు.
- పగలైనా, రాత్రైనా హాయిగా నిద్ర పట్టాలంటే ధ్యానం చక్కటి ఔషధంలా పనిచేస్తుంది. కాబట్టి కునుకు తీయడానికి ముందు ఓ పది నిమిషాల పాటు కళ్లమూసుకొని శ్వాస మీద ధ్యాస పెట్టారంటే మనసూ రిల్యాక్స్ వుతుంది. హాయిగా నిద్ర కూడా పడుతుంది ❑

# అప్పటికప్పుడు చేసే పచ్చళ్లు

మనం తాత్కాలిక పచ్చళ్ల పనిపడదాం. అవి కూడ ఎప్పుడూ చేసుకునే టొమాటోలూ.. నిమ్మకాయలతో అనుకునేరు. కాస్త కొత్తగా క్యారెట్, క్యాలీఫ్లవర్ బీట్‌రూట్ వంటి వాటితో చేసి చూద్దాం.

## బీట్ రూట్‌తో...

**కావల్సినవి :** బీట్‌రూట్-ఒకటి, ఉప్పు-తగినంత, కారం- అరకప్పు, ఆవపిండి-పావుకప్పు, నిమ్మరసం-ఆరుచెంచాలు, పసుపూ, నూనె-కప్పు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చి-రెండు.

**తయారీ :** బీట్‌రూట్‌ని చిన్నముక్కలుగా తరిగి అందులో నిమ్మరసం కలిపి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ వేయించి పోయ్యి కట్టేయాలి. అందులోనే తగినంత ఉప్పు, కారం, ఆవపిండీ వేసి నిమిషం అయ్యాక ఈ తాలింపునంతా బీట్‌రూట్ ముక్కలకు కలిపితే చాలు.



## క్యాబేజీతో...

**కావల్సినవి :** క్యాబేజీ- చిన్న ముక్క, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, వెనిగర్-రెండు చెంచాలు, ఆవపిండి- మూడు చెంచాలు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చీ-నాలుగు, వెల్లుల్లి రెబ్బలు-రెండు, పల్లీనూనె-కప్పు,

**తయారీ :** క్యాబేజీని సన్నగా తరిగి వెనిగర్ కలిపి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఉప్పు, కారం, నూనె, ఆవపిండి కలపాలి. ఇందులో వెల్లుల్లి తరుగు వేయాలి. వెనిగర్‌లో క్యాబేజీ పూరిన తర్వాత ఇందులో కలపాలి. . దీనిపై ఆవాలూ, ఎండుమిర్చితో తాలింపు వేస్తే ఆ వేడికి క్యాబేజీ బాగా మగ్గి మంచి రుచి వస్తుంది. ఇష్టమైన వారు పల్లీలు కూడా వేసుకోవచ్చు.





## దొండకాయతో....

**కావల్సినవి :** దొండకాయలు-ఎనిమిది, ఉప్పు-రెండు చెంచాలు, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-రెండు చెంచాలు, పల్లీనూనె-పావుకప్పు, నిమ్మరసం- నాలుగు చెంచాలు, పసుపు-పావుచెంచా, ఆవాలు-అరచెంచా ఎండు మిర్చి-రెండు, మెంతిపిండి-పావుచెంచా.

**తయారీ :** దొండకాయల్ని చిన్నముక్కలుగా తిరిగి, పసుపు, నిమ్మరంస పట్టించి పక్కన పెట్టుకోవాలి. ఓ గిన్నెలో తగినంత ఉప్పు, కారం, ఆవపిండి, మెంతు పిండి, ముప్పావువంతు నూనె వేసి అన్నింటినీ బాగా కలిపి పెట్టుకోవాలి. ఇందులో దొండకాయ ముక్కలు వేసి బాగా కలపాలి. ఇప్పుడు మిగిలిన నూనెను వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చి వేయించి పచ్చడిపై వెయ్యాలి. ఇష్టమైన వాళ్ల ఆ తాలింపులో వెల్లుల్లీ వేసుకోవచ్చు.



## కూరగాయలతో....

**కావాల్సినవి:** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయ-ఒక్కోటి చొప్పున, క్యాబేజీ తరుగు-రెండు పెద్ద చెంచాలు, పచ్చిమిర్చి-ఐదు, వెల్లుల్లి తరుగు-పెద్దచెంచా ఆవనూనె-పావుకప్పు, ఉప్పు-తగినంత, ఆవపిండి-రెండు చెంచాలు, ఎండుమిర్చి-మూడు, నిమ్మకాయ-ఒకటి, ఆవాలు చెంచా.

**తయారీ:** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయనిసన్నగా తరిగి ఈ ముక్కలకు క్యాబేజీ కూడా కలపాలి. వీటిపై ఆవపిండీ తగినంత ఉప్పువేసి మరోసారి కలపాలి. తరవాత నిలుపుగా తరగిన పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ, వెల్లుల్లి ముక్కలు వేయించి ఈ కూరముక్కలపై వేయాలి. చివరగా నిమ్మరసం కలిపితే చాలు. ఇందులో పచ్చిమిర్చి వేస్తాం కాబట్టి కారం అవసరంలేదు.

## క్యాలీఫవర్‌తో....

**కావల్సినవి :** క్యాలీఫ్లవర్ పువ్వులు-కప్పు, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి1చెంచా, నిమ్మరసం-రెండు చెంచాలు, నువ్వుల నూనె-అరగ్లాసు, మెంతి పిండి- చెంచా, ఇంగువ పసుపు-చిటికెడు చొప్పున.

**తయారీ** ఒక పాత్రలో క్యాలీఫ్లవర్ పువ్వులు తప్ప మిగిలిన పదార్థాలన్నీ తీసుకుని అన్నింటినీ బాగా కలపాలిజ తరువాత కడిగి తడి పూర్తిగా ఆరిన క్యాలీఫ్లవర్ పువ్వులు వేయాలి. ఇందుల ఇంగువ ఉంటుంది కాబట్టి అదనంగా తాలింపు వేయాల్సిన అవసరం లేదు. ❑



**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# దేవుడి నీతిలో జీవించాలి

'యెహోవా, నీగుడారములో అతిథిగా ఉండదగిన వాడెవడు? నీ పరిశుద్ధ పర్వతముమీద నివసింపదగినవాడెవడు? యథార్థమైన ప్రవర్తన గలిగి నీతి అనుసరించుచు హృదయపూర్వకముగా నిజము పలుకు వాడే' (కీర్తన 15:1). దావీదు రాసిన ఈ కీర్తన దేవుడి గుడారంలో ఎలాంటివారు ఉండగలరో వివరిస్తున్నాడు. యథార్థత, నీతి, నిజాయితీ గలవారు మాత్రమే దేవుడి పర్వతంలో నివసిస్తారని చెప్పాడు. అవును నిజాయితీ, నీతి, యథార్థత అనేవి క్రైస్తవ విశ్వాసులకు చాలా ముఖ్యం. అసలు మన భక్తి జీవితమంతా నీతి, నిజాయితీతో ఉంటుంది. నీతి అంటే మన స్వనీతి కాదు సుమా! దేవుడి నీతిని మనం అనుసరించాలి. మనుషులు తమ ఆచారాలు, సంప్రదాయాలు, పద్ధతులు, మతపరమైన విధానాలను నిష్ఠగా పాటిస్తూ, అదే గొప్ప నీతిగా అనుకుంటారు. తామంత గొప్పవారు లేరని, నీతి, నిజాయితీకి తాము మారుపేరని విర్రవీగుతుంటారు. ఇలాంటి వారు దేవుడి దృష్టిలో నీతిమంతులు కాలేరు. మనకు లూకా సువార్త 18వ అధ్యాయంలో పరిసయ్యుడు, సుంకరి ప్రార్థన గురించి చాలామందికి తెలిసే ఉంటుంది. పరిసయ్యుడు తన నీతి, ఉపవాసం గురించి, తన సంపాదనలో పదవవంతు దేవుడికి ఇవ్వడం వంటివన్నీ ఉపన్యాసం ఇస్తూ, ప్రార్థించాడు. అయితే సుంకరి ఆకాశం వైపుకు కన్నులెత్తేందుకు కూడా ధైర్యం చేయలేక రొమ్ముకొట్టుకొనుచూ 'దేవా, పాపినైన నన్ను కరుణించుమని' వేడుకున్నాడు (లూకా 18:11-14). దేవుడు పరిసయ్యుడి కంటే సుంకరిని నీతిమంతుడిగా ఎంచాడు. కాబట్టి మన భక్తిని బట్టి మనం ఎప్పుడూ ఉప్పొంగిపోకూడదు. ఎప్పుడూ దీనమనసుతో దేవుడిని సేవించడం అలవర్చుకోవాలి. ప్రత్యేకంగా నీతి, న్యాయం, నిజాయితీలను వదిలిపెట్టకూడదు. ఇలాంటివారు దేవుడి పరిశుద్ధపర్వతంలో నివాసం చేయగలరు. మతాలు మనకు అలవాటు చేసిన పద్ధతులను విడచిపెట్టాలి. మతాన్నిబట్టి మనం దేవుడి కృపను పొందలేం. దేవుడు ఏవైతే మనకు నిర్దేశించాడో వాటినే అనుసరించాలి. ప్రార్థన చేయడం, బైబిల్ చదవడం, దేవుడితో నిత్యం సహవాసం కలిగి ఉండడం అలవర్చుకోవాలి. 'నీతిని వెంటాడని అన్యజనులు నీతిని, అనగా విశ్వాసమూలమైన నీతిని పొందిరి, అయితే ఇశ్రాయేలు నీతికారణమైన నియమమును వెంటాడినను ఆ నియమమును అందుకొనలేదు. వారెందుకు అందుకొనలేదు? వారు విశ్వాసమూలముగా కాక క్రియలమూల ముగానైనట్లు దానిని వెంటాడిరి' (రోమా 9:30-32). దేవుడి నీతిని ఆధారం చేసుకుని మన భక్తిజీవితం ఉండాలే తప్ప మతాలు, ఆచారాలు, సంప్రదాయాలను బట్టి భక్తిని కలిగి ఉంటే అది వ్యర్థమే అవుతుంది. యేసుప్రభువు మతాన్ని ప్రచారం చేసేందుకు రాలేదు కానీ, నీతిమార్గాన్ని అనగా పరలోకరాజ్యం గురించి బోధిస్తూ, ఆ రాజ్యంలో మనం ఉండాలని మనకోసం మరణించాడు. ఈ సత్యాన్ని గ్రహించి, మతపరమైన విధానాలకు స్వస్తిపలికి, దేవుడిని నీతిని ఆధారం చేసుకుని జీవిద్దాం.



అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# ఆలోచించి మాట్లాడండి

చదువు ఒక ఎత్తు.. ఉద్యోగం మరొకెత్తు. ప్రతిచోటా హడావిడిగా, కలివిడిగా మాట్లాడినా.. ఇంటర్వ్యూ అంటే మాత్రం కొంత భయం ఉంటుంది. అయినా పర్లేదు. మీ నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకొని ఇంటర్వ్యూల్లో విజయం ఎలా సాధించాలో చదివేయండి మరి..



- ముందుగా మీపై మీరు నమ్మకం ఉంచుకోండి. చేయగలనా లేదా అనే సందిగ్ధత వద్దు. చేయగలనని పూర్తి నమ్మకం వచ్చాకే ముందడుగేయండి. మనపై మనకు నమ్మకం ఉంటే ఎంత కష్టమైన పనినైనా సాధించ గలమని గుర్తుంచుకోండి.
- మిమ్మల్ని ఇంటర్వ్యూకి పిలిచిన సంస్థ గురించి అధ్యయనం చేయండి. దాని పుట్టు పూర్వోత్తరాల గురించి తెలుసుకోండి. ఆ సంస్థ ఉత్పత్తులు, నాణ్యత ఎలా ఉంటుంది. యజమానులు ఎవరు.. ఇలాంటి పలు అంశాలపై అవగాహన తెచ్చుకోండి. అప్పుడు అధికారులు సంస్థ గురించి ఏ ప్రశ్న అడిగినా ధైర్యంగా సమాధానమివ్వొచ్చు.
- ఎదుటి వారు మాట్లాడుతున్న అంశంపై మీకు ఇష్టం ఉండకపోవచ్చు. అది మీ ముఖంలో కనబడనివ్వకండి. వారు చెప్పేదేదైనా ఆసక్తిగా వినండి. విషియాన్ని శ్రద్ధగా వింటున్నట్లు మీ బాడీ లాంగ్వేజ్ ఉండాలి. అప్పుడే మీపై గౌరవం పెరుగుతుంది. ❑

# మశాఖపురంలో ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు

ఇచ్ఛాపురం, జూన్ 3 ప్రభాతవార్త

మండలం మశాఖపురం గ్రామంలో ఉమాసహిత భువనేశ్వరస్వామి దేవాల య ప్రతిష్ఠ మహోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 5 వరకు ఈ ప్రతిష్ఠ మహోత్స వాలు ఉమారుద్ర కోటేశ్వర శర్మ, రాంప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పెంట శ్రీను శర్మ పర్యవేక్షణలో 15 మంది ఋత్వికులు ఉత్స వాలను పూజల తో ప్రారంభించారు. విఘ్నేశ్వరపూజ, మండపారాధన, అఖండ దీపారా ధన నిర్వహించారు. దేవతా విగ్రహాలతో 1100 మంది మహిళలు కలశాలతో గ్రామ ప్రదక్షిణ నిర్వహిం చిన బాహుదా నది నుంచి పుణ్య జలాలు తీసుకొచ్చి జలాధివాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రసాద్ శర్మ, గౌరీప్రసాద్ శర్మ, సుధీర్‌శర్మ, కిరణ్‌శర్మ, రామకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్‌బోర్డ్ స్థలం అప్పగింత

ఇచ్ఛాపురం, జూన్ 3 ప్రభాతవార్త

గ్రామదేవత స్వేచ్ఛావతి సంబరాల నేపథ్యం లో హాస్పిటల్ రోడ్డులో గల వక్ఫ్‌బోర్డ్ స్థలాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ మూడు నెలలకు గాను లీజుకు తీసుకుంది. ఇక్కడే ఎగ్జిబిషన్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వక్ఫ్‌బోర్డ్ ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ అబ్దుల్ సదిక్ షేక్ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. వల్లంపాటి మూర్తి,పిలక దేవరాజు ఆధ్వర్యంలో ముస్లీం మత పెద్దలు జోహార్‌ఖాన్, అలీంఖాన్, హెచ్ఎం అబ్దుల్లా సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ షరీఫ్, ఫర్వేద్‌ఖాన్, అబ్దుల్ మన్నన్, జాకీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జెసిఐ ఆధ్వర్యంలో సూచిక బోర్డులు ఏర్పాటు

ఇచ్ఛాపురం, జూన్ 3 ప్రభాతవార్త



స్థానిక జెసిఐ క్లబ్ ఆధ్వర్యంలో సూచిక బోర్డు లను ఏర్పాటు చేశారు. బెల్లుపడ, ఈదుపురం రోడ్డులో ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా మార్గం చూపే సూచికబోర్డులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు స్వరూప్‌కుమార్, సెక్రటరీ షన్ముఖరావు, ప్రదీప్, ఢిల్లేస్, శ్రవణ్, ప్రేమ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

# అకౌంటెంట్ సేవలు మరువలేనివి

ఇచ్ఛాపురం, జూన్ 3 ప్రభాతవార్త

స్థానిక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వికెపేట బ్రాంచ్‌లో అకౌంటెంట్‌గా పని చేస్తున్న బుద్ధరాయ వలస చంద్రశేఖర్ సేవలు మరువలేనివని చీఫ్ మేనేజర్ సుకాం త్‌కుమార్‌సాహు అన్నారు. ఆయనకు విజయ నగరం బదిలీ కావడంతో ఘనంగా సన్మానించారు. ఫీల్డ్ ఆఫీసర్ గా కృష్ణమోహన్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో క్యాష్ ఆఫీసర్ గౌరీశంకర్, లోకల్ సెక్రటరీ సందర్శ్, సాయిసింధు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో విస్తృతంగా గడపగడపకు ఎమ్మెల్యే రెడ్డిశాంతి



కొత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త

కొత్తూరు మండలం గొట్టిపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని గొట్టిపల్లి, పుల్లగూడ, ఉల్లిమానుగూడ కాలనీ, చీపురుపల్లి, కొత్తగూడ, కాకరగూడ, డెప్పిగూడ గిరిజన గ్రామాల్లో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు ఆమె ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడేళ్ల సంక్షేమ పాలనలో లబ్ధిదారులకు చేకూరిన లబ్ధిని నేరుగా వివరిస్తూ ఇంటింటా తిరిగారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజాశ్రేయస్సును కాంక్షిస్తూ రాష్ట్ర సముల్లాభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తున్న జననేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జనరంజక పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. అలాగే గొట్టిపల్లి గ్రామ పంచాయతీలోని గొట్టిపల్లి గ్రామంలో 5.60లక్షల రూపాయల నిధులతో త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. 1.87 లక్షల రూపాయల నిధులతో గొట్టిపల్లి గ్రామ అంగన్వాడీ భవన ఆధునీకరణ పనులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గిరిజన గ్రామ రాకపోకలకు అనువైన రహదారి సౌకర్యం కల్పించాలన్న మహోన్నత ఉద్దేశ్యంతో 6.95 కోట్ల రూపాయల పిఎంజిఎస్‌వై 3 గ్రాంట్ నిధులతో ఏబీ రోడ్డు నుంచి డెప్పిగూడ గ్రామం వరకు 10.2 కిలోమీటర్ల పొడవు గల బీటీ రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. గొట్టిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఏవై) పథకం ద్వారా మంజూరైన 107 ఇళ్లకు గాను ప్రస్తుతం నిర్మాణదశలో ఉన్న 97 ఇళ్లకు నిబంధనలు ప్రకారం బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలైన ఐదు కుటుంబాలకు వైఎస్సార్ జగనన్న ఇళ్ల పట్టాలు మంజూరు చేసి వారికి గృహనిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. అదే విధంగా స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోనున్న 149 మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. త్వరలో వారంతా ఇంటి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తూరు మండల పలు శాఖాధికారులు, గొట్టిపల్లి గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కొత్తూరు మండల ప్రజాప్రతినిదులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కొత్తూరు మండల పరిషత్ పరిపాలనాధికారిగా బివిఆర్ ప్రసాదరావు

కొత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త

సాధారణ బదిలీలలో భాగంగా కొత్తూరు మండల పరిషత్ పరిపాలనాధికారిగా బివిఆర్ ప్రసాదరావు నూతనంగా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు పరిపాలనాధికారిగా ఇక్కడ పని చేసిన బంట్రోతు చిన్నమ్ముడు సారవకోట మండల పరిషత్‌నకు బదిలీపై వెళ్లినట్లు తెలిసింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన బివిఆర్ ప్రసాదరావు సారవకోట మండల పరిషత్ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

# కొత్తూరు ప్రాజెక్ట్ సీడీపీఓగా ఉప్పాడ విమలకుమారి

కొత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త

కొత్తూరు ప్రాజెక్ట్ సీడీపీఓగా ఉప్పాడ విమలకుమారి నూతనంగా బాధ్యతలు చేపట్టినట్లు స్థానిక విలేక్లకు వెల్లడించారు. ఇది వరకు ఎసిడిపిఓగా మూడు నెలలు కొత్తూరు ప్రాజెక్ట్‌లో పని చేసినట్లు తెలిపారు. అనంతరం సీడీపీఓగా ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో బాధ్యతలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో చిత్తశుద్ధితో పని చేయనున్నట్లు పేర్కొంటూ కిందిస్థాయి సిబ్బంది పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు.

# సంఘానికి సమావేశమే ఊపిరి, పుస్తక నిర్వహణే ప్రాణం : ఏపీఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, జూన్ 3 ప్రభాతవార్త



స్వయంశక్తి సంఘాలకు క్రమం తప్పని సమావేశాలే ఊపిరి అని, సక్రమమైన పుస్తక నిర్వహణే ప్రాణమని వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శనివారం కొర్లకోట పంచాయతీలో తమ్మినేని రాధమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామసంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభు త్వం మహిళా సంఘాల అభివృద్ధికి పలు పథకాలను అందిస్తుం దని, వాటిని సక్రమంగా వినియోగించుకుని మీమీ జీవనోపాదులను అభివృద్ధిపర్చుకుని మీ కుటుంబ ఆదా యాలను పెంపొందించుకోవచ్చని సూచించారు. బ్యాంకులు ఇచ్చిన రుణాలను సద్వినియోగపర్చుకుని ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటు ఇతర యూనిట్లు నడుపుకున్న వారికి అదనంగా, అవసరమైన మిషనరీస్ కొనుగోలు నిమిత్తం ప్రభుత్వం 35శాతం సబ్సిడీ అందిస్తుందని వివరించారు. ప్రతి సంఘం అభివృద్ధి కోసం పంచసూ త్రాలు పాటించాలని తెలిపారు. సంఘంలో గల ఆర్థిక లావాదేవీలపై సభ్యులందరికీ అవగాహన ఉండాలని తెలిపారు. సంఘ నిధి నుంచి సభ్యులు అవసరం మేరకు అప్పులు వాడుకుని వాయిదాల ప్రకారం ఒక రూపా యి వడ్డీతో సంఘానికి తిరిగి చెల్లించాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో మహిళా రైతు లంతా సభ్యులుగా చేరి ప్రభుత్వం అందిస్తున్న సమిష్టి ప్రయోజనాలు పొందాలని కోరారు. షెడ్యూలు ప్రకారం ఆన్‌లైన్‌లో మొబైల్ బుక్‌కీపింగ్ చేస్తూ అన్ని సంఘాలు ఏ గ్రేడ్‌లో ఉండేటట్లు పని చేయాలని విఓఎ సువ్వారి వనజాక్షికి సూచించారు. గ్రామ సంఘం ప్రతినిధులు, స్వయంశక్తి సంఘాల లీడర్లు, క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, చంద్రరావు, పాల్గొన్నారు.

# ఘనంగా కోదండరామాలయ నాల్గవ వార్షికోత్సవం

కోటబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త

మండలంలోని హరిశ్చంద్రపురంగ్రామంలో వేంచేసియున్న శ్రీకోదండరామాలయ 4వ వార్షికోత్స వం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 4.30 గంటల నుంచి 9 వరకు స్వామి వారికి పంచామృత అభిషేకములు అర్చనలు నిర్వహించారు. 9 గంటల నుంచి సీతారాముల కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. 12 గంటల నుంచి అన్నప్రసాద వితరణ కార్యక్రమం వందలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించారు. సాయంత్రం 5 గంటల నుంచి స్వామి వారి పల్లకిసేవ తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు తిరువీధి కార్యక్రమంలో పాల్గొన్నారు. రాత్రి 7 గంటలనుంచి 10 గంటల వరకు పరిసర గ్రామాల భక్తులచే భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులకు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించారు.

# జలుమూరు ఎంపీడీఓగా ఎల్.వి.అప్పారావు

జలుమూరు, జూన్ 3 ప్రభాతవార్త

జలుమూరు ఎంపీడీఓగా ఎల్. వెంకట అప్పారావు పార్వతీపురం నుంచి బదిలీపై వచ్చారు. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన రవికుమార్ పదోన్నతిపై ఎంపిడిఓగా విజయనగరం జిల్లా సంతకవిటి మండల పరిషత్‌కు వెళ్లారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓకు పంచాయతీ సెక్రటరీలు పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అదే విధంగా ఎంఇఓ బి.మాధవరావు, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఎఓ దామోదరరావు పుష్పగుచ్ఛంతో అభినందించారు. అదే రోజు ఎంపీడీఓ అప్పారావు, ఎంపీపీ వానగోపికి పుష్పగుచ్ఛంతో బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

# చంద్రబాబు హామీలు మోసపూరితం

## పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఎద్దేవా



పలాస, జూన్ 3 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ మహానాడులో చంద్రబాబు మళ్లీ మోసాల మేనిఫెస్టో ప్రవేశపెట్టారని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఆరోపించారు. పలాసలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు లెక్కలేనన్ని హామీలు గుప్పించడం, ఆ తర్వాత వాటిని తుంగలో తొక్కడం బాబుకి వెన్నతో పెట్టిన విద్యగా మారిందని అన్నారు. 2014 ఎన్నికల్లో 50 పేజీల మేనిఫెస్టోలో 600 తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలకు మోసం చేసిన ద్రోహి చంద్రబాబు అని గిరిబాబు విరుచుకుపడ్డారు. చంద్రబాబాబు హామీలు మోసపూరి తమన్నారు. చంద్రబాబు ఇచ్చిన వాగ్దాలన్నీ ఉత్త బూటకమేనని అన్నారు. మహిళల కోసం తల్లికి వందనం పేరుతో సంవత్స రానికి15వేలు, ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా 15వందలు ఆర్థిక సహాయం, మహిళలకు ప్రతి ఏడాదిమూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, బస్సుల్లో మహిళలకు ఖర్చులు లేకుండా ప్రయాణం, బిసి రక్షణ చట్టం, నిరుద్యోగ భృతి ప్రతినెల 3000 లాంటి అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను ఎన్నాళ్లు మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన 600వాగ్దానాలను అమలు చేయక ప్రజలను మోసం చేసి వారి విశ్వాసాన్ని కోల్పోయిన సంగతిని గుర్తు చేశారు. విశ్వసనీయత లేని హామీలు నీటిమూటలుగానే మిగిలిపోయాయన్నారు. మోసానికి ప్రతిరూపం చంద్రబాబు అని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో ప్రజారంజక పరిపాలన సాగిస్తుంటే చూసి ఓర్వలేని చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంక అవుతుందని రోజు రోజుకు రాష్ట్రంఆర్థికంగా దివాలా తీస్తుందంటూవిష ప్రచారం చేసిన ఆవ్యక్తి నేడు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో వల్ల ఎంత నిధులు ఖర్చు అఉవుతున్నాయో సూటిగా సమాధానం చెప్పాలని గిరిబాబు ప్రశ్నించారు. 2014లో సిఎం అయ్యాక చంద్రబాబు పెట్టిన ఐదు సంతకాలకే దిక్కు లేకపోయిందన్నారు. అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టో తీసేసిన ఆల్‌ఫ్రీ బాబుగా మిగిలిపోయారని విమర్శించారు. నిరుద్యోగ భృతి 2వేలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బాబు చివరి ఆరునెలల పాటు భృతి ఇచ్చి చేతులు ఎత్తివేసారని అన్నారు. సిఎం జగన్ గత నాలుగేళ్లలో నవరత్నాల పథకాల ద్వారా 2011 లక్షల కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా నగదు జమ చేయడం జరిగిందని చెప్పారు. అబద్ధాలు చెప్పి మరోసారి నక్కలా మారి చంద్రబాబు అధికారంలోకి రావాలని ఎన్ని ఎత్తులు వేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని గిరిబాబుఅన్నారు. 2024లో మళ్లీ సిఎంగా జగన్ ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్రమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును గెలిపించి పలాస అసెంబ్లీ స్థానం సిఎం జగన్‌కు కానుకగా ఇస్తామని గిరిబాబు ధీమా వ్యక్తం చేసారు.

# చింతాడ సంతలో గుట్టుగా పశువుల అక్రమ రవాణా

## చోద్యం చూస్తున్న అధికారులు

ఆమదాలవలస, జూన్ 3 ప్రభాతవార్త

ప్రస్తుత ఆవుల విక్రయాలకు గిరాకీ ఉండడంతో కొందరు వ్యాపారస్తులు గుట్టుగా వాటి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. చింతాడ సంతలో శనివారం పరిసర ప్రాంతాల నుంచి ఆవులు, ఎద్దులు సంతకు తెస్తారు. ఇక్కడ ఆవుల వ్యాపారులు అంతా సిండికేట్‌గా ఏర్పడి ఆవులను, ఎద్దులను తక్కువ ధరకు కొని సాయంత్రానికి వ్యాన్‌లో గోవులను ఎక్కించి అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటు న్నారు. ఆవులనుతక్కువ ధరలకు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించి రూ.లక్షల్లో ఆదాయం పొందుతున్నారు. చింతాడ సంతే ప్రధాన కేంద్రంగా రాత్రి సమయంలో విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వీటిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు గాను వీరికి భారీ ఎత్తున ముడుపులు అందుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఆమదాలవలస మండలంలోని రామచంద్రాపురం, వంజాంగి, శ్రీకాకుళం రూరల్, చింతాడ, నందగిరిపేట, ఎఫ్‌సిఐ గొడౌన్, అలికాం, సిలికాం,సింగివలస, నైర,సరుబుజ్జిలి మండలంలోని పురుషోత్తపురం, రొట్టవలస, పాలవలస తదితర ప్రాంతాల్లో తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఆయా చోట్ల నుంచి వ్యానుల్లో చింతాడ సంత ప్రాంతానికి తరలించి శనివారం రాత్రి ఇక్కడ నుంచి లారీల్లో, పెద్ద వ్యాన్‌ల్లో ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు తరలిస్తు న్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న వ్యాపారులు శనివారం సంత ప్రాంతానికి వచ్చి ఒప్పందం చేసుకున్న వ్యాపారస్తులు వారం లక్షల్లో ఆదాయం పొందుతున్నారు. అధికారులకు కూడా ఎవరికి ఇవ్వవల్సింది వారికి ఇస్తున్నాం కాబట్టి మా వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా ఉందని పలువురు వ్యాపార స్తులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చింతాడ సంతలో జరుగుతున్న గోవులు అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని పలువురు భజరంగదళ్ సభ్యులు కోరుతున్నారు.

# చౌక్కారవానిపేటలో గీతాపారాయణం



సంతబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ చౌక్కార వానిపేటలోని శ్రీరుక్మిణి సత్యభామ రాధా సమేత వేణుగోపాల స్వామి దేవాలయ ప్రాంగణంలో దేవాలయం 33వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం గీతా పారాయణం సత్సంగం కార్యక్రమం నిర్వహించారు. పూర్ణానందస్వామి ఆలయ ప్రధాన అర్చకులు గణపతిస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏ.తేజారావు అధ్యక్షతన జరిగిన సత్సంగ సమావేశంలో పూర్ణానంద స్వామి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మం కోసం మహారాజులు కూడా యజ్ఞ యాగాలు చేశారన్నారు. ఈ కలియుగంలో యజ్ఞములతో పాటు హరినామ సంకీర్తన కూడా అవసరమని ఆయన అన్నారు. అనంతరం హరినామ సంకీర్తన, అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సూరాడ రాజారావు, దాసరి రామ, ధనరాజ్ మాస్టర్, వీరాస్వామి, సన్యాసి, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# జీడి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మందస, జూన్ 3 ప్రభాతవార్త



జీడి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా విఫలమైందని ప్రముఖ సామాజిక విద్యావేత్త, మత్స్యకార నాయకులు జుత్తు తాతారావు విమర్శలు చేశారు. మంచి క్వాలిటీ గల జీడిపప్పును కేంద్ర ప్రభుత్వం కేరళ, మహారాష్ట్రలో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలకు సరఫరా చేసే విధంగా తగు చర్యలు తీసుకుంటుందని తాతారావు విమర్శించారు. జీడిపప్పుపై సరళీకరణ విధానంతో పప్పు రేటు తగ్గి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రెండు ప్రభుత్వాలు జీడి రైతులకు రక్షణ కల్పించడం పోయి దిగుమతులపై ఉన్న అన్ని ఆంక్షలు ఎత్తివేసిందని తాతారావు విమర్శించారు. దీని ఫలితంగా ఆఫ్రికా దేశాల నుంచి దిగుమతి పెరిగిందన్నారు. దీనిపైన ఏ పార్లమెంట్ సభ్యులు కూడా లోక్‌సభలో కనీసం మాట్లాడలేదని, శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ్మోహన్‌నాయుడు కూడా మాట్లాడలేదని తాతారావు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్టేట్ క్యాజు కార్పోరేషన్ సంస్థను నెలకొల్పాలని తెలియజేశారు. జీడి రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వాల ఆదుకోవాలని తాతారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాతారావుతో పాటు జేటీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ఆమదాలవలస, జూన్ 3 ప్రభాతవార్త

జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో కొత్తవలస పంచాయతీలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించబడును. కొత్తవలస ఉపసర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు శనివారం తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా అవ్వాతాతలకు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు జరుపబడును. శుక్లం ఆపరేషన్‌కు ఎంపికైన నిరుపేదలకు కాటరాక్ట్ శస్త్రచికిత్స ఉచితంగా ఆపరేషన్ చేయబడునని ఒక ప్రకటనలో తెలిపారు. కంటి శిబిరంకు వచ్చువారు తప్పనిసరిగా వారి యొక్క ఆరోగ్యశ్రీ కార్డు, ఇతర గుర్తింపు కార్డు తీసుకుని రావలెనని కోరారు.

# పాతపట్నం నూతన ఎస్సైగా గోరు ప్రభాకరరావు

పాతపట్నం, జూన్ 3 ప్రభాతవార్త

పాతపట్నం మండల నూతన ఎస్సైగా గోరు ప్రభాకరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో విజయనగరం ఏపీ ట్రాన్స్‌కోలో పని చేస్తూ పాతపట్నం ఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ పోలీసులకు సహకరించాల ని కోరారు. అలాగే మండలంలోని శాంతిభద్రల పరి రక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, గుట్కా, గంజాయి, జూదం, అక్రమ మద్యం, ఎఓబి బోర్డర్, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన ఎన్.కామేశ్వరరావు గారమండలం ఎస్సైగా బదిలీ అయ్యారు. ప్రభాకర్‌ను ఎస్సై కామేశ్వర రావు పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# రెండేళ్ల చిన్నారికి తలసేమియా పింఛను

టెక్కలి, జూన్ 3 ప్రభాతవార్త



బొప్పాయిపురం గ్రామ సచివాలయం పరిధిలోని సాన రోహిత్‌కుమార్ పుట్టినప్పటి నుంచి తలసేమియా వ్యాధితో బాధ పడుతున్నాడు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ పింఛను కానుకలో భాంగా ఈ చిన్నారికి నెలకు 10వేల రూపాయలు చొప్పున పింఛను మంజూరు చేయడం జరిగింది. సర్పంచ్ గుజ్జు మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సంతబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త

మండలంలో నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-2006వ సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాటి విద్యాబోధనలు చేసిన ఉపాధ్యాయులతో జరిగిన ఈ సంబరానికి ఆనాటి ఉపాధ్యాయులు నారాయణమూర్తి, గోపాలకృష్ణ, శ్రీనివాస్, మల్లేశ్వరరావు, సింహాచలం, రామారావు, రాంబాబు తదితరులు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు అందరినీ గుర్తు పెట్టుకుని ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో 70 మంది పూర్వ విద్యార్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గురై మేకలు మృత్యువాత

మెళియాపుట్టి, జూన్ 3 ప్రభాతవార్త

మండలంలోని చాపర గ్రామంలో పిడుగుపాటుకు గురై 20 మేకలు మృత్యువాత పడ్డాయి. శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి పిడుగుపాటుకు గురైనట్లు బాధితులు తెలియజేస్తున్నారు. వాళ్లు తెలిపిన వివరాల ప్రకారం జోడూరు గ్రామానికి చెందిన మద్దిల రామ్మూర్తి, బొల్ల మల్లేష్, చాపర గ్రామానికి చెందిన వంజరాపు తాతయ్యకు సంబంధించిన 20 మేకలు పిడుగుపాటుకు గురై చనిపోయాయి. చాపర పెద్దచెరువు సమీపంలో శనివారం సాయంత్రం మేపుతుండగా వర్షానికి గట్టుపై ఉన్న చెట్టు వద్దకు వెళ్లి అదే సమయంలో పడిన పిడుగు తాకి మరణించాయి. అధికారులు నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు.

# యలమంచిలి ఎంపీడీఓగా కె.అప్పలనాయుడు

పాతపట్నం, జూన్ 3 ప్రభాతవార్త



యలమంచిలి మండల ఎంపీడీఓగా కె.అప్పలనాయుడు పదోన్నతి పొందారు. ఈయన పాతపట్నం మండల ప్రజాపరిషత్‌కార్యాలయంలో పరిపాలనాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఎంపీడీఓగా పదోన్నతి పొంది బదిలీపై యలమంచిలి వెళ్తున్న అప్పలనాయుడును శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సత్కరించి వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అప్పలనాయుడు సేవలను కొనియాడారు. తన మొత్తం 38 సంవత్సరాల సర్వీస్‌లో పాతపట్నం మండలంలో 26 సంవత్సరాలు పూర్తి చేసినట్లు, ఈ ప్రాంతంతో తనకు ఉన్న అనుబంధాన్ని, జ్ఞాపకాలను అప్పలనాయుడు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొర సావిత్రమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కరుణాకర్, తహశీల్దార్ రవిచందర్, ఎంపీడీఓ జయంత్‌ప్రసాద్, ఈఓపిఆర్‌డి నరసింహ ప్రసాద్‌పండా, పిఎసిఎస్ డైరెక్టర్ శ్యాం, ఏఎంసి చైర్మన్ అర్జునుడు, వైకాపా మండల అధ్యక్షుడు వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, మండల ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్‌లు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కోటబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త

ఇటీవల విడుదల చేసిన టీడీపీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. శనివారం సాయంత్రం కొత్తపేటలో నూతనంగా నిర్మిస్తున్న తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనకు ప్రజలు తరిమికొట్టారు. సమయం ఆసన్నమైందన్నారు. బూటకపు మాటలతో వైసీపీ అధికారంలోకి వచ్చిందని వారి పరిపాలన విధానాలుపై ప్రజలు విసుగెత్తిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అందుబాటులో ఉండేలా కోటబొమ్మాళిలో నూతన టీడీపీ కార్యాలయం అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం మండలాల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, జీరు భీమారావు, బగాది శేషగిరిరావు, పినకాన అజయ్‌కమార్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు తర్ర రామకృష్ణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ మరియు టెక్కలి నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, గంగు సుదర్శనరావు, బోర నాగభూషణరావు, చింతల సింహాచలం తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# మరువాడలో షిరిడిసాయిబాబా విగ్రహ ప్రతిష్ట

సంతబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త

మండలం మరువాడ పంచాయతీ, మరువాడ గ్రామంలో శ్రీషిరిడీసాయిబాబా పాలరాతి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు పాల్గొని సాయిబాబాను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆయనకు స్వాగతం పలికింది. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 7799112666, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**బ్రాంచ్ ఆఫీస్: శ్రీకాకుళం-(463100) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ ఎస్ఆర్ ఎంటర్‌ప్రైజెస్, (అకౌంట్ నెం. 4631008700000393)** డి.నెం.11-1-17/ఎ, మండాల వీధి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532401. **హామీదారులు : 1. శ్రీ వారణాసి నవీన్ కుమార్,** తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.11-1-17/ఎ, మండాల వీధి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532401. **2. శ్రీ ఉమా మహేశ్వరరావు బుర్లే,** తండ్రి : అప్పారావు, డి.నెం.1-603, మెయిన్ రోడ్డు పెద్దపాడు, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532401. **3. శ్రీమతి వారణాసి కృష్ణవేణి,** భర్త : శ్రీనివాసరావు, డి.నెం.11-1-17/ఎ, మండాల వీధి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532401.
**డిమాండ్ నోటీసు తేది.05-09-2022, బకాయి మొత్తం: తేది.31-12-2021 నాటికి రూ.25,47,769/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల నలభై ఏడు వేల ఏడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
**లాంఛనాత్మక స్వాధీనతా తేది : 29-12-2022**

| బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 05-07-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/- |
|---|---|

**ఇ -వేలం తేది మరియు సమయం : 06-07-2023 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| శ్రీకాకుళం, మండాల వీధి వద్ద అసెస్‌మెంట్ నెం.1085008915తో, టౌన్ సర్వే నెం.98 లోని 74.66 చ॥గ॥లలో క్రింది & మొదటి అంతస్తులతో, ప్రతి అంతస్తు 573 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, డోర్ నెం.11-1-11తో కూడిన అనుబంధ స్థలంలో గల ఆర్‌సిసి రూఫ్ డాబా భవనం ఆస్తి. **హద్దులు: తూర్పు** : ఎస్. సరస్వతమ్మ గారి డాబా ఇల్లు, **ఉత్తరం** : డి. వెంకటేశ్వర్లు గారి డాబా ఇల్లు, **పడమర** : బచ్చు రమణ మూర్తి గారి పెంకుటిల్లు, **దక్షిణం:** మండల వీధి మున్సిపల్ రోడ్డు. **(సేల్ డీడ్ నెం.2513/1993, తేది.16.07.1993)** | రూ. 33.14 లక్షలు | రూ. 3.31 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**ఇ-వేలం నియమ నిబంధనలు:**
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.06-07-2023 ఉదయం 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 31-05-2023
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

4-6Pg10:Layout 1 6/4/23 12:30 AM Page 1





# టెస్ట్‌మ్యాచ్‌లకు వార్నర్ గుడ్‌బై!

**సిడ్నీ:** ఆస్ట్రేలియా వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్‌పై కీలకప్రకటనచేసాడు. వచ్చే ఏడాది జనవరిలో తన సొంతమైదానమైన సిడ్నీలో తన చివరి టెస్ట్‌మ్యాచ్ ఆడతానని ప్రకటించాడు. ప్రస్తుతం టీమిండియాతో ఈనెల 7నుంచి రిగే డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం కఠోరంగా శ్రమిస్తున్న వార్నర్ 2024 టి20 ప్రపంచకప్ తనకు ఆస్ట్రేలియా తరపున చివరి టోర్నీ అవుతుందని తెలిపాడు. ఈ సమాచారం ఆతడే స్వయంగా వెల్లడించాడు. 36 ఏళ్ల వార్నర్ ఇటీవలికాలంలో టెస్ట్‌ల్లో పెద్దగా రాణించడంలేదు. రెండేళ్ల వ్యవధిలో అతనాడిన 17 టెస్టుల్లోకేవలం ఒక్కసెంచరీమాత్రమే చేసాడు. అయితే వర్నార్ పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లోమాత్రం పర్వాలేదనిపిస్తున్నాడు. ఇటీవల ముగిసిన ఐపిఎల్ 2023లో జట్టుమొత్తం విఫలమైన ఆతడు మాత్రం ఇరగదీశాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో మరో ఏడాదిపాటు కొనసాగాలని భావించాడు. 2009లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చిన వార్నర్ ఇప్పటివకూ 103 టెస్టులు ఆడాడు. 25 శతకాలు, 35 అర్ధశతకాలతో 8158 పరుగులుచేసాడు. 141 వన్డేలు 19 సెంచరీలు, 27 అర్థసెంచరీలతో 6030 పరుగులుచేసాడు. 899 టి20లు ఒక సెచంరీ, 24 అర్థసెంచరీల సాయంతో 2894 పరుగులుచేసాడు. వార్న్ 2009నుంచి ఐపిఎల్‌లో వివిధ జట్ల తరపున 176 మ్యాచ్‌లు ఆడి నాలుగు సెంచరీలు, 61 అర్థశతకాలు రాబట్టాడు. మొత్తం 6397 పరుగులుచేసాడు.

# గల్లీక్రికెట్‌తో చాహల్ ఎంజాయ్



**న్యూఢిల్లీ:** హాలీడేస్ ఎంజాయ్‌చేస్తున్న టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి వార్తల్లోకి వచ్చాడు. ఐపిఎల్‌ముగిసాక ఇంటికెళ్లిన చాహల్ అక్కడ గల్లీలో క్రికెట్ ఆడుతున్న పిల్లలతో కలిసిపోయాడు. బ్యాట్‌పట్టి సర్కిల్‌క్రికెట్ ఆడాడు. అందుకు సంబంధించిన విడియోకూడా సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. ది గల్లీ ఇంపాక్ట్‌ప్లేయర్ ఏమంటారూ అంటూ పోస్టుచేసాడు. యుజీ విడియోపై మిస్టర్ 360ఎబి డివిలియర్స్, ఆఫ్ఘన్ స్పిన్నర్‌రషీద్‌ఖాన్‌లు స్పందించారు. టెస్టుజట్టులో లేని ఆటగాళ్లజాబితాలో ఉన్న యుజ్వేంద్రచాహల్‌తోపాటు మరికొందరు ఆటగాళ్లంతా ఇళ్లకు చేరుకున్నారు. వన్డే, టిట్వంటీ మ్యాచ్‌లు జరిగేవరకూ ఉన్న ఈ సెలవుల సమయం ఎంజాయ్‌చేస్తున్నారు. డివిలియర్స్ ఓపెనింగ్ బ్యాటర్ అంటూ స్పందిస్తే ఆఫ్ఘన్ క్రికెటర్ రషీద్‌ఖాన్ అయితే ఇక్కడైనా సిక్స్‌కొట్టుభాయ్ అంటూ ఫన్నీ కామెంట్‌చేసాడు. ఇక్కడ సిక్స్‌కొడితే ఔట్ అని యుజీ కౌంటర్‌వేసాడు. ప్రస్తుతం ఈ విడియోనెట్టింట వైరల్ అవుతోంది. ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున చాహల్ రాణించాడు. 14 మ్యాచ్‌ల్లో 21 వికెట్లుతీసాడు. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో ఐదోస్థానంలోనిలిచాడు.

# వచ్చే ఐపిఎల్‌కోసం ఇప్పటి నుంచే ప్రక్షాళన

## ఆ ముగ్గురినీ తప్పించేందుకు రాయల్స్‌ట్రయల్



**జైపూర్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అభిమానుల అంచనాలు అందుకోలేదు. గత ఏడాది మంచి ప్రదర్శనతో ఫైనల్‌చేరి తృటిలో టైటిల్ చేజార్చుకున్న రాయల్స్ ఈసారి కనీసం ప్లేఆఫ్స్ కూడా చేరలేదు. టోర్నీ ఆసాంతం యశస్విజైస్వాల్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగినా కీలక సమయంలో జోస్ బట్లర్, షిమ్రాన్ హెట్‌మెయిర్, సంజూశాంసన్, దేవదత్ పడిక్కల్ ఫామ్ కోల్పోవడం జట్టు ఛాన్స్‌లను దెబ్బతీసింది. ఫస్టాఫ్‌లో వరుస విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో టాప్3లో నిలిచిన రాజస్థాన్ సెకండాఫ్‌లోమాత్రం వరుస పరాజయాలతో ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకోలేకపోయింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోజరిగిన మ్యాచ్‌లో చివరి బంతికి సందీప్‌శర్మ నోబాల్‌వేయడంతో గెలుపు ముంగిట బోర్లాపడింది. ఈ ఓటమి జట్టు ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు దెబ్బతీసింది. 14 మ్యాచ్‌ల్లో ఏడు గెలిచి ఏడు ఓడిన రాజస్థాన్ ఐదోస్థానంతో సరిపెట్టుకుంది. ఫిట్‌నెస్ సమస్యలతో ట్రెంట్ బౌల్ట్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కావడంకూడా కొంత నష్టంకలిగించింది. దీనితో అప్‌కమింగ్‌సీజన్‌కోసం టీమ్‌ప్రక్షాళనకు సిద్ధం అయింది. జట్టుకు భారంగ ఆమారిన ఆటగాళ్లను వదులుకునేందుకు సిద్ధమైంది. యువబ్యాటర్ దేవదత్ పడిక్కల్‌తోపాటు సందీప్‌శర్మ, నవ్‌దీప్‌సైనిలను వదులుకునే జాబితాలోచేర్చింది. ఈ ముగ్గురు భారత ఆటగాళ్లతోపాటు ఆడమ్‌జంపా, జోరూట్ జాసన్ హోల్డర్లను కూడా వదులుకునేందుకు సిద్ధం అయింది. అప్‌కమింగ్ సీజన్‌కోసం ఇప్పటినుంచే ఆటగాళ్లపై ఫోకస్‌పెడుతోంది. రాణించిన వారినే నిలుపుకుని మిగిలినవారిని వదిలేయాలని చూస్తోంది.

# కొత్తజెర్సీలతో టీమిండియా అదుర్స్




**లండన్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా ఆటగాళ్లు కొత్త జెర్సీతో మురిసిపోతున్నారు. భారత జట్టు అధికారిక కిట్ స్పాన్సర్ ఆడిడాస్ ఈ జెర్సీని ఆవిష్కరించింది టెస్ట్ జెర్సీలో టీమిండియా ఆటగాళ్ల ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. భారత జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ, స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ కొత్త టెస్ట కిట్‌ధరించి ఫోటోలకు పోజులిచ్చారు. అయితే ఫ్యాన్స్ మాత్రం జెర్సీపై పెదవి విరుస్తున్నారు. ప్రముఖ ఫుట్‌బాల్‌క్లబ్ రియల్‌మాడ్రిడ్ జెర్సీలా ఉందని కొందరు విమర్శలుచేస్తే మరికొందరు ఎంతో బాగుందని పోస్టులుపెట్టారు. టీమిండియా వన్డేజెర్సీని కూడా బిసిసిఐ విడుదలచేసింది. రోహిత్‌శర్మతోపాటు మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌తో ఒకప్రోమో విడియోకూడా విడుదలచేసింది. ఇపుడు ఈ విడియోకూడా నెట్టింట వైరల్ అవుతోంది. అదే సమయంలో కొత్తజెర్సీ ఖరీదు రూ.4999 అని తెలుస్తోంది. ఈ చరేటు విన్న ఫ్యాన్స్ చాలామంది మరీ ఎక్కువ అని ఫీలవుతున్నారు. అయితే బిసిసిఐ డీల్‌కోసం ఆడిడాస్ భారీగా ఖర్చుచేసిందని అందువల్లనే జెర్సీరేటు పెరిగిందని కొందరునెటిజన్లు పోస్టులు పెట్టారు.

# 14 యేళ్ల బెట్టింగ్ నిజమైన వైనం
## జోష్‌టంగ్‌పై పందెం వేసిన తండ్రి మిత్రుడు పైపర్

**ముంబయి:** 14ఏళ్లక్రితం 11 ఏళ్ల బాలుడు అంతర్జాతీయ జట్టుకు ఆడతాడని నమ్మి పందెంకూడా వేసాడు. ఇపుడు అతడు ఆపందెం గెలిచాడు. ఆ 11 ఏళ్ల బాలుడు జోష్ టంగ్‌కాగా పందెం వేసిన వ్యక్తి ఆతని కుటుంబస్నేహితుడు టిమ్‌పైపర్. ఈ ఘటన ఇంగ్లండ్‌లోజరిగింది. ఫిల్ టిమ్‌పైపర్ ఇద్దరు మంచి స్నేహితులు,పిల్‌కుమారుడిపేరు జోష్‌టంగ్. చిన్ననాటినుంచే టంగ్‌క్రికెట్ ఆడటాన్ని టిమ్‌పైపర్ దగ్గరుండి గమనించాడు. అప్పుడే ఆతడికి టంగ్ ఎప్పటికైనా ఇంగ్లండ్ జట్టుకు ఆడతాడని నమ్మకం కలిగింది. అదేనమ్మకంతో టిమ్‌పైపర్14 ఏళ్లక్రితం పందెం వేసాడు. సుమారు 50వేల పౌఇంట్లు అంటే 51.52 లక్షలు మన కరెన్సీలో. దాని తాలూకు రసీదును కూడా భద్రంగా దాచాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ టీమ్.ఐర్లాండ్‌తో ఏకైక టెస్ట్‌మ్యాచ్‌సిరీస్ ఆడుతోంది. జూన్ ఒకటిన ఈమ్యాచ్‌ప్రారంభం అయింది. అయితే ఈమ్యాచ్‌ద్వారాజోష్ టంగ్ ఇంగ్లండ్ తరపున అరంగేట్రంచేసాడు. దిగ్గజబౌలర్ జేమ్‌న ఆండర్సన్‌నుంచి క్యాప్ అందుకని ఇంగ్లండ్ 711వ ప్లేయర్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. కుటుంబసభ్యుల సమక్షంలోనే క్యాప్ అందుకున్నాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఎనిమిది ఓవర్లు బౌలింగ్‌చేసిన టంగ్ మూడు వికెట్లుతీసాడు. తన మిత్రుడు ఒకరు టంగ్ ఫైనల్‌కు ఆడుతున్నట్లు తెలిసిన వెంటనే దాచి ఉంచిన రసీదును బయటకు తీసానని చెప్పాడు. గడచిన 14 ఏళ్లుగాభద్రంగా ఉందని వివరించాడు. 50వేల పౌండ్లు గెలవడం కంటేకూడా జోష్‌టంగ్ అరంగేట్రంచేయడం సంతోషంగా ఉంది. తాను బెట్టింగ్‌వేసిన అంశం టంగ్‌కు కూడా తెలుసని పైపర్‌వివరించాడు.

# ఇంగ్లండ్‌ను ఢీకొడుతున్న పసికూన ఐర్లాండ్




**లండన్:** లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్‌మ్యాచ్‌లో పసికూన ఐర్లాండ్ ఇంగ్లండ్‌ను ప్రతిఘటిస్తోంది. సెకెండ్ ఇన్నింగ్స్‌లో లోయర్ ఆర్డర్ ఆటగాళ్లు ఇంగ్లండ్ బౌలర్‌పై ఎదురుదాడికి దిగి వారి సహనాన్ని పరీక్షిస్తున్నారు. తొలుత హ్యారీ టెక్టార్ 51, లోర్కాన్ టక్కర్ 44 నిలకడగా ఆడి ఇంగ్లీష్ బౌలర్లకు విసుగు రప్పించారు. తర్వాత ఎనిమిదోనంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఆండీ మెక్‌బ్రైన్ 71 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. తొమ్మిదోనెంబరులో బ్యాటింగ్‌కు దిగిన మార్క్ అదైర్ 88 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లను డిఫెన్స్‌లోకి నెట్టేస్తున్నారు. ఇద్దరూ ప్రతిఘటిస్తుండటంతో ఐర్లాండ్ ఆరు వికెట్లనష్టానికి 325 పరుగులుచేసి రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తోంది. 352 పరుగులు వెనపడి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఐర్లాండ్ ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు కేవలం 27 పరుగులే వెనకబడి ఉంది. ఈమ్యాచ్‌లో ఐర్లాండ్ ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోరును అధిగమించి వారికి కొద్దో గొప్పో టార్గెట్‌సెట్‌చేసినా అది కచ్చితంగా ఇంగ్లండ్ బౌలింగ్ బల హీనతలను ఎత్తిచూపుతున్నట్లవుతుంది. అంతకుముందుఒ లీపోప్ 208 బంతుల్లో 205, 22ఫోర్లు మూడు సిక్సర్లుచేసి డబుల్‌సెంచరీసాధించాడు. బెన్‌డకెట్ 178 బంతుల్లో 182 పరుగులుచేసాడు. 24 ఫోర్లుసిక్స్ సాధించాడు. భారీ శతకంతో విరుచుకుపడటంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌ను 524/4 స్కోర్‌వద్ద డిక్లేర్‌చేయగా స్టువర్ట్‌బ్రాడ్ 5 వికెట్లుతీసి 51 పరుగులు ఇచ్చుకున్నాడు. ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే ఆలౌట్ అయింది.

# వాణిజ్యం

# కొత్త వర్క్ పాలసీతో 'మెటా'!




**వాషింగ్టన్, జూన్ 3:** ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా కీలక నిర్ణయం తీసుకోనుంది. వర్క్ ఫ్రమ్ హోంను తగ్గించేలా చర్యలకు ఉపక్రమించింది. ఇందుకోసం కొత్త వర్క్ పాలసీని తయారు చేస్తున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఈ కొత్త పని నిబంధనలు అమల్లోకి వస్తే ఉద్యోగులు కనీసం వారానికి మూడు రోజులు కార్యాలయాల్లో పనిచేయల్సి ఉంటుంది. ఒక నివేదిక ప్రకారం, వర్క్‌లో సమర్థత, ఉత్పాదకత వంటి అంశాల్ని పరిగణలోకి తీసుకున్న మెటా ఈ యేడాది సెప్టెంబరు నుంచి కొత్త పాలసీని అమలు చేయనుంది. అయితే ఇప్పటికే రిమోట్ వర్క్‌కి పరిమితమైన ఉద్యోగులు వారి ప్రస్తుత స్థానాల నుంచి విధులు నిర్వహించేందుకు మెటా అనుమతి ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా మెటా ప్రతినిధులు కొత్త వర్క్ పాలసీ విషయంలో ఉద్యోగులు పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది కార్యాలయం నుంచి లేదంటే ఇంటి నుంచి పని చేసినా ఉద్యోగుల పనితీరులో ఎలాంటి మార్పులు ఉండవని, సమర్థవంతంగా పనిచేస్తారనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సహకారం, సంబంధాలు, అనుకూలమైన పని సంస్కృతిని పెంపొందించేందుకే కొత్త పని విధానంపై పనిచేస్తున్నట్లు మెటా ప్రతినిధి ప్రస్తావించారు. ఈ నిర్ణయం మెటా గత కొంతకాలంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ యేడాది మార్చి నెలలో మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్‌తో జరిగిన ఇంటర్నల్ మీటింగ్‌లో ఇంజినీర్లు వారంలో కనీసం మూడు రోజులు సహచరులతో కలిసి పనిచేసినప్పుడే మెరుగైన పనితీరు కనబరుస్తామనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

# యాక్సిస్, పిఎన్‌బి వడ్డీరేట్ల తగ్గింపు




**ముంబై, జూన్ 3:** చాలా యేళ్ల విరామం తర్వాత వడ్డీరేట్లు పెరగడం 2022 మే నెల నుంచే మొదలైంది. అప్పటి నుంచి విడతలవారీగా ఆర్‌బిఐ రెపోరేటును 2.5శాతం పెంచింది. రెపోరేటు పెంచడంతో బ్యాంకులు సైతం తాము ఇచ్చే రుణాలపై డిపాజిట్లపై రేట్లను పెంచుతూ వచ్చాయి. కాకపోతే ఆర్‌బిఐ గత సమీక్ష సందర్భంగా వడ్డీరేట్లను యధాతథంగా ఉంచేసింది. రేట్లను పెంచలేదు, తగ్గించలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివర్లో అంటే 2024 ఆరంభంలో ఆర్‌బిఐ తిరిగి రెపోరేటును తగ్గిస్తుందన్న అంచనాలు ఉన్నాయి. ఆర్‌బిఐ మాదిరే డిపాజిట్లు, రుణాలపై రేట్లను బ్యాంకులు ఇంతకాలం పెంచుతూ వచ్చాయి. కానీ ఇప్పుడు బ్యాంకులు రివర్స్ మోడ్ తీసుకున్నట్లున్నాయి. అప్పుడే డిపాజిట్లపై రేట్లను తగ్గించడం మొదలు పెట్టేశాయి. యాక్సిస్ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై రేటును 0.20శాతం తగ్గించింది. 7రోజుల నుంచి 10 యేళ్ల వరకు కాల వ్యవధి కలిగిన డిపాజిట్లపై 3.5శాతం నుంచి 7.10శాతం మధ్య ఆఫర్ చేస్తోంది. యేడాది ఐదు రోజుల నుంచి పదమూడు నెలల వరకు డిపాజిట్లపై రేటును 7.10శాతంగా ఉంటే, 6.80 శాతానికి తగ్గించింది. ఇలా ఒక్కో కాల వ్యవధిపై తగ్గింపు ఒక్కో మాదిరిగా ఉంది. ఇక పంజాబ్ నేషనల్ బ్యాంకు కూడా వేర్వేరు కాలవ్యవధి డిపాజిట్ల రేట్లను సవరించింది. 0.20 శాతం వరకు తగ్గించింది. ఆర్‌బిఐ వడ్డీరేట్లను సవరించకుండా, అప్పుడు బ్యాంకులు రేట్లను తగ్గించడం వెనుక రూ.2వేల నోట్ల రూపంలో పెద్దఎత్తున డిపాజిట్లు వస్తుండడమే కారణమని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# దిగివచ్చిన పట్టణ నిరుద్యోగిత రేటు..



**న్యూఢిల్లీ, జూన్ 3:** పట్టణ ప్రాంతాల్లో 15యేళ్ల పైబడిన వ్యక్తుల నిరుద్యోగిత రేటు డేటాను నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్‌ఎస్‌ఎస్‌ఒ) విడుదల చేసింది. గతేడాది జనవరి-మార్చి 8.2 శాతం ఉన్న ఈ రేటు, ఈ సంవత్సరం ఇదే సమయానికి 6.8శాతానికి తగ్గినట్లు వెల్లడించింది. దేశంలోఉద్యోగితపై కరోనా తీవ్రప్రభావం చూపిన నేపథ్యంలో 2022లో నిరుద్యోగిత ఎక్కువగా నమోదైనట్లు తెలిపింది. 2022లో జులై-సెప్టెంబరు మరియు అక్టోబరు-డిసెంబరు మధ్య నిరుద్యోగితరేటు 7.2శాతంమాత్రమే. కానీ ఏప్రిల్-జూన్ 2022లో మాత్రం 15యేళ్ల మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తుల నిరుద్యోగిత రేటు పట్టణ ప్రాంతాల్లో 7.6శాతంగా ఉందని 18వ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ (పిఎల్‌ఎఫ్‌ఎస్) సర్వే వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లోని స్త్రీలలో నిరుద్యోగితరేటు 2023 జనవరి-మార్చిలో 9.2శాతానికి తగ్గింది. యేడాది క్రితం ఇదే త్రైమాసికంలో 10.1 శాతంగా నమోదైంది. ఇక పురుషుల విషయానికి వస్తే పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు 2023 జనవరి-మార్చిలో ఆరు శాతానికి తగ్గింది. ఇది యేడాది క్రితం ఇదే త్రైమాసికంలో 7.7శాతంగాఉంది. ఏప్రిల్ 2017లో పిఎల్‌ఎఫ్ ఎస్‌ని ఎన్‌ఎస్‌ఎస్‌ఒ ప్రారంభించింది.

# టాక్స్ రిటర్న్స్ ఫైలింగ్‌లో బహుపరాక్!




**న్యూఢిల్లీ, జూన్ 3:** ప్రస్తుతం దేశంలో ఆదాయపు పన్ను రిటర్న్స్ ఫైలింగ్ సీజన్ నడుస్తోంది. పన్ను పరిధిలోకి వచ్చే అనేక మంది చివరి క్షణాల్లో హడావిడిగా చేసే తప్పులు వారికి చిక్కులను తెచ్చిపెడుతుంటాయి. అవేంటో తెలుసుకుందాం. ఇటీవల ఆదాయపు పన్ను శాఖ మొత్తం మూడు రకాల ఐటిఆర్ ఫారమ్‌లను విడుదల చేసింది. అయితే అనేక మంది చేసే సాధారణ తప్పు సరైన ఫారమ్ ఎంచుకోవడంలోనే ఉంటుంది. ఐటిఆర్-1 నుంచి ఐటిఆర్-4 ఫారమ్‌లు సాధారణంగా వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు సంబంధించినవి. అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రూ.50 లక్షల కంటే ఎక్కువ జీతం పొందే వ్యక్తులకు ఐటిఆర్-1 వర్తిస్తుంది. తప్పుడు ఐటిఆర్ ఫారమ్ వినియోగిస్తే డిఫెక్టివ్ అవుతుంది. అలాగే ఆదాయపు పన్ను దాఖలు సమయంలో ఫారమ్-16, ఫారమ్-26ఎఎస్ తప్పక అందుబాటులో ఉంచుకోవాలి. లేకుంటే రిటర్న్‌లో అందించిన వివరాల్లో తప్పులుంటే పన్ను అధికారుల నుంచి నోటీసులు వస్తాయి. వీటన్నింటి కంటే ముఖ్యమైనది గడువు లోపు రిటర్న్ ఫైల్ చేయడం. ఒకవేళ అలా చేయడంలో విఫలమైతే 1000-5000 రూపాయల వరకు లేట్ ఫైలింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను రిటర్న్స్ ఫైల్ చేసేటప్పుడు తప్పకుండా వడ్డీ ఆదాయాన్ని రిపోర్ట్ చేయాలి. అలాగే ఆర్థిక సంవత్సరంలో ఎవరైనా ఉద్యోగం మారినట్లయితే గతంలో పనిచేసిన కంపెనీ వద్ద పొందిన జీతం కూడా అందించాల్సి ఉంటుంది. అలాగే జాయింట్ రిటర్న్స్ ఫైల్ చేస్తున్నట్లయితే మీ పాట్‌నర్‌కి ఆదాయపు పన్ను అధికారుల నుంచి ఏమైనా నోటీసులు వచ్చాయేమో తప్పకుండా తెలుసుకోవాలి. రిటర్న్ ఫైలింగ్ సమయంలో కేపిటల్ గెయిన్స్ నివేదించేప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలి. అలాగే బ్యాంకు అకౌంట్ వివరాలు అందించే సమయంలో తప్పులు లేకుండా చూసుకోవాలి. చివరగా రిటర్న్ ఫైల్ చేసిన తర్వాత సబ్మిట్ చేసే ముందు అందించిన వివరాలు పూర్తిగా సరిగా ఉన్నాయో లేదో గమనించడం ముఖ్యం. అలాగే ఫైన్ చేసిన రిటర్న్ 120 రోజుల్లోగా వెరిఫై చేసుకోవాలి. లేకుంటే రిటర్న్ ఇన్ వ్యాలీడ్ అవుతుంది.

# భారత్‌కు మాల్‌వేర్ ముప్పు




**న్యూఢిల్లీ, జూన్ 3:** మిగతా దేశాలతో పోలిస్తేభారత్‌కు మాల్‌వేర్ పరమైన ముప్పులు గణనీయంగా పెరుగుతున్నాయి. 2022లో ఇవి ఏకంగా 31శాతం పెరిగాయి. అలాగే రాన్‌సమ్‌వేర్ దాడులు 53శాతం పెరిగాయి. అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న సైబర్‌సెక్యూరిటీ సొల్యూషన్స్ సంస్థ సోనిక్‌వాల్ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. భారత్ వంటి దేశాల్లో సైబర్ నేరగాళ్లు తమ దాడుల పరిధిని మరింతగా పెంచుకుంటున్నారని, కొత్త టార్గెట్లను ఎంచుకోవడం, కొంగొత్త విధానాలు అమలు చేస్తున్నారని సంస్థ వైస్ ప్రెసిడెంట్ అన్నారు. వారు అవకాశాల కోసం నిరంతరం అన్వేషిస్తూ, ఒకసారి విజయవంతమైతే మళ్లీ మళ్లీ దాడులు చేసేందుకు ప్రయత్నిస్తుంటారని వివరించారు. ఈ నేపథ్యంలో కంపెనీలకు సైబర్ నేరగాళ్ల వ్యూహాలను ఆకళింపు చేసుకుని, వారి దాడులను ఎదుర్కొనగలిగే నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం చాలా ఉందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయంగా సైబర్ సెక్యూరిటీ మార్కెట్ 2022లో 173.2 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉంది. ఇది వార్షికంగా 8.9శాతం వృద్ధి చెందుతూ 2027 నాటికి 266.2 బిలియన్ డాలర్ల స్థాయికి చేరగలదని అంచనాలు ఉన్నాయి. సోనిక్‌వాల్ సర్వీసులు అందించే క్లయింట్లలో 55శాతం పెద్ద సంస్థలు ఉండగా, 45శాతం చిన్న, మధ్య తరహా సంస్థలున్నాయి.

# ఆర్‌బిఐ నుండి మరో కొత్త యుపిఐ..




**న్యూఢిల్లీ, జూన్ 3:** ప్రస్తుతం ఎక్కడ చూసినా డిజిటల్ పేమెంట్స్ రాజ్యం ఏలుతున్నాయి. సింగిల్ క్లిక్‌తో నగదు బదలీ, చెల్లింపులు జరిగిపోతున్నాయి. ఆర్‌టిజిఎస్, నెఫ్ట్ నుంచి యుపిఐ వరకు వివిధ టెక్నాలజీలను దేశంలో బయట విరివిగా వినియోగిస్తున్నారు. కమ్యూనికేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అంతరాయం కలిగించే విపత్తుల సమయంలో ఆర్‌టిజిఎస్, నెఫ్ట్, యుపిఐ వంటి ప్రస్తుత చెల్లింపు వ్యవస్థల దుర్బలత్వాన్ని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గుర్తించింది. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు 'లైట్ వైట్' చెల్లింపుల వ్యవస్థను తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తుంది. అయితే ఇది సాంప్రదాయ సాంకేతికతలకు భిన్నంగా స్వతంత్రంగా పనిచేస్తుంది. విపరీతమైన పరిస్థితుల్లోనూ నిరంతరాయ లావాదేవీలకు భరోసా ఇస్తుంది. 'సాంప్రదాయ పేమెంట్ సిస్టమ్స్ సంక్లిష్టమైన వైర్డ్ నెట్‌వర్క్‌లు, అధునాతన ఐటి మౌలిక సదుపాయాలపై ఎక్కువగా ఆధారపడతాయి. అయితే నిరంతర లభ్యతను కొనసాగిస్తూ భారీ లావాదేవీలు నిర్వహించడానికి వీలు కల్పిస్తాయి. కానీ ప్రకృతి వైపరీత్యాలు లేదా యుద్ధం సమయంలో కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అంతరాయాల వల్ల తాత్కాలికంగా ఈ వ్యవస్థలు అందుబాటులో ఉండవు అని ఆర్‌బిఐ తెలిపింది. ఇటువంటి విపరీతమైన, అస్థిర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని, తేలికైన, పోర్టబుల్ చెల్లింపు వ్యవస్థను రిజర్వ్ బ్యాంకు రూపొందించింది. ఇది సంప్రదాయ సాంకేతికతలకు భిన్నంగా ఉంటుంది. అతి తక్కువ సిబ్బందితో ఎక్కడి నుంచైనా ఆపరేట్ చేయవచ్చు అని ఆర్‌బిఐ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.